ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
16-11-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 286, పేజీలు : 10+4 వెల : 6.50

జమ్ము లోయలో పడిన బస్సు: 36 మంది మృతి

కేదార్‌నాథ్ ఆలయం తలుపులు మూసివేత

5లో

# పర్యాటకానికి కొత్తఊపు

## అంబేద్కర్ స్మృతివనంతో విజయవాడకు విశ్వఖ్యాతి

## విశాఖలో టన్నెల్ ఆక్వేరియం, స్కైటవర్

## తిరుపతి, గండికోట, విశాఖ, హార్సిలీహిల్స్‌లో ఒబెరాయ్ రిసార్ట్‌లు: సీఎం జగన్



**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పర్యాటక రంగరాన్ని అభివృద్ధి చేయడం ద్వారా ఆర్థికంగా ఆదాయాన్ని వృద్ధి చేసుకోవడంతో పాటుగా ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తామని సీఎం జగన్ స్పష్టం చేసారు.పర్యాటక అతిథేయ రంగాల్లో ఇప్పటికే ఏపీలో వివిధ ప్రముఖ హోటల్స్,రిసార్ట్ నిర్వహణా సంస్థలు సుమారు రూ.5వేల కోట్లు మేరకు పెట్టుబడులకు ముందుకు వచ్చినట్లు సమాచారం.ఈక్రమంలో ప్రతి గుర్తింపు ఉన్న పట్టణాన్ని, నగరాన్ని టూరిజంస్పాట్లుగా తీర్చిదిద్దాలని సీఎం జగన్ ఆదేశించారు. ఆయా నగరాల సుందరీకరణ, ఇతర దేశాల, రాష్ట్రాల ప్రతినిధులను ఆకర్శించే దిశలో నిర్మాణాలు చేయాలని ఆదేశించారు. ఆయా ప్రదేశాల్లోని నదులు, ఉపనదులు,ట్యాంకుల తీరాలను ఆధునీకరించి,ఉద్యానాలు ఏర్పాటు చేయాలని నిర్దేశించారు.అన్ని ప్రాధాన్యతఉన్న పుణ్యతీర్థాలున్న పట్టణాలు,నగరాల్లో భక్తులు,పర్యాటకులకు విశేష సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.అంతే కాకుండా టూరిజంకు సంబంధించి ప్రత్యేక కోర్సులు అందుబాటులోకి తీసుకుని వస్తున్నారు. అరకు,లంబసింగి లాంటి ప్రాంతాలను విశేషంగా అభివృద్ధి చేస్తారు.పర్యాటకులను ఆకట్టుకునే అవకాశాలున్న ప్రాంతాలన్నింటిని గుర్తించి వాటిని టూరిజం సెంటర్లుగా తీర్చిదిద్దుతున్నారు. పర్యాటక ప్రాంతాల్లో మౌలికవసతులు, రవాణా, బోటింగ్ సౌకర్యాల మెరుగుతో పాటు పర్యాటక హోటళ్ల నిర్వాహణను మెరుగుపర్చి ఆన్‌లైన్, సోషల్ మీడియా వేదికగా వాటికి మంచి ప్రాచుర్యాన్ని కల్పించేందుకు ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.పరిశుభ్రతకు, భద్రతకు, ఆనందానికి, ఆహ్లాదానికి కేంద్రాలుగా పర్యాటక హోటళ్లను తీర్చిదిద్దుతామని, అవకాశం ఉన్నచోట్ల ఫ్లోటింగ్ రెస్టారెంట్లను, రోప్‌వేలను ఏర్పాటు చేస్తామని, ట్రెక్కింగ్ సౌకర్యాన్ని కల్పిస్తామని, ఉభయ గోదావరి జిల్లాల్లో దీవులను ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో అభివృద్ధి పరుస్తామని, ప్రస్తుతం ఉన్న పర్యాటక హోటళ్లను తీర్చిదిద్దుతామని, అవకాశం ఉన్నచోట్ల ఫ్లోటింగ్ రెస్టారెంట్లను, రోప్‌వేలను ఏర్పాటు చేస్తామని, ట్రెక్కింగ్ సౌకర్యాన్ని కల్పిస్తామని, ఉభయ గోదావరి జిల్లాల్లో దీవులను ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో అభివృద్ధి పరుస్తామని, ప్రస్తుతం ఉన్న పర్యాటక ప్రాంతాలకు అదనంగా మరికొన్ని కొత్త ప్రాంతాలను గుర్తిస్తామని అన్నారు. విశాఖపట్టణం,తిరుపతి,గండికోట,హార్సిలీహిల్స్,పిచ్చుకలంకలో విఖ్యాత కంపెనీ ఒబెరాయ్ ఆధ్వర్యంలో రిసార్టులు ఏర్పాటు చేస్తామన్నారు. ఒబెరాయ్ విలాస్ బ్రాండ్‌తో రిసార్టులు, విశాఖపట్టణం శిల్పారామంలో హయత్ ఆధ్వర్యంలో స్టార్ హోటల్ కన్వెన్షన్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ≫2



# ప్రపంచకప్ ఫైనల్‌కు భారత్

ఆటలో

70 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌పై భారీ విజయం

వన్డే సెమీస్‌లో చెలరేగిన రోహిత్ జట్టు, కోహ్లి, శ్రేయస్ శతకాల వోరు



## చంద్రబాబు బెయిల్‌పై విచారణ నేటికి వాయిదా

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో విపక్షనేత చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టు విచారణను ఈ నెల 16కి వాయిదా వేసింది.బుధవారం ఈ కేసు విచారణ సమయంలో అప్పటికే హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు చంద్రబాబు కంటికి ఐవోఎల్ శస్త్రచికిత్స,ఆరోగ్య పరిస్థితి వివరాలను ఆయన తరపు న్యాయవాదులు ధర్మాసనానికి అందజేసారు.వైద్యుల సూచనల మేరకకు నివేదికను న్యాయవాదులు మెమె ద్వారా హైకోర్టుకు సమర్పించారు.ఐ చంద్రబాబు కుడి కంటికిఇ శస్త్రచికిత్సను నిర్వహించాం,ఆయన కోలుకోవడానికి తప్పని సరిగా మందులు వాడాలి,ఐదు వారాల పాటు ఐ చెకప్ కోసం షెడ్యూల్ ఇచ్చాం, కంటికి 5 వారాలపాటు ఇన్‌ట్రా ఆక్యులర్ ప్రెజర్ చెక్‌చేసుకోవాల్సి ఉంటుంది.5 వారాలపాటు కంట్లో చుక్కల మందులు వేసుకోవాలి, చంద్రబాబు గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్నారు.గుండె పరిణామం పెరిగింది.గుండెకు రక్తం సరఫరా చేసే రక్తనాళాల్లో సమస్యలున్నాయి.మధు మేహం అదుపులోనే ఉంది. జాగ్రత్తలు పాటించాలి. ఆయనకు తగినంతవిశ్రాంతి అవసరం అనివైద్యులు తమ నివేదికలో ≫2

## గత పదేళ్లలో ఎపికి ఒరిగిందేమీ లేదు

## హక్కుల సాధన కోసం కేంద్రాన్ని డిమాండ్ చేయలేని రాష్ట్ర సర్కార్

## ఇడి, సిబిఐలంటే భయం వల్లనా?

## అమెరికాకు జూనియర్ పార్టనర్‌గా ఇండియాను తయారు చేసిన ప్రధాని మోడీ

## విజయవాడ ప్రజారక్షణ భేరి సభలో సీతారాం ఏచూరి



బుధవారం విజయవాడలో ప్రజారక్షణభేరి సభలో మాట్లాడుతున్న సీతారామ్ ఏచూరి,చిత్రంలో రాఘవులు, మధు తదితరులు

# విభజన హామీల అమలు ఏదీ?

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** అమెరికాకు జూనియర్ పార్టనర్‌గా ఇండియాను ప్రధాని నరేంద్రమోడీ తయారు చేసారని సీపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఆరోపించారు.గత పదేళ్లలో ఏపీకి జరిగిందేమీ లేదని,విభజన హామీలు అమలు చేయడంలో కేంద్రం శ్రద్ధచూపాలేదన్నారు.కేంద్రంపై హక్కులసాధన కోసం రాష్ట్ర ప్రభుత్వాల పరంగా జరిగిన ఒత్తిడి లేదన్నారు.విజయవాడలో సీఎంఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజారక్షణ భేరి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ కార్యకర్తలు,సానుభూతిపరుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ జరిగింది. అనంతరం విజయవాడ ఎంబీ స్టేడియంలో జరిగిన ప్రజారక్షణభేరి బహిరంగ సబలో సీతారాం ఏచూరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేకవిధానాలను ఏపీలో స్థానిక పార్టీలు నిలదీయలేని స్థితిలో ఉన్నాయన్నారు.వారికి ఈడీ, సీబీఐ అంటే భయమా అని ప్రశ్నించారు. మోదీ అంటే రుచి ఉందా మీకు అని ఆయన ఏద్దేవా చేసారు.దేశవ్యాప్తంగా ప్రతి రోజు హింసాత్మక సంఘటనలు మహిళలపై జరుగుతున్నానయన్నారు.మణిపూర్ ఘటనలపై స్పందించిన దుర్మార్గపు స్థితిలో మోడీ ప్రభుత్వం ఉందన్నారు. పాలస్తీనా వారికి వారి దేశాలను ఇవ్వాల్సి ఉండాలన్నారు.ఈ విషయంలో ఇండియా తన వాదనను విన్పించలేని పరిస్థితుల్లో ఉందన్నారు.మోడీ అంతర్జాతీయంగా అమెరికన్ సామ్రాజ్యవాద దుర్మార్గాలకు మద్దతుదారుడిగా మారాడన్నారు.గవర్నర్‌లు శాసన సభ చట్టాలు తప్పు అనడం సరికాదని సుప్రీం కోర్టు స్పష్టం చేసిందన్నారు.తమిళనాడు గవర్నర్ శంకరయ్యకు గౌరవ డాక్టరేట్ డిగ్రీ ఇవ్వడానికి ఫైలు పెట్టుకున్నాడన్నారు.శంకరయ్య ఇవాళ గౌరవ డాక్టరేట్ అందకుండానే మరణించారన్నారు. ఒక ప్రజల మనిషిని గౌరవించుకోవాల్సిన సంస్కారంలేని దిశలో కేంద్రం చేతిలో కీలుబొమ్మలు వంటి గవర్నర్లు వ్యవహరిస్తున్నారు.ప్రజా సంక్షేమ అంశాల విషయంలో గవర్నర్ల జోక్యం సరికాదన్నారు. ప్రజా ఉద్యమాలను బలపర్చడం ద్వారా మోడీని గద్దె దింపాలన్నారు.ఇప్పుడు ఉన్న అనాధికారిక అత్యావసర పరిస్థితి నుంచి బయటపడాలంటే మోడీని గద్దె దించాలన్నారు.ఇందిరాగాంధీ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ ఎమర్జెనీ పెట్టారన్నారు.ప్రజలు ఆమెను ఓడించి ప్రజలు ప్రజాస్వామ్యాన్ని కాపాడారన్నారు.హెచ్‌డీపీ,జీడీపీలలో జి-20దేశాల్లో ఇండియా అందరికంటే కింద ఉందన్నారు.ఏపీకి విభజన సమయంలో 10యేళ్ల పాటు ప్రత్యేక హోదా అమలు చేస్తామన్న భారతీయ జనతాపార్టీ మాట తప్పిందన్నారు.రాష్ట్రంలో అసమానతలు లేని అభివృద్ధి కోసం సీపీఎం రూపొందించిన ప్రజా ప్రణాళికను ఈ సభలో సీతారాం ఏచూరి వేదికపై ఉన్న సీపీఎం నేతలందరితో కలిసి ఆవిష్కరించారు. సీపీఎం ≫2

## రాష్ట్రానికి తుఫాను గండం!

**విశాఖపట్నం, నవంబరు 15, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రానికి మిధిలీ తుఫాను గండం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. బంగాళాఖాతంలో అల్పపీడనం వాయుగుండంగా బలపడుతోంది. గురువారం నాటికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనంగా మారే అవకాశం ఉందని, పశ్చిమ వాయువ్య దిశగా పయనించే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. గురువారం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఇదీ పశ్చిమ- వాయువ్య దిశగా కదులుతూ వాయుగుండంగా మారే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. తుఫానుగా బలపడితే దీనికి మిధిలీ అని నామకరణం చేశారు. ఈ సారీ తుఫానుకు పేరును మాల్దీవులు సూచించింది. ఈ మిధిలీ తుఫాను వాయువ్యదిశగా పయనించి 16న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలోఆంధ్రప్రదేశ్ తీరానికి అనుకుని తీవ్ర అల ్పపీడనంగా మారుతుందని వాతావరణ సంస్థ తెలిపింది. ఈశాన్య దిశగా సాగి నవంబర్ 17న ఒడిశా తీరానికి అనుకుని వాయువ్య బంగాళాఖాతంలోకి తుపానుగా మారుతుందని హెచ్చరించింది.దీని ప్రభావంతో తీరంవెంబడి బలమైన గాలులు వీయనున్నాయి. ≫2



## పులివెందుల పునాదులు కదులుతున్నాయ్..

## టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్

**అమరావతి, నవంబర్ 15, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం జగన్‌కు కళ్లముందు తన దారుణ ఓటమి కన్పిస్తోందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. జగన్ ప్రజావిశ్వాసం కోల్పోయారని, చివరికి సొంతనియోజకవర్గం పులివెందులలో కూడ ప్రజలు అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. కడప జిల్లాలో పులివెందులలో జగన్ పునాదులు కదులుతున్నాయని అన్నారు. ఈ ఫ్రస్టేషన్‌లో జగన్ అక్రమ కేసులతో టిడిపి నేతలను అరెస్టు చేస్తున్నారని మండిపడ్డారు. కడప జిల్లాలో ప్రొద్దుటూరు టిడిపి ఇన్‌చార్జి ప్రవీణ్‌కుమార్ రెడ్డి పులివెందుల ఇన్‌చార్జి బిటెక్ రవిల అరెస్టుతోనే ప్రతిపక్షం అంటే జగన్ ఎంతగా భయపడుతున్నారో అర్థమవుతోందన్నారు. పులివెందులలో టిడిపి ≫2

# అభివృద్ధి గడ్డగా పౌరుషాల పల్నాడు



## రూ.340కోట్లతో వరికపూడిశెల ఎత్తిపోతలకు శంకుస్థాపన

## దశలవారీగా మాచర్ల, వినుకొండ, ఎర్రగొండపాలెం దాకా తీసుకెళ్తాం

## మాచర్ల బహిరంగ సభలో సీఎం జగన్

**అమరావతి, నవంబర్15, ప్రభాతవార్త ప్రతినిధి:** పౌరుషాల పల్నాడు గడ్డను అభివృద్ధి గడ్డగా మారుస్తామని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొ న్నారు. పల్నాడుకు కృష్ణమ్మ జలాలు అందిం చబోతున్నామని ఆయన తెలిపారు.పల్నాటిసీమ రూపురేఖనలు సమూలంగా మార్చే దిశగా అడు గులువేస్తూ పల్నాడుజిల్లా మాచర్ల వద్ద వరికపు డిశెల ఎత్తిపోతల పథకం పనులకు శంకుస్థాపన చేశామని పేర్కొన్నారు. బుధవారం మాచర్ల నియోజకవర్గంలో వరికపుడిశెల ఎత్తిపోతల పథకం పనులకు ఆయన శంకుస్థాపనచేశారు. ఈసందర్భంగా సిఎం మాట్లాడారు. ఎలాంటి అనుమతులు లేకుండా గత పాలకులు ఈ ప్రాజెక్టును చేపట్టారని అన్నారు. ప్రస్తుతం అన్ని అనుమతులువచ్చిన తర్వాతే ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశామని సిఎం తెలిపారు. ఏదైనా పనిచేయాలంటే పాలకులకు చిత్తశుద్ధి ఉండాలని సిఎం తెలిపారు. ఈ ప్రాజెక్టును దశలవారీగా మాచర్ల, వినుకొండ, ఎర్రగొండపాలెం వరకు తీసుకెళ్తామన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా మంచినీరు, సాగునీరు అందించబోతున్నామని తెలిపారు. ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీతోపాటు మహిళా సాధికారతకు కృషి చేశామని సిఎం తెలిపారు. రూ. 2లక్షల 40వేల కోట్లు అక్క, చెల్లెమ్మల ఖాతాల్లోకి వెళ్లాయని, డిబిటి నాన్‌డిబిటి ద్వారా రూ.4లక్షల 10వేల కోట్లుఅందించామని ≫2

# పోరాట యోధులు మన గిరిజన వీరులు

**అరకులోయ, నవంబర్ 15, ప్రభాతవార్త:** గిరిజనులు ఆర్థికాభివృద్ధి, శ్రేయస్సుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ సూచించారు. బుధవారం అరకులోయలో పర్యటించిన గవర్నర్ రవ్వలగుడ క్రీడా మైదానం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగసభ వద్ద బిర్సా ముండా జయంతి సందర్భంగా జన జాతీయ గౌరవ్ దివస్, విక్షిత్ భారత్ సంకల్ప యాత్రను లాంఛనంగా ప్రారంభించారు. ఇదే కార్యక్రమాలను ప్రధాన మంత్రి నరేంద్ర మోది జార్ఖండ్ రాష్ట్రంలోని కుంతిలో ప్రారంచగా, అరకు నుంచి ఆహుతులు ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించారు. అనంతరం గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ భగవాన్ బిర్సాముండా బ్రిటీష్ వలస వ్యవస్థ, దోపిడీ వ్యవస్థలకు వ్యతిరేకంగా పోరాడారని, విప్లవం కోసం పిలుపునిస్తూ బ్రిటిష్ అణిచివేతకు వ్యతిరేకంగా ఉద్యమానికి నాయకత్వం వహించారని తెలిపారు. జన జాతీయ గౌరవ్ దివస్‌ను గిరిజన సమాజాల అద్భుత చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని గుర్తు చేసుకోవడానికి పరిరక్షించడానికి, భారతీయ విలువలు ఆతిధ్యం, జాతీయ అహంకారాన్ని పెంపొందించడానికి గిరిజనులు చేస్తున్న కృషిని గుర్తించడానికి జరుపుకుంటున్నామని వివరించారు. ఈ సందర్భంగా బ్రిటిష్ పాలకులు గిరిజనుల భూముల దోపిడికి వ్యతిరేకంగా స్వాతంత్ర్య పోరాటంలో త్యాగం చేసిన భగవాన్ బిర్సా ముండా ఇతర గిరిజన స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులు అర్పించారని చెప్పారు. నేడు జార్ఖండ్ వ్యవస్థాపక దినోత్సవాన్ని కూడా జరుపుకుంటున్నందున జార్ఖండ్ ప్రజలకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా అలుపెరగని సాయుధ పోరాటాన్ని సాగించిన మన విప్లవ స్వాతంత్ర్య సమరయోదుడు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజును కూడా ఈ సందర్భంగా స్మరించుకుందామని గవర్నర్ కోరారు. 1882 మద్రాసు అటవీ చట్టం ఆవాసాలలో ఆదివాసీల స్వేచ్ఛా సంచారాన్ని పరిమితం చేసిందని వారి జీవన విధానానికి ముప్పు కలిగించే పోడు అని పిలువబడే వారి సాంప్రదాయ వ్యవసాయాన్ని ఆచరించకుండా వారిని నిరోదించిందని, ఆ చట్టానికి ప్రతి స్పందనగా బ్రిటిష్‌వారిని అల్లూరి సీతారామరాజు వ్యతిరేకించారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక లక్ష 54లక్షల మంది అర్హులైన గిరిజన రైతులకు మూడు లక్షల 23 లక్షల ఎకరాల అటవీ భూమిపై యాజమాన్య హక్కులు కల్పించడం, మారు మూల గిరిజన ప్రాంతాల్లో 1087కిలో మీటర్ల మేర రోడ్లనిర్మాణాన్ని పూర్తి చేయడం గొప్ప విషయమన్నారు. గిరిజన పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ మంజూరు చేసిన 28 ≫2

## బిర్సాముండా, అల్లూరికి ఘనంగా నివాళులర్పించిన గవర్నర్ నజీర్

## గిరిజనులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచన



# డిసెంబరు 28 నుంచి జాతీయ పుస్తక ప్రదర్శన

3లో

16-11Pg2exHMNWJQE:Layout 1 1/1/02 6:35 AM Page 1





భగవాన్ బిర్సాముండా గౌరవ్‌దివస్ సందర్భంగా పార్లమెంటు భవనం వద్ద గల ఆయన విగ్రహం వద్ద నివాళులర్పించిన రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, స్పీకర్ ఓం బిర్లా

# పర్యాటకానికి కొత్త ఊపు

≫ వివరించారు. తాజ్ వరుణ్ బీచ్ పేరుతో విశాఖలో మరో హోటల్, రిసార్ట్ అపార్ట్‌మెంట్ ఏర్పాటు చేస్తామన్నారు. విశాఖపట్టణంలో టన్నెల్ ఆక్వేరియం,స్కైటవర్ నిర్మాణం చేపడతామన్నారు. విశ్వవ్యాప్తంగా ఉన్న పర్యాటకులను ఆకర్షించే దిశలో మన రాష్ట్రంలో టూరిజం స్పాట్లున్నాయన్నారు. వాటిన్నంటిని అభివృద్ధి చేయాల్సిన అవసరముందన్నారు.ఆయా పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసే దిశలో ట్రావెలింగ్,హోటల్,టూరిజం రంగాల్లో అనుభవమున్న సంస్థలనుంచి పెట్టుబడులను ప్రభుత్వం తీసుకోవాల్సి వుందన్నారు.పర్యాటక రంగపరంగా విజయవాడ నగరాన్ని అందంగా తీర్చిదిద్దుతామన్నారు.పర్యాటకులను అత్యధికంగా ఆకర్షించేందుకు అనేక కీలకాంశాలు విజయవాడ నగరంలోను,పరిసరాల్లో ఉన్నాయన్నారు.విజయవాడలో హయత్ ప్యాలెస్ సెంటర్‌ను ఏర్పాటు చేసిన విషయాన్ని గమనించాలన్నారు.భవానీద్వీపంలో సఫారీ ఏర్పాటు,నగర పరిసరాల్లోని ఇతర చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాంతాలను పర్యాటకులను ఆకర్షించేదిశలో అభివృద్ధి చేసేందుకు ఒక ప్రణాళికను రూపొందించాలని అధికారులను ఆదేశించారు.ఇప్పటికే విజయవాడ నడిబొడ్డున 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్నిఏర్పాటు చేయడంతో పాటు,అత్యాధునిక విజ్ఞానం అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.దీని వలన నగరం విశ్వవిఖ్యాతమవుతుందన్నారు.అనంతపురం జిల్లా పెనుగొండ ఇస్కాన్ లక్ష్మీనరసింహస్వామి ఆలయ వద్ద ఇస్కాన్ చారిటీస్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రాన్ని అభివృద్ధి చేసేందుకు సీఎం జగన్మోహనరెడ్డి ఇప్పటికే అనుమతినిచ్చారు.రాష్ట్రంలో సఫారీల అభివృద్ధికి అవకాశమున్న ప్రాంతాలను గుర్తించాలని సీఎం జగన్ ఆదేశించారు.ప్రకాశం బ్యారేజీ బాండ్ అభివృద్ధికి అవకాశాలున్నాయా అనే దిశలో దృష్టిపెట్టాలన్నారు.

దక్షణాదిలో అత్యంత ప్రాధాన్యత గల పర్యాటక ప్రాంతంగా ఆంధ్రప్రదేశ్‌నుతీర్చిదిద్దేందుకు అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశాలు జారీ చేశారు. విశ్వవ్యాప్తంగా ఇకపై టూరిజమంటే ఆంధ్రప్రదేశ్ గుర్తు వచ్చే విధంగా పర్యాటక ప్రాంతాల అభివృద్ధి జరగాలని సీఎం జగన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.విశాఖపట్టణంలో లండన్ ఐ తరహా ప్రాజెక్టును ఏర్పాటు చేసే దిశలో దృష్టి పెట్టామన్నారు.రాష్ట్రాన్ని రూ.2868.6 కోట్లతో పర్యాటకరంగ పరంగా అభివృద్ధి చేస్తున్నట్లుతెలిపారు రాష్ట్రానికి పర్యాటకులు విస్తారంగా వచ్చే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఒక్కో ప్రాజెక్టు రూ.250 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేస్తున్నామన్నారు.



బుధవారం వరికపూడిశెల ఎత్తిపోతల పథకం నమూనాను పరిశీలిస్తున్న సిఎం జగన్

# అభివృద్ధి గడ్డగా పౌరుషాల పల్నాడు

≫ తెలిపారు. కోవిడ్ సమయంలోనూ సంక్షేమ పథకాలుఅందించామని పేర్కొన్నారు.

**దశాబ్దాల నీటి ఎద్దడి నివారణ..వరికపూడిశెల:** ఈ మాచర్ల నియోజకవర్గంలో పక్కనే నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఉన్నాకూడా సాగునీటికి, మంచినీటికి దశాబ్దాలుగా ఎద్దడి మన కళ్లెదుట కన్పిస్తున్నా ఏ ఒక్కరూ పట్టించుకున్న పరిస్థితులు లేవన్నారు. ఈరోజు పుట్టిన బిడ్డకు అందని తల్లిపాల మాదిరిగానే సముద్రంలో ప్రవహిస్తున్నవారికి దక్కని గుక్కెడు మంచినీటి మాదిరిగానే ఇన్ని దశాబ్దాలపాటు కృష్ణమ్మ ఒడ్డున ఉన్న ఈ ప్రాంతానికి కృష్ణానది నీరు దక్కని పరిస్థితి ఈ ప్రాంతంలో ఉందన్నారు.. ఇవాళ రూ.340 కోట్లతో వరికపూడిశెల ఎత్తిపోతల ద్వారా పల్నాడుకు కృష్ణమ్మను అందించడం జరుగుతుందని గర్వంగా చెబుతున్నానని అన్నారు. గతంలో మీరు గమనించే ఉంటారని,ఇదే పథకానికి గతంలోఎన్నికలకు కేవలం నెల ముందు గతపాలకులు 2019 ఫిబ్రవరి, మార్చిమాసాల్లో ఈ ప్రాజెక్టుకు ఎటువంటి అనుమతులు లేకపోయినా కూడా ఈ ప్రాజెక్టుకు సంబంధించిన భూమి, ఏమాత్రం ప్రొక్యూర్ చేయకుండానే ,అందరినీ మోసం చేసేందుకు టెంకాయ కొట్టారన్నారు. ఇదే ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి ఈ నెల 6వ తేదీన అటవీశాఖ నుంచి అనుమతులు వచ్చాయని, అలాగే అభయారణ్యం కావటం వల్ల నేషనల్ బోర్డు ఆఫ్ వైల్డ్‌లైఫ్ నుంచి కూడ ఈమధ్యనే ఈ నెలలో అనుమతులు వచ్చాయన్నారు.ఈప్రాజెక్టుకు అవసరమైన భూములను కూడా వైఎస్సార్ ప్రభుత్వం వచ్చిన తర్వాత, ప్రొక్యూర్ చేశామని తెలిపారు. అన్నిఅనుమతులు తీసుకొచ్చిన తర్వాత పనులు ప్రారంభిస్తున్నామని సిఎంతెలిపారు. ఈ లిఫ్ట్‌ను నాలుగు పంపులతో నాగార్జునసాగర్‌కు 40 కి.మీ ఎగువన నిర్మిస్తున్నామని, వరికపూడిశెల వాగు నుంచి రోజుకు 281 క్యూసెక్కుల చొప్పున మొదటి దశలో 1.57 టీఎంసీల నీటిని తరలించడం ద్వారా 25వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. ఈ లిఫ్ట్ ద్వారా 20వేలమంది జనాభాకు మంచినీరు అందించే మంచి జరుగుతుందన్నారు. దాదాపు రూ.340 కోట్ల వ్యయంతో ఈ ప్రాంతానికి నీటిని తీసుకొచ్చే కార్యక్రమం జరుగుతోందని సీఎం జగన్ తెలిపారు. ఈ ప్రాంతానికి ఈ ప్రాజెక్టు ఎంత జీవనాడో పూర్తిగా తెలిసిన వ్యక్తుల్లో నేను ఒకడిని అని సిఎం అన్నారు. ఈ ప్రాజెక్టే కాకుండా ఈ పల్నాడును, ఈ పౌరుషాల గడ్డను, అభివృద్ధి గడ్డగా మార్చటానికి స్వతంత్ర్యం వచ్చిన తర్వాత ఏడు దశాబ్దాలుగా ఎవరూ సాహసం చేయని విధంగా ఈప్రాంతానికి సంబంధించిన అభివృద్ధి మీద మీ బిడ్డ ప్రభుత్వం గత 53 నెలలుగా ప్రతి అడుగు వేస్తూ వచ్చామన్నారు. నేను విన్నాను,. నేను ఉన్నాను అని మాటతో మీ బిడ్డ జగన్ చెబుతాడని, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన తర్వాత చెప్పిన మాటను, ఇచ్చిన ఎన్నికల ప్రణాళికలను ఒక బైబిల్‌గా, ఖురాన్‌గా, భగవద్గీతగా భావించి, అక్కచెల్లెమ్మల బతుకుల్లో మార్పు తీసుకురావాలని తపిస్తూ అడుగులు వేయటం జరుగుతోందన్నారు. మీ బిడ్డ ఏ పొత్తుల్ని నమ్ముకోలేదని అన్నారు.

# రాష్ట్రానికి తుఫాను గండం!

≫ ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా తమిళనాడులో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. చెన్నై తో సహా ఉత్తరాది జిల్లాల్లో రాబోయే మూడు రోజుల్లో పలు ప్రాంతాల్లో కుండపోతగా, మరికొన్ని ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురుస్తాయని హెచ్చరించారు. జాలర్లు చేపలవేటకు వెళ్లవద్దని సూచించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం పడమటిదిశగా ఈశాన్య దిశగా కదులుతూ గురువారం ఉదయం వాయుగుండంగా మారుతుందని వాతావరణ పరిశోధన కేంద్రం తెలిపింది. ఈ వాయుగుండం ఒడిశావైపు తీరం దాటే అవకాశాలు వల్ల రాష్ట్రంలో పలు ప్రాంతాల్లోనూ వర్షాలు పడనున్నాయి. సముద్రతీర జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో చెదురుముదురుగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రంలో ఈశాన్య రుతుపవనాల వల్ల అక్టోబరు నుంచి డిసెంబర్ వరకు భారీగా వర్షాలు కురవటం అనవాయితీ. ఈ రుతుపవనాల ప్రభావిత వర్షాలే భూగర్భ జలాల నీటి మట్టాన్ని పెంచి పంటలకు సాగుజలాలను సకాలంలో అందేలా చేస్తాయి.

# విభజన హామీల అమలు ఏదీ?

≫ రాష్ట్రకార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రధాన రాజకీయ పార్టీలో పదవులు, కుర్చీల కోసం ఆరాటపడుతున్నారన్నారు.వారికి ప్రజా సమస్యలు పట్టడం లేదన్నారు. ప్రజా సమస్యలపై ప్రణాళికను ముందుకు తీసుకుని వెళ్ళేందుకే ఈ ప్రజారక్షణ భేరీ కార్యక్రమన్నారు. ప్రజాసేవ లక్ష్యంగా సీపీఎం ముందుకు పోతోందన్నారు.రాష్ట్రానికి మోడీ ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయకపోగా ప్రజల మధ్య చిచ్చుపెడుతుందన్నారు.మతోన్మాద విధానాలను ప్రతి ఘటించడంలో రాష్ట్రంలో ప్రధాన పార్టీలు విఫలమయ్యాయన్నారు.ప్రజలు కరువుతో అల్లాడుతుంటే ఏపీ సీఎస్ జగన్ కార్యక్రమాన్ని కార్పొరేట్ యాడ్ తరహాలో ప్రచారం చేసుకుంటున్నారన్నారు.నేను ప్రశ్నించడానికే రాజకీయాల్లోకి వచ్చానన్న పవన్ కల్యాణ్ ఎందుకు మోడీని ప్రశ్నించలేదన్నారు.సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బివి రాఘవులు మాట్లాడుతూ దేశంలోను,రాష్ట్రంలోను కొనసాగుతున్న అరాచక విధానాలను వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు.సీపీఎం అధికార రాజకీయాలకన్నా ప్రజా సమస్యలపై పోరాటాలకు ప్రాధాన్యత ఇస్తోందని.సీపీఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి మధు మాట్లాడుతూ దేశంలో నరేంద్రమోడీ క్షుద్ర రాజకీయాలు అంతం కావాలన్నారు.ఏపీలో ప్రజలకు పూర్తి స్థాయిలో సంక్షేమం అందాలన్నారు.సీపీఎం సీనియర్‌నేత అబ్దుల్ గఫూర్ మాట్లాడుతూ ప్రజా పక్షాన పోరాడే విషయంలో సీపీఎం రాజీలేని వైఖరిని స్పష్టం చేసారు.సీపీఎం అమరావతి ప్రాంతకార్యదర్శి చిగురుపాటి బాబూరావు మాట్లాడుతూ వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాలకు ప్రజాదరణ గణనీయంగా ఉందన్నారు.ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై స్పష్టమైన కార్యచరణతో ముందుకు వెళ్తామన్నారు..పార్టీ నేత వి.ఉమామహేశ్వరరావుతో సహా పలువురు సీపీఎం నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.సీపీఎం ప్రజారక్షణ భేరీ సభ ప్రారంభానికి ముందుసభావేదికపై ప్రజా చైతన్యగీతాలాపనలు,వివిధ ప్రాంత సంప్రదాయక నృత్యాలు ప్రదర్శించారు.

# పులివెందుల పునాదులు కదులుతున్నాయ్..

≫ స్పీడు పెరగటంతో తన మార్కు అక్రమ కేసులతో భయపెట్టే చర్యలకు దిగజారారని అన్నారు. రాష్ట్రంలో రోజుకో నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి అరెస్టు జగన్‌లో మొదలైన అలజడికి నిదర్శనం అన్నారు. కడప జిల్లా పులివెందులలో తీవ్రవర్షాభావంతో రైతులు బాధపడుతుంటే, వారి సమస్యపై దృష్టిపెట్టని సిఎం, ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులే తనకు ప్రాధాన్యం అన్నట్టు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. సిఎంగా ఉండి సొంత నియోజకవర్గ రైతుల సమస్యలు తీర్చలేని జగన్ చివరకు పులివెందుల ప్రజల నమ్మకాన్ని కూడ కోల్పోయారన్నారు. ప్రతిపక్ష నేతలపై కేసులపై రివ్యూలు పెట్టి మీరీ, అరెస్టులు చేయిస్తున్న జగన్ ముందు రైతాంగ సమస్యలపై దృష్టిపెట్టాలన్నారు. జగన్ పెట్టే ప్రతికేసు ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత పెంచుతుంది తప్ప ప్రజల పక్షాన తమ పోరాటాన్ని ఆపదని లోకేష్ పేర్కొన్నారు.

# విచారణ నేటికి వాయిదా

వివరించారు. ఈ కేసు విచారణ సందర్భంలో సీఐడీ తరపున అదనపు అడ్వోకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు విన్పించారు. ఈ కేసులో చంద్రబాబుకు బెయిల్ కోసం అనారోగ్యసమస్యలను సాకుగా చూపిస్తున్నారని ఆయన వాదించారు. కోర్టు కోరినట్లుగానే ఆయన ఆరోగ్యస్థితిపై వైద్యుల నివేదికను అందించామని, చంద్రబాబుకు పూర్తి స్థాయి బెయిల్ ఇవ్వాలని ఆయన తరపు న్యాయవాదులు హైకోర్టులో వాదించారు. ఉభయుల వాదనలు విన్న హైకోర్టు విచారణను గురువారానికి వాయిదా వేసింది. **కోడికత్తి కేసును ఈ నెల 23కు వాయిదా వేసిన ఏపీ హైకోర్టు:** సీఎం జగన్ విపక్షనేతగా ఉన్న సందర్భంలో ఆయనపై నాలుగున్నర ఏళ్ళ కితం విశాఖ ఎయిర్‌పోర్టులో కోడికత్తితో హత్యాయత్నం చేసిన కేసులో నిందితుడు శ్రీనివాస్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై విచారణ హైకోర్టు ఈ నెల 23వ తేదికి వాయిదా వేసింది. నాలుగేళ్ళకుపైగా తనకు బెయిల్ మంజూరు చేసే విషయంలో కింద కోర్టులు ప్రతికూల నిర్ణయాలు తీసుకున్నాయని పిటిషనర్ తరపున అతని న్యాయవాదులు హైకోర్టుకు వివరించారు. తన కేసులో బెయిల్ మంజూరులో జాప్యం వలన మానసికంగా, శారీరకంగా ఇబ్బంది పడుతున్నట్లు తన న్యాయవాదుల ద్వారా కోడికత్తి కేసు నిందితుడు కోర్టుకు వివరించారు. ఈ కేసులో తదపురి విచారణను వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు ప్రకటించింది.

## వారం - వర్జ్యం

తేది : 16-11-2023, గురువారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం
తదియ మ.12.34, మూల రా.2.16
వ.రా.12.43-2.16,
దు.ఉ.9.58-10.44
2) మ.2.30-3.15
శుభసమయం ఉ.7.50-8.20 విశాఖ కార్తె
రాహుకాలం మ.1.30-3.00 వరకు

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:15/11/23

DAY - SINGAM SERIES Dr No:213
1st Prize Rs.100000/- 818278
2nd Prize Rs.7000/- 88638
3rd Prize Rs.3500/-
03139 07901 11247 31541 35267
46019 55291 69522 82012 98765
4th Prize Rs.200/-
0884 2425 3365 3999 4165 4890 6417
8806 9006 9941
5th Prize Rs.100/-
3110 3196 3203 5759 6466 7511 7595
8602 9356 9388
6th Prize Rs.50/-
0023 1623 2682 4555 6731 7694 8934
0129 1688 3016 4629 6790 7713 8966
0153 1774 3052 4710 6818 7952 9074
0180 1792 3285 5079 7158 7962 9153
0300 1845 3307 5227 7182 8084 9199
0386 1935 3309 5281 7303 8107 9555
0406 2123 3504 5529 7357 8110 9561
0409 2149 3564 5546 7360 8121 9747
0442 2237 3829 6222 7409 8378 9871
0586 2399 3944 6394 7469 8408 9889
0905 2405 3966 6453 7494 8525
1004 2524 4244 6494 7557 8783
1142 2562 4395 6501 7562 8872
1219 2594 4400 6594 7610 8883
1305 2606 4423 6703 7656 8922

DAY - KUIL SERIES Dr No:213
1st Prize Rs.100000/- 786149
2nd Prize Rs.7000/- 58477
3rd Prize Rs.3500/-
34007 35371 42439 45754 51913
68698 71547 85531 95962 97526
4th Prize Rs.200/-
1697 1874 2598 3144 3555 3700 6617
6751 7288 7842
5th Prize Rs.100/-
2249 3915 4737 6387 6727 7159 8426
8810 8819 9956
6th Prize Rs.50/-
0035 1809 3280 4952 6418 7911 9179
0039 1945 3324 4961 6471 7959 9213
0091 2145 3489 5006 6671 7961 9334
0445 2310 3617 5123 6714 7970 9453
0465 2509 3633 5162 6828 8054 9494
0536 2571 3658 5198 7178 8193 9635
0669 2605 3868 5304 7207 8488 9648
0705 2678 3953 5549 7377 8517 9729
0773 2823 3973 5636 7569 8710 9762
0975 2845 4086 5659 7598 8805 9899
1117 2858 4138 5783 7731 8842
1289 2953 4173 6061 7737 8961
1425 2988 4478 6103 7784 8994
1522 3087 4736 6218 7864 9047
1673 3247 4740 6296 7907 9081

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:15/11/23

DAY - ROSA SERIES Dr No:213
1st Prize Rs.100000/- 134915
2nd Prize Rs.7000/- 77980
3rd Prize Rs.3500/-
04212 07026 20037 29218 60766
65749 68081 80098 82028 84584
4th Prize Rs.200/-
1151 2241 3707 4981 5296 5509 5951
8460 8627 9427
5th Prize Rs.100/-
0262 1522 3396 5585 5926 6875 7109
7891 8269 8741
6th Prize Rs.50/-
0110 1197 3427 4756 6207 7638 9004
0111 1777 3607 4980 6310 7687 9034
0328 1820 3812 5161 6523 7807 9127
0335 1891 3832 5165 6526 7855 9199
0419 2054 3838 5269 6681 7873 9202
0493 2152 3878 5270 6711 7878 9224
0505 2157 4084 5592 6787 8071 9385
0593 2684 4093 5622 6913 8189 9555
0601 2715 4218 5731 6936 8266 9650
0618 2988 4288 5762 7032 8487 9753
0715 3087 4302 5771 7099 8488
0727 3088 4401 5911 7274 8573
0749 3102 4458 5967 7405 8745
1044 3260 4665 5975 7424 8811
1152 3325 4699 6024 7563 8837

DAY - DEAR SERIES Dr No:213
1st Prize Rs.100000/- 633636
2nd Prize Rs.7000/- 19428
3rd Prize Rs.3500/-
01775 08518 19061 20336 20591
29088 72876 73946 74405 77917
4th Prize Rs.200/-
2470 3171 4300 4481 5536 6181 6370
6706 7286 8459
5th Prize Rs.100/-
0345 1033 2889 3794 5122 5302 7272
8790 9504 9732
6th Prize Rs.50/-
0137 1584 3268 4428 6088 7239 9033
0201 1787 3508 4442 6262 7302 9209
0277 1829 3546 4539 6297 7392 9302
0663 2046 3651 4616 6395 7680 9399
0792 2061 3657 4881 6406 8069 9413
0812 2263 3716 4892 6514 8109 9427
0888 2485 3814 4966 6516 8174 9650
0908 2541 3910 5209 6530 8378 9811
1141 2555 4049 5318 6613 8418 9824
1240 2587 4109 5518 6634 8427 9930
1243 2866 4130 5549 6659 8510
1265 2921 4262 5599 6867 8633
1424 3028 4274 5704 6953 8654
1490 3036 4289 5895 6986 8850
1511 3092 4329 5945 7087 9009

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:15/11/23

DAY - THANGAM SERIES Dr No:213
1st Prize Rs.100000/- 528885
2nd Prize Rs.7000/- 09593
3rd Prize Rs.3500/-
15436 20289 39017 57764 59853
70279 78646 79078 84154 97587
4th Prize Rs.200/-
0899 1380 2121 2554 3100 3135 4820
6373 6565 9913
5th Prize Rs.100/-
1880 1907 2064 2381 4116 5497 6770
8495 9295 9377
6th Prize Rs.50/-
0038 1739 3057 4502 5847 7626 9335
0186 1780 3093 4589 5850 7852 9410
0390 1928 3237 4634 5916 7887 9473
0426 2001 3403 4640 6109 7925 9506
0451 2017 3408 4977 6272 7943 9513
0467 2123 3803 5029 6363 8146 9522
0840 2144 3902 5067 6448 8512 9601
0877 2260 3908 5199 6523 8524 9848
0895 2396 3959 5226 6690 8552 9856
1250 2454 4124 5235 6755 8643 9960
1326 2534 4131 5284 6995 8731
1363 2557 4190 5379 7058 8790
1435 2560 4224 5414 7308 8984
1544 2732 4259 5659 7365 9241
1586 2926 4321 5694 7622 9308

DAY - VAIRAM SERIES Dr No:72
1st Prize Rs.50000/- 386971
2nd Prize Rs.7000/- 59193
3rd Prize Rs.3500/-
25495 27749 34250 46107 47452
58362 62130 80080 87941 90565
4th Prize Rs.200/-
2066 3013 4585 4708 4890 5876 6484
6987 7965 8247
5th Prize Rs.100/-
0039 0924 1263 3130 5012 5220 6096
7644 9414 9793
6th Prize Rs.50/-
0250 1787 3437 5284 6243 7747 8950
0310 1820 3457 5366 6415 7754 9272
0313 1831 3514 5377 6556 7931 9408
0353 1938 3592 5409 6821 7966 9532
0356 2141 3687 5522 6966 8234 9726
0366 2178 3761 5532 6998 8274 9768
0552 2372 4140 5542 7091 8297 9794
0788 2626 4141 5633 7096 8385 9874
1004 2768 4448 5704 7406 8390 9882
1076 2961 4581 5814 7420 8505 9923
1126 3010 4755 5894 7455 8587
1148 3127 4821 5999 7473 8637
1163 3226 4829 6009 7478 8733
1282 3283 5116 6145 7564 8763
1577 3412 5210 6183 7731 8873

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:15/11/23

DAY - NALLANERAM SERIES Dr No:213
1st Prize Rs.50000/- 534187
2nd Prize Rs.7000/- 66391
3rd Prize Rs.3500/-
02827 22711 24489 37802 40565
54378 73380 85857 91586 94581
4th Prize Rs.200/-
0968 1386 2745 2883 2945 3457 7002
7707 7853 9539
5th Prize Rs.100/-
3201 4377 4634 5036 5358 5602 5932
6269 6410 8547
6th Prize Rs.50/-
0056 1600 3646 4960 6262 8091 9265
0064 1796 3661 4961 6357 8110 9298
0167 1848 3714 5204 6542 8189 9365
0239 1856 3861 5241 6605 8452 9417
0274 1915 3989 5287 6642 8573 9435
0435 1923 4100 5369 6801 8826 9448
0626 1944 4149 5374 6829 8830 9491
0629 2299 4312 5472 7041 8844 9569
0725 2419 4328 5542 7182 8922 9718
0753 2430 4546 5562 7238 9145 9918
0961 2451 4630 5770 7374 9162
0994 2852 4791 5870 7599 9163
1221 3209 4859 6093 7858 9172
1514 3526 4900 6111 7921 9181
1563 3528 4934 6199 7990 9213

DAY - MANI SERIES Dr No:72
1st Prize Rs.50000/- 831850
2nd Prize Rs.7000/- 12223
3rd Prize Rs.3500/-
05175 06368 15170 42719 49321
53783 61863 77366 79003 95817
4th Prize Rs.200/-
0269 2367 3174 3481 4847 5460 6758
7282 9260 9909
5th Prize Rs.100/-
0639 0876 0922 3625 4179 4273 4301
4816 4897 7381
6th Prize Rs.50/-
0078 1338 2489 4410 5971 7565 8998
0095 1359 2633 4560 6008 7663 9242
0099 1374 2790 4721 6089 8062 9301
0122 1393 3126 4800 6145 8071 9314
0422 1460 3258 4803 6233 8094 9554
0481 1744 3434 5099 6475 8255 9564
0515 1916 3454 5112 6500 8320 9584
0625 1922 3506 5148 6506 8401 9768
0691 2042 3640 5222 6643 8449 9817
0882 2128 3662 5267 6647 8475 9936
0913 2181 3992 5363 6710 8569
1009 2266 4016 5448 6949 8615
1077 2290 4141 5554 7221 8697
1159 2443 4156 5692 7229 8861
1268 2470 4208 5871 7398 8986

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:15/11/23

DAY - KUMARAN SERIES Dr No:213
1st Prize Rs.50000/- 332518
2nd Prize Rs.7000/- 45937
3rd Prize Rs.3500/-
23286 23946 39149 52075 70660
77167 79474 83381 88660 96905
4th Prize Rs.200/-
0927 2234 2841 3252 4102 5368 5683
6139 6670 8635
5th Prize Rs.100/-
0458 0495 1204 1637 1868 3439 3474
5965 7086 8852
6th Prize Rs.50/-
0032 2172 3553 4925 5685 6787 8205
0084 2181 3565 4993 5723 6896 8311
0210 2446 3575 5008 5761 7077 8651
0503 2481 3583 5048 5801 7393 8687
0620 2548 3745 5051 5809 7396 8741
0961 2620 3859 5077 5835 7462 8932
0974 3064 4046 5138 5885 7672 9490
1196 3082 4057 5161 5898 7811 9502
1413 3105 4116 5278 5927 7846 9542
1429 3161 4137 5409 5975 7944 9994
1573 3237 4143 5515 6157 7959
1945 3396 4552 5526 6389 7979
1946 3440 4627 5569 6620 7995
1980 3536 4790 5582 6624 8023
2071 3538 4911 5648 6625 8095

DAY - VISHNU SERIES Dr No:213
1st Prize Rs.50000/- 168451
2nd Prize Rs.7000/- 85631
3rd Prize Rs.3500/-
23238 30148 30567 51795 51858
64530 66420 68562 86389 93707
4th Prize Rs.200/-
1142 1557 2302 2490 3321 4255 4561
4922 6257 7882
5th Prize Rs.100/-
0193 0916 1189 1638 3759 6114 7031
7337 7531 7697
6th Prize Rs.50/-
0300 1687 3222 4105 5905 6949 8402
0397 1732 3260 4113 5924 6974 8475
0455 1887 3294 4153 5958 6978 8613
0484 2009 3408 4333 5984 7046 8733
0497 2181 3526 4462 6018 7048 8872
0502 2301 3621 4660 6043 7053 9006
0524 2388 3686 4827 6157 7091 9378
0658 2638 3734 4917 6194 7100 9886
1036 2754 3771 5098 6509 7266 9918
1058 2789 3876 5129 6515 7589 9957
1083 2825 3934 5487 6549 7600
1112 2902 3989 5617 6567 7712
1250 2912 4015 5802 6660 7908
1283 2937 4037 5813 6889 7939
1404 3181 4038 5895 6898 8272

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:15/11/23

SWARNALAXMI SERIES Dr No:213
1st Prize Rs.50000/- 454625
2nd Prize Rs.7000/- 19346
3rd Prize Rs.3500/-
14258 18906 24745 34742 45685
69632 73345 83675 91264 99425
4th Prize Rs.200/-
1753 2333 3185 5652 7511 9071 9356
9407 9745 9778
5th Prize Rs.100/-
0799 2031 2507 2733 3120 3484 4485
4624 4674 6483
6th Prize Rs.50/-
0145 2197 3098 4727 5805 7167 8659
0180 2288 3125 4760 5809 7369 8758
0200 2320 3397 4837 5906 7531 8795
0857 2361 3486 4841 6052 7537 8978
1020 2375 3531 4850 6062 7593 9053
1057 2511 3567 4913 6126 7838 9114
1131 2522 3644 4956 6263 7901 9297
1331 2547 3814 5026 6385 7970 9495
1355 2614 3884 5116 6400 8074 9760
1611 2753 3907 5118 6523 8182 9995
1716 2755 3939 5310 6632 8219
1733 2758 3984 5349 6652 8421
1758 2761 4082 5364 6795 8525
1768 3052 4147 5467 6804 8554
2165 3065 4362 5729 6850 8648

DAY - LION SERIES Dr No:72
1st Prize Rs.50000/- 929359
2nd Prize Rs.7000/- 64982
3rd Prize Rs.3500/-
13465 24705 39326 45454 46367
59317 68947 75891 88423 96810
4th Prize Rs.200/-
0617 1358 1780 5081 6938 7275 7376
7951 7968 8071
5th Prize Rs.100/-
0761 3055 3287 5719 6260 6271 6589
7211 9006 9827
6th Prize Rs.50/-
0404 1660 2680 4770 6256 7460 9073
0409 1671 2922 4773 6265 7545 9146
0580 1693 2945 4790 6379 7612 9171
0803 1730 2955 4897 6390 7665 9215
0907 1742 3119 5029 6438 7884 9221
0988 1831 3528 5115 6461 7920 9242
1009 1841 3569 5258 6733 8066 9320
1024 1894 3577 5384 6791 8297 9366
1142 1904 3663 5474 6952 8383 9790
1272 1982 3706 5492 7011 8617 9968
1302 2052 3764 5782 7091 8637
1321 2171 3768 5853 7208 8708
1403 2174 3836 5929 7381 8784
1455 2359 4583 6022 7424 8925
1527 2476 4619 6172 7457 9072

# పోరాట యోధులు మన గిరిజన వీరులు

≫ ఏకలవ్య పాఠశాలల్లో ,24 గిరిజన ప్రాంతాల్లో స్థాపించబడ్డాయని తెలిపారు. ఈ సందర్భంగా మారుమూల పిహెచ్‌సి దారకొండకు రెడ్ క్రాస్ ద్వారా అందజేసిన అంబులెన్స్ ను గవర్నర్ ప్రారంభించారు. ఇదిలా ఉండగా ప్రసంగానికి ముందు గవర్నర్ తెలుగులో సంభోదించి అందర్నీ ఆకర్షించారు. మరో రెండు వాక్యాలు తెలుగులో మాట్లాడి ఆంగ్లంలో ప్రసంగాన్ని కొనసాగించారు. సభా ప్రాంగణానికి చేరుకునే ముందు సభాస్థలిలో ఒక మొక్కను నాటారు. అలాగే అక్కడ వన్ ధన్ మార్ట్, జిసిసి ఉజ్వల యోజన, సికిల్ సెల్ అనీమియా పరీక్ష కేంద్రం, చాయాచిత్ర ప్రదర్శన స్టాల్సును తిలకించారు. ఈ సందర్భంగా గవర్నర్ కు ఐటిడిఏ తరుపున జ్ఞాపికను బహుకరించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ గిరిజన సాంప్రదాయాలు, హక్కులు పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు చేపడుతున్నాయని చెప్పారు. స్వాతంత్ర సమర యోధులు భగవాన్ బిర్సాముండా జయంతి సందర్భంగా భారత ప్రధాని గిరిజనాభివృద్ధికి ఇంకా మరిన్ని కార్యక్రమాలు అమలు చేయడానికి ప్రధామ మంత్రి యోచన చేస్తున్నారని చెప్పారు. బిర్సాముండా ఆదివాసీల హక్కులు కోసం బ్రిటీష్ వారిపై పోరాటం చేసారని చెప్పారు. దేశంలో 115 గిరిజన జిల్లాలు ఉన్నప్పటికీ అల్లూరి సీతారామరాజు జిల్లా కు రాష్ట్ర గవర్నర్ ముఖ్య అతిదిగా విచ్చేసారని తెలిపారు. గిరిజన ప్రాంతం అభివృద్ధికి కొత్త జిల్లాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు పోడు పట్టాలిచ్చి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 13 వేల ఐదు వంత రైతు భరోసా అందిస్తున్నట్లు చెప్పారు. గిరిజన ప్రాంతంలో మెడికల్ కాలేజి నిర్మాణం చేసి గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. అలాగే జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అబివృద్ధి సంక్షేమ పధకాలను సమర్దవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. ఏజెన్సీలో కాఫీ సాగు, గిరిజన రైతులకు అటవీ హక్కు పత్రాలు పంపిణీ , రైతు భరోసా, ఉపాధి హామీ పనులు , రహదారుల నిర్మాణాలు , గృహ నిర్మాణ పధకాలను లబ్ధిదారులకు అందిస్తున్నామని చెప్పారు. జిల్లా లో మూడు ప్రచార వాహనాలు 430 గ్రామ పంచాయతీలలో పర్యటిస్తాయని చెప్పారు. జిల్లా లో 87 శాతం గిరిజన జనాబా ఉన్నారని చెప్పారు. రెండు లక్షల 50 వేల మంది పివిటిజి గిరిజనులున్నారని అన్నారు. అరకులోయ శాశన సభ్యులు చెట్టి ఫాల్గుణ మాట్లాడుతూ నియోజక వర్గంలో 600 కోట్ల తో 317 రోడ్లు నిర్మించామని చెప్పారు. ఇంజరి, బూసిపుట్టు , గిన్నెల కోట, కుంతర్ల వంటి మారుమూల గ్రామాలకు రోడ్లు నిర్మించామని తెలిపారు. డుంబ్రిగుడ మండలంలో 17 కోట్లతో మూడు వంతెలను నిర్మించినట్లు చెప్పారు. రెండు వందల సెల్ టవర్లు ను నిర్మించి మారుమూల గ్రామాలకు కమ్యూనికేషన్ సదుపాయాలు కలి ్పంచామన్నారు. కొత్తగా డిఎస్‌సి ని నిర్వహించాలని కోరారు. కార్య క్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ జల్లిపల్లి సుభద్ర, పాడేరు ఎమ్మెల్యే కె భాగ్యలక్ష్మి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు జె మురళి , సంయుక్త కలెక్టర్ జే శివ శ్రీనివాసుల, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్, ఎస్పీ తుహిన్ సిన్హా, ఎఎస్పి ధీరజ్, ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్ కాస్టింగ్ సహాయ సంచాలకులు మహ్మమద్ సఫి, ట్రైకార్ డైరెక్టర్ ఇ రవీంద్రబాబు, ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారులు వివిఎస్ ప్రభాకర్ రావు, ఎం వెంకటేశ్వరావు, డిఆర్‌పిఓ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపికి విజయశాంతి రాజీనామా

## 17న రాహుల్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్15:** రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీకి మరో షాక్ తగిలింది. ఇప్పటికే ఆ పార్టీ నుంచి మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి, మాజీ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి,ఏనుగు రవీందర్‌రెడ్డి తదితరులు కాంగ్రెస్ గూటికి చేరిన విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు ఆ జాబితాలోకి బిజెపి సీనియర్ నేత, మాజీ ఎంపీ విజయశాంతి చేరనున్నారు. తాజాగా బిజెపికి ఆమె రాజీనామా చేశారు.ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డికి తన రాజీనామా లేఖను పంపించారు. కాంగ్రెస్ నేతలు విజయశాంతితో ఫోన్‌లో మాట్లాడి కాంగ్రెస్ పార్టీలో చేరాల్సిందిగా సాదరంగా ఆహ్వానించినట్లు సమాచారం. పలువురు సీనియర్ నేతలు గురువారం ఆమె నివాసానికి వెళ్లి కాంగ్రెస్‌లో చేరాల్సిందిగా అధికారికంగా ఆహ్వానం పలుకుతారని సమాచారం. 17న రాహుల్‌గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రాహుల్ శుక్రవారం నుంచి తెలంగాణలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. తర్వాత ఆమె ఏఐసిసి జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు.

## వార్తాఫలం

**మేషం :** ఈ రోజు మీ శక్తికి మించిన కార్యక్రమాలు నిర్వహించ వలసి వస్తుంది. అధికంగా శ్రమిస్తారు.

**వృషభం :** గౌరవనీయ స్థానాలలోని వారితో సాన్నిహిత్యం ఏర్పడుతుంది. దైవ దర్శనం

**మిధునం :** స్థిరాస్తి వ్యవహారాలు సానుకూల పడతాయి. ఆర్థిక పరిపుష్టిని సాధించగలుగుతారు.

**కర్కాటకం :** నిజమైన శ్రేయోభిలాషులు ఎవరన్నది తెలుసుకొనగలుగుతారు.

**సింహం :** వ్యాపారస్తులకు మధ్యస్తంగా ఉంటుంది. అసత్యమైన ఆరోపణలను త్రిప్పికొట్టగలుగుతారు.

**కన్య :** ధైర్యసాహసాలను కనబరుస్తారు. దృఢసంకల్పంతో అడుగులు ముందుకు వేస్తారు.

**తుల :** కోర్టు కేసులు వాయిదాలలో ఉంటాయి. ఇతరుల నుండి వాగ్దానాలను తీసుకుంటారు.

**వృశ్చికం :** మీకు చెడు చేయాలనుకునే వారికి కాలం తగిన గుణపాఠం చెబుతుంది. బదిలీ సూచనలు.

**ధనుస్సు :** ఉన్నతాధికారుల మెప్పును సాధిస్తారు. బ్యాంక్ ఋణాలు మంజూరవుతాయి.

**మకరం :** మానసిక వత్తిడిని కలిగి ఉంటారు. ధన వ్యయాన్ని కలిగి ఉంటారు. అవకాశాలు లభిస్తాయి.

**కుంభం :** మనసుకు ఊరట కలిగించే శుభవార్తలను వింటారు. కీళ్ళనొప్పులు బాధించే సూచనలు.

**మీనం :** ఇంచుమించుగా అన్ని పనులు సానుకూల దిశలోనే ఉంటాయి. స్వగృహ యోగ సూచన.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# జగన్మోహన్‌రెడ్డి పాలనకు త్వరలోనే చరమ గీతం

## - మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు

**విశాఖపట్నం నవంబర్ 15, ప్రభాతవార్త** కడపలో కూడా పునాదులు కదులుతుంటే ప్రొద్దుటూరు ప్రవీణ్‌కుమార్ పై అక్రమ కేసులు మరువక ముందే పులివెందల ఇన్‌చార్జి బీ టెక్ రవి లు పై అక్రమ కేసులు , చంద్రబాబు నాయుడు అరెస్టుని ఖండిస్తూ ప్రజలు ఎలా రోడ్ పైకి వచ్చారో చూశాక కూడా




జగన్మోహన్‌రెడ్డికి బుద్ధి రాలేదని అతి త్వరలో జగన్మోహన్‌రెడ్డి పాలనకు చరమ గీతం పాడే రోజు వుందని మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. 10సంవత్సరాలు బెయిల్ పై వుండి ముఖ్యమంత్రి అయ్యాడు అని తన మురికి అందరిపై వుండాలి అనే ఉద్దేశ్యంతో చంద్రబాబునాయుడు పై అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేశారన్నారు. జగన్మోహన్‌రెడ్డికి అబద్రత భావం చాలా ఎక్కువ గా ఉందన్నారు. సంక్షేమ పథకాలు ప్రారంభించిన ఘనత టీడీపీకీ వుందన్నారు. సంపద సృష్టించి పేద వాడికి పంచాలి అనేది టీడీపీ ఆలోచన , సంపద సృష్టించి పేద వాడికి పంచాలి అనేది టీడీపీ ఆలోచన అని అన్నారు. సంపద వద్దూ అప్పులు చేసేద్దాం అనేది వైసీపీ నిర్ణయం సంక్షేమ పథకాలు అమలు పై సవాల్ ఎవరైన డిబేట్ కి రండి నవరత్నాలు 99శాతం అమలు చేశామని చెప్పడం బూటకం అని అమ్మ వడి ఎంత మంది వున్నా అందరికీ అని చెప్పి ఇప్పుడు ఒక్కరికే ఇస్తున్నారు. 15వేలు కు 2 వేలు తగ్గించారు. పెన్షన్ లు 200వుండగా 1800పెంచి 2000 చేసుకున్నాం....దానిని జగన్ 2750కి మాత్రమే పెంచారు. అందరికీ ఇళ్లు పేరిట 7000కోట్లు వైసీపీ నేతలు మింగేశారన్నారు. 16లక్షల మంది కి ఫీజ్ రీయెంబరె స్మెంట్ ఇస్తే జగన్ 9లక్షలు మందికి మాత్రమే ఇచ్చారన్నారు. మధ్యపాన నిషేదం కి తూట్లు పొడిచారు జలయజ్ఞం ఆనాడు చంద్రబాబు నాయుడు ఇరిగేషన్ కి 62వే లకోట్ల రూపాయలు టీడీపీ హయాంలో ఖర్చు పెట్టాం, ప్రతి సోమవారం పోలవరం కి కేటాయించిన 72శాతం పూర్తి చేస్తే జగన్ ప్రభుత్వం ఒక్క శాతం కూడా చేయలేదు. ఆరోగ్య శ్రీకి కూడా తూట్లు పొడిచారు. అర్నాబ్ గో స్వామి వంటి జర్నలిస్టుకి అనర్గళంగా సమాధానం చెప్పిన మా నాయకుడు లోకేష్ భాషపై జగన్ మోహన్‌రెడ్డి కామెంట్స్ చేయడం విడ్డూరంగా వుందన్నారు. జగన్ అయితే ఒక్క ప్రశ్నకకి కూడా సమాధానం చెప్పలేదు ఈనెల 27నాటికి హాస్పిటల్ ల బిల్లు లు పే చేయకపోతే ఆరోగ్య శ్రీ వైద్యం ఆపేస్తామని చెప్పారు. అంటే పరిస్థితి అర్థం అవుతుందన్నారు.ఏపీ హేట్స్ జగన్ పోస్టర్ ని ఆవిష్కరించిన టీడీపీ, జనసేన పార్టీలు టీడీపీ జనసేన ఉత్తరాంధ్ర సమన్వయక సమావేశం ఏర్పాటు చేశారు. ఆరు అంశాలు మ్యానిఫెస్టోలో పెట్టాం దాని ప్రకారం ఇంటి ఇంటికి తిరిగి ప్రచారం చేస్తాం అని అన్నారు రాష్ట్ర వ్యాప్తంగా 25లక్షల దొంగ ఓట్లు వున్నాయి, అని ఎలక్షన్ కమిషన్ చెప్పిందన్నారు. దీనిపై టిడీపీ జనసేన ప్రత్యేక దృష్టి సారించాం...అధికారులు కలుస్తాం దొంగ ఓట్లు తొలగించేలా చర్యలు తీసుకుంటాం అని వివరించారు.



## జీయర్‌ను కలిసిన పాపా రాయుడు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , నవంబర్ 15, ప్రభాతవార్త ః విజయవాడలో శ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్ స్వామిని ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల వికాస్ తరంగిణి అధ్యక్షులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్రి పాపా రాయుడు బుధవారం కలిశారు. స్వామి వారి తిరు నక్షత్రం సందర్భంగా స్వామి వారిని కలిసి ఆశీస్సులు అందుకున్నారు. జియ్యర్ స్వామి వారి జన్మస్థలం మండపేట మండలం ఆర్తమురు కావడంతో స్వామి వారు గ్రామ యోగక్షేమాలు పాపా రాయుడిని అడిగి తెలుసుకున్నారు. పేరు పేరున అక్కడి వారిని అడిగారు. గ్రామం సుభిక్షంగా ఉంటుందని జియ్యర్ స్వామి ఆశీర్వదించారు.

# తిరుమల సమాచారం

## స్వర్ణరథంపై సిరులతల్లి

**తిరుపతి,నవంబర్ 15 ప్రభాతవార్తప్రతినిధి :** శ్రీమహాలక్ష్మి అంశమైన తిరుచానూరులో కొలువైన పద్మావతిదేవి కార్తీకబ్రహ్మోత్సవాల్లో బుధవారం సాయంత్రం సిరులతల్లి స్వర్ణరథాన్ని అధిరోహించి భక్తులకు దర్శనభాగ్యమిచ్చారు. సంధ్యా సమయంలో చల్లటిగాలులు వీస్తుండగా స్వర్ణరథోత్సంపై శ్రీవారిదేవేరి పద్మావతి వేంచేపుచేసి దర్శనమివ్వడంతో మహిళా భక్తులు గోవింద నామస్మరణలతో భక్తిని చాటారు. దాసభక్తుల నృత్యాలు ఆకర్షణీయంగా కనువిందుచేశాయి. స్వర్ణరథంమీద కొలువుదీరి ఊరేగిన అమ్మవారిని దర్శించిన భక్తులు గోవిందనామంతో పునీతుల య్యారు. స్వర్ణరథాన్ని మహిళా భక్తులు అశ్వాలుగా లాగారు. స్వర్ణరథోత్సవంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సతీమణి, జెఇఒ వీరబ్రహ్మం దంపతులు,ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజన్, ఈఈ నరసింహ



మూర్తి, డిప్యూటీ ఈఈ రామ్మూర్తి, విజిఒ బాలిరెడ్డి, సూపరింటెండెంట్ వాణి, భక్తులు ,మహిళా ఉద్యోగినులు తదితరులు పాల్గొన్నారు.

## గరుడవాహనంపై గజలక్ష్మి



**తిరుపతి,నవంబర్ 15 ప్రభాతవార్తప్రతినిధి :** శ్రీవేంకటేశ్వరస్వామి దేవేరి శ్రీపద్మావతిఅమ్మవారు కార్తీక బ్రహ్మోత్సవాల్లో బుధవారం రాత్రి తనకెంతో ఇష్టమైన గరుడవాహనాన్ని అధిరోహించి భక్తులను కటాక్షించారు. 108వైష్ణవ దేశాలలో ఎంతో ప్రాధాన్యత ఉన్న గరుడసేవకు భక్తులు అశేషంగా తరలిరావడం పరిపాటి.పద్మావతి అమ్మవారు కొలువైన తిరుచానూరు ఆలయ మాడవీధులు భక్తులతో నిండిపోయాయి. వేలాదిమంది రావడంతో టిటిడి అధికారులు ,పోలీసులు ముందస్తు భద్రతా ఏర్పాట్లు చేయడంతో ప్రశాంతంగా ముగిసింది. గరుడవాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతలు, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజులు, విఎస్‌ఒ బాలిరెడ్డి, పాంచరాత్ర ఆగమసలహాదారుడు శ్రీనివాసాచార్యులు, కంకణభట్టార్ మణికంఠస్వామి, అర్చకులు బాబుస్వామి, వేంపల్లి శ్రీనుస్వామి ,భక్తులు పాల్గొన్నారు. ఈ రోజు ఉదయం సర్వభూపాల వాహనంపై సర్వాంతర్యామి అలిమేలుమంగ ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు.

## 23నుండి అలిపిరిలో శ్రీనివాస దివ్యానుగ్రహ విశేష హోమం

**తిరుమల,నవంబర్ 15ప్రభాతవార్తప్రతినిది** కలియుగ వైకుంఠవాసుడు శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన సప్తగిరులచెంత తిరుపతి అలిపిరిలోని సప్తగోప్రదక్షిణమందిరంలో ఈనెల 23నుండి నిర్వహించనున్న "శ్రీనివాస దివ్యానుగ్రహ విశేషహోమం"కోసం ఆన్‌లైన్‌లో టిక్కెట్లు విడుదల చేస్తోంది. తిరుమలతిరుపతిదేవస్థానం హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఆధ్వర్యంలో హిందూ సనాతన ధర్మప్రచారంలో భాగంగా 23వతేదీ నుండి నిరంతరాయంగా జరపతలపెట్టిన ఈ విశేష హోమంలో పాల్గొనే భక్తులు వెయ్యిరూపాయలు చెల్లించి టిక్కెట్ కొనుగోలుచేయాలి. ఇందుకు గురువారం మధ్యాహ్నం 2గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తున్న పరిమిత టిక్కెట్లను భక్తులు "టిటిదేవస్థానమ్స్.ఎపి.జిఒవి.ఇన్"వెబ్‌సైట్‌లో బుక్‌చేసుకోవాలి. ఒక టిక్కెట్‌పై ఇద్దరిని అనుమతినిస్తారు. తొలివిడతగా జరుపతలపెట్టిన ఈ శ్రీనివాస దివ్యానుగ్రహ విశేషహోమం నిరంతరాయంగా కొనసాగుతుంది. లోకక్షేమం ఆకాంక్షిస్తూ అలిపిరి సప్తగోప్రదక్షిణ మందిరంలో ఈ హోమం కోసం టిటిడి ఏర్పాట్లు చేస్తోంది. ఈ హోమం కోసం చేపట్టిన ఏర్పాట్లు, పనులను బుధవారం సాయంత్రం టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఎస్వీవేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, డిప్యూటీ సిఎఫ్ శ్రీనివాస్, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, ఉద్యానవనవిభాగం ఉపసంచాలకుడు శ్రీనివాసులు పాల్గొని పరిశీలించారు. హోమం నిర్వహణ, భక్తులు సాఫీగా కూర్చునేందుకు వీలుగా తగిన ఏర్పాట్లు చేపడుతున్నారు.

## ప్రేమ పేరుతో వేధింపులు ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య పోలీసుల అదుపులో నిందితుడు

**విశాఖ క్రైం - ప్రభాతవార్త** విశాఖలో ప్రేమ వేధింపుల కారణంగా ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. ఈ విషాధ ఘటన పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో సాయిరాం కాలనీలో బుధవారం తెల్లవారు జామున జరిగింది. స్థానికుల సమాచారం మేరకు విశాఖ నగరంలోని కొమ్మాది సాయిరాం కాలనీలో గుర్రం శ్రావణి తులసి (16) తల్లిదండ్రులతో ఉంటుంది. ఈమె చైతన్య కాలేజీలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతుంది. గత కొంత కాలంగా శ్రావణి తులసిని ప్రేమించాలంటూ భరత్ అనే యువకుడికి వేధిస్తూ వచ్చాడు. దీంతో ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు తమ కుమార్తె వెంట పడవద్దని భరత్‌ను మందలించారు. అయినప్పటికీ కూడా భరత్ పట్టించుకోకుండా శ్రావణి కళాశాలకు వెళ్లి వచ్చేటప్పుడు వెంటపడి వేధిస్తూ వచ్చాడు. దీంతో మనస్థాపానికి గురైన శ్రావణి బుధవారం వేకువ జామున ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యులు ఉదయం లేచి చూసే సరికి విగతజీవిగా తమ కుమార్తె వ్రేల్లాడుతూ ఉండడాన్ని గమనించారు. దీంతో పోలీసులకు సమాచారం తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న పీఎం పాలెం పోలీసులు మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. ఆత్మహత్యకు గల కారణాలపై మృతురాలి కుటుంబ సభ్యులు స్థానికులను పోలీసులు అడిగి తెలుసుకున్నారు.

## నేటి నుంచి తెలుగు రాష్ట్రాల మీదుగా శబరిమలై ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 15 ప్రభాతవార్త** కరళ రాష్ట్రంలోని శబరిమలైలో వెలసిన శ్రీ అయ్యప్ప స్వాములు వారి దర్శనార్థం వెళ్లే భక్తుల సౌకర్యార్థం రైల్వే శాఖ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. సదరన్ రైల్వే ప్రయాణికుల ముఖ్య ట్రాఫిక్ మేనేజర్, దక్షిణ మధ్య రైల్వే సంబంధిత ఉన్నతాధికారులకు రైళ్ల రాకపోకలను నిర్వహించేందుకు ఈ మ ఏరకు సమ్మతి కోరినట్లు అభిజ్ఞ వర్గాల సమాచారం. కాకినాడ నుంచి కొట్టయాం వెళ్లే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 16, 23, 30 తేదీల్లోను, డిసెంబర్ 7, 14, 22, 28, జనవరి 2024లో 04, 11, 18 తేదీల్లో ప్రతి గురువారాల్లోను, తిరుగు ప్రయాణంలో కొట్టయం నుంచి కాకినాడలో మధ్య తిరిగే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 18, 25, డిసెంబర్, 02, 09, 16, 23, 30, జనవరి 2024లో 6, 13, 20 తేదీల్లో ప్రతి శనివారాల్లో నడుపుతున్నట్లు తెలిపారు. సికింద్రాబాద్ నుంచి కొల్లాంల మధ్య తిరిగే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 19, 26 డిసెంబర్ 03, 10, 17, 24, 31 జనవరి 2024లో 07, 14 తేదీల్లో ప్రతి ఆదివారం బయల్దేరుతుండగా, తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి సికింద్రాబాద్‌కు వెళ్లే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 19, 26, డిసెంబర్ 03, 10, 17, 24, 31 జనవరి 2024లో 07, 14 తేదీల్లో ప్రతి ఆదివారాల్లో నర్సాపూర్ నుంచి బయల్దేరుతుండగా, తిరుగు ప్రయాణంలో ఈ నెల 20, 27, డిసెంబర్ 04, 11, 18, 25 జనవరి 2024లో 01, 08, 15 తేదీల్లో కొట్టయాం నుంచి నర్సాపూర్‌కు బయల్దేరుతుంది. మచిలీపట్నం నుంచి కొల్లాంకు బయల్దేరే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు డిసెంబర్ 02, 09, 16, 23, 30 జనవరి 2024లో 06, 13 తేదీల్లో ప్రతి



శనివారాల్లో మచిలీపట్నం నుంచి కొట్టాయంకు బయల్దేరుతుంది. తిరుగు ప్రయాణంలో కొట్టయం నుంచి మచిలీపట్నంకు వెళ్లేప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు డిసెంబర్ 04, 11, 18, 25 జనవరి 2024లో 01, 08, 15 తేదీల్లో ప్రతి సోమవారాల్లో బయల్దేరుతుంది. సికింద్రాబాద్ నుంచి కొల్లాంకు బయల్దేరే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 24, డిసెంబర్01, 08, 15, 22, 29 జనవరి 2024లో 05, 12, 19 తేదీల్లో సికింద్రాబాద్ నుంచి బయల్దేరుతుండగా, తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 25, డిసెంబర్ 02, 09, 16, 23, 30 జనవరి 2024లో 06, 13, 20 తేదీల్లో ప్రతి శనివారాల్లో కొల్లాం నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరుతుంది. కాచిగూడ నుంచి కొల్లాంకు బయల్దేరే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 15, 22, 29, డిసెంబర్ 06, 13, 20, 27, జనవరి 2024లో 03, 10, 17 తేదీల్లో ప్రతి బుధవారాల్లో కాచిగూడ నుంచి కొల్లాంకు బయల్దేరుతుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం న ఉంచి కాచిగూడ వెళ్లే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 17, 24 డిసెంబర్01, 08, 15, 22, 29 జనవరి 2024లో 05, 13, 20 తేదీల్లో ప్రతి శుక్రవారాల్లో కొల్లాం నుంచి కాచిగూడకు బయల్దేరుతుంది. విజయవాడ నుంచి క ఒట్టాయంకు బయల్దేరే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు డిసెంబర్ 01, 08, 15, 22, 29, జనవరి 2024లో 05, 12, 19 తేదీల్లో ప్రతి శుక్రవారాల్లో విజయవాడ నుంచి కొట్టాయంకు బయల్దేరుతుంది. ఆదిలాబాద్ నుంచి కొట్టాయంకు బయల్దేరే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు డిసెంబర్ 11, 18, 25, జనవరి 2024లో 01, 08, 15 తేదీల్లో ప్రతి సోమవారాల్లో ఆదిలాబాద్ ను ంచి కొట్టాయంకు బయల్దేరుతుంది. తిరుగు ప్రయాణంలో కొట్టాయం నుంచి ఆదిలాబాద్‌కు బయల్దేరే ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు డిసెంబర్ 13, 20, 27, జనవరి 2024లో 03, 10, 17 తేదీల్లో ప్రతి బుధవారాల్లో కొట్టాయం నుంచి ఆదిలాబాద్‌కు బయల్దేరుతుంది. నాందేడ్-కొల్లాం-నాందేడ్‌ల మ ధ్య కూడా శబరిమలైన ప్రత్యేక రైలు సర్వీసులను నడిపేందుకు కారిడార్ బ్లాక్ సాంకేతిక పనులు జరుగుతున్నందున ఈ రెండు రైలు సర్వీసులను ఈ రెండు మార్గాల్లో నడిపేందుకు సాధ్యం కాకపోవచ్చు అని రైల్వే వర్గాలు పేర్కొంటున్నాయి.

## కీటక విభాగం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ చలపతిరావుకు బాప్‌రెడ్డి అవార్డు

**అంబాజీపేట , నవంబర్ 15, ప్రభాతవార్త :** అంబాజీపేట డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన పరిశోధన కేంద్రం అధిపతి, కీటక విభాగం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎన్‌బివి చలపతిరావు బాప్‌రెడ్డి అవార్డు వరించింది. ఈమేరకు బుధవారం ఆయన ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్‌లో ప్లాంట్ ప్రొటెక్షన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (పీపీఎఐ) నిర్వహించిన ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ప్లాంట్ హెల్త్ మేనేజ్మెంట్ (ఐసీపీహెచ్‌ఎం) 2023 ఇన్నోవేషన్, సస్టైనబిలిటీ 50వ గోల్డెన్ జూబ్లీ అంతర్జాతీయ సదస్సు జరిగిందన్నారు. ఈ సదస్సులో సమగ్ర సస్యరక్షణ ద్వారా కీటక శాస్త్రంలో సమగ్రమైన ప్రయోగాలు చేసినందుకు, జీవ నియంత్రణ ప్రయోగాలను విజయవంతంగా అభివృద్ధి చేసినందుకు బాప్‌రెడ్డి అవార్డు లభించినట్లు చలపతిరావు తెలిపారు. నాలుగు రోజులు పాటు జరిగిన అంతర్జాతీయ సదస్సుకి వివిధ రంగాల్లో కృషి చేసిన దేశ, విదేశ




శాస్త్రవేత్తలు హాజరయ్యారన్నారు. హైదరాబాద్ ఏపీసీ అండ్ సెక్రటరీ టు గవర్నమెంట్, అగ్రికల్చర్ అండ్ కోఆపరేషన్ డిపార్ట్మెంట్ పీజేటీఎస్ఏయు వైస్ చాన్సలర్ ఎం.రఘునందనరావు చేతుల మీదుగా బాప్‌రెడ్డి అవార్డును అందుకున్నానన్నారు. ఈ కార్యక్రమానికి ఎఎన్‌జిఆర్‌యు వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్.శారదా జయలక్ష్మీదేవి, న్యూఢీల్లీ ఐసీఏఆర్ ఏడీజీ డాక్టర్ సునీల్ చంద్రదుబే, గురుగ్రామ్ ధనూక అగ్రిటెక్ లిమిటెడ్ ఛైర్మన్ ఆర్.జి అగ్రవాల్, బైయో ఆసిసిటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ డాక్టర్ కెఆర్‌కె రెడ్డి పాల్గొన్నారన్నారు. చలపతిరావుకు ఈ అవార్డు రావడం పట్ల స్థానిక పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు, భోదనేతర సిబ్బంది, కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## సంక్షేమ సారధి జగన్

### ధర్మాన కృష్ణదాస్

**శ్రీకాకుళం, నవంబరు 15 (ప్రభాతవార్త ప్రతినిధి)** ప్రజలకు సంక్షేమాన్ని అందించడంలో జగన్ నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందని శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ వైసీపీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. వైసీపీ సామాజిక సాధికార బస్సు యాత్ర బుధవారం శ్రీకాకుళం జిల్లాలోని నరసన్నపేట నియోజకవర్గంలో జరిగింది. దీనికి ముందు నియోజకవర్గ పరిధిలోని మబుగాంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కృష్ణదాస్ మాట్లాడుతూ నాలుగున్నరేళ్ళ పాలనలో వైసీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.

కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి మాట్లాడుతూ జగన్ సీఎం అయ్యాక శ్రీకాకుళం జిల్లా రూపురేఖలే మారిపోయాయన్నారు. ఉద్దానం కిడ్నీ రీసెర్చ్ సెంటర్, వంశధార ప్రాజెక్ట్, మూలపేట పోర్టు, ఉద్దానం మంచినీటి పథకం లాంటి కార్యక్రమాలతో శ్రీకాకుళం జిల్లా ప్రగతి పథంలో నడుస్తోందన్నారు.

## సోమవారాల్లో కార్తీకదీపోత్సవం

### 3వేలమంది గృహస్థులకు అవకాశం

**తిరుమల,నవంబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం హిందూ సనాతన ధర్మప్రచారంలో భాగంగా పవిత్రమైన కార్తీక మాసంలో వచ్చే సోమవారాల్లో కార్తీక దీపోత్సవాల ఏర్పాట్లు భక్తిభావం ఉట్టిపడేలా ఉండాలని టిటిడి జెఇఒ సదాభార్గవి అధికారులను ఆదేశించారు. ఈనెల 20వతేదీ తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనం వెనుక ఉన్న మైదానంలో కార్తీక దీపోత్సవాలు నిర్వహించనున్నామన్నారు. అలాగే నవంబర్ 27న కర్నూలులోని ఏపిఎస్‌పి మైదానంలో, డిసెంబర్ 11వతేదీ విశాఖపట్నంలోని ఆర్‌కె బీచ్‌లోని కాళీమాత ఆలయానికి ఎదురుగా దీపోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. రెండేళ్ళుగా దాతల సహకారంతో దీపోత్సవాలు నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది కూడా తిరుపతిలో 2వేలమంది, మిగిలిన రెండు చోట్ల 3వేలమంది గృహస్థభక్తులకు అవకాశం కల్పిస్తామని అంచనా వేస్తున్నామన్నారు. కార్తీకమాస సోమవారం దీపోత్సవాలు నిర్వహణపై బుధవారం పద్మావతి విశ్రాంతి గృహంలో తిరుమల ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, డిప్యూటీ ఇఒలు లోకనాథమ్, సుబ్రమణ్యం, విజిఒ బాలిరెడ్డి, ధార్మికప్రాజెక్టుల ప్రోగ్రామ్‌అధికారి రాజగోపాల్, డిప్యూటీ సిఎఫ్ శ్రీనివాస్, ఉద్యానవనవిభాగం డిడి శ్రీనివాసులుతో కలసి ఆమె సమీక్షించారు. పవిత్రమైన కార్తీకమాసంలో భక్తితో నిర్వహించే దీపోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తు లకోసం ఎస్వీబిసిలో ప్రత్యక్షప్రసారం చేస్తుందన్నారు. ఆయా రోజుల్లో సాయంత్రం 5.30గంటలకు స్వస్తితో దీపోత్సవం ప్రారంభమవుతుందని, అనంతరం దీప ప్రశస్తి, విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, విష్ణు సహస్రనామ పారాయణం, మహాలక్ష్మిపూజ, దీప లక్ష్మి నృత్య రూపకం, చివరగా కుంభ హారతితో రాత్రి 8.30 గంటలకు దీపోత్సవం ముగుస్తుందని వివరించారు. ఈ కార్యక్రమాలు సజావుగా జరిగేలా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.

## సమస్యలపై క్షేత్రస్థాయిలో ఐక్య పోరాటం

### - టిడిపి, జనసేన ఆత్మీయసమావేశంలో నేతలు

**తిరుపతి,నవంబర్ 15 ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్రప్రజల ఆకాంక్ష, ఆశయాల మేరకు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై నిరంతరం ప్రజాక్షేత్రంలో పోరాటం చేయకతప్పదని టిడిపి, జనసేన పార్టీల నేతలు ఉద్ఘాటించారు. రాష్ట్రంలో అధికారంలో వున్న వైసిపి నాలుగున్నరేళ్ళ పాలనలో ప్రజలు అనేక సమస్యలతో సతమవుతున్నారని, స్థానికంగా సమస్యలపై నిలదీస్తే, అక్రమ కేసులు భయపెడుతున్నారని చర్చించారు. టిడిపి,జనసేన పార్టీల ఐక్యకూటమి అనంతరం తొలిసారిగా బుధవారం తిరుపతిలోని టిడిపి కార్యాలయంలో ఆత్మీయసమా వేశమ య్యారు. టిడిపి నుండి ఇన్‌ఛార్జిలు సుగుణమ్మ, నరసింహ యాదవ్, రాష్ట్ర,జిల్లాస్థాయి కమిటీ నాయకులు పుష్పావతియాదవ్, దంపూరిభాస్కర్, బుల్లెట్ రమణ, వట్టికుంట చిన్నబాబు, శ్రీధర్‌వర్మ, సురేంద్ర కుమార్, ఆర్‌సి మునికృష్ణ, ఊట్లసురేంద్ర నాయుడు, డాక్టర్ బాల సుబ్రమణ్యం, ఆర్‌పి శ్రీనివాసులు, కంకణాల రజినీకాంత్‌నాయుడు, ఆనంద్ గౌడ్, మహేశ్‌యాదవ్, జనసేనడాక్టర్ హరిప్రసాద్, కిరణ్‌రాయల్, రాజారెడ్డి, సింధుజ పాల్గొన్నారు.

## అంతర్జాతీయ తెలుగు మహాసభలకోసం గవర్నర్‌కు ఆహ్వానం

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** రాజమహేంద్రవరంలో వచ్చే ఏడాది జనవరి 5,6,7 తేదిల్లో అంతర్జాతీయ మహాసభలను ఆంధ్ర సారస్వత పరిషత్ సంస్థ నిర్వహిస్తోంది.ఈ సభలకు ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్‌ను ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరుకావాల్సిందిగా ఆయన స్వయంగా కలుసుకుని పరిషత్ అధ్యక్షులు గజల్ శ్రీనివాస్ ఆహ్వానించారు.ఈ సభలను చైతన్య విద్యాసంస్థలతో కలిసి పరిషత్ సంయుక్తంగా నిర్వహిస్తుందని ఆయన గవర్నర్‌కు వివరించారు. "ఆంధ్రమేవ జయతే" అనే నినాదంతో నిర్వహిస్తున్నామని తెలిపారు.శ్రీరాజరాజనరేంద్రుల వారి పట్టాభిషేక మహోత్సవ సహస్రాబ్ది సందర్భంగా ఈ తెలుగు మహాసభలును రాజమహేంద్రవరంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సభల పట్ల గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్ ఆసక్తిని కన్పరిచినట్లు గజల్ శ్రీనివాస్‌తో పాటు ఆయనను కలుసుకున్న చైతన్యరాజు తెలిపారు.తెలుగు మహాసభల్లో నిర్వహించే అనేకాంశాలను గవర్నర్‌కు వివరించామని,ఈ కార్యక్రమాలకు అన్ని విధాలుగా సహకరిస్తున్న చైతన్యరాజును గవర్నర్ అభినందించారు.గజల్ శ్రీనివాస్ తెలిపారు,



అంతర్జాతీయ తెలుగు మహాసభలకు గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ఆహ్వానిస్తున్న గజల్ శ్రీనివాస్

## సీనియర్ అధ్యాపకుడు,పాత్రికేయుడు సూర్యదేవర సుబ్బారావు మృతి

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:**సీనియర్ జువాలాజీ అధ్యాపకుడు, పాత్రికేయుడు,న్యాయవాది సూర్యదేవర సుబ్బారావు(75) బుధవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.జంతు శాస్త్రంలో అధ్యాపకుడైన సూర్యదేవర సుబ్బారావు నందిగామ కెవిఆర్ కళాశాలల్లో సుదీర్ఘకాలం పనిచేసారు. పదవి విరమణ అనంతరం జీడీఎంఎం కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేసారు.ఆయన జంతు శాస్త్రంలో రాసిన పలు వ్యాసాలు, ఇతరాలు ఎంసెట్ విద్యార్థులకు ఉపకరణగా ఉండేవి. అధ్యాపకునిగా పనిచేస్తునే ఒక ఆంగ్లదిన పత్రికకు కాలమిస్ట్‌గా, కరస్పాండెంట్‌గా పనిచేసారు. కొంత కాలంగా ఆయన స్థానిక న్యాయస్థానాల్లో అడ్వోకేట్‌గా సేవలు అందిస్తున్నారు. ఆయన ఈ రోజు ఉదయపునడకకు వెళ్ళి వస్తుండా ఒక యువకుడు ద్విచక్రవాహనంపై వేగంగా వచ్చి ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారు. ఆయనను హుటాహుటిన విజయవాడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.ఆయన అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు.భారత పూర్వపు ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడుతో సహా పలువురు ప్రముఖులు సన్నిహితులు. సూర్యదేవర మృతిపట్ల ఆయన విద్యార్ధి స్థానిక ఎంఎల్ఏ డాక్టర్ మొండితోక జగన్మోహనరావు, ఎంఎల్‌సీ డాక్టర్ అరుణ్‌కుమార్,స్థానిక అధ్యాపక,న్యాయవాదుల.పాత్రికేయ,విద్యార్ధి ,నడక మిత్రుల సంఘాలు తీవ్ర విచారాన్ని వ్యక్తం చేసాయి.

**విశాఖపట్నం, నౌకా ఆర్మమెంట్ డిపో యొక్క C.నం. 2250 స్టోర్ కీపర్ శ్రీ పి. ప్రభాకర్‌కు నోటీసు**

1. ఇందుమూలముగా శ్రీ పి.ప్రభాకర్, C.నం. 2250, స్టోర్ కీపర్, S/o పి.బాలన్న నివాసం తలారిసింగ్ గ్రామం, చింతల వీధి పోస్ట్, పాడేరు మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారి నోటీస్ తెలియచేయునది ఏమనగా అతడు సెలవుకు ముందు ఆమోదం/ఎటువంటి సమాచారం లేకుండా 11 మే 2023 నుండి నేటి తేదీ వరకు గైర్‌హాజరయివున్నారు.

2. NAD(V) ప్రారంభంలోనే, VA/1409/NI తేదీ 01 జులై 2023 తేదీ ఉత్తరం, అతని ప్రస్తుత నివాసం అనగా NAD రెసిడెన్షియల్ కాలనీ, క్వార్టర్ నం. 239/4, NAD పోస్ట్, విశాఖపట్నం వద్దకు పంపబడింది. మరియు అది అన్‌డెలివర్డ్‌గా తిరిగి వచ్చింది. ఆ వెంటనే నం. VA/1550/PPB తేదీ 02 ఆగస్టు 2023 మరొక ఉత్తరం, అతని పి.ప్రభాకర్, S/o పి.బాలన్న, స్టోర్ కీపర్, తలారిసింగ్ గ్రామం, చింతల వీధి పోస్ట్, పాడేరు మండలం, అల్లూరి సీతారామరాజు జిల్లా, ఆంధ్రప్రదేశ్ శాశ్విత చిరునామాకు రిజిస్టర్డ్ పోస్ట్ ack dueతో, తక్షణ ప్రభావంగా డ్యూటీకి రిపోర్టు కావలసినదిగా ఆదేశిస్తూ పంపబడింది. అయినప్పటికీ అతడు తక్షణ ప్రభావంగా డ్యూటీకి రిపోర్టు కాలేదు మరియు నేటి వరకు అతడు ఎక్కడ ఉన్నదీ సమాచారం తెలుపలేదు.

3. శ్రీ పి.ప్రభాకర్, స్టోర్ కీపర్ C.నం.2250కు ఇందుమూలముగా నోటీస్ ఇవ్వడమైనది మరియు తక్షణమే డ్యూటీలకు రిపోర్టు చేయవలసినదిగా ఆదేశించడమైనది. విఫలమైతే CCS (CC&A) నిబంధనలు, 1965 అనుసరించి సరియైన పరిగణనగా అవసరమైన క్రమశిక్షణా చర్యకు ఉపక్రమించవలసి వుంటుందని నోటీస్ ప్రకటించడమైనది.

ఫైల్ : VA/1550/PPB సం/-చీఫ్ జనరల్ మేనేజర్
తేదీ : 04 నవంబర్ 2023 NAD(V)
CBC 10702/11/0082/2324

వార్త


లోకజ్ఞానంతో కూడిన అనుభవమే అదృష్టం.

- మాథ్యూగ్రీన్

# అమలుకు నోచుకోని చట్టాలెందుకు?


మానవజాతిని పట్టిపీడిస్తున్న మద్యపానం, ధూమపానాన్ని పారద్రోలే విషయంలో పాలకులకు ఆరాటమేకానీ పోరాటం త్రికరణశుద్ధి లేదనేచెప్పాలి. ఈ రెండు వ్యసనాలు ఎన్నో కుటుంబాలను ఛిద్రం చేస్తున్నాయి. దేశవ్యాప్తంగా కోట్లాది మంది మంచానికే పరిమితమై కృంగి కృశించి పోతున్నారు. లక్షలసంఖ్యలో మరణాలు సంభవిస్తున్నాయి. ఎన్ని అనర్థాలు జరుగుతున్నాయో,ఎంతటి మారణహోమం సృష్టిస్తున్నాయో పాలకులకు తెలియందికాదు. చట్టాలు చేస్తున్నారు. ఉపన్యాసాలు ఇస్తున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రకటనలు ఇస్తున్నారు. కానీ త్రికరణశుద్ధిగా వీటిని నియంత్రించేందుకు ప్రయత్నం చేయడం లేదు. కొందరిని కొంతకాలం మోసం చేయొచ్చు. అందరిని కొంతకాలం మోసం చేయొచ్చు కానీ అందరిని ఎల్లకాలం మోసం చేయాలంటే అది భ్రమే అవుతుంది. అలా ప్రజలను మోసం చేసినవారు, వేధించిన వారు ఎందరో చక్రవర్తులు,రాజులు కాలగర్భంలో కలిసిపోయారు. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి ప్రజావసరాలను గుర్తించి ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకొని వారి ఆదరాభిమానం పొంది వారి హృదయాల్లో చిరస్థాయిగా స్థానం సంపాదించుకున్న నాయకులెందరో ఉన్నారు. మద్యం విషయంలో ఆదాయాన్ని పెంచుకునేందుకు పాలకులు వ్యవహరిస్తున్న తీరు ప్రజాస్వామ్యవాదుల్లో ఆవేదన వ్యక్తమవుతున్నది. మద్యం సరే. సారాను నిషేధించారు. కానీ ఏమాత్రం అమలవుతున్నదో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. తెలుగు రాష్ట్రాల్లో మంచినీరు దొరకని గ్రామాలు ఉన్నాయేమోకానీ సారా దొరకని గ్రామం లేదు. గుడుంబ, నాటుసారా ఒక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. అక్రమ సారాను నిరోధించలేక చీప్ లిక్కర్లను ప్రవేశపెట్టారు. బెల్ట్‌షాపుల పేరుతో చీప్ లిక్కర్‌ను సరఫరా చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో అమ్ముడవుతున్న మద్యంలో అధికశాతం చీప్‌లిక్కరే. ఈ చీప్ లిక్కర్ తాగి లక్షలాది మంది రకరకాల వ్యాధులకు లోనవుతున్నారు. దేశంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో అధిక శాతం వాహన చోదకులు మద్యం మత్తులోనే ఉన్నట్లు దర్యాప్తులలో వెలుగు చూసింది. ఇక హత్యలు, అత్యాచారాలు లాంటి తీవ్ర నేరాలకు పాల్పడినవారిలో అధికశాతం మద్యం మత్తులో ఉన్నవారేననేది పోలీసుల గణాంకాలే వెల్లడిస్తున్నాయి.వీటన్నింటిని విస్మరించి మద్యాన్ని ప్రోత్సహించడం ఏమాత్రం సమంజసమో విజ్ఞతతో ఆలోచించాలి. ఒకనాడు వందల్లో ఉన్న ఆదాయం నేడు వేలాది కోట్లకు చేరుకున్నది. రాబోయే యేడాది ఒక్క తెలంగాణలోనే నలభైవేల కోట్ల రూపాయలకుపైగా మద్యం ఆదాయం ఉండవచ్చునని అంచనాలు వెలువడుతున్నాయి. మద్యపానం, ధూమపానం రెండూ మానవజాతిని పట్టిపీడిస్తున్న భూతాలు. మద్యపానాన్ని ఆదాయం కోసమే పెంచిపోషిస్తున్నట్లు పెద్దలు ధూమపానాన్ని నియంత్రించేందుకు కొన్ని చర్యలు చేపడుతున్నారు. నిబంధనలు పెడుతున్నారు. అవేమీ వీటిని నిరోధించలేకపోతున్నాయి. మద్యపానం కంటే ధూమపానం ప్రజారోగ్యానికి అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్నది. ఊపిరితిత్తుల కేన్సర్, గుండెజబ్బులు లాంటి ఎన్నో వ్యాధులకు ధూమపానం కేంద్ర బిందువుగా మారుతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా కేన్సర్‌ను విస్తరింపచేయడంలో ధూమపానం అగ్రస్థానంలో ఉందని చెప్పొచ్చు.పొగతాగేవారే కాదు వారుతాగి వదిలిన పొగను పీల్చే చుట్టుపక్కల ఉన్నవారు కూడా రకరకాల వ్యాధులకు లోనవుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా 130కోట్ల మందికిపైగా ధూమపానంలో మునిగితేలుతున్నారని అంచనా. భారతదేశానికి సంబంధించి ఇరవైకోట్ల మందికిపైగా పొగాకుకు అలవాటుపడ్డారు. బీడీలు, సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్ల వయసులోనే పొగ తాగడం ఆరంభంకావడం ఆందోళన కలిగించే అంశం. సిగరెట్ పొగలో నాలుగువేల ఎనిమిదివందలకుపైగా ప్రమాదకర విషవాయువులు ఉన్నాయని, అవి అనేక రోగాలకు కారణాలవుతున్నాయని వైద్యనిపుణులు ఏనాటి నుంచో హెచ్చరిస్తూనే ఉన్నారు. పొగాకును నిషేధించేందుకు గత రెండు దశాబ్దాలుగా ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. చట్టాలు చేస్తున్నారు.బహిరంగ ప్రదేశాల్లో పొగ తాగడం నిషేధించే ఉత్తర్వులు కూడా జారీ చేశారు. కానీ అవేమీ అమలు కావడం లేదు. ఎవరు అమలు చేస్తారో స్పష్టత లేదు. ఆ చట్టంలో కూడా ఎన్నో లొసుగులు ఉన్నాయి. దీనికితోడు ఈ బీడి పరిశ్రమ ప్రత్యక్షంగానో పరోక్షంగానో కోట్లాదిమందికి బతుకు తెరువుఇస్తున్నమాట కాదనలేని సత్యం. అడవుల్లో ఉన్న లక్షలాదిమంది గిరిపుత్రులకు బీడీఆకుల సేకరణ ప్రధాన ఆదాయ వనరుల్లో ఒకటి. కొన్ని శతాబ్దాలుగా అదొక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. ఈవాస్తవాలు పట్టించుకోకుండా బీడీ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రయత్నం చేయడం అవివేకం అనిపిస్తున్నది. పొగాకు సాగుపై ఆధారపడి లక్షలాది మంది జీవనం సాగిస్తున్నారు. యేటా దాదాపు నలభైవేల కోట్ల రూపాయలపైగా పొగాకు వ్యాపారం జరుగుతున్నది. మరెంతోమంది కూలీలు పొగాకు సాగుపై ఆధారపడి ఉన్నారు. ఈ కుటుంబాలు వీధిపాలు కాకుండా చూడాల్సిన బాధ్యతను పాలకపెద్దలు విస్మరించి కాగితాల్లో నిషేధాన్ని ప్రకటించి చేతులు దులుపుకున్నారు. అందుకే అది ఆచరణకు నోచుకోవడం లేదు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే జీవనోపాధి కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయం చూపి పొగాకు ఉత్పత్తులను, అమ్మకాలను, వినియోగాన్ని భూటాన్ దేశంలోలాగా పూర్తిగా నిషేధించాలి. దీనికి అప్పుడే పరిష్కారం దొరుకుతుంది. ధూమపానానికి కొంతవరకైనా ఫుల్‌స్టాప్ పెట్టించినవారవుతారు. అంతేకానీ ఆచరణ సాధ్యంకాని, అమలు చేయలేని చట్టాలు చేస్తే ప్రభుత్వమే నవ్వులపాలుకాక తప్పదు.

మనలోని సహజశక్తులే మన అనారోగ్యానికి నిజమైన ఔషధాలు.



హిపోక్రేట్స్

ఒక కంటితో నిద్రపోతూ మరో కంటితో శత్రువులను కనిపెట్టి ఉండే ఎలుగుబంటిలా రాజు శత్రువుల పట్ల ఎప్పుడూ జాగ్రత్తగా ఉండాలి.



శ్రీ కృష్ణదేవరాయలు

## ప్రజావాక్కు



### మొక్కలు నాటేందుకు జాతీయ సెలవు

తూర్పు ఆఫ్రికాఖండ దేశమైన కెన్యా పర్యావరణ పరిరక్షణలో ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచింది. దేశ విస్తీర్ణంలో ప్రస్తుతం ఏడు శాతంగా ఉన్న అడవులను రాబోవు పదేళ్లలో 10 శాతానికి పెంచడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇందులో భాగంగా ఈ నెల13న దేశవ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో దేశ ప్రజలందరూ విధిగా పాల్గొనడానికి ఆరోజును జాతీయ సెలవుదినంగా ప్రకటించింది. కెన్యా ప్రభుత్వం 2032 నాటికి దేశవ్యాప్తంగా 15 బిలియన్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. ప్రతి కెన్యాపౌరుడు కనీసం రెండు మొక్కలు విధిగా నాటాలని పర్యావరణ మంత్రి పిలుపునిచ్చారు. పర్యా వరణ మార్పులు, అడవుల నరికివేత, వాయుకాలుష్యం, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు తదితర సమస్యల నుంచి కొంత మేర బయటపడడానికి ఈ మొక్కలు నాటే కార్యక్రమం ఎంతగానో ఉపకరిస్తుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరుజిల్లా

### డిఎస్సీ నోటిఫికేషన్ ఇంకెప్పుడు?

ప్రభుత్వం ఏర్పడి నాలుగున్నర యేళ్ల పూర్తయినా ఇప్పటి వరకు ఒక్కడిఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించకపోవడం నిరుద్యోగులను ఆందోళనలో ముంచివేసింది. వయస్సు మీరి అభ్యర్థులు ఏంచేయాలో తెలియని పరిస్థితిలో ఉన్నారు. అదిగో ఇదిగో అంటూ విద్యాశాఖ మంత్రి పొంతనలేని మాటలు, ఎన్నికల ముందు జగన్మోహన్‌రెడ్డి మెగా డిఎస్సీ అంటూ ఇప్పుడు నోరు మెదపకపోవడం, కనీసం మినీడిఎస్సీ అయినా ప్రకటించకపోవడం తో నిరుద్యోగ అభ్యర్థులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. 2024 ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని అయినా టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ తక్షణమే విడుదల చేయాలి.

-తూలుగు రమణారావు, విజయనగరం జిల్లా

### ఆలోచించి ఎన్నుకోండి!

రాజకీయాలు ప్రజాస్వామ్యంలో చాలాకీలకమైనవి. డెమోక్రసీగురించి అందరికీతెలియాలి.రాజకీయ పార్టీలు తమకు మేలు చేయాలని అందరూ కోరుకుంటారు. కేవలం కాలయాపనచేసి, దిగిపోయి ఎక్స్ ఎమ్మెల్యే, మినిస్టర్ అని చెప్పుకునే వారికి చెల్లుచీటిపడాలి. నిరుద్యోగం, పేదరికం, నిరక్షరాస్యతతో దేశం ముందుంది.ఆత్మహత్యలు, హత్యలు కూడా లెక్కలేనన్ని జరుగుతున్నాయి. ప్రజా సమస్యలను పట్టించుకునే నాయకులను మాత్రమే ఎన్నుకోవాలి.

- ఎం.చంద్రకాంత్‌గౌడ్, హైదరాబాద్

### ఉపాధ్యాయుల కుటుంబాలను ఆదుకోవాలి

కొవిడ్ కారణంగా మరణించిన ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయుల కుటుంబాలకు మానవతా కారణాలతో కుటుంబంలో అర్హతగలవ్యక్తికి కారుణ్య నియామకాల అవకాశంఇవ్వాలి.ఈ యేడాది జులైలో ఆంధ్రప్రదేశ్‌ప్రభుత్వం సాధారణ పరిపాలన శాఖ వారి ఉత్తర్వులు 1473ప్రకారం మరణించిన ఉద్యోగుల కుటుంబాలలో అర్హతగల వారికి గ్రామ, వార్డు సచివాలయాల్లో కారుణ్య నియామకాలు ఇచ్చేందుకు అవకాశం కల్పించింది. కాని ఆదర్శ పాఠశాలలకు వర్తింపచేయడంలో సాంకేతిక కారణాలు అడ్డు తగులుతున్నాయి.తగు సవరణలద్వారా ఆదర్శపాఠశాలల ఉపాధ్యాయులు కుటుంబాలకు కూడా కారుణ్య నియామకాలు వర్తింపచేసే అవకాశాన్ని ప్రభుత్వంఇవ్వాలి. 164 ఆదర్శపాఠశాలలు ప్రస్తుతం రాష్ట్రప్రభుత్వం ఆధీనంలోనే నడుస్తున్నాయి. ఇందులో రెగ్యులర్ ప్రిన్సిపల్స్ పిజిటిలు, టిజిటిలు డిఎస్‌సీ ద్వారా ఎంపికైన సిబ్బంది పనిచేస్తున్నారు. 2014 నుండి 2023 మధ్యకాలంలో ఇతర కారణాలతో చనిపోయిన సిబ్బంది కుటుంబాలు కూడా కారుణ్యనియామకాల కోసం ఎదురు చూస్తునారు.

-బడగల సురేశ్, శ్రీకాకుళంజిల్లా

### మెరుగైన సేవలు అందించాలి

సెల్‌ఫోన్ కంపెనీలు ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో పూర్తిగా విఫలమవుతున్నాయి.ప్రతి సెల్‌ఫోన్ కంపెనీలు రీచార్జ్ ఛార్జీలు పెంచి వేస్తున్నాయి. రీచార్జ్ పేరుతో అధిక డబ్బులు వస్తున్నప్పటికీ సేవలు అందించడంలో విఫలమవుతున్నాయి. వినియోగదారులు పెరిగిపోవడంతో సెల్ సిగ్నల్స్ అందకపోవడం, మొబైల్ ఫోన్ ఆన్‌లో ఉన్నప్పటికీ స్విచ్ ఆఫ్ అని కూడా వస్తుంది.పెరుగుతున్న సెల్‌ఫోన్ వినియోగదారులను దృష్టిలో ఉంచుకొని అందుకు తగ్గట్టు సెల్‌టవర్లు పెంచి మెరుగైన సేవలు అందిస్తే హర్షించదగ్గ విషయం అవుతుంది.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### ప్రజల కోసం పనిచేయాలి

ప్రతి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసంపనిచేయాలి. తమ సొంతలాభాల కోసంకాదు. చాలామంది మంత్రులు కోట్లాది రూపాయలు ప్రజలధనాన్ని కొల్లకొట్టి వారి పొట్టనింపుకుంటున్నారు. నిరుద్యోగులకు ఉపాధి పథకాలు, వితంతువు పింఛన్లు వగైరా వారికి అందకుండా మధ్యలోనే స్వాహా చేస్తున్నారు. ఇలావారు పదవిపోయినప్పుడు ఇవి బయటకు వస్తున్నాయి. పదవిలో ఉండగా పెద్ద మనుషుల్లా చెలామణి అవుతున్నారు. పాలకుల ధోరణిలో మార్పు రావాలి.

-ఇ.వి సుందరి, కంచరపాలెం, విశాఖపట్నం

# పెరుగుతున్న కాలుష్యాలతో జీవ మనుగడకు ముప్పు!

*హరిత వాయువుల విడుదలకు కారణమయ్యే పరిశ్రమలను మూసి వేయాలి. పరిశ్రమల నుండివచ్చే వాయుకాలుష్య కారకాలను తగ్గిం చేటట్లు చూడాలి. పరిశ్రమలపై కార్బన్ పన్నులు విధించాలి. రసా యన ఎరువులవాడకం తగ్గించాలి.పరిమితికి మించి గనులు తవ్వ కూడదు. మొక్కలను పెంచాలి. అడవుల నిర్మూలను అడ్డుకోవాలి. కాగితం వాడకం తగ్గించి డిజిటల్ రంగానికి మారాలి. సింగిల్ యూజ్ ప్లాస్టిక్లను నిషేధించాలి. నీటి కాలుష్యాన్ని ఆపాలి.నదులు అనుసంధానం చేయడం వలన వరదలు తగ్గించవచ్చు. ఘన వ్యర్థాల నిర్వహణపై ప్రజల్లో చైతన్యం కలిగించాలి. పర్యావరణ పరిరక్షణపై విస్తృత ప్రచారం కొనసాగించాలి. అందరూ సామాజిక బాధ్యతగా పర్యావరణాన్ని ఆరోగ్యంగా ఉంచాలి.*

దుంగ జయరాం

జీవం ఉన్న మనుషులు, జంతువులు, మొక్కలతోపాటుగా జీవం లేని గాలి, నీరు, నేల, వాతావరణాల సమాహారాన్నే పర్యావరణం అని అంటారు. మన చుట్టూ ఉండే పర్యావరణం ఎంత ఆరోగ్యంగా ఉంటే మనం శారీరకంగా, మానసికంగా అంత ఆరోగ్యంగా ఆనందంగా ఉంటాం.ఒక నిర్దిష్ట ప్రాంతం రసాయన, భౌతిక, సాంస్కృతిక వాతావరణాన్ని ఆప్రాంత పర్యావరణం ఆరోగ్యం అని అంటారు. ఇది ఆ ప్రాంత కాలుష్యస్థాయి, జీవావరణంలో వైవిధ్యం పరిశుభ్రమైన తాగునీరు అందుబాటు, పారిశుధ్యం పరిస్థితులు, వ్యవసాయ ఉత్పాదకత మీద ఆధారపడి ఉంటుంది. మానవాళి జీవనానికి పర్యావరణానికి దగ్గర సంబంధం ఉంది. ఆరోగ్యం అనేది ప్రజారోగ్యంలోని అతిపెద్ద రంగాలలో ఒకటి. ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ సమస్యలకారణంగా ప్రతి సంవత్సరం ఒక కోటి అరవై లక్షలకుపైగా మరణాలు సంభవించడమే గాక 100 కంటే ఎక్కువ అనారోగ్యాలు నేరుగా పర్యావరణ ఆరోగ్య సమస్యలతో ముడిపడి ఉంటాయని, కనీసం 155దేశాలు తమ పౌరులకు జాతీయ చట్టం లేదా అంతర్జాతీయ ఒప్పందాల ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవించే హక్కును కలిగి ఉన్నా కూడా భూమి, వాయు, జల, రసాయనిక కాలుష్యం వంటి పర్యావరణ ప్రమాదాలతో ముడిపడి ఉన్న సమస్యలతో ప్రపంచవ్యాప్తంగా మొత్తం మరణాల్లో 23శాతం మరణాలు సంభవిస్తున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికలో నివేదించబడింది. పర్యావరణంలో మార్పులు ప్రజల జీవనోపాధి, ఆహార భద్రతకు ముప్పుతెస్తుంది. గత పదిసంవత్సరాల నుండి చూస్తే వాతావరణం వేడి పెరుగుతూవస్తుంది. శిలాజ ఇంధనాల వాడకం పెరిగిన కారణంగా భూతాపం పెరుగుతోంది. ఈ యేడు ప్రపంచ సగటు ఉష్ణోగ్రత 1.15 డిగ్రీల సెంటీగ్రేడ్ పెరిగింది. అడవులు తగలబడడం, అకాల వరదలు, తుఫానులు, సాధారణం అయిపోయాయి. పర్యావరణంలో మార్పులు సూక్ష్మజీవుల మనుగడను ప్రభావితం చేయడమే కాకుండా వైరస్‌ల వ్యాధిని సులభతరం చేస్తుంది.180 దేశాల పర్యావరణ పనితీరుకు సంబంధించి యేల్, కొలంబియా విశ్వవిద్యాలయాలు 40 సూచీల ప్రామాణికంగా ఆయా దేశాల ర్యాంకులను ప్రపంచ పర్యావరణ పనితీరు సూచీ (ఎన్విరాన్మెంటల్ పెర్ఫార్మెన్స్ ఇండెక్స్ -ఇ.పి.ఐ) 2022ను ప్రకటించాయి. ఈ నివేదికలో మొదటి ఐదు స్థానాల్లో డెన్మార్క్ 77.90 స్కోరుతో మొదటిస్థానంలో నిలువగా యునైటెడ్ కింగ్‌డమ్, ఫిన్లాండ్, మాల్టా,స్వీడన్ దేశాలు తరువాత నాలుగు స్థానాలలో నిలిచాయి. ఆయా దేశాల స్కోరులు 72.70 నుండి 77.90 మధ్యలో ఉన్నాయి. ఇండియా 18.9 స్వల్ప స్కోరుతో చిట్టచివర స్థానాన్ని పొందింది. మనముందు మయన్మార్ 179, వియత్నాం 178, బంగ్లాదేశ్ 177, పాకిస్థాన్ 176వ స్థానాలలో ఉన్నాయి. మే 2023 నాటికి వాతావరణంలో కార్బన్ డై ఆక్సైడ్ 420 పార్ట్స్ పర్ మిలియన్ ఉంది. ఇది గ్లోబల్ వార్మింగ్‌కు దారి తీస్తుంది.అంటార్కిటికాలో ఉష్ణోగ్రతలు 20డిగ్రీల సెంటిగ్రేడ్ కంటే




ఎక్కువ పెరిగాయి. ఆర్కిటిక్ ప్రాంతాలలో మంచు కరుగుతుంది. క్షీరదాలు, చేపలు, పక్షులు, సరీసృపాలు, ఉభయచరాల సంఖ్య 1970, 2016 మధ్య సగటున 68శాతం క్షీణించాయని ప్రపంచ వన్యప్రాణి నిధి (వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్) ఇటీవల ఒక నివేదికలో తెలిపింది. వీటి తగ్గుదల వలన జీవవైవిధ్యం దెబ్బతినే ప్రమాదం ఉంది. పట్టణీకరణ, పంటలు, పశువుల పెంపకానికి, కాగితాలు తయారు చేయడానికి ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఒక కోటి హెక్టార్లకు పైగాచెట్లను నరకడం వలన అటవీ ప్రాంతం తగ్గుతుంది. ప్రతి గంటకు 300 ఫుట్‌బాల్ మైదానాల పరిమాణంలో అడవులు నరికివేయబడుతున్నాయి. ఇది ఇలా కొనసాగితే 2030 నాటికి ఇప్పుడున్న అడవులలో 10 శాతం మాత్రమే కలిగి ఉండవచ్చు. ఇదిఇలా కొనసాగితే రాబోయే 100 సంవత్సరాల్లో అడవులన్నీ నాశనమయ్యే ప్రమాదం ఉంది. పర్యావరణ సమస్యలలో వాయుకాలుష్యం ఒకటి. దీని కారణంగా ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 42 లక్షల నుండి 70 లక్షల మంది మరణిస్తున్నారు. ప్రతి పదిమందిలో తొమ్మిదిమంది అధిక స్థాయి కాలుష్య కారకాలను కలిగి ఉన్న గాలిని పీల్చుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. సముద్రాలు ఇప్పుడు సంవత్సరానికి సగటున 3.2 మి.మీ మట్టం పెరుగుతున్నాయి. ఈ శతాబ్దం చివరి నాటికి వీటి మట్టం దాదాపు 0.7 మీటర్ల వరకు పెరిగే అవకాశం ఉందని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ పెరుగుదల తీర ప్రాంత ముంపునకు కారణమై అక్కడ నివాసముండే 34 నుండి 48 కోట్ల ప్రజలు సురక్షితమైన ప్రాంతాలకు వలసవెళ్లడం జరుగుతున్నది. దీని కారణంగా వీరు వెళ్లేప్రాంతాల్లో జనాభా పెరగడమే కాకుండా అక్కడ ఉండే వనరులు అధిక వినియోగానికి గురవుతున్నాయి. మహాసముద్రాలు భూమి వాతావరణంలోకి విడుదలయ్యే కార్బన్ డైయాక్సైడ్‌లో 30శాతాన్ని గ్రహిస్తున్నాయి. వాతావరణంలోని అధిక కార్బన్ డయాక్సైడ్ వలన సముద్ర జలాలు ఆమ్లీకరణ అవడం వలన జలచరాలకు ముప్పుతోపాటుగా 2050నాటికి పగడపు దిబ్బలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు పరిశోధనలలో తేల్చారు. దీనివలన సముద్రాలలో మార్పులు చోటు చేసుకుంటాయి. ఆరోగ్యకరమైన నేలలో కనీసం 3-6శాతం సేంద్రీయ పదార్థం ఉంటుంది. అయితే ప్రపంచంలో దాదాపు ప్రతిచోటా ఉండవలసిన దానికంటే చాలా తక్కువగా ఈ పదార్థం ఉంది. ఇది నేల కోతకు సంకేతం. నేల కోత వలన నేల కాలుష్యం ఏర్పడుతుంది. వాహనాలకు వాడే పెట్రోలులో ఇథనాల్ శాతం పెంచాలి.విద్యుత్ ఆధారిత వాహనాలను విరివిగా వాడాలి. హరిత వాయువుల విడుదలకు కారణమయ్యే పరిశ్రమలను మూసి వేయాలి. పరిశ్రమల నుండివచ్చే వాయుకాలుష్య కారకాలను తగ్గించేటట్లు చూడాలి. పరిశ్రమలపై కార్బన్ పన్నులు విధించాలి. రసాయన ఎరువులవాడకం తగ్గించాలి.పరిమితికి మించి గనులు తవ్వ కూడదు. మొక్కలను పెంచాలి. అడవుల నిర్మూలను అడ్డుకోవాలి. కాగితం వాడకం తగ్గించి డిజిటల్ రంగానికి మారాలి. సింగిల్ యూజ్ ప్లాస్టిక్లను నిషేధించాలి. నీటి కాలుష్యాన్ని ఆపాలి.నదులు అనుసంధానం చేయడం వలన వరదలు తగ్గించవచ్చు. ఘన వ్యర్థాల నిర్వహణపై ప్రజల్లో చైతన్యం కలిగించాలి. పర్యావరణ పరిరక్షణపై విస్తృత ప్రచారం కొనసాగించాలి. అందరూ సామాజిక బాధ్యతగా పర్యావరణాన్ని ఆరోగ్యంగా ఉంచాలి. ●

# సమస్యల పరిష్కారానికి సహనమే శరణ్యం

ఐ.ప్రసాదరావు

హత్యలు, ఆత్మహత్యలు,దాడులు, ప్రతిదాడులు, ఘర్షణలు, సంఘర్షణలు, యుద్ధాలు, ప్రచ్ఛన్నయుద్ధాలు ఇటువంటి అన్ని సంఘటనలకు ప్రధాన కారణం సహనం లేకపోవడమే. కుటుంబ సమస్యలు మొదలుకొని ప్రపంచ దేశాల సమస్యల వరకూ సాధారణంగా కనిపించే కారణం సహనం లేకపోవడమే. భార్యాభర్తల మధ్య గొడవలు, విడాకులు, కుటుంబ సభ్యుల మధ్య అనైక్యత,వివిధదేశాల మధ్య ఘర్షణలకు కారణం సహనం లేకపోవడమే అని గ్రహించాలి.సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారీ విధానం,ఆర్థిక అరాచకాలకు, అహంకారానికి, మూర్ఖత్వానికి, నియంతృత్వ విధానాలకు రకరకాల ఇగోల వలన ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన అనేక సమస్యలకు కారణం. తాజాగా రష్యాఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయెల్-పాలస్తీనాపై దాడులకు కారణాలు కూడా సహనం లేకపోవడమే. అదుపులేని దాడుల ద్వారానే సంభవిస్తున్న అనేక మరణాలకు, విపత్తులకు కారణం అవుతుంది. మానవాళి మనుగడకు ప్రమాదం అడుగడుగునా వెంటాడుతూనేఉంది. ఇటువంటి పరిస్థితుల్లో భారతదేశానికి శాంతి,అహింస,సత్యంవంటి ఆయుధాల ద్వారాస్వాతంత్ర్యం సాధించిన మహాత్మాగాంధీ ఆశయాలు ప్రపంచానికి చాటిచెప్పాలనే ఉద్దేశంతోనే ఐక్యరాజ్యసమితి నవంబర్ 16వ తేదీనప్రపంచ సహన దినోత్సవం జరుపుతుంది. అందరూ ఆచరించినప్పుడు మాత్రమే ఈ జగత్తు అంతా 'సర్వే జనా సుఖినోభవంతు' అనే భావన వర్ధిల్లుతుంది. భార్య టి.వి ఛానల్ మార్చలేదు అని భర్త ఆత్మహత్య చేసుకోవడం, తల్లి మందలించిందని కూతురు ఆత్మహత్య చేసుకోవడం, ఉపాధ్యాయుడు మందలించాడని విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం, పెళ్లైన మూడు రోజులకే విడాకులు వంటి వార్తలు తరచూ ఇటీవలకాలంలో అనేక సామాజికమాధ్యమాల్లో చూస్తున్నాం, వింటున్నాం. ఎంత బాధాకరం.చిన్న చిన్న విషయాలకు తెగతెంపులు, మరణమే మార్గం అనే భావన నేటి సమాజంలో పెరిగిపోవడానికి ప్రధాన కారణం సహనం లేకపోవడమే.దీనికి ప్రధానకారణం వివేచన కోల్పోవడం. మంచి చెడుల మధ్య వ్యత్యాసం గమనించకపోవడం.శారీరక శ్రమతగ్గి,మానసిక ఒత్తిడి పెరగడం అనిఅందరూ గ్రహించాలి. ప్రస్తుత ప్రపంచంలో చిన్న వయస్సునుంచే చదువు పేరుతో, ర్యాంకులు గ్రేడులు అనే లక్ష్యంతో ఒత్తిడికి గురిచేయడం జరుగుతుంది. తదుపరి లక్షలు సంపాదించుటయే జీవితగమ్యంగా మారడంతో అసలు సమాజంలో ఎలా బతకాలి? తోటివారితో కలిసి మెలిసి ఎలా జీవించాలి. కష్టసుఖాలు ఎలా ఎదుర్కోవాలి. అనేభావన లేకుండా నేటితరం ఎదగటమే అనేక సమస్యలకు కారణం అనిగ్రహించాలి.కుటుంబ సభ్యుల మధ్య తల్లిదండ్రులు, పిల్లలకు మధ్యసంబంధాలు బలహీనపడటమే అసహనానికి కారణం అని అందరూ గ్రహించాలి. సహనం, సర్దుబాటు ద్వారానే సమస్త సమస్యలకు పరిష్కారం అని గుర్తించాలి.నీతికథలు, నైతిక విలువలు, మానవీయ విలువలు నేర్పాలి. సామాజిక శాస్త్రాలను అధ్యయనం చేయాలి. సిలబస్‌లో వీటిప్రాధాన్యత పెంచాలి. నేడు ప్రపంచవ్యాప్తంగా అనేక యుద్ధాలకు,దాడులకు కూడా ప్రధాన కారణం సహనం లేకపోవడమే. పాలకులు శాంతి,సహనం ద్వారా సమస్యలకు పరిష్కారం చేయకుండా,ఏకపక్షంగా యుద్ధాలకు పాల్పడటం, ఇటువంటి దేశాలకు సామ్రాజ్యవాద దేశాలు సహకరించడం వలన ప్రతీ రోజూ ప్రపంచంలో ఏదో ఒకచోట దాడులు అణిచివేతలు, హింసలు జరుగుతున్నాయి. రెండవ ప్రపంచ యుద్ధానంతరం అంతర్జాతీయ స్థాయిలో ఏర్పాటు చేసిన ఐక్యరాజ్యసమితి కూడా నిస్సహాయంగా చూస్తూ ఉన్నపరిస్థితి మనం అందరం ప్రత్యక్షంగాచూస్తూనే ఉన్నాం.భవిష్యత్తు ఆధిపత్య దేశాల చేతుల్లో ఇతర దేశాల ప్రజలు బలైపోవడమేనా?ఇకనైనా అన్ని దేశాలు అంతర్జాతీయ న్యాయసూత్రాలు ఆచరించాలి. సమస్యలు పరిష్కారానికి శాంతి,సహనం, సర్దుబాటు, స్నేహ సంబంధాలే మార్గాలు అని గ్రహించాలి. పాటించాలి. కళింగయుద్ధంలో విజయం సాధించిన అశోకుడుకూడా యుద్ధాలవలన కలిగే ప్రయోజనం శూన్యం అని గ్రహించి, సమస్త మానవాళికి శాంతి, సహనం వంటి అంశాల ప్రచారానికి ప్రాముఖ్యత ఇచ్చిన మాట మరువరాదు. మై లైఫ్ ఈజ్ మై మెసేజ్ అని చాటి చెప్పిన మహాత్మాగాంధీ మాటలు ప్రతీఒక్కరూ ఆచరించాలి. పుట్టిన ప్రతిజీవి ఈ భూమిపై శాంతియుతంగా జీవించాలంటే సహనం ద్వారానే సాధ్యమని గ్రహించాలి.అలాగే మానవుడు మానసిక ఒత్తిడికి గురికావడం జరుగుతుంది. దీన్ని నుంచి ఉపశమనం పొందడానికి వ్యాయామం, యోగా, ధ్యానం, మెడిటేషన్ వంటివి ఆచరించాలి.నిద్రకు తగిన సమయం కేటాయించాలి. కుటుంబ సభ్యుల మధ్యసంబంధాలు మెరుగుపడాలి. హింసను ప్రేరేపించే సీరియల్స్, సినిమాలను నిషేధించాలి. పిల్లల స్నేహాలపై, సామాజిక మాధ్యమాలు, అలవాట్లు,ప్రవర్తనలపై తల్లిదండ్రులు అజమాయిషీ ఉంచాలి. సంపాదనకంటే శాంతి, సహనం, సర్దుబాటు, సమాజంలో ఆనందంగా జీవించడానికి, మానవ నైతిక విలువలు పాటిస్తూ ఉత్తమ సమాజ నిర్మాణానికి, అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ కృషిచేయడమే ఈ సహన దినోత్సవ పరమార్థం అని గ్రహించాలి. ●

# బస్తర్‌లో మావోల ప్రభావం తగ్గేనా?



వుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

ఛత్తీస్‌గడ్ రాష్ట్ర శాసనసభకు ఈ నెల 17న రెండవ విడత పోలింగ్ జరగనున్నది. తొలివిడత పోలింగ్ ఈ నెల 7న జరిగింది. కాంగ్రెసు, బిజెపి, సిపిఐ, ఆమ్ ఆద్మీపార్టీ, అజిత్ జోగి కుమారుడు అవిత్ నేతృత్వంలోని పార్టీ ఎంతో ఉత్సాహంగా ఎన్నికల ప్రక్రియలో పాల్గొంటున్నాయి. మెజార్టీ ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ పార్టీల ప్రచారహోరు జోరులో మావోయిస్టులు ఎన్నికల బహిష్కరణ పిలుపు వెలవెలబోయింది. మావోల కంచుకోటగా భావించే బస్తర్‌లోని 12 నియోజకవర్గాల్లో జరిగిన తొలివిడత పోలింగ్‌లో ఆదివాసీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 71శాతం ఓట్లు పోలైనట్లు అధికారులు ప్రకటించారు. భానుప్రతాప్ పూర్‌లో ఏకంగా 79 శాతం పోలింగ్ జరిగింది. ఆ రకంగా బస్తర్‌లో సమాంతర ప్రభుత్వం కొనసాగుతోందన్న మావోయిస్టుల ప్రాభవం, ప్రభావం పూర్తిగా మసకబారిన విషయం స్పష్టంగా కనిపిస్తోంది. అయితే తమ ఉనికిఏదో మేరకు ప్రదర్శించాలనుకుని పోలింగ్ రోజు కొన్ని హింసాత్మక సంఘటనలకు తెగబడ్డారు. ఐఈడి బాంబు పేల్చగా కొందరు భద్రతా సిబ్బంది గాయపడ్డారు. ఇన్‌ఫార్మర్ల పేర ముగ్గురు అమాయక ఆదివాసీలను హత్యచేశారు. ఓ బిజెపి నాయకుడిని కాల్చి చంపారు. అడవుల్లో ఎన్‌కౌంటర్ జరిగినా ఎక్కడా పోలింగ్ ప్రక్రియ ఆగలేదు. నవంబర్ 2న ప్రధాని మోడీ బస్తర్ ప్రాంతంలో ప్రచారం నిర్వహించారు. అదేరోజు మావోలు పోలీసు ఇన్‌ఫార్మర్లు అంటూ ముగ్గురు గ్రామీణుల్ని కాల్చిచంపారు. అలాగే నారాయణపూర్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు దూబేను హతమార్చారు. ఈ ఘటనల అనంతరం భద్రతా బలగాలు గాలింపు జరపగా మావోల డంప్ ఒకటి బయటపడింది. అందులో మావోయిస్టు సాహిత్యం, వివిధ డాక్యుమెంట్లతోపాటు కొంత సామాగ్రి లభ్యమైనట్టు పోలీసులు ప్రకటించారు. అందులోని 'విస్తార్' పేర బస్తర్‌లో ఎలా విస్తరించాలో, ఎలా దూసుకుపోవాలో తెలిపే డాక్యుమెంట్ కీలకమైనదిగా భావిస్తున్నారు. రెడ్‌జోన్‌ను మరింత పటిష్టపరిచే ప్రణాళిక సైతం వారికి లభించిందని తెలుస్తోంది.వాస్తవానికి బస్తర్ తమ కంచుకోటగా, విముక్తి ప్రాంతాలున్న ప్రదేశంగా అబూజ్ మార్భ ఉన్న శత్రుదుర్భేధ్య అడవిగా భావిస్తూ బయటి ప్రపంచానికి బస్తర్‌లో తమ (మావోల సమాంతర) ప్రభుత్వమే కొనసాగుతోందని, దాని పరిధి ప్రతి సంవత్సరం విస్తరిస్తోందని ఆ విస్తరణను మరింత వేగవంతం చేస్తున్నామని అదే విస్తార్ ప్రణాళిక అని ఎంత గొప్పలు చెప్పుకున్నా అదంతా డొల్ల అనిమొన్నటి పోలింగ్ సరళి తెలియచేస్తోంది. 71 శాతం పోలింగ్ జరిగిందంటే మావోల ఎన్నికల బహిష్కరణ నినాదం ఏమాత్రం పనిచేయలేదని ప్రధాని మోడీ స్వయంగా బస్తర్ ప్రాంతంలో ప్రచారం చేశారంటే ఇక మావోల సమాంతర ప్రభుత్వం ఉనికి ఎక్కడఉన్నట్టు? ఎన్నికల పోరు-హోరు అంతటా మార్మోగుతుండగా తొలిసారి పెద్దసంఖ్యలో లోతట్టు అడవి బిడ్డలు పోలింగ్‌లో ఉత్సాహంగా పాల్గొన్న దృశ్యాలు వివిధ ప్రచార ప్రసార మాధ్యమాల్లో చక్కర్లు కొడుతుంటే మావోయిస్టులు చెప్పుకుంటున్న మాటలకు గొప్పలకు మాన్యత



ఎక్కడుంటుంది? నిజానికి మావోలు భ్రమల్లో బతుకుతున్నారనిపిస్తోంది. ఊహాలోకాల్లో జీవిస్తున్నారని భావించాల్సి వస్తోంది. వర్తమానంలో దేశంలోని ఐదురాష్ట్రాల్లో ప్రజాస్వామ్య పద్ధతిలోప్రజలు తమ ప్రభుత్వాలను ఎన్నుకునే ప్రక్రియలో ఎంతో క్రియాశీలంగా పాల్గొంటున్న విషయాన్ని గమనిస్తూనే, ప్రజాస్వామ్యంలో ప్రజల నిర్ణయాధికారం అంతిమం అని రాజకీయ పార్టీలన్నీ ఘోషిస్తుంటే మావోయిస్టులు ఇలా ఎన్నికల్ని బహిష్కరించి సాయుధ పోరాట ఉద్యమాల్లో సమీకృతం కావాలని ఆదివాసీలను రెచ్చగొడితేఅదెలా వాస్తవిక సమకాలీన సామాజిక రాజకీయ ప్రాధాన్యతగల అంశం అవుతుంది? అలాంటి వాతావరణం దేశంలో టార్చ్‌లైట్ వేసి వెతికినా ఎక్కడ కనిపించదు. ప్రపంచమంతటా ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతూ ఆ ప్రక్రియ మరింత చిక్కబడుతున్నవేళ మావోయిస్టులు అడవుల్లో ఉంటూ, సాయుధంగా తిరుగుతూ ఎన్నికల్ని బహిష్కరించాలని, ఓటువేసిన వారి చూపుడు వేలు నరికేస్తామని తీవ్ర హెచ్చరికలు జారీ చేస్తూ తమ ఫత్వాను ఖాతరు చేయనివారిని పోలీసు ఇన్‌ఫార్మర్ పేర కాల్చిచంపడం ఎంతవరకు సమంజసం? ఈ రకమైన చర్య ఏవిధంగా ఆమోదనీయమవుతుంది? ప్రజలే సుప్రీం అని రాజకీయం చేసే వారు ఇలా ప్రజల ప్రాణాలనే బలిగొంది. దశాబ్దాలుగా ఆ రాక్షసక్రీడను కొనసాగించడం ఆధునిక యుగంలో పూర్తిగా నిందనీయం! మానవ హక్కులు, రాజ్యాంగ హక్కులు జీవించే స్వేచ్ఛ భావవ్యక్తీకరణకు పెద్దపీట వేస్తూ గౌరవిస్తున్న వర్తమాన తరుణంలో అదేపనిగా హత్యాకాండకు తెగబడుతూ, ఇది ప్రజల రాజ్యాధికారం కోసమేనని బుకాయిస్తే అదెలా పవిత్రతను పొందుతుంది? ఏ చైనామోడల్ విప్లవం ముందుపెట్టుకుని దండకారణ్యంలో గెరిల్లా దళాలు నిర్మిస్తున్నారో ఆ ఆలోచన పూర్తిగా కాలంచెల్లిందన్న స్పృహ లేకపోవడం విడ్డూరం.చైనా విప్లవం వంద సంవత్సరాల క్రితంనాటిది. ఈ వందేళ్లలో ప్రపంచంలో మూడుపారిశ్రామిక విప్లవాలు వెలుగుచూసి వాటి ఫలితాలు పూర్తిగా ప్రజాపరమవుతున్న వాస్తవాన్ని తమ సౌకర్యార్థం విస్మరించి ఇంకా కార్మికుడు- శ్రమజీవి -పెట్టుబడిదారు, వారి మధ్య వర్గ వైరుధ్యం వైషమ్యం,ద్వేషం పతాకస్థాయికి చేరుకుని గొప్పశ్రామిక-కార్మికవిప్లవం పురుడు పోసుకుంటుందని తాము మంత్రసానితనం నెరపడానికి సిద్ధంగా ఉన్నామని అబూజ్‌మాడ్‌లో శిబిరాలు,రహస్య గుహాల్లో కేంద్రాలు ఏర్పాటుచేసుకుని కలలు కనడంచూస్తేవారివన్నీ రంగులకలలని సాధారణ రాజకీయ జీవికి సైతం తెలుస్తోంది. సైన్స్-టెక్నాలజీ, కమ్యూనికేషన్స్ గరిష్టంగా అభివృద్ధి సాధించి కృత్రిమ మేధ, డిజిటల్ విప్లవం ప్రజల జీవితాల్లో భాగమై పరిఢవిల్లుతున్న చిత్రం కళ్లకు కనిపిస్తుండగా మావోల కలలు ఎలా నిజమయ్యే అవకాశముంది? ప్రపంచమంతటా జ్ఞానసమాజం కనిపిస్తోంది. దీన్ని కాదని కార్మికవర్గ నియంతృత్వంలో సమసమాజాన్ని నిర్మిస్తామని సాయుధ దాడులకు తెగబడితే, సిద్ధాంత గంతలు కట్టుకుని సమకాలీన సమాజాన్ని చూస్తే ప్రజల ఆకాంక్షలు ఆలో చనల 'నాడీ' ఎలా పట్టుకోగలుగుతారు? సమకాలీన సాంకేతిక పరిజ్ఞానాన్ని పట్టించుకోకుండా, ప్రజలపై, వారి జీవితాలపై, వారి ఆలోచనల ప్రక్రియపై అదెలా ప్రభావం చూపుతుందో పట్టించుకో కుండా గతంలో కాంగ్రెసు (మహాసభ)లో తీసుకున్న నిర్ణయాలే శిలాశాసనమని, శిరోధార్యమని భావిస్తూ బస్తర్ అడవుల్ని ఇలా ఎర్రబార్చడం, ఎన్నికలవేళ మరింతగా ఎర్రబార్చేందుకు యత్నిం చడం పూర్తిగా రాజకీయ అవివేకం తప్ప అద్భుతం అనిపించు కోదు.ప్రజల జీవితాలను తమ విశ్వాసాలకు, కాలం చెల్లిన సిద్ధాంతాలకు బలి ఇవ్వడం న్యాయంకాదు. అందులో పేద ప్రజల, శ్రామిక వర్గాల మేలుదాగున్నదని ఇంకా ఎన్ని దశాబ్దాలు బుకాయిస్తారు? శ్రామిక -కార్మికవర్గం నిర్వచనం పూర్తిగా మారిం దన్న స్పృహ లేకుండా విశృంఖలంగా వ్యవహరించడం విషాదం తప్ప విజ్ఞత అనిపించుకోదు. ●

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

16-11Pg5:Layout 1 1/1/02 6:15 AM Page 1





## జమ్మూకాశ్మీర్ లోయలో పడిన బస్సు
# 36మంది దుర్మరణం

**శ్రీనగర్,నవంబరు 15:** బస్సు లోయలో పడి 36 మంది దుర్మరణం చెందిన ఘటన జమ్మూ కశ్మీర్‌లో చోటు చేసుకుంది. జమ్మూ కశ్మీర్‌లో ప్రయాణికులతో వెళ్తున్న బస్సు ఘోర ప్రమాదానికి గురైంది. కిష్త్వాఢ్ నుంచి జమ్మూ వెళ్తున్న ఓ బస్సు లోయలో పడిపోయిన ఘటనలో 36 మంది దుర్మరణం చెందారు. మరో 19 మంది గాయపడ్డారు. వీరిలో ఆరుగురి పరిస్థితి విషయమంగా ఉన్నట్లు కేంద్రమంత్రి జితేంద్రసింగ్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం జమ్మూలోని దోడాజిల్లాలో బటోత్-కిష్త్వాఢ్ జాతీయరహదారిపై ఈ ఘోరం చోటుచేసుకుంది. కిష్త్వాఢ్‌నుంచి సుమారు 50 మంది ప్రయాణికులతో బుధవారంఉదయం బస్సు బయలుదేరింది. ఈ క్రమంలో తృంగాల్ అస్సార్ ప్రాంతానికి చేరుకోగానే దాదాపు 300అడుగుల లోయలో బస్సు జారిపడింది. ఈ సమాచారం తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికితరలించి చికిత్స అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. అక్కడి పరిస్థితులను ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

దోడా బస్సు దుర్ఘటనపై ప్రధాని నరేంద్ర మోడీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుంటుం బాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగాకోలుకోవాలని ఆకాంక్షించారు. మృతులకు ప్రధానమంత్రి సహాయనిధి నుంచి రూ.2లక్షలు, క్షతగాత్రులకు రూ.50వేలు చొప్పున ఎక్స్‌గ్రేషియో ప్రకటించారు.




## ఆరునెలలు కేదార్‌నాథ్ ఆలయం తలుపులు మూసివేత

**డెహ్రాడూన్, నవంబరు 15:** ఉత్తరాఖండ్‌లో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన కేదారేశ్వరుడి ఆలయ తలుపులు మూసివేశారు. కేదార్‌నాథ్ అత్యధికంగా సందర్శించే మతపరమైన ప్రదేశాలలో ఒకటిగా ప్రసిద్ధిచెందింది. ఈ ఆలయాన్ని సందర్శించేందుకు నిత్యం లక్షలాది మంది భక్తులు తరలివస్తుంటారు. కేదార్‌నాథ్ ఆలయాన్ని ప్రతి యేటా దీపావళి రెండు రోజులు తరువాత మూసివేయడం జరుగుతుంది. ఈ యేడాది కూడా అదే పద్ధతిని, అదే సంప్రదాయాన్ని కొనసాగించారు. ఆలయం మూసివేత కార్యక్రమంలో ఎంతో అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని చూసేందుకు కూడా భారీసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆలయ మూసివేత కార్యక్రమం ఇండియన్ ఆర్మీ ఆధ్వర్యంలో జరిగింది. బుధవారం ఉదయం ఎనిమిది గంటలకు ఈ కార్యక్రమాన్ని ఆలయపూజారులు ఎంతో సంప్రదాయంగా వేదమంత్రాలను పఠిస్తూ ఆలయ తలుపులు మూసివేశారు. ఈ కేదార్‌నాథ్ ఆలయ ప్రాముఖ్యత ఏంటంటే ఆలయ తలుపులు తెరిచే కార్యక్రమం ఎంత ఘనంగా నిర్వహిస్తారో, అలాగే ఆలయ మూసివేత కార్యక్రమం ఉంటుంది. ఆరు నెలలపాటు ఈ ఆలయాన్ని మూసివేస్తారు. ఈ ఆరునెలలు శివయ్య పంచముఖీ దేవత విగ్రహాన్ని ఊమత్‌కు మారుస్తారు. ఈసారి కూడా అదే పద్ధతిన ఎంతో వైభవంగా జరిపారు. భక్తుల కోలాహలంతో ఆ ప్రాంగణమంతా హరహరమహదేవా అంటూ శివనామస్మరణతో మారుమోగింది. యాత్రికులు ఎంతో భక్తిశ్రద్ధలతో విగ్రహాన్ని ఊమత్‌కు మార్చడం జరిగింది. ఆ సమయంలో వేలాదిమంది భక్తులు శివనామస్మరణ చేసుకుంటూ నడిచారు. ఇక, ఈ ఆరునెలలు ఊమత్‌లోని భోలేనాథ్‌కు పూజ కార్యక్రమాలు చేస్తారు. ఈ ఆరునెలలు ముగిసిన అనంతరం ఎవరైతే ఈ పవిత్ర స్థలాన్ని సందర్శించాలనుకుంటారో ముందుగా అధికారిక వెబ్‌సైట్ నుంచి ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఆ తర్వాత అదే వెబ్‌సైట్ నుండి తమ ఇ పాస్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి.

అయితే కొత్త మార్గదర్శకాల ప్రకారం, ప్రతిరోజు నిర్దిష్ట సంఖ్యలో మాత్రమే సందర్శకులను అనుమతించడం జరుగు తుంది. ఆ ఆలయం గౌరీకుండ్ నుండి సుమారు 18కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. శీతాకాలంలో భారీ హిమపాతం కారణంగా ఆలయానికి వెళ్లే అన్ని మార్గాలు ఆరునెలలపాటు మూసివేస్తారు. తిరిగి ఏప్రిల్, మేనెలల్లో ఈ ఆలయ తలుపులు, మార్గాలు తీయడం జరుగుతుంది.

## రాజస్థాన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి గుర్మీత్‌సింగ్ కన్నుమూత
## 25న ఓటింగ్ రద్దు

**జైపూర్, నవంబరు 15:** త్వరలో జరగబోయే రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున బరిలోకి దిగిన గుర్మీత్‌సింగ్ కున్నార్ కన్నుమూసారు. శ్రీగంగానగర్ జిల్లాలోని శ్రీకరణ్‌పూర్ అసెంబ్లీ స్థానం నుంచి ఆయన ఎన్నికల బరిలో నిలిచారు. గుర్మీత్‌సింగ్ కున్నార్ ఢిల్లీలోని ఎయిమ్స్ ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచారు. గుర్మీత్‌సింగ్ కున్నార్ కుమారుడు రూబీకున్నార్ తండ్రి మరణవార్తను మీడియాకు తెలిపారు. 75 యేళ్ల గుర్మీత్ సింగ్ కున్నార్ అనారోగ్యంతో ఈ నెల 12న ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చేరారు. గుర్మీత్‌సింగ్ మృతితో కుటుంబసభ్యులు, కాంగ్రెస్ పార్టీ నేతలు, మద్దతుదారుల్లో విషాద ఛాయలు అలముకున్నాయి. ఎన్నికలకు ముందు అభ్యర్థి మృతి చెందడంతో శ్రీకరణ్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఈ నెల 25న జరగాల్సిన పోలింగ్ వాయిదా పడింది. శ్రీకరణ్‌పూర్ అసెంబ్లీస్థానానికి 2018లో జరిగిన



ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గుర్మీత్‌సింగ్ కున్నార్ విజయం సాధించారు. స్వతంత్ర అభ్యర్థి పృథ్వీపాల్ సింగ్ సంధు రెండో స్థానంలో నిలవగా, బిజెపికి చెందిన సురేంద్రపాల్‌సింగ్ టీటీ మూడోస్థానంలో నిలిచారు. ఇప్పుడు ఈ ముగ్గురూ మళ్లీ ముఖాముఖీగా తలపడేందుకు సిద్ధం అయ్యారు. కాగా సంధు ఆమ్ ఆద్మీ పార్టీ టిక్కెట్‌పై పోటీ చేస్తున్నారు. అయితే త్వరలో జరగబోయే రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు గుర్మీత్‌సింగ్ కున్నార్ కన్నుమూశారు.

# అల్ షిఫా ఆసుపత్రి కింద హమాస్ కమాండ్ సెంటర్: అమెరికా

**వాషింగ్‌టన్,నవంబరు 15:** గాజాలోని అల్-షిఫా ఆస్పత్రి కింద హమాస్ కమాండ్ సెంటర్ ఉందని అమెరికా ప్రకటించింది. ఇన్నాళ్లు ఆస్పత్రి చుట్టుకప్కల దాడులు చేసిన ఇజ్రాయెల్ దళాలు నేడు.. మరో అడుగు ముందుకేశాయి. దీంతో అల్‌షిపా వద్ద పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. గాజాలోని అతిపెద్ద ఆస్పత్రి అయిన అల్-షిఫా పై అమెరికా తొలి సంచనల ప్రకటన చేసింది. ఆ ఆస్ప్రతి కింద హమాస్ కమాండ్ సెంటర్ ఉందని తమకు ఇంటెలిజెన్స్ సమాచారం లభించిందని పేర్కొంది. ఈ మేరకు అమెరికా నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కోఆర్డిడనేటర్ జాన్ కిర్బీ ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ అల్-షిఫా ఆస్పత్రి కింద హమాస్ భారీగా ఆయుధాలను భద్రపర్చిందని వివరించారు. ఆ ఆస్పత్రిని చుట్టుముట్టిన తర్వాత తొలిసారి అమెరికా నుంచి ఇజ్రాయెల్ దళాలకు మద్దతు లభించింది. ఓ పక్క పౌరఆస్పత్రులను రక్షించాలని ఇజ్రాయెల్‌పై అంతర్జాతీయ ఒత్తిడి పెరుగుతున్న సమయంలో ఈ ప్రకటన వెలువడగం గమనార్హం. హమాస్, ఇస్లామిక్ జిహాద్ సంస్థలు గాజాలోని ఆస్పత్రుల కింద సొరంగాలను సైనిక కార్యకలాపాలకు, బందీలను దాచేందుకు వాడుతున్నట్లు వివిధ మార్గాల్లో వచ్చిన ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగానే గుర్తించామన్నారు. హమాస్, పాలస్తీనా ఇస్లామిక్ జిహాద్ సంస్థలు గాజాలోని ఆస్పత్రుల కింద సొరంగాలను సైనిక కార్యకలాపాలకు, బందీలను దాచేందుకు వాడుతున్నట్లు వివిధ మార్గాల్లోవచ్చిన ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగానే గుర్తించామన్నారు. హమాస్, పాలస్తీనా ఇస్లామిక్ జిహాద్ సంస్థలు గాజాలోని అల్‌షిఫా ఆస్పత్రి నుంచి కమాండ్ అండ్ కంట్రోల్ కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. అక్కడ వారు ఆయుధాలను దాచారు. ఇజ్రాయెల్ దాడులకు బదులిచ్చేందుకు సిద్ధమవుతున్నారు. వారు ప్రజల్లో పూర్తిగా కలిసిపోయే కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. అమాయక ప్రజలు ఉన్నచోట వైమానిక దాడులు చేయడాన్ని, కాల్పులు జరపడాన్ని మేము సమర్థించం. ఆస్పత్రులు, పేషంట్లను కచ్చితంగా కాపాడాలి. హమాస్ చర్యలు గాజ పౌరులను రక్షించాల్సిన బాధ్యత నుంచి ఇజ్రాయెల్‌ను దూరం చేయలేవు. ఈ విషయాన్ని మేం చాలా సందర్భాల్లో చెప్పాం అని కిర్బీ చెప్పారు. మరోవైపు శ్వేత సౌధం ప్రకటనపై హమాస్ స్పందిస్తూ.. ఆస్పత్రులపై తీవ్రమైన



చర్యలు తీసుకోవడానికి, గాజా వైద్య వ్యవస్థను ధ్వంసం చేయడానికి శ్వేతసౌధం ఇజ్రాయెల్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని ఆరోపించింది. హమాస్ కమాండ్ సెంటర్ ఉన్నట్లు చెబుతున్న అల్-షిఫా ఆస్పత్రిలోకి ఇజ్రాయెల్ దళాలు ప్రవేశించాయి. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం ట్యాంకులు, సైన్యం ఆస్పత్రిలోకి చేరుకొని అత్యవసర విభాగంలోకి ప్రవేశించాయి. ఆస్పత్రిలో దాక్కొన్న హమాస్ దళాలు లొంగిపోవాలని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ హెచ్చరికలు జారీ చేసింది. అంతకు ముందే ఈ ఆస్పత్రిలో కచ్చితమైన సమాచారంతో లక్ష్యలపై దాడులు చేసినట్లు ఐడీఎఫ్ పేర్కొంది. ఈ దాడిలో వైద్యసిబ్బంది, అరబిక్ భాష తెలిసిన వారిని వెంట తీసుకెళ్లినట్లు ఐడీఎఫ్ పేర్కొంది. ఇక్కడ దాడి నిర్వహించడం కోసం దళాలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు తెలిపింది. మరోవైపు అల్-షిఫా ఆస్ప్రతిలో పరిస్థితి దారుణంగా ఉందని అక్కడ సహాయకులు చెబుతున్నారు. హమాస్ ఆధ్వర్యంలోని గాజా ఆరోగ్యశాఖ ప్రతినిధి డాక్టర్ ఆల్ ఖుద్రా స్పందిస్తూ వేలమంది నిరాశ్రయులు తలదాచుకొంటున్నారని పేర్కొన్నారు. అంతర్జాతీయ పరిశీలకులు ఈ ఆస్పత్రికి రావచ్చని ఆహ్వానించారు. ఇజ్రాయెల్ దళాల ఆపరేషన్‌కు మూడు గంట ముందు ఈప్రకటన వెలువడింది. ఈ ఆస్పత్రిలో 1500మంది వైద్య సిబ్బంది, 7000 మంది నిరాశ్రయులు ఉన్నారని అల్‌ఖుద్రా వెల్లడించారు.

## దాడులను ఆపండి, చిన్నారులు చనిపోతున్నారు:జస్టిన్ ట్రూడో

**టోరోంటో,నవంబరు 15 :** హమాస్ లక్ష్యంగా గాజాపై ఇజ్రాయెల్ జరుపుతున్న దాడుల్లో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. మృతుల్లో చిన్నారులు కూడా ఉండటం బాధాకరం. ఇజ్రాయెల్ చర్యలపై కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడో స్పందించారు. హమాస్‌ను సమూలంగా నాశనం చేసేందుకు గాజాపై ముప్పేట దాడులను చేస్తోంది. ఈ దాడులో ఎంతో మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవడంపై యావద్ ప్రపంచం ఆందోళన వ్యక్తం చేస్తోంది. యుద్ధం కారణంగా గాజాలో చిన్నారులు, మహిళలు మృత్యువాత పడడంపై కెనడా ప్రధానమంత్రి జస్టిస్ ట్రూడో స్పందించారు. స్థానిక మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ ప్రభుత్వం సంయమనం పాటించాలని కోరుతున్నా. యుద్ధం కారణంగా కుటుంబాల నుంచి విడిపోయిన వారిని తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లల్ని చూస్తున్నాం. మహిళలు, చిన్నారుల హత్యలను కూడా చూస్తున్నాం. దయచేసి తక్షణమే ఈ చర్యలను ఆపాల్లి అని ట్రూడో కోరారు. అంతేకాకుండా, హమాస్‌ను ఉద్దేశించి ట్రూడో కీలక వ్యాఖ్యలు చేశారు. యుద్ధంలో అమాయక పాలస్తీనా ప్రజలను అడ్డుపెట్టుకుని ఉగ్రవాదులు రక్షణ పొందడం సరికాదన్నారు. వారి వద్ద బందీలుగా ఉన్న ఇజ్రాయెల్ పౌరులను విడిచిపెట్టాలన్నారు. ట్రూడో వ్యాఖ్యాలపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నేతన్యాహు ఎక్స్ వేదికగా ఘాటుగా స్పందించారు. తమ పౌరులపై హమాస్ జరిపిన మారణహోమాన్ని గుర్తుచేశారు. పౌరులను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ దాడులు జరపడం లేదు. హమాస్ ఉద్దేశపూర్వకంగా పౌరులకు హాని కలిగించేందుకు ప్రయత్నిస్తోంది. ప్రస్తుత చర్యలకు బాధ్యత వహించాల్సింది ఇజ్రాయెల్ కాదు. అన్యాయంగా సామాన్యపౌరులను ఊచకోత కోశారు. గాజా ప్రజలకోసం ఇజ్రాయెల్ మానవతా కారిడార్లు, సేఫ్‌జోన్లను అందిస్తుంటే హమాస్ వాటిని అడ్డు పెట్టుకుని నేరాలకు పాల్పడుతోంది. హమాస్‌ను ఓడించేందుకు అన్ని దేశాలు ఇజ్రాయెల్‌కు మద్దతు ఇవ్వాలి అని కోరారు. ఇదిలా ఉండగా గాజాలోని అతి పెద్ద అల్-షిఫా ఆస్పత్రి కేంద్రంగా ఇజ్రాయెల్ దళాలకు, హమాస్ మిలిటెంట్లకు మధ్య భీకర



ఇజ్రాయెల్ చర్యలను ట్రూడో తప్పుబట్టారు. గాజాపై ఇజ్రాయెల్ జరుపుతున్న దాడులను సోషల్ మీడియా ద్వారా ప్రపంచమంతా చూస్తోంది. పోరు సాగుతోంది. దీంతో ఆస్పత్రిలో జనరేటర్ పనిచేయకపోవడంతో ముగ్గురు శిశువులతోపాటు నలుగురు రోగులు మృతిచెందారు.

# గిరిజనుల సంక్షేమానికి రూ.24,000కోట్లతో కొత్త పథకం

**భోపాల్, నవంబరు 15:** గిరిజనుల సంక్షేమం కోసం రూ.24,000 కోట్లతో కొత్త పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించబోతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెప్పారు. మధ్యప్రదేశ్‌లోని బేతుల్ జిల్లాలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోడీ ప్రసంగించారు. రాష్ట్రంలో బిజెపి ఘనవిజయం సాధించడం ఖాయమని పునరుద్ఘాటించారు. తమ పార్టీ సభలకు జనం భారీ ఎత్తున తరలివస్తున్నారని చెప్పారు. మధ్యప్రదేశ్‌లో మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు తమ పార్టీ పట్ల అపూర్వమైన విశ్వాసం, మమకారం చూపుతున్నారని ఆనందం వ్యక్తం చేశారు. బుధవారం జనజాతీయ గౌరవ్ దివస్‌ను జరుపుకోబోతున్నామని, జార్ఖండ్‌లో భగవాన్ బిర్సా ముండాకు నివాళులు అర్పించబోతున్నాని తెలిపారు. గిరిజను సంక్షేమమే ధ్యేయంగా రూ.24,000 కోట్ల పథకాన్ని ప్రకటించనున్నట్లు వివరించారు. మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్ష కాంగ్రెస్ పరాజయాన్ని ఇప్పటికే అంగీకరించిందని ప్రధాని మోడీ చెప్పారు. మోడీ గ్యారంటీల ముందు కాంగ్రెస్ నకిలీ హామీలు పనిచేయవని



తేల్చి చెప్పారు. ఆ విషయం కాంగ్రెస్‌కు కూడా తెలుసన్నారు. ఆ పార్టీ ఇక అదృష్టాన్ని నమ్ముకోవాల్సిందేనని స్పష్టం చేశారు. ఆర్టికల్ 370 రద్దు, త్రిపుల్ తలాఖ్ రద్దు, అయోధ్యలో రామమందిర నిర్మాణం గురించి కాంగ్రెస్ ఏనాడు ఆలోచించలేదని తప్పుబట్టారు. వాటన్నింటినీ తమ ప్రభుత్వం ఆచరణలో చేసి చూపించిందని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ఖచ్చితంగా అమలు చేస్తామని, ఇది మోడీ ఇస్తున్న గ్యారంటీ అని వ్యాఖ్యానించారు. ప్రజల జేబుల్లో మేడ్ ఇన్ చైనా ఫోన్లు మాత్రమే కనిపిస్తున్నాయంటూ కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్‌గాంధీ చేసిన వ్యాఖ్య లను ప్రధాని మోడీ తిప్పికొట్టారు. మొబైల్ ఫోన్ల తయారీలో మనదేశం ప్రపంచంలోనే రెండో స్థానానికి చేరుకుందని వెల్లడించారు. అలాంటి మూర్ఖుల సర్దార్ ప్రపంచంలో ఉంటారా? అని రాహుల్‌పై మండిపడ్డారు. భారత్ నుంచి ఏటా రూ.లక్ష కోట్ల విలువైన ఫోన్లు ఎగుమతి అవుతున్నాయని చెప్పారు. ఆకాశంలో విహరిస్తున్న కాంగ్రెస్ నాయకులకు వాస్తవాలు ఏమిటో తెలియవని ఎద్దేవా చేశారు. మనదేశం సాధిస్తున్న విజయాలను కళ్లతో చూడలేని జబ్బు వారికి ఉందని విమర్శించారు. భారత్ వోకల్ ఫర్ లోకల్‌గా మారిందన్నారు. స్వదేశీ ఉత్పత్తులు మార్కెట్లను ముంచెత్తుతున్నాయని, ఈ పరిణామంపై వ్యాపార, వాణిజ్య వర్గాలు ప్రశంసల వర్షం కురిపిస్తున్నాయని ప్రధానమంత్రి వెల్లడించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే విధ్వంసమే అవుతుందని ఓటర్లను అప్రమత్తం చేశారు.

# మరో కొత్తక్షిపణిని పరీక్షించిన ఉత్తరకొరియా

**ప్యాంగాంగ్,నవంబర్15:** ఉత్తర కొరియా మరో సరికొత్త క్షిపిణి ఇంజిన్‌ను పరీక్షించింది. ఆ దేశంపై ఇప్పటికే ఐరాస ఆంక్షలు ఉన్నా ఈ పరీక్ష జరగడం గమనార్హం. ఇది తమ వ్యూహాత్మక దాడి సామర్థ్యాన్ని పెంచుతుందని ఉత్తకొరియా చెబుతోంది. మిమర్శలను లెక్కచేయకుండా ఉత్తర కొరియా క్షిపిణి అభివృద్ధికార్యక్రమాన్ని కొనసాగిస్తోంది. తాజాగా కిమ్ సర్కారు ఓ మధ్యశ్రేణి బాలిస్టిక్ క్షిపిణి కోసం ఘన ఇంధనం ఆధారంగా నడిచే ఇంజిన్‌ను పరీక్షించింది. ఈవిషయాన్ని ఆదేశ మీడియా కొరియన్ సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ ప్రకటించింది. ఈ క్షిపణుల వినియోగానికి సంబంధించి ఉత్తర కొరియాపై ఆంక్షలు ఉన్నాయి. 'ఉత్తర కొరియా మరోసారి మధ్యశ్రేణి బాలిస్టిక్ క్షిపణుల (ఐఆర్‌బీఎం) కోసం సరికొత్త హైథ్రస్ట్ సాలిడ్‌ఫ్యూయల్ ఇంజిన్‌ను అభివృద్ధి చేసింది. ఇవి వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైనవి. ఈ పరీక్షతో నమ్మకమైన, ఆధారపడదగిన ఐఆర్‌బీఎంల తయారీ వేగవంతం అవుతుంది' అని కేసీఎన్‌ఏ పత్రిక పేర్కొంది. ఈ పరీక్ష నవంబర్11-14 మధ్యలో జరిగినట్లు వెల్లడించింది. ఈపరీక్షలపై కేసీఎన్‌ఏ కథనం ప్రకారం ఉత్తకొరియా జనరల్ మిసైల్ బ్యూరో స్పందిస్తూ.. 'దేశం అత్యంత దారుణమైన అస్థిర పరిస్థితులను ఎదుర్కొనే సమయంలో వ్యూహాత్మక దాడులు చేసే



సామర్థ్యాన్ని సైన్యానికి అందించడంలో ఈ పరీక్షలు చాలా కీలకం' అని పేర్కొంది. క్షిపుణుల్లో ఘన ఇంధన ఇంజిన్ల వినియోగంతో వాటి రవాణా తేలికవుతుంది. అంతేకాదు. వీటిని ప్రయోగించడం కూడా తేలిక. ఈ ఫీచర్ల కారణంగా ఈ క్షిపుణులను గుర్తించడం కూడా ప్రత్యేర్థులకు కష్టంగా మారుతుంది. ఇటీవల కాలంలో ఉత్తరకొరియా క్షిపణి పరీక్షలను వేగవంతం చేసింది. కొన్నాళ్ల క్రితమే తొలిసారి ఘన ఇంధన సాయంతో ప్రయోగించే ఖండాతర క్షిపణి, సబ్‌మెరైన్ నుంచి ప్రయోగించే మిసైల్‌ను పరీక్షించింది. వాస్తవానికి ఉత్తరకొరియా క్షిపణి పరీక్షలపై ఐరాస ఆంక్షలు ఉన్నాయి. మరో వైపు రష్యా సహజవనరుల శాఖ మంత్రి అలెగ్జాండర్ కొజెలోవ్ ప్యాంగ్యాంగ్‌లో పర్యటిస్తున్న సమయంలోనే ఈ పరీక్ష జరపడం గమనార్హం. ఆయన పర్యటన సందర్భంగా ఇరుదేశాల మధ్య వాణిజ్యం, ఆర్థిక సంబంధాలు, టెక్నాలజీ వంటి అంశాల్లో సహకారంపై చర్చలు జరుగుతున్నాయి. మరోవైపు రష్యాకు ఈ దేశం నుంచి భారీగా ఆయుధాలు సరఫరా అవుతున్నాయి. ఆగస్టులోనే దాదాపు 10లక్షల ఫిరంగి గుండ్లను ఉత్తర కొరియా పంపించి ఉండవచ్చని దక్షిణకొరియా నిఘా విభాగం ఇటీవల అంచనా వేసింది. నౌకలు, ఇతర మార్గాల ద్వారా ఈ ఫిరంగి గుండ్లు తరలించినట్లు దక్షిణ కొరియా జాతీయ నిఘా విభాగం భావిస్తున్నట్లు స్థానిక చట్టసభ్యుడు యూ సాంగ్-బుమ్ పేర్కొన్నారు.

# భారతీయ విద్యార్థులకు రష్యా స్కాలర్ షిప్‌లు



**చైన్నై,నవంబర్15:** రష్యాలోని పలు యూనివర్సిటీలు భారతీయ విద్యార్థుల కోసం ప్రత్యేక స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ అందుబాటులోకి తీసుకొచ్చాయి. ఈ విషయాన్ని చెన్నైలోని రష్యన్ హౌస్ ఓ ప్రకటనలో వెల్లడించింది. విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే భారత విద్యార్థులకు రష్యా ఓ ఆఫర్‌ను ప్రకటించింది. తమ దేశంలోని విశ్వవిద్యాలయాల్లో భారతీయ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా స్కాలర్‌షిప్‌లు అందించనున్నట్లు తెలిపింది. ఈ మేరకు చెన్నైలోని రష్యన్ హౌస్ బుధవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. 'రష్యాలో ఉన్నత విద్యనుచదవాలనుకునే భారతీయ విద్యార్థులు.. మా యూనివర్సిటీలు అందించే స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు' అని తెలిపింది. ఈ ప్రోగ్రామ్ కింద 89 ప్రాంతాల్లోని 766 రష్యన్ యూనివర్శిటీల్లో ఉన్నత విద్యను దరఖాస్తు చేసుకునే విద్యార్థులకు 200గ్రాంట్ల వరకు స్కాలర్‌షిప్ ఇవ్వనున్నారు. జనరల్ మెడిసిన్, ఫిజిక్స్, న్యూక్లియర్ పవర్, ఏరోనాటికల్ ఇంజినీరింగ్ తదితర కోర్సుల్లో ఈ స్కాలర్‌షిప్‌లను ప్రకటించారు. అండర్ గ్రాడ్యుయేట్, రీసర్చ్ ప్రొగ్రామ్‌కు దరఖాస్తులు అందుబాటులో ఉన్నాయని రష్యన్ హౌస్ తమ ప్రకటనలో తెలిపింది. ఇందుకోసం www.education-in-russia.com వెబ్‌సైట్‌లో విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొంది. పూర్తి వివరాలను వెబ్‌సైట్‌నుంచి తెలుసుకోవచ్చని తెలిపింది.

# ఎపిలో సచివాలయాలను సందర్శించిన ఢిల్లీ ప్రత్యేక బృందం

## ప్రభుత్వ పథకాల అమలుపై పర్యవేక్షణ

**తొట్టంబేడు, నవంబర్ 15 ప్రభాతవార్త:** పట్టణంలోని కాసాగార్డెన్‌లో ఉన్న విస్తరణ శిక్షణ కేంద్రంలో ఎపిఎస్ఐఆర్‌డి జాయింట్ డైరెక్టర్ బుధవారం దోసిరెడ్డి సందర్శించారు. ఢిల్లీ నుంచి ఎంపిక చేసిన 35 మంది అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ల శిక్షణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కేంద్రప్రభుత్వంలోని వివిధ మంత్రిత్యశాఖలో పనిచేసే అసిస్టెంట్ సెక్షన్ అధికారులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలను క్షేత్రస్థాయి స్థితిగతులను తెలుసుకోవడానికి ఈశిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఎపిఎస్ఐఆర్‌డి అసిస్టెంట్ డైరెక్టర్ తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తు న్న పథకాలు గ్రామీణ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో ఏవిధంగా అమలు జరుగుతున్నాయి వాటి స్థితిగ తులు ఏమిటి, వాటి ఫలితంగా సత్ఫలితాలు లభిస్తున్నాయా?లేదా తదితర అంశాలను అధ్యయనం చేయడానికి కేంద్రప్రభుత్వంలోని వివిధ మంత్రిత్వ శాఖలో పనిచేస్తున్న అసిస్టెంట్ సెక్షన్ అధికారులకు క్షేత్రస్థాయిలో పరిశీలనకు సంబందించి చర్చించారు. వారికి అవసరమైన మార్గదర్శకాలు సూచించారు. కేంద్రంలోని వివిధ మంత్రిత్వశాఖలో పనిచేస్తున్న ఎఎస్ఓలకు అవగాహన కల్పనలో భాగంగా 35మందిని రాయలసీమ జిల్లాలోను క్షేత్ర పరిశీలనకు పంపగా, మరోబ్యాచ్ విజయవాడ లోను, 34మందిని కోస్తా జిల్లాలో పరిశీలనకు పంపామని అసిస్టెంట్ జాయింట్ డైరెక్టర్ దోసిరెడ్డి తెలిపారు. ఈనేపథ్యంలో బుధవారం తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలంలోని తొట్టంబేడు గ్రామాన్ని సందర్శించారు. తొట్టంబేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పక్కనే ఉన్న చెత్తనుంచి సంపద తయారీకేంద్రం, రైతు భరోసా కేంద్రం, సచివాలయాన్ని సందర్శించారు. సచివాలయంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, ప్రజలు ఎలా చేరవేస్తున్నారన్న అంశాలపై ఆరాతీశారు. ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందుతున్న సేవలు, అందిస్తున్న మందులను పరిశీలించి సిబ్బందితో చర్చించి తెలుసుకున్నారు. సచివాలయంలో ఎన్ని పథకాలు అమలు చేస్తున్నారు. అవి ప్రజలకు ఎలా ఉపయోగపడుతాయో తెలుసుకున్నారు. వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రజలకు పథకాలు చేరవేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం వాలంటీర్ల వ్యవస్థను ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని ఇది పూర్తిస్థాయిలో సక్సెస్ అయ్యిందని ఢిల్లీ బృందానికి వివరించారు. అనంతరం గ్రామాల్లో పర్యటించి వారి స్థితిగతులను తెలుసుకున్నారు. భారత్ దర్శన్‌లో భాగంగా తాము ఇక్కడకు వచ్చామని అమలు చేస్తున్న పథకాలు ఎలా ఉన్నాయో తెలుసుకున్నామన్నారు. బృందంలోని సభ్యులు అంజుతన్వార్, అనిషాజైన్,దివ్యాన్సి త్రిపాఠి, సునీల్ కుమార్,మీనా,ప్రియాంక, మీనా, అరవింద్ కుమార్‌కర్వలుమాట్లాడుతూ కేంద్రరాష్ట్రాలు అమలు చేస్తున్న పథకాలు ఎలా అమలు అవుతున్నాయో తెలుసుకునేందుకు శిక్షణకు వచ్చామన్నారు. విస్తరణ శిక్షణ కేంద్రంలో తమకు అన్ని వసతులు సమకూర్చారన్నారు. ఈనెల 25 వరకు ఒక్కొక్క మండలంలో పర్యటిస్తారు. కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ దోసిరెడ్డితో పాటు, ఈటిసి ప్రిన్సిపల్ నాగ పద్మజ, ఎంపిడిఓ సురేష్‌బాబు,పంచాయతీ కార్యదర్శి అంకయ్య తదితరులు పాల్గొన్నారు.





తొట్టంబేడులో ఉన్న చెత్తసంపద తయారీ కేంద్రాన్ని సందర్శించిన ఢిల్లీ బృందం

16-11Pg6exHMNWJQE:Layout 1 1/1/02 6:12 AM Page 1



# ధవళేశ్వరం బ్యారేజీ రహదారి అభివృద్ధికి రూ.2కోట్లతో పనులు

## - నెల రోజుల పాటు ట్రాఫిక్ నిబంధనలు : కలెక్టర్ మాధవీలత

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 15, ప్రభాతవార్త :** ధవళేశ్వరం బ్యారేజీ 6.8 కిమీ రోడ్డును రెండు కోట్ల రూపాయలతో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్లో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ధవళేశ్వరం బ్యారేజ్ రహదారి మరమ్మతుల కోసం రెండు కోట్ల రూపాయలతో పనులను ప్రతిపాదించినట్లు తెలిపారు. దీనికి సంబంధించి నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. మొత్తం 6.8కిమీ నిడివి కలిగిన బ్యారేజీ రహదారి మార్గాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రక్రియ ప్రారంభించినట్లు తెలిపారు. ప్రస్తుతం టెండర్ ప్రక్రియ ప్రారంభించామని తెలిపారు. 15 రోజుల్లో పనులు



ప్రారంభించి నెల రోజుల వ్యవధిలో ఆ పనులు పూర్తి చెయ్యనున్నట్లు ప్రకటించారు. ఈ రహదారి అభివృద్ధి పనులు కోసం రహదారిపై ఉన్న తారు రోడ్డును పూర్తిగా తొలగించేందుకు ప్రత్యేక యంత్ర పరికరాలు వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియ కోసం ఎక్కువ సమయం పట్టనున్నట్లు తెలియజేశారు. ఆ పనులు పూర్తి అయిన తర్వాత రహదారి నిర్మాణ పనులు చేపడతారని వెల్లడించారు. రోడ్ కం రైలు వంతెన, గామన బ్రిడ్జి మీదుగా ప్రజలు ఈ పనులు పూర్తి అయ్యే వరకు ప్రయాణాలు కొనసాగించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రజలు జిల్లా యంత్రాంగానికి సహకారం అందించాలని కలెక్టర్ మాధవీలత విజ్ఞప్తి చేశారు. సంక్రాంతి పండుగకు ముందే ధవళేశ్వరం బ్యారేజ్ రహదారి మార్గం అందుబాటులోకి తీసుకుని వచ్చేలా చర్యలు తీసుకుంటామని మాధవీలత పేర్కొన్నారు.

# ఇంద్రకీలాద్రిలో అలరిస్తున్న బాలికల నృత్యకళాప్రదర్శన



**ఇంద్రకీలాద్రి, నవంబర్ 15, ప్రభాతవార్త' :** బెజవాడ దుర్గమ్మ సన్నిధిలో ముత్యపువర్ణ గురువారం గాజుల అలంకారంలో భక్తులను అనుగ్రహించింది. ఆలయ ప్రాంగణమంతా గాజుల దండలతో చూడముచ్చటగా అలంకరించడంతో ఉత్సవ శోభ వెల్లివిరిసింది. భక్తులు దుర్గమ్మను దర్శించుకుని ఆద్యంతం భక్తి పారవశ్యంలో ఓలలాడారు. దుర్గమ్మతో పాటు ఆలయంలోని అన్ని దేవతా మూర్తులకు కూడా గాజుల అలంకరణ చేయడంతో భక్తులకు ఒక అపురూప అనుభవాని న్చిచ్చింది. బుధవారం **- నమక, చమకాలతో సహస్ర లింగార్చన:** ఏటా కార్తీకమాసం సందర్భంగా నిర్వహించే సహస్ర లింగార్చనను వేదపండితులు నమకం, చమకం, రుద్రం, శ్రీసూక్తం, పుష్పసూక్తం తదితర మంత్రోచ్ఛారణతో ఉదయం 9 గంటల నుండి శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఇఓ కెఎస్ రామారావు పాల్గొన్నారు. ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టిక్కెట్టు రు.500 లు, నెలకు రు.5,116ల టికెట్టు, అలాగే ఆంజలి సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు. సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకి సేవ నిర్వహించారు. అలాగే సాయంసంధ్యాకాలంలో సహస్ర దీపాలంకార సేవను నిర్వహించారు. సహస్ర దీపకాంతుల నడుమ సాక్షాత్తూ కైలాసాన్ని తలపిస్తూ వేంచేసిన శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అభయ ప్రధానం చేశారు. **- దుర్గమ్మ ను దర్శించుకున్న హాన్సిక:** బెజవాడ దుర్గమ్మను ప్రముఖ సినీనటి హాన్సిక, మై నేమ్ ఈజ్ శృతి చిత్రబృందం మోహాని దర్శించుకున్నారు. **- దుర్గమ్మకు నృత్య నీరాజనం:** దుర్గమ్మ ఆలయంలో గురువారం జరిగిన నృత్య నీరాజనం భక్తులను మైమరపించింది. కంజ దళాయతాక్షి కామాక్షి అంటూ అమ్మవారిని స్తుతిస్తూ ప్రారంభమైన నృత్యరీతులు భామాకలాపం, మూషిక వాహనా, నగుమోము, విష్ణుస్తుతి, గరుడ గమన, బ్రహ్మ కడిగిన పాదము వంటి కీర్తనలతో కొనసాగి, పలుకే బంగారమాయెనా అంటూ ఆధ్యాత్మిక అనుభూతితో భక్తులను ఓలలాడించింది. మంగళగిరికి చెందిన శ్రీ నటరాజ నృత్యాలయం ఆధ్వర్యంలో బట్టు, తిరుమల కళ్యాణి, గౌతమి, రోజ, దీక్ష, జాహ్నవి, మోక్ష శ్రీ లు తమ కళాకౌశలాన్ని ప్రదర్శించారు.

# కార్తీక మాసం పూజలకు శ్రీకాళహస్తీశ్వరాలయం ముస్తాబు

**శ్రీకాళహస్తి,నవంబర్ 15 ప్రభాతవార్త** పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాహస్తీశ్వరాలయాన్ని కార్తీక మాసానికి ముస్తాబు చేసామని ఇఓ వికె సాగర్‌బాబు వివరించారు. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి ఆలయంలో కార్తీక మాసం ప్రారంభం సందర్భంగా కోట మండపం వద్ద ఆకాశ దీపాన్ని వెలిగించి శ్రీకారం చుట్టారు. కాగా ఆలయాన్ని విద్యుత్ దీపాల కాంతితో కన్నులు మిరుమిట్లు గొల్పునట్లు ముస్తాబు చేసారు. బిక్షాల గాలిగోపురంపై ఏర్పాటు చేసిన లైటింగ్ భక్తుల్ని ఇట్టే ఆకట్టుకుంటుంది. ఇక భక్తకన్నప్ప కొండపై ఏర్పాటు చేసిన లైటింగ్ చుట్టుపక్కల 15కిలో మీటర్ల పరిధిలోని గ్రామాలకు కార్తీక మాసం సంకేతాలను పంపుతున్నారు.

**సోమవారాలకు ప్రత్యేక ఏర్పాట్లు** కార్తీక మాసం 'సోమవారాల్లో' అత్యధిక రద్దీ ఉంటుంది. సాధారణంగానే రద్దీ ఉంటుంది. ఇక కార్తీక మాసం కాబట్టి ప్రత్యేక ఏర్పాట్లు చేసామన్నారు. వచ్చిన మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నామని ఇఓ వివరించారు. ఈ సందర్భంగా కార్తీక మాసం విశేష రోజుల గురించి తెలిపారు. కార్తీక మాసం ఈ నెల 14నుంచి వచ్చే నెల 12 వరకు ఉంటుందని తెలిపారు. ఈ నెల 27న మొదటి కార్తీక సోమవారం నిర్వహిస్తామని ఆ రోజు స్వామి అమ్మవార్లను అంబారి ఉత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రాకారం లోపలచిన్న నంది ఉత్సవం నిర్వహిస్తామన్నారు. ఈ మేరకు ఆలయ అర్చకులు, పౌరోహితులు, వేదపండితులతో చర్చించిన మీదట ఖరారు చేసామన్నారు. ప్రతి రో జూ ఆలయంలోని కోట మండపం వద్ద బంగారు ఆకాశ నంది ఎదురుగా ఆకాశ దీపాన్ని వెలిగించబడుతుందన్నారు. ఈ నెల 17న నాగుల చవితి నిర్వహించబడుతుందన్నారు. డిసెంబర్ 4న 2వ కార్తీక సోమవారం అంబారి ఉత్సవం, చిన్ననంది సేవలను నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ 2 న లక్ష బిల్వార్చన, లక్ష కుంకుమార్చన పది రోజుల పాటు నిర్వహిస్తామన్నారు. 11న కార్తీకసోమవారం 3వ వారం నిర్వహించబడుతుందన్నారు.

**8న ప్రధాన ఉత్సవాలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక మాసం నిర్వహించే ప్రధాన ఉత్సవాలు ఉన్నాయన్నారు. నవంబర్, డిసెంబర్ మాసర పలు కార్యక్రమాలు నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. 27 న కార్తీక పౌర్ణమి వచ్చిందన్నారు. డిసెంబర్ 12న 108కలశాలతో కలశాభిషేకం నిర్వహిస్తామన్నారు. కుంభం, తిరుప్పావడ బిల్వములు, కుంకుమ నదిలో నిమజ్జనం చేస్తామన్నారు.

**కార్తీక మాసం దీపాల శోభ** శ్రీకాళహస్తీశ్వరాలయానికి కార్తీక మాసంలో వచ్చే భక్తుల్లో దీపాలు వెలిగిస్తే మంచిదనే అభిప్రాయం ఉందని ఇందుకు అనుకూలంగా ఏర్పాట్లుచేపట్టినట్లు ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు బుధవారం తెలిపారు. ఈ మేరకు దేవస్థానం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఆలయం లోపల పర్యావరణ పరిరక్షణలో భాగంగా దీపాలు వెలిగించటాన్ని నిషేధించామన్నారు. అయితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లును చేపట్టామన్నారు. గతంలో ఉన్న సంప్రదాయాన్ని కొనసాగిస్తామన్నారు. బుధవారం ఆలయానికి భారీ ఎత్తున భక్తులు తరలి వచ్చారన్నారు. దీపాలు వెలిగించుకొనుటకు ఆలయానికి పడమర వైపు ఉన్న నాగాల పుట్టల వద్ద దీపాలు వెలిగించుటకు అలాగే బిక్షాల గాలిగోపురం లోపల రంగుల గోపురం ముందు దీపాల వెలిగింపుకు ప్రత్యేక ఏర్పాటు చేశామన్నారు. వర్షానికి కూడా రక్షణ కల్పించామన్నారు. గతానుభవాలతో ఏర్పాట్లును ఇంజనీరిగ్ విభాగం చేపట్టారని సాగర్‌బాబు వివరించారు.

**17న నాగుల చవితి:** కాగా ఆలయంలో కార్తీక మాసంలో కార్యక్రమాల్ని వివరిస్తూ ఈ నెల 17న నాగుల చవితి నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీపావళి తరువాత ఐదవ రోజు వచ్చే నాగుల చవితి ఎంతో ముఖ్యమన్నారు. అందుకే నాగుల పుట్ట వద్ద ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటుచేశామన్నారు. శుక్రవారం ఉదయం 6గంటలకు ఆలయానికి పడమర వెలిసి ఉన్న రుద్ర పాదాలు దగ్గర గల




నాగాలకు ప్రత్యేకాభిషేకాలు నిర్వహించబడుతుందన్నారు. అలాగే ప్రత్యేక పూజలు కూడా ఏర్పాటు చేసినట్లు ఇఓ వికెసాగర్‌బాబు వివరించారు. మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా కార్తీక మాసంలో దర్శనాలు, ఏర్పాట్లు చేశామని వివరించారు. కార్తిక మాసం శివాలయంలో దీపం వెలిగిస్తే మంచిదనే నమ్మకం ఉందని దీనికి అనుగుణంగా ఏర్పాట్లు చేశామన్నారు. ఆలయంలో చేపట్టిన ప్రతికార్యక్రమంలో చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు భాగస్వామిగా తమకు దిశ దెశ నిర్దేశం చేస్తూ మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లను సూచించారని ఇఓ సాగర్‌బాబు వివరించారు.

# ఎమ్మెల్యేగా దీపికను గెలిపించండి : డిప్యూటి సిఎం అంజాద్‌బాషా

**హిందూపురం, నవంబర్ 15 ప్రభాతవార్త** రానున్న ఎన్నికల్లో హిందూపురం నియోజకవర్గం నుండి వైసిపి అభ్యర్థి దీపికావేణును గెలిపించి అసెంబ్లీకి పంపాలని డిప్యూటి సిఎం అంజాద్‌బాషా పిలుపునిచ్చారు. బుధవారం శ్రీసత్యసాయి జిల్లా హిందూపురంలో వైసిపి ఆధ్వర్యంలో మేధావుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో డిప్యూటి సిఎం మాట్లాడుతూ హిందూపురంలో తెలుగుదేశం పార్టీకి చరమగీతం పాడాలని సూచించారు. వై నాట్ 175 అనే నినాదాన్ని ఇక్కడి గెలుపుతోనే ప్రారంభించాలని ప్రజలను కోరారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ సామాజిక వర్గాల కోసం దేశంలోనే మొట్టమొదటిసారిగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని వివరించారు. గత ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదరణ పథకంతో కులవృత్తులకు పనిముట్లు ఇచ్చి వారిని ఆ వృత్తులకే పరిమితం చేశారని వివర్శించారు. ఇందుకు విరుద్ధంగా అణగారిన వర్గాలు కూడా అత్యున్నత స్థాయికి చేరేలా సిఎం జగనన్న ఉన్నత పదవులు, సంక్షేమ ఫలాలు అందించారన్నారు. ఐదుగురు ఉప ముఖ్యమంత్రులను నియమించితే రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా ముస్లిం అయిన తనకు ఈ పదవి లభించిందన్నారు. సమావేశంలో మంత్రి గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ మేధావుల సదస్సులో వచ్చిన సమస్యలపై ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకుంటుందని హామి ఇచ్చారు. పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ దీపికవేణురెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో సత్యసాయి జిల్లా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు



మీడియాతో మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి

బైసాని రాంప్రసాద్ మాట్లాడుతూ హిందూపురంలో రెవెన్యూ డివిజన్ కేంద్రం చేయాలని కోరారు. రాష్ట్రంలోనే పేరొందిన మార్కెట్‌యార్డుపై ప్రత్యక్షంగా పరోక్షంగా 10 వేల మంది ఆధారపడ్డారని దీనిని అభివృద్ధి చేయాలని సూచించారు. రాయలసీమలో పేరొందిన ఎస్‌డిజిఎస్ కళాశాల ఈ ప్రాంతంలోని ప్రతి ఇంటిలో గ్రాడ్యుయేట్లు చేసిందని వివరించారు. సీనియర్ న్యాయవాది రామచంద్రారెడ్డి మాట్లాడుతూ స్థానికంగా వున్న అదనపు జిల్లా కోర్టును పూర్తిస్థాయి జిల్లా కోర్టుగా చేయాలని కోరారు. తాను స్వతహాగా వైసిపి కార్యకర్త అని హిందూపురంలో అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ గెలవాలంటే నాయకులు సమన్వయంతో పనిచేయాలని ఆకాంక్షించారు. జామయా మసీద్ కమిటీ ముతవల్లి నూరుల్లాఖాన్ మాట్లాడుతూ గత టిడిపి హయాంలో 2.50 కోట్ల నిధులు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని, మంత్రి పెద్దిరెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్లామని ఆ నిధుల విడుదలకు చర్యలు తీసుకోవాలని కోరారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ధనాపురం వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ పట్టు రైతులకు బకాయి వున్న ఇన్సెంటివ్ 80 కోట్లు విడుదల చేయాలని విన్నవించారు. పట్టు రీలర్లకు బకాయి వున్న ఇన్సెంటివ్ మొత్తం 3.78 కోట్లు మంజూరు చేస్తానని మంత్రి హామి ఇచ్చినప్పటికి ఇంకా రాలేదని చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో వేదికపై కాకుండా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గ్యాలరీలో కూర్చుని పరిశీలన చేశారు. కార్యక్రమంలో పార్టీ జిలా అధ్యక్షులు శంకర్‌నారాయణ, ఎంపి మాధవ్, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌గని, కర్నూల్ మాజీ ఎంపి బుట్టా రేణుక, మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామి, మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్‌చైర్మన్లు బలరామిరెడ్డి, జబీవుల్లా, న్యాయవాదులు, ముతవల్లిలు, డాక్టర్లు, రైతులు, మండి మర్చంట్ అసోసియేషన్, విద్యా సంస్థల ప్రతినిధులు, ఆర్యవైశ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# లంచం తీసుకుంటూ ఎసిబికి పట్టుబడిన ఫారెస్ట్ అధికారి

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి రేంజ్ పారెస్ట్ పరిధిలో అవినీతికి పాల్పడుతున్న ఆ విభాగానికి చెందిన సెక్షన్ ఆఫీసర్ ఏ.రామకృష్ణను ఏసీబీ అధికారులు వల పన్ని పట్టుకున్నారు. నిందితుని నుంచి రూ.23వేలును స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం పారెస్ట్ కార్యాలయం పక్కగా ఉన్న అధికారి ఇంట్లో సోదాలు చేస్తున్నారు. రెడ్డిగూడెం మండలం ఓబులాపురం గ్రామానికి చెందిన రైతు గండిపూడి రాంబాబు చిన్న పని విషయంలో రామకృష్ణ రూ.23వేలు లంచం ఇస్తుండగా ముందుగా వేసిన ప్రణాళిక మేరకు అతన్ని ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# రాష్ట్రస్థాయి అండర్ 17 విభాగం బ్యాడ్మింటన్ పోటీల్లో రన్నర్‌గా నిలిచిన జగ్గయ్యపేట విద్యార్థి నటరాజ

**జగ్గయ్యపేట, నవంబర్ 15, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టాణానికి చెందిన విద్యార్థి నటరాజ్ రాష్ట్రస్థాయి అండర్ 17 విభాగం బ్యాడ్మింటన్ పోటీల్లో రన్నర్ స్థానాన్ని సాధించి విజయదుందుభి మోగించాడు. ఈనెల 9వ తేదీ నుండి విశాఖపట్నంలో జరుగుతున్న స్టేట్ లెవల్ అండర్ 17 బ్యాడ్మింటన్ పోటీల్లో వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థి పాల్గొని ప్రతిభ ప్రదర్శించి రజత పతకం సాధించాడు. ఈసందర్భంగా వాగ్దేవి విద్యాసంస్థల అధినేత, ప్రిన్సిపాల్ బుస్సా సురేష్, కరస్పాండెంట్ బుస్సా సరిత అభినందించారు. ఈస్ఫూర్తి మరింతగా విస్తరించాలని వారు ఆకాంక్షించారు.

# రెండు నెలల్లోగా ఘాట్‌రోడ్ పనులు పూర్తి : సిఎస్ జవహర్ రెడ్డి

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 15, ప్రభాతువార్త' :** బెజవాడ దుర్గమ్మ దర్శనానికి తరలివచ్చే భక్తజనానికి రెండు నెలల్లోగా ఘాట్‌రోడ్డును అందుబాటులోకి తేవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా కెఎస్ జవహర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన క్యాంప్‌కార్యాలయంలో జరిగిన సమావేశంలో అధికారులను ఘాట్‌రోడ్డు పటిష్ట పరిచే పనుల వివరాలనడిగి తెలుసుకున్నారు. ఈ పనులు ఎట్టిపరిస్థితుల్లో రెండు నెలల్లోగా పూర్తికావాలని ఆదేశించారు. అవసరమయితే తిరుమల ఘాట్‌రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన మాదిరి సెన్సార్లు అవసరముంటాయేమోనని సాంకేతిక నిపుణుల సలహా తీసుకోవాలన్నారు.



తిరుమల తరహా కొండలపైనుండి బండరాళ్ళు క్రిందపడితే ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా రెండు మూడు గంటల ముందు ఈ ప్రమాద హెచ్చరికలు తెలుసుకోవచ్చునన్నారు. మాస్టర్ ప్లాన్ లో భాగంగా ఎలివేటెడ్ క్యూ కాంప్లెక్స్ నిర్మాణం, ప్రసాదం పోటు, శివాలయం పునరుద్దరణ తదితర పనుల వివరాలను అధికారులు ఆయనకు వివరించగా ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న దేవదాయ శాఖ కమీషనర్ ఎస్ సత్యనారాయణ మాట్లాడుతు రు.2కోట్ల అంచనా వ్యయంతో ఘాట్‌రోడ్డు పనులు చేపట్టనున్నట్లు సిఎస్‌కు తెలిపారు. అలాగే కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు, పోలీస్ కమీషనర్ క్రాంతిరాణా టాటాలు ఘాట్‌రోడ్డు పటిష్టతకు పలు చర్యలను సిఎస్‌కు వివరించారు. కార్యక్రమంలో నగర మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు, మున్సిపల్ ఇంజనీర్లు, దేవదాయ శాఖ ఇంజనీర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సోమశిల ఎత్తిపోతల పథకానికి రూ.215.25 కోట్లతో ఏర్పాటుకు ఆమోదం

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** సోమశిల రిజర్వాయర్‌కు అనుసంధానంగా ఎత్తిపోతల పథకం నిర్మాణానికి ఏపీ జలవనరుల శాఖ రూ.215.50కోట్లు తో పరిపాలనామోదం తెలిపింది. ఈ ఎత్తిపోతల ద్వారా సోమశిల రిజర్వాయర్ నుంచి వైఎస్సార్ కడప జిల్లాలోని వివిధ చెరువులకు నీటిని ఎత్తిపోస్తారు. ఆ మేరకకు ఏపీ జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేసారు. చుక్కాయపాలం వద్ద పంప్‌హౌస్ ఏర్పాటు చేస్తారు. సోమశిల రిజర్వాయర్ వెనుక నుంచి నీటిని అక్కడికి ఎత్తిపోస్తారు.

అక్కడి నుంచి పెనగలూరు మండలంలోని చెరువులకు నీటిని మళ్ళిస్తారు. శింగనమల గ్రామంలోని చెరువు నుంచి నీటిని ఎత్తిపోసి యల్లంరాజు చెరువుతో పాటు చిట్వేల్, పెనగలూరు మండలాల్లోని వివిధ చెరువులకు నీటి తరలించేందుకు ఈ పథకం నిర్మిస్తున్నట్లు ఏపీ జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ ఉత్తర్వుల్లో వివరించారు. కర్నూలు జిల్లాలోని సిద్ధాపురం ఎత్తిపోతల పథకంకు రూ.1.06 కోట్లు నిధులను ఇచ్చేందుకు పరిపాలనామోదం తెలిపినట్లు ఉత్తర్వుల్లో ఏపీ జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ వివరించారు.

2022-23 అంతకు ముందు రెండు ఆర్థిక సంవత్సరాల్లో నిర్వహణ ఖర్చులకు కలిపి ఒకేసారి ఈ నిధులకు పరిపాలనామోదం తెలిపినట్లు ఏపీ జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ ఉత్తర్వుల్లో స్పష్టం చేసారు.

# రాష్ట్రంలో అమలుల్లోకి వచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్

## - గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేసిన ప్రభుత్వం
## - భూమి యజమానికి మాత్రమే విక్రయ హక్కులు

**విజయవాడ,నవంబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో భూముల యాజమాన్య హక్కు, భద్రతే లక్ష్యంగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను ఏపీ ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చింది. ఇందుకు సంబంధించి రెవెన్యూశాఖ ప్రత్యేక కార్యదర్శి జి.సాయి ప్రసాద్ గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేసారు. దీనిలో యాక్ట్ ఈ ఏడాది అక్టోబరు31 నుంచి అమలులోకి వచ్చినట్లు వివరించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను 2019 జూలై29న ఏపీ శాసనసభ ఆమోదించింది. దీనిని కేంద్రం ఆమోదానికి పంపగా కేంద్రం గత నాలుగేళ్ళ ఎవో కొర్రీలు పెడుతూ వచ్చింది. వీటన్నింటిని ఏపీ రెవెన్యూ యంత్రాంగం పరిష్కరించి. కేంద్ర యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ వస్తోంది. చివరికి కేంద్ర ప్రభుత్వం నుంచి ఆమోదం లభించింది. దీంతో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై అధికారిక గెజిట్‌ను ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. ఈ చట్టాన్ని అనుసరించి తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేకంగా ఉత్తర్వులు జారీ చేస్తారు. రాష్ట్రంలోని స్థిరాస్తుల వివరాలను శాశ్వత రిజిస్టర్, వివాద రిజిస్టర్, కొనుగోలు రిజిస్టర్‌ల్లో నమోదు చేస్తారు. భవిష్యత్తులో వీటిని పరిగణనలోని తీసుకునే రిజిస్ట్రేషన్లు జరిగే విధంగా ప్రత్యేక వ్యవస్థలు ఏర్పడతాయి. ఈ చట్టం ద్వారా భూయాజమాని హకు ్కలకు రక్షణ కల్పించబడుతుంది. ఈ విధానంలో ఎటువంటి పొరపాట్లు ప్రభుత్వం చోటు చేసోనివ్వదు. ఒక వేళ జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహిస్తుంది. ప్రస్తుత విధానంలో భూమి ఉన్నా సరైన పాసు పుస్తకాలు. ఇతర హక్కుల పత్రాలు లేకనో, రికార్డుల్లో వివరాలు సరిగ్గా నమోదు కాక భూయాజమానులు ఇబ్బందులు పడుతున్నారు. భూములపై ఏ విధంగా హక్కులు సంక్రమించినా ఆ వివరాలను ఈ కొత్త చట్టాన్ని అనుసరించే రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో నమోదు చేయించుకోవాలి. సంబంధిత భూమిపై ఉన్న వ్యాజ్యాలు తదితర వివరా లన్ని నమోదు చేయించు కోవడం తప్పని సరి అవుతుంది. టైటిల్ రిజిస్టర్‌లో ఎవరి పేరుంటే ఆ వ్యక్తే భూ యాజమాని అవు తాడు. ఇక పాత రికా ర్డులు, లింకు డాక్యుమెంట్లు తో పనిలేదు. భూమికి యూనిట్ ఐడి నెంబరును కేటాయిస్తారు. కొత్త చట్టాన్ని అనుసరించి రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో భూట్రైబ్యునల్స్ ఏర్పడతాయి. భూమి హక్కులను రిజిస్టర్ చేసే బాధ్యత ల్యాండ్ టైటిలింగ్ అధికారికే ఉంటుంది. నోటిఫికేషన్ ఇచ్చిన అనంతరం నెల రోజుల్లో అభ్యంతరాలు రాని భూముల వివరాలను రిజిస్టర్ చేస్తారు. సర్వేనంబర్లు వారీగా ఎవరెవరికి ఎంత భూమి ఉందో నిర్దారణ అవుతుంది. ఇది తాత్కా లికంగా టైటిలింగ్ రిజిస్టర్‌గా ఉంటుంది. ఈ జాబితాలో తుది నోటిఫికేషన్ జారీ చేసి, స్థానికుల నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తారు. రెండేళ్ళలో అభ్యంతరాలు రాకుంటే, ఆయా భూముల యాజమానులను శాశ్వత హక్కుదారులుగా గుర్తించి రిజిస్టర్ బుక్‌లో నమోదు చేస్తారు. ఒక వేళ ఎవరైనా భూ వివాదాలపై సవాల్ చేయాలని భావిస్తూ జిల్లా రాష్ట్ర ట్రైబ్యునల్స్‌కు వెళ్ళవచు ్చ. రాష్ట్ర ట్రైబ్యునల్ తీర్పుపై అభ్యంతరాలు ఉంటే హైకోర్టును ఆశ్రయించవచ్చు.

# పెట్రోల్ బంక్‌ల ద్వారా ఖైదీలకు ఉపాధి: హోం మంత్రి తానేటి వనిత

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 15, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా జైళ్ల శాఖ ద్వారా 17 పెట్రో బంకులు ఏర్పాటు చేసి తద్వారా ఖైదీలకు ఉపాధి కల్పిస్తామని రాష్ట్ర హోంశాఖా మంత్రి తానేటి వనిత పేర్కొన్నారు. బుధవారం రాజమహేంద్రవరం మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద పెట్రోల్ బంకుకు శంకుస్థాపన కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి రాష్ట్ర బీసీ సంక్షేమం సమాచార పౌర సంబంధాలు సినిమా ఆటోగ్రఫీ శాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, రాష్ట్ర హోంశాఖా మంత్రి తానేటి వనిత, ఎంపి మార్గాని భరత్‌రామ్, జైళ్ల అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీనివాస్ వేణుగోపాల్ కృష్ణ మాట్లాడుతూ స త్ప్రవర్తనతో ఉన్న ఖైదీలకు ఉద్యోగం చేసేందుకు పెట్రోల్ బంకులు నిర్వహించడం శుభ సూచకమన్నారు. ఖైదీలు జీవనోపాధికి ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం వలన వారు విడుదలైన తర్వాత సమాజంలో వారు ఉద్యోగం చేసుకునేందుకు పెట్రోల్ బంకులో అందించే సేవలు ఎంతో దోహదపడతాయన్నారు. భారతదేశానికి గ్రామ స్వరాజ్యం కావాలని మహాత్మాగాంధీ అన్న మాటను నేడు వైఎస్ జగన్మోహనరెడ్డి ఆచరిస్తూ సచివాలయ



వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టి నిజం చేశారన్నారు. హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జైళ్ళ శాఖలో 17 పెట్రోల్ బంకులు ఏర్పాటు చేసి, ఖైదీల ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఒక్కొక్క ఖైదీకి రోజుకి రూ.200 రూపాయలు ఇస్తామన్నారు. జైలు శాఖ కార్పస్ నిధులతో ఇండియన్ ఆయిల్ హెచ్‌పిఎల్ సంస్థల ఆధ్వర్యంలో పెట్రోల్ బంకులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. పెట్రోల్ బంక్ నుంచి వచ్చే ఆదాయం కార్పస్ ఫండ్‌కు జమ చేయడమే కాకుండా జైలు అభివృద్ధికి వినియోగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి మార్గాని భరత్‌రామ్, డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు, రాష్ట్ర హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మరియు డైరెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిసన్స్, కరెక్షనల్ సర్వీసెస్, హరీష్‌కుమార్ గుప్తా, ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ ఐ.శ్రీనివాసరావు, డిఐజి (కోస్తాంధ్ర ప్రాంతం) యం.ఆర్ రవికిరణ్, సూపరింటెండెంట్ ఆఫ్ జైల్స్, ఎస్.రాహుల్ ఆఫ్ పోలీస్, జిల్లా ఎస్పి పి.జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ఉమ్మడి పోరు

## - టిడిపి- జనసేన సమన్వయ సమావేశంలో నేతలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 15, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అరాచక పరిపాలన కొనసాగిసు ్తన్న వైసిపి ప్రభుత్వాన్ని ఉమ్మడి పోరుతో గద్దె దించుతామని టిడిపి-జనసేన ఉమ్మడి సమన్వయ సమావేశంలో నేతలు వెల్ల ్లడించారు. వైసిపి పాలన నుండి ప్రజలకు విముక్తి కలిగించాలని కాకినాడ రూరల్ అసెంబ్లీ నియోజకవర్గంకు చెందిన టిడిపి-జనసేన నేతలు పేర్కొన్నారు. కాకినాడ నగరంలోని బోట్ క్లబ్ ఎదురుగా ఉన్న ఖుషి భవన్ పంక్షన్ హాల్‌లో టిడిపి, జనసేన కార్యకర్తలతో బుధవారం సమావేశం జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి-జనసేనలకు చెందిన పార్టీల కార్యకర్తలకు ఉత్తేజాన్ని కలిగించేలా నాయకులు ప్రసంగించారు. ఇరుపార్టీ నాయకులు మాట్లాడుతూ ఇరు పార్టీల రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు కలిసి సమన్వయంగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ సమావేశాన్ని టిడిపి కాకినాడ రూరల్ అబ్జర్వర్ కుడుపూడి సత్తిబాబు పర్యవేక్షించారు. ఈ సమావేశంలో ఇరు పార్టీలకు చెందిన నాయకులు మాటా ్లడుతూ ప్రజలు జీవితాలతో చెలగాటం ఆడుతున్న ఈ అరాచక వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించటమే లక్ష్యంగా ఇరు పార్టీలకు చెందిన టిడిపి నాయకులు, జనసైనికులు ప్రసంగించారు. తమ అధి నాయకులు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయమే శిరోధార్యంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అలాగే ఉమ్మడి మేనిఫెస్టోను గ్రామస్థాయి నుంచి ప్రతీ ఓటరికి చేర్చి తమ లక్ష్యాన్ని వారికి తెలియజేయాలని సూచించారు. ఈ సమావేశంలో టిడిపి తరుపున పిల్లి అనంతలక్ష్మి, సత్యనారాయణ మూర్తి, వాసిరెడ్డి ఏసుదాసు, పేరాబత్తుల రాజశేఖర్, పెంకే శ్రీనివాస్ బాబా, నులుకుర్తి వెంకటేశ్వరరావు, వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.



అల్లూరి సీతారామరాజు జిల్లా నవంబర్ 14న రెండు రోజులు పర్యటన నిమిత్తం అరకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్‌ను గిరిజన సహకార సంస్థ చైర్‌పర్సన్ శోభా స్వాతిరాణి బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లపల్లి సుభద్ర పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అరుకు శాసనసభ్యులు చెట్టి పాల్గుణ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



భీమిలిలో హీరో అల్లరి నరేష్‌తో ఎస్‌వికె సినిమా ప్రొడ్యూసర్, విశాఖ ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ కొత్త సినిమా షూటింగ్ లోకేషన్‌లో బుధవారం కలిశారు. -విశాఖపట్నం, ప్రభాతవార్త



టీడీపీ ఖాతాలోకి స్కిల్ స్కాం నిధులు

# హవాలా మార్గంలో మళ్లింపు

టీడీపీ ప్రధాన కార్యాలయానికి సీఐడీ నోటీసులు -జాతి నేతగా మారిన జాతీయనేత పురంధేశ్వరి : ఎంపీ విజయసాయి రెడ్డి



విశాఖపట్నం, నవంబర్ 15, ప్రభాతవార్త ప్రతినిధి

చంద్రబాబు స్కిల్ స్కాంలో దోచుకున్న నిధుల్లో 27 కోట్లు హవాలా మార్గంలో టీడీపీ దర్యాప్తు సంస్థ సీఐడీ గుర్తించి, టీడీపీ ప్రధాన కార్యాలయానికి నోటీసులు జారీ చేసిందని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి చెప్పారు. సోషల్ మీడియాలో బుధవారం పలు అంశాల పై ఆయన స్పందించారు. ఇతర కుంభకోణాల నిధులు కూడా చంద్రబాబు పార్టీ ఖాతాలోకి మళ్లించారని తెలిపారు. ఈ మేరకు ఈనెల 18న వివరాలతో సిట్ కార్యాలయానికి జారీచేసిన నోటీసులో సీఐడీ పేర్కొందన్నారు. జాతి నేతగా మారిన జాతీయ మిగతా 11లో

# అరకులోయలో విక్షిత్ భారత్ సంకల్పయాత్ర

ప్రారంభించిన గవర్నర్ అబ్దుల్ నజీర్ -కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి





11లో

# జగన్మోహన్‌రెడ్డి పాలనకి త్వరలోనే చరమగీతం

మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు





విశాఖపట్నం నవంబర్ 15, ప్రభాతవార్త

కడపలో కూడా పునాదులు కదులు తుంటే ప్రొద్దుటూరు ప్రవీణ్‌కుమార్‌పై అక్రమ కేసులు మరువక ముందే పులివెందల ఇన్‌చార్జి బీటెక్ రవిలపై అక్రమ కేసులు, చంద్రబాబు నాయుడు అరెస్టుని ఖండిస్తూ ప్రజలు ఎలా రోడ్‌పైకి వచ్చారో చూశాక కూడా జగన్మోహన్‌రెడ్డికి బుద్ధి రాలేదని అతి త్వరలో జగన్మోహన్‌రెడ్డి పాలనకు చరమ గీతం పాడే రోజు వుందని మాజీ మంత్రి ఉత్తర నియోజక వర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. 10 సంవత్సరాలు బెయిల్ పై వుండి ముఖ్యమంత్రి అయ్యాడు అని తన మురికి అందరిపై వుండాలి అనే ఉద్దేశ్యంతో చంద్రబాబునాయుడు పై అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేశారన్నారు. జగన్మోహన్‌రెడ్డికి అబధ్రతా భావం చాలా ఎక్కువగా మిగతా 11లో

# ఏపీకి మిథిలీ తుఫాను గండం



విశాఖపట్నం, నవంబర్ 15, ప్రభాతవార్త ప్రతినిధి

రాష్ట్రానికి మిథిలీ తుఫాను గండం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. బంగాళాఖాతంలో అల్పపీడనం వాయుగుండంగా బలపడుతోంది. బుధవారంనాటికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనంగా మారే అవకాశం ఉందని, పశ్చిమ వాయువ్య దిశగా మిగతా 11లో

# విశాఖ నార్త్‌లో 52867 దొంగ ఓట్లు

తొలగించకపోతే ఎన్నికల కమిషన్‌ను కలుస్తాం -న్యాయం జరగకుంటే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం -బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణుకుమార్‌రాజు



విశాఖపట్నం, నవంబర్ 15, ప్రభాతవార్త

ఉత్తర నియోజకవర్గంలో సుమారు 52,867 దొంగ ఓట్లు (ఇల్లు ఖాళీ చేసిన, మరణించిన, ఆచూకీ లేని) ఉన్నాయని వాటిని తొలగించి కచ్చితమైన జాబితాను మళ్లీ విడుదల చేయాలని మాజీ ఎమ్మెల్యే బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి విష్ణు కుమార్ రాజు డిమాండ్ చేశారు సీతమ్మధార లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉత్తర నియోజకవర్గంలో 271 పోలింగ్ బూత్‌లున్నాయని అందులో 224బూత్‌ల పరిధిలో ఓటర్ల వివరాలను తాము ఇంటింటికి వెళ్లి పరిశీలించినట్లు తెలిపారు. జాబితా మిగతా 11లో

# శారీరక శ్రమ ఆరోగ్యానికి ఓ వరం

మాజీ మంత్రి ముత్తంశెట్టి



విశాఖపట్నం, నవంబర్ 15, ప్రభాతవార్త

జీవీఎంసీ 2వ వార్డులో కల్ట్ జిమ్‌ను మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రారంభోత్సవం చేయడం జరిగింది. అనంతరం ఆయన వ్యాయామంకి సంబంధించిన పలు పరికరాలతో వ్యాయామం చేసి అలరించడం మిగతా 11లో

# 33వ వార్డులో గర్భిణులకు సీమంతం

సీతంరాజు సుధాకర్ ఆర్థిక సహాయం అందజేత



విశాఖపట్నం, నవంబర్ 15, ప్రభాతవార్త

విశాఖపట్నం దక్షిణనియోజకవర్గం వైసీపీ నాయకులు సీతంరాజు సుధాకర్ ఆర్థిక సహాయంతో బుధవారం స్థానిక 33వ వార్డులో కుమ్మరి వీధి సచివాలయం అంగన్వాడి కేంద్రం దగ్గర స్థానిక వైసీపీ వార్డు ప్రెసిడెంట్ రంధి గోపికృష్ణ అన్న ఆధ్వర్యంలో వార్డులో ఉన్న మిగతా 11లో

# క్రికెట్ ఫీవర్



విశాఖసిటీ నవంబర్ 15, ప్రభాతవార్త

వరల్డ్‌కప్ సెమీఫైనల్ కావడంతో క్రికెట్ ప్రేమికులు భారత్ గెలవాలని ఆకాంక్షిస్తూ టీవీల వద్ద అతుక్కుపోయారు. మరికొంత మంది బీచ్ రోడ్డులో ఏర్పాటు చేసిన పెద్ద స్క్రీన్‌ల వద్దకు చేరుకొని తమ అభిమానులకు మద్దతు పలుకుతూ కేరింతలు కొట్టారు. విరాట్ వంద పరుగులు చేసినప్పుడు విశాఖ బీచ్ రోడ్డులో అభిమానులు చేసిన కేరింతలు చెవులు హోరెత్తించారు. భారత్ గెలుపొందాలని అందరూ ఆకాంక్షిస్తూ అర్ధరాత్రి ఆట పూర్తి అయినంత వరకూ ఎవరూ కదలకపోవడం గమనార్హం.

# విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు బ్రేక్

వారణాసికి ప్రత్యేక రైలు -కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు త్వరతిగతిన పూర్తి కావడానికి కృషి చేస్తాను : బిజేపి ఎంపి జీవిఎల్ నరసింహారావు



11లో

# ముగిసిన ఆదివాసీ జాతీయ సదస్సు

ఘనంగా భగవాన్ బిర్సా ముండా జయంతి వేడుకలు




8లో



## ప్రేమ వేధింపులతో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

పోలీసుల అదుపులో నిందితుడు...? 11లో



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరుపున జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్‌గా నామినేషన్ వేయుటకు జెడ్పీటీసీ గిరిబాబుకు బీఫారం అందజేస్తున్న రీజినల్ కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, భీమిలి శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, జడ్పీటీసీ అనురాధ తదితరులు పాల్గొన్నారు. -విశాఖపట్నం, ప్రభాతవార్త

వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతి క్షణం

# ప్రజల శ్రేయస్సు కోరుకునే వ్యక్తి

12వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎంపీ ఎంవివి



11లో

ప్రజల జీవన ప్రమాణాల పెంచే

# గొప్ప నాయకుడు జగనన్న

ముత్తంశెట్టి శ్రీనివాసరావు



11లో

## గ్రంథాలయోద్యమ నేతల సంస్మరణ దినోత్సవం

సింహాచలం, నవంబరు 15, ప్రభాతవార్త:



అడివివరం శాఖ గ్రంథాలయంలో బుధవారం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా గ్రంథాలయోద్యమ నేతల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. తొలుత గ్రంథాలయ ఉద్యమకారులు అయ్యంకి వెంకటరమణయ్య, గాడిచర్ల హరిసర్వోత్తమరావు చిత్రపటాలకు గావించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంనకు విశాఖ జిల్లా గ్రంథాలయ సంస్థ విశ్రాంత కార్యదర్శి పెంకె.కృష్ణారావు, రీడర్స్ ఫోరం కమిటీ అధ్యక్షుడు బి.బి.రాజేంద్రప్రసాద్, స్థానిక కార్మిక నాయకులు సి.హెచ్ సూర్యనారాయణరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తిదాయకంగా గ్రంథాలయ ఉద్యమం నడిపించిన గ్రంథాలయ పితామహ అయ్యంకి వెంకటరమణయ్య, ప్రతిభా సంపాదకులు గాడిచర్ల హరిసర్వోత్తమ రావు, గ్రంథాలయ శాస్త్ర పితామహులు ఎస్.ఆర్.రంగనాథన్ కృషి వల్ల గ్రంథాలయాలు రూపొందించబడినవి అన్నారు. ఒక పుస్తకం వందమంది మిత్రులతో సమానమని, వేల పుస్తకాలు కలిగిన ఆలయమే గ్రంథాలయమని కొనియాడారు. స్థానిక న్యాయవాది కోల్లా రామకృష్ణ, స్థానిక టి.పి.కె.వర్మ పాఠకులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర కిక్ బాక్సింగ్ ఛాంపియన్‌గా చంటి



సింహాచలం, ప్రభాతవార్త, ప్రభాతవార్త:

ఉత్తరాంధ్ర కిక్ బాక్సింగ్ పోటీలలో సింహాచలం వాసి రాంబర్కి చంటి ఛాంపియన్ నిలిచారు. ఆంధ్ర యూనివర్సిటీలో జరిగిన జూనియర్ బాక్సింగ్ పోటీల్లో బాపు విద్యానికేతన్‌లో చదువుతున్న చంటి అంజని వాయుపుత్ర కిక్ బాక్సింగ్ అకాడమీ తరపున ఛాంపియన్‌లో పాల్గొని ఛాంపియన్ నిలిచాడు.

## ఉపాధి వేతనదారులు సంఖ్యను పెంచాలి

### అడ్డతీగల క్లస్టర్ ఏపిడి భాగ్యారావు

రాజవొమ్మంగి, నవంబరు 15, ప్రభాతవార్త:



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల ఉపాధి హామీ కార్యాలయంలో బుధవారం ఉపాధిహామీ క్షేత్రస్థాయి సిబ్బందితో సమావేశం జరిగింది. ఈసందర్భంగా అడ్డతీగల క్లస్టర్ ఏపిడి భాగ్యారావు మాట్లాడుతూ ఎన్ఎమ్ఎమ్ఎస్ యాప్, డి.మస్తరు, గతంలో మొదలుపెట్టి పూర్తి కాని పనులు వేగవంతంగా పూర్తి చేయించాలన్నారు. ఎన్‌పిసిఐ లింక్‌పై చర్చించారు. అనంతరం ఏపీడీ భాగ్యారావు ప్రభాతవార్తతో మాట్లాడుతూ గంగవరం, రాజవొమ్మంగి మండలాల్లో మొల్లేరు, సిడిమామిడి, నెల్లిపూడి, వెదురుపాలెం, బడదనాంపల్లి పంచాయతీల్లో ఫీల్డ్‌అసిస్టెంట్లు లేరని, భర్తీ చేయాల్సి ఉందన్నారు. ప్రతి రోజూ ఉపాధిహామీ పనులకు వచ్చే వేతనదారుల వివరాలను భాగ్యారావు వెల్లడించారు. గంగవరం మండలంలో 3,480 మంది, రాజవొమ్మంగి మండలంలో 4,008 మంది, అడ్డతీగల మండలంలో 3,480 మంది ఉపాధిహామీ వేతనదారులు పనుల వస్తున్నారని తెలిపారు. జెఇ ఎన్.వి.వి.ఎస్. శ్రీనివాసరావు, టిఏలు పెంటన్నదొర, దాని శ్రీనివాస్‌రెడ్డి, పల్లాల లక్ష్మయ్య, బిఎఫ్‌టీలు ఉల్లి దుర్గాశ్రీను, జి.రాజబాబు, కె.లోవకుమారి, ఫీల్డ్‌అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## 18న గడప గడపకు మన ప్రభుత్వం

రాజవొమ్మంగి, నవంబరు 15, ప్రభాతవార్త

మండలం బడదనాంపల్లి పంచాయతీలో ఈనెల 18 తేదీ శనివారం మద్యాహ్నం బడదనాంపల్లి పంచాయతీలో జరిగే గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమానికి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత సత్యఉదయ్ భాస్కర్, రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి వస్తున్నారని మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని రామకృష్ణ కోరుచున్నారు.

## 19 సచివాలయాల రికార్డులకు ఆడిట్



రాజవొమ్మంగి, నవంబరు 15, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలంలో గల 16 సచివాలయాల పరిధిలో గల 19 పంచాయతీల రికార్డులను బుధవారం ఆడిటర్ అశోక్ ఆడిట్‌ను నిర్వహించారు. పిడి అక్కౌంట్, సిఎఫ్.యం.యస్ ప్రకారం ఆడిట్ చేయడం జరుగుతుందని అశోక్ వివరించారు. పంచాయతీలో జమ, ఖర్చులు చూస్తామన్నారు. వేలం, లైసెన్స్ ఫీజులు అన్ని నగదు లావాదేవీలను చూస్తామన్నారు. పంచాయతీ సర్పంచులు కొంగర మురళీ కృష్ణ, కించు వెంకటలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి పావని, సచివాలయాల ఉద్యోగులు పాల్గొన్నారు.

## కొయ్యూరు పిఏసిఎస్‌లో 70వ సహకార వారోత్సవాలు

కొయ్యూరు, నవంబర్15, ప్రభాతవార్త



కొయ్యూరు ప్రాధమిక వ్యవసాయ పరపతిసంఘం(పిఏసిఎస్) రైతులకు ఆర్థికంగా ప్రోత్సాహమిస్తూ వ్యవసాయరంగం ముందుకెళ్లడంలో ఎంతో సహకరిస్తుందంటూ కొయ్యూరు పిఏసిఎస్ అధ్యక్షుడు సుమర్లసూరిబాబు అభిప్రాయపడ్డారు. 70వ సహకార వారోత్సవాలు ప్రారంభమైన సంధర్భంగా బుధవారం పిఏసిఎస్‌లో ఏడురంగులుగల సహకార జెండావిష్కరించి, వారోత్సవాలను జరుపుకున్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ–పిఏసిఎస్ రైతులకు మరింత ప్రోత్సాహకరంగా ఉంటుందని, పిఏసిఎస్‌ద్వారా అందిస్తున్న రుణాలను రైతులు సద్వినియోగపర్చుకుని వ్యవసాయ పరంగా తద్వారా ఆర్థికంగా వృద్ధిచెందాలని చైర్మన్ సూరిబాబు ఆకాంక్షించారు. కార్యక్ర సహకార జెండాలోని ఏడురంగుల ప్రాధాన్యతలను గూర్చి వివరించారు. కార్యాలయ ఎగ్జిక్యూటివ్ అధికారి కర్రిసత్యనారాయణ, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## పడమటమ్మ తల్లిని దర్శించుకున్న దాడి రత్నాకర్

కశింకోట, నవంబరు 15 ప్రభాతవార్త



కశింకోట గ్రామంలో కస్పా వీధిలో గల శ్రీ పడమటమ్మ తల్లి సారె ఊరేగింపు బుధవారం ఉదయం అత్యంత వైభవంగా నిర్వహించారు. దీనిలో భాగంగా వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ పడమటమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రతేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు రత్నాకర్ సత్కరించి ప్రసాదంలు అందజేశారు. అలాగే పడమటమ్మ తల్లి సారె ఊరేగింపు కార్యక్రమంలో దాడి రత్నాకర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో దాసరి బాబు, కలగా శివానందం, వేగి దొరబాబు, వేగి పవన్ కుమార్, ఎలమంచిలి కార్తిక్, ఉప్పునూరి సత్యవతి, బలిజపల్లి లక్ష్మి, చందక అశోక్, వేగి పవన్ కుమార్, కోయిలాడ నాగు, రాజేష్, దాడి కృష్ణ. పీర్ సాబు పిల్లా దేముల్లు, సిప్షి సంతోష్, వలకంసెట్టి సురేష్, చందక భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఆదివాసీ జాతీయ సదస్సు

### -ఘనంగా భగవాన్ బిర్సా ముండా జయంతి
### -పాడేరులో గిరిజన సాంస్కృతిక ప్రదర్శనలతో జెఎసి భారీ ర్యాలీ

పాడేరు, నవంబర్ 15, ప్రభాతవార్త:



భగవాన్ బిర్సా ముండా 149వ జయంతి పురస్కరించుకుని జాతీయ ఆదివాసీ సదస్సు ఏపీ ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో పాడేరు విఆర్ ఫంక్షన్ హాలులో నెండు రోజుల పాటు నిర్వహించిన సదస్సు బుధవారంతో ముగిసాయి. ఈ సందర్భంగా జెఎసి ప్రతినిధులు, వక్తలు గిరిజన చట్టాలు. హక్కులు, భూహక్కులు, గిరిజన సాంస్కృతిని సంప్రదాయాలను కాఈపాడు కోవాలంటూ కోరుతూ గిరిజన చట్టాలు, హక్కులపై ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై తీవ్ర స్థాయిలో దుయ్యబట్టారు. సభ ముగింపు అనంతంరం విఆర్ ఫంక్షన్ హాలు నుంచి గిరిజన సంప్రదాయ విల్లంబులు, ధింసా నృత్యాలు, వివిద గిరిజన సాంస్కృతికి నృత్యప్రదర్శనలతో డప్పువాయిద్యాలతో పాడేరు మెయిన్ రోడ్డు మీదుగా అంబేద్కర్ జంక్షన్ వరకూ భారీ ర్యాలీగా వచ్చారు. అంబేద్కర్ జంక్షన్ వద్ద జెఎసి ప్రతినిధులు, ఆదివాసీ మహిళలు, ఆదివాసీ యువతీ యువకులు ఆదివాసీ కళాకారులతో డప్పు వాయిద్యాలు మద్య నృత్యాలు చేస్తూ కేరింతలు కొడుతూ జై ఆదివాసీ లంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ బిర్సా ముండా జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీలో బిర్సా ముండా చిత్రపటాన్ని ప్రదర్శన చేసారు. ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తమర్భ బాబురావునాయుడు, ఆదివాసీ సదస్సు. బిర్సా ముండా జయంతి వేడుకల్లో అల్లూరి జిల్లా అధ్యక్షులు రామారావుదొర, జార్ఖండ్ ఆదివాసీ మహాసభ ప్రెసిడెంట్ బిజయ్‌కుజూర్, ఆదివాసీ ఏక్తాపరిషత్ జెనరల్ సెక్రటరీ, ఆదివాసీ పమన్వయ మంచ్ భారత్ కోఆర్డినేటర్‌అశోక్‌బాయ్‌చూదర్, జాతీయ ఆదివాసీ రీజన్ కో ఆర్డినేటర్ అర్బింద్ ఓరాన్, అఖిల భారతీయ ఆదివాసీ ధరమ్ పరిషత్ జాతీయ అధ్యక్షులు విశ్వనాధ్ వాకాడ, జార్ఖండ్ రాయ్‌ముని ఓరాన్ కుకర్ పర్గన చోటానాగూర్ పధపరాగన బెల్ రాణి, జెఎసి రాష్ట్ర ప్రతినిధి రొబ్బానాగభూషణంరాజు, జెఎసి రాష్ట్ర ప్రచార కార్యదర్శి కిల్లు గంగన్నపడాల్, సోనాయి గంగరాజు, జెఎసి ఇంటర్‌లెక్చుల్ కమిటీ ప్రతినిధి నెహ్రూ మడివి, గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖిశేషాద్రి, బోయపల్లి సింహాచలం, పడియం శ్రీనివాసరావు, కంగాల శ్రీనివాసరావు, గుణవంతురాలు, ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, బిజెపి గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు, పాత్రుడు, కరుసా పార్వతమ్మ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వంజంగి కాంతమ్మ, జెఎసి ప్రతినిధులు ముట్టడం రాజుబాబు, చిట్టపులి శ్రీనివాసదొర, సోమెలి సింహాచలం, తమర్భ ప్రసాదనాయుడు, కొట్టగుల్లి సింహాచలంనాయుడు, రమాదేవి, గిడ్డి వరలక్ష్మి, అంగనైని ఆనంద్ వివిధ రాష్ట్రాల నుంచి జెఎసి ప్రతినిధులు, వివిద గిరిజన నృత్య కళాకారులు పాల్గొన్నారు.

## పిట్టారెడ్డి అందిస్తున్న సేవలు అభినందనీయం

గాజువాక, నవంబర్15, ప్రభాతవార్త



విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో వైఎస్ఆర్‌టియుసి కాంట్రాక్టు లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శిగా పిట్టారెడ్డి అందిస్తున్న సేవలు అభినందనీయమని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. బుధవారం బిసిరోడ్డు టి యన్ ఆర్ ఫంక్షన్ హాల్‌లో పిట్టా రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైకాపా నాయకులు మర్దపూడి పరదేశి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలలో గాజువాక ఎమ్మె ల్యే తిప్పలనాగిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సేవలతోనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని అన్నారు. మరిన్ని సేవలు అందించి కార్మికలోకానికి వన్నె తేవాలని ఆకాంక్షించారు. ముందుగా భారీ కేక్ కట్ చేసి పిట్టారెడ్డికు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. నిండునూరేళ్ళు అష్టఐశ్వర్యలతో జీవించాలని, రాజకీయంగా, ఆర్థికంగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అందుకు ఆ భగవంతుడు శక్తిని ప్రసాదించాలని కోరారు. 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి, యూనియన్ నాయకులు వై.మస్తానప్ప, అండిబోయిన అప్పారావు, తోకాడ అప్పారావు, ములకలపల్లి వెంకటేష్, గొందేశివెంకటరమణ పాల్గొన్నారు.

## సినీవినీలాకాశంలో ధ్రువతార సూపర్‌స్టార్ కృష్ణ

గాజువాక నవంబర్15, ప్రభాతవార్త



సినీవినీలాకాశంలో ధృవతార స్వర్గీయ సినీ హిరో సూపర్‌స్టార్ ఘట్టమనేని కృష్ణ అని 69వ వార్డు కార్పొరేటర్ కాకిగోవిందరెడ్డి అన్నారు. జీవీయంసీ 69వ వార్డు తుంగ్లాం గ్రామంలో సూపర్‌స్టార్ కృష్ణ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో బుధవారం సూపర్ స్టార్ కృష్ణ మొదటి వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పేదవాళ్ళకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి పాల్గొని మాట్లాడుతూ సినీ పరిశ్రమలో ఒక వెలుగు వెలిగిన మహానటుడు సూపర్ స్టార్ కృష్ణ అని అన్నారు. నిర్మాత, దర్శకుడు, సినీహిరోగా విభిన్న పాత్రలతో సినీ ప్రేక్షకులను మెప్పించి ఎన్నో రాష్ట్ర, జాతీయ అవార్డులను, బిరుదులను, ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్న ఉత్తమనటుడు సూపర్ స్టార్ కృష్ణ అని అన్నారు. సినీ పరిశ్రమలో సాంకేతికంగా కొత్త వరవడికి నాంది పలికిన నటుడు హిరో కృష్ణ అని అన్నారు. ఈస్టమన్ కలర్, 70ఎంఎం, భారీ చిత్రనిర్మాణం ఆయన చేసిన కృషికి నిదర్శనం అని అన్నారు. ఆయన నటించిన చిత్రాలు, పాటలు, నృత్యం ఈనాటి నటులకు మార్గదర్శకాలని అన్నారు. ఆయన కౌబోయ్‌గా, జానపద హిరోగా, కుటుంబ కథా చిత్రనాయకుడుగా మెప్పించడమేకాకుండా మన్నెం వీరుడు విప్లవజ్యోతి అల్లూరి సీతారామరాజు పాత్రకు జీవం పోసి ప్రేక్షకుల గుండెలలో చిరస్థాయిగా నిలిచిన మహానటుడు సూపర్‌స్టార్ కృష్ణ అని, అటువంటి నటుడు నభూతోనభవిష్యత్ అని అన్నారు. ఆయన ఆశయ సాధనకు ఆయన అభిమానులు కృషి చేయాలని కోరారు. తెలుగు ప్రేక్షకులు ఉన్నంతవరకు ఆయన కీర్తి వెలుగుతూనే ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో వైజాగ్ ప్రోఫైల్ సురేష్, సూపర్‌స్టార్ కృష్ణ ఫ్యాన్స్ సభ్యులు కొల్లి శ్రీనివాస్‌రెడ్డి, గిడుతూరి అప్పారావు, నిలాపు శ్రీనివాసరెడ్డి, కొల్లి కుంచారావు, దొడ్డి శ్రీను, గొల్లపూడి సాదురావు, కొల్లి చిన్నారావు, కొల్లి వినోద్ రెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా కోరమండల్ సంస్థ మెడికల్ సెంటర్ ప్రారంభం

గాజువాక, నవంబర్15, ప్రభాతవార్త



పారిశ్రామిక ప్రాంతం జీవీయంసీ 58వ వార్డు శాంతినగర్ నందు కోరమండల్ ఫెర్టిలైజర్ సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా కోరమండల్ మెడికల్ సెంటర్ ప్రారంభించారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డిఎంహెచ్ఓ జగదీశ్వరరావు, డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ మీడియా ఆఫీసర్ నాగేశ్వరరావులు పాల్గొని మాట్లాడుతూ కోరమండల్ సంస్థ స్థానికులకు అందిస్తున్న వైద్య సేవలను అభినందనీయమని అన్నారు. వైద్య సేవలతో పాటు, విద్యకు ప్రాధాన్యత నిస్తుందని అన్నారు. మెడికల్ సెంటర్‌ను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వార్డు కార్పొరేటర్ గులిగిందాల లావణ్య, వార్డు వైకాపా అధ్యక్షుడు కృష్ణ కోరమండల్ సంస్థ ప్రతినిధులు ఎం.జ్ఞానసుందరం, ఆర్ శ్రీనివాసరావు, జయగోపాల్, డాక్టర్ ఉదయ్, హేమంత్, ఎస్.వెంకటరమణ, సియస్ఆర్ డిప్యూటీ మేనేజర్ నారాయణ పాత్రుడు, భద్రత అధికారి శ్రీకాంత్, సీనియర్ మేనేజర్ హెచ్ఆర్ శర్మ, వేణు, తదితరులు పాల్గొన్నారు.

## చినదొడ్డిగల్లులో గ్రంథాలయ వారోత్సవాలు

నక్కపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త:



విద్యార్థి దశలో పుస్తకపఠనం ఎంతో అవసరంగా చినదొడ్డిగల్లు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం బి కవిత అన్నారు. 56వ గ్రంథాలయ వారోత్సవాల సంధర్భంగా గ్రంథాలయాధికారి కెజనార్ధన్ ఆధ్వర్యంలో హెచ్ఎం బి కవిత చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతిప్రజ్వలన గావించి నివాళులు అర్పించారు. ఈసంధర్భంగా జరిగిన కార్యక్రమంలో హెచ్ఎం కవిత మాట్లాడుతూ పుస్తకపఠనంతో సంపూర్ణంగా విజ్ఞానాన్ని పొందవచ్చునని ప్రతిఒక్కరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. చిరిగిన చొక్కా అయిన తొడుక్కో,, మంచి పుస్తకం కొనుక్కో అంటూ విద్యార్ధులకు తెలియచేసారు. గ్రంథాలయంలో విద్యార్ధులు బాలలదినోత్సవంతోపాటుగా చిన్నారులు నాట్యం నిర్వహించారు. గ్రంథాలయాధికారి కెజనార్ధన్ మాట్లాడుతూ ఈనెల 20వతేదీనముగింపు సమావేశంలో వివిధపోటీలలో గెలుపొందినవారికి మెరిట్ సర్టిఫికెట్‌తో పాటుబహుమతులు గ్రామపెద్దలు అధికారులు సమక్షంలో ఇవ్వడం జరగనుందన్నారు. విద్యార్ధులు ఎక్కువమంది పోటీలలో పాల్గొనవలసిందిగా జనార్ధన్ కోరారు. స్థానిక గ్రంథాలయ అభివృద్ధికమిటీ చైర్మన్ ఎ అప్పలరాజు, పాఠశాల ఉపాధ్యాయులు వెంకటరమణ, విజయ, శ్రీనివాస్, ప్రసాద్, మునిషాబేగం సిబ్బంది రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞానానికి గ్రంథాలయాలు దోహదం



నక్కపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త:

పెదబోదిగల్లం హైస్కూలులో గ్రంథాలయవారోత్సవాలు హెచ్ఎం సిహెచ్‌సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుడు ఎన్‌విఎస్ ఆచార్యులు ఇతర ఉపాధ్యాయులు సహకారంతో ఘనంగా ప్రారంభించారు. ఈసంధర్భంగా వీరు మాట్లాడుతూ నెహ్రూ జీవితవిశేషాలు స్వాతంత్ర ఉద్యమంలో నెహ్రూపాత్ర దేశప్రధానిగా ఆయన చేసిన సేవలను చిన్నారులకు వివరించారు. నెహ్రూబాలలపట్ల చూపించే ప్రేమాభిమానాలను వివరించారు. ఉపాధ్యాయుడు ఆచార్యులు మాట్లాడుతూ వారంరోజులపాటు నిర్వహించేఈపోటీలలో పుస్తకప్రదర్శన చిత్రలేఖనం కథలపోటీలు క్విజ్ వంటి పోటీలు నిర్వహించి తదుపరిఈనెల 20వతేదీన ప్రముఖుల చేతులమీదుగా బహుమతులు అందచేయడం జరగనుందన్నారు. చిన్నారులకు గ్రంథాలయాలపట్ల ఆసక్తిని పెంపొందించడమే దీని ప్రధాన ఉద్దేశ్యంగాఅన్నారు. ఉపాధ్యాయులు ఫల్గుణరావు, కుమారి, రమేష్‌బాబు, చిన్నారావు, శ్రీదేవి, పాల్గొని బాలలదినోత్సవం ప్రాముఖ్యత వివరించారు. అనంతరం చిన్నారులకు గ్రామసర్పంచ్ మున్సీ షాబేగం చేతులమీదుగా పెన్నులు స్వీట్సు అందచేసారు.

## టీటీడీ వైభవ రథయాత్రకు ఘన స్వాగతం

నక్కపల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త:



టీటీడీ వైభవ రథయాత్ర ఉపమాక వేంకటేశ్వరస్వామి దేవస్థానానికి చేరుకుంది. ఆలయఅర్చకులు శ్రీవారి సేవకులు శ్రీవారి రథానికి ఘనస్వాగతం పలికారు. రథంలో ఉన్నస్వామివారి మూర్తికి ఆలయ ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు అర్చకులు శేషాచార్యులుసాయి గోపాలాచార్యులు హారతులు ఇచ్చారు. అనంతరం కోలాటప్రదర్శనలు భక్తుల గోవింద నామస్మరణతో ఆలయంలోనికి స్వామివారి మూర్తిని తీసుకువెళ్ళారు. అక్కడ ప్రత్యేకపూజలు ధూపదీపనైవేద్య నీరాజన మంత్రపుష్పాలు సమర్పించారు. ఈసందర్భంగా ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు మాట్లాడుతూ సెప్టెంబర్ 25వతేదీన ఈరథయాత్ర తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ప్రారంభమైందని రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న సుమారు 250 వెంకటేశ్వరస్వామి ఆలయాలను సందర్శించి మరలా తిరుపతి చేరుకుంటుందని చెప్పారు.



## ఆకట్టుకున్న పుస్తకప్రదర్శన

నక్కపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త

ప్రభుత్వ ఆదేశాల మేరకు పెదబోదుగల్లం హైస్కూలులో నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాలు ఉత్సాహంగా రెండోరోజుకు చేరుకున్నాయి. దీనిలో భాగంగా ఉదయం హెచ్ఎం సీహెచ్‌సత్య నారాయణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుడు ఎన్‌విఎస్‌ఆచార్యులు పాఠశాల గ్రంథాలయంలో ఉన్న 2050 పుస్తకాలను ప్రదర్శనగా ఉంచారు. గ్రంథాలయంలో గల పుస్తకాల జాబితాలను విద్యార్ధులు అవగాహన కల్పించుకున్నారు. పాఠశాల గ్రంథాలయంలో ఉన్న దేశనాయకుల చరిత్రలు కథల పుస్తకాలను గణిత విజ్ఞాన శాస్త్రమునకు చెందిన ఎన్నోపుస్తకాలు అందుబాటులో ఉన్నాయని ప్రతిరోజూ వాటిని కొంచెం సమయం వెచ్చించి సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు. ఈసంధర్భంగా ఏర్పాటుచేసిన పుస్తక ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. అనంతరం గ్రామీణ వాతావరణం ప్రపంచశాంతి అనేఅంశాలపై చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. ఉపాధ్యాయులు ఆచార్యులు, ఫల్గుణరావు కుమారి, రమేష్‌బాబు, శ్రీదేవి, చిన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ హక్కుల తొలిపోరాట యోధుడు 'బిర్సాముండా!

### ఏకలవ్య స్కూల్లో ఘనంగా 'జనజాతీయ గౌరవ్ దివస్'

కొయ్యూరు, నవంబర్15, ప్రభాతవార్త



తాత్కాలికంగా చింతపల్లి వైటిసిలో కొనసాగుతున్న కొయ్యూరు ఏకలవ్యమోడల్ స్కూలులో బుధవారం భగవాన్ బిర్సాముండా జయంతిని పురస్కరించుకుని జనజాతీయ గౌరవ్‌దివస్ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. ముందుగా ప్రిన్సిపాల్ జగన్నాధరావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు శ్రీలక్ష్మి, శంకర్రావు, సత్యనారాయణ, తమ్మారావు, గోవింద్ తదితరులు బిర్సాముండా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ జగన్నాధరావు మాట్లాడుతూ– దేశంలో మొట్టమొదటి స్వాతంత్ర్యసమరయోధుడు ఆదివాసీహక్కుల తొలిపోరాట యోధుడు బిర్సాముండా అని కొనియాడారు. బిర్సా ముండా ఆశయాలను, పోరాటపటిమను స్ఫూర్తిగా తీసుకుని ప్రతీఒక్కరూ ముందుకు సాగాలన్నారు. జనజాతీయగౌరవ్‌దివస్‌లో భాగంగా పాఠశాల విద్యార్ధులు గిరిజన సాంప్రదాయ వేషధారణలతో పలుసాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించగా, చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

## 56వ గ్రంథాలయ వారోత్సవం

కశింకోట, నవంబరు 15 ప్రభాతవార్త

తాళ్లపాలెం శాఖా గ్రంథాలయం నందు 56వ గ్రందజాలయ వారోత్సవం లో భాగంగా రెండవ రోజు బుధవారం పుస్తక ప్రదర్శన మరియు ధరావత్ సేకరణ మరియు జూనియర్స్ అండ్ సీనియర్స్ విభాగంలో వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ముందుగా కో ఎంపీటీసి అద్దంకి సతీష్ చే సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలలు వేశారు. భీమవరం సర్పంచ్ హెచ్.హనుమంతులు జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం చిన్ని వల్లభ నారాయణరావు మాజీ సర్పంచ్ మరియు నెంబర్ టు ఎంపీటీసీ మునలి నాయుడు, చిన్ని రాజీవ్ వర్డ్ నెంబర్ ఎం శ్రీను పుస్తక పటాన్ని ప్రారంభించారు. అనంతరం పిల్లలకు వ్యతిరేకి పోటీలు నిర్వహించాము ధరావత్ కార్యక్రమంలో అద్దంకి సతీష్ మిత్రమండలి పదిమంది వంద రూపాయలు చొప్పున గ్రందజాలయ సభ్యత్వం తీసుకున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాటుకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. గ్రందజాలయ అధికారి జగన్నాధం ఆధ్వర్యంలో జరిగింది.

## ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే

ములగాడ, నవంబర్ 15, ప్రభాతవార్త



ఎన్టీఆర్ సేవా సమితి, కీర్తి శేషులు ఎం.వి.వి.ఎస్ మూర్తి ట్రస్ట్ గీతం కాలేజీ సౌజన్యంతో తేదేపా నాయకులు శ్రీభరత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్యశిభిరారినికి విశేష స్పందన లభించింది. అనేక మంది స్థానికులు వైద్యసేవలను సద్వినియోగం చేసుకు న్నారు. ఉచిత వైద్యం, ఉచితి మందులను రోగులకు నిర్వాహకులు అం దజేసారు. బుధవారం విశాఖ పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామికప్రాంతం జీవీయంసీ 62వ వార్డు మల్కాపురం దుర్గానగర్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పశ్చిమ నియోజవకర్గం ఎమ్మెల్యే పి.గణబాబు పాల్గొని ఉచిత వైద్య శిభిరాన్ని ప్రారంభించి, అనంతరం మాట్లాడుతూ గీతం కళాశాల సౌజన్యంతో నిర్వహిస్తున్న వైద్యసేవలు అభినందనీయం అని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గీతం వైద్య కళాశాలకు చెందిన వైద్యులు, కార్పొరేటర్ చిన్నా, టిడిపి వార్డు అధ్యక్షుడు మజ్జి మాలినాయుడు, జిల్లా తేదేపా సీనియర్ నాయకులు కాకి పోలిరెడ్డి, జోజిబాబు, టిడీపి నాయకులు, మహిళా నాయకులు, గీతం యూనివర్సిటీ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెజ్లింగ్‌లో గురుకుల కళాశాల విద్యార్థుల' ప్రతిభ!

### -57,60,55 కిలోల విభాగాల్లో 3 బంగారు పతకాలు

కొయ్యూరు, నవంబర్15, ప్రభాతవార్త



రాష్ట్ర స్థాయి స్కూల్‌గేమ్స్‌లో భాగంగా రెజ్లింగ్‌లో కొయ్యూరు గురురుకుల కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి, కళాశాలకు మూడు బంగారు పతకాలు సాధించిపెట్టారు. ఈనెల 9,10,11తేదీల్లో ఎన్టీఆర్ ఇల్లా, విజయవాడ జెడ్పీహైస్కూలు నున్న గ్రామంలో జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్‌గేమ్స్‌నందు కొయ్యూరు గురుకుల కళాశాలకు చెందిన ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థి వి.మహేష్ అండర్–19లో 57 కిలోల ఫ్రీస్టైల్ విభాగంలో బంగారుపతకం సాధించగా, పి.రమేష్ అనే విద్యార్థి 60కిలోల విభాగంలో బంగారు పతకం సాధించారు. కాగా అండర్–17లో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థి పి.దారవీరప్రసాద్ 55కిలోల ఫ్రీస్టైల్ విభాగంలో బంగారుపతకం సాధించారు. ఈ ముగ్గురు విజేతలు వచ్చేనెల డిసెంబర్‌లో ఢిల్లీ ఛత్రశాల స్టేడియంలో జరగనున్న జాతీయస్థాయి క్రీడాపోటీలకు ఎంపికయ్యారు. ఇదిలా ఉండగా ఇంటర్ ప్రధమసంవత్సర విద్యార్థి జె.జీవన్‌కుమార్ 67కిలోల ఫ్రీస్టైల్ విభాగంలో సిల్వర్‌పతకం, 60కిలోల గ్రీకురోమన్ విభాగంలో విద్యార్థి జి.చంటి కాంస్యపతకం సాధించారు. కాగా విజేతలైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ పి.సూరిబాబు, మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందనలతో ముంచెత్తారు.


## రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పాత్రికేయులు కావలెను.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

– 35 ఏళ్ళ లోపు వయస్సు
– స్థానికంగా నివాసం
– ఇంటర్ లేదా డిగ్రీ
– ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు

అల్లూరి జిల్లా పరిధిలో ఖాళీగా ఉన్న మండల కేంద్రాల వివరాలు జి.మాడుగుల, డుంబ్రిగుడ, దేవీపట్నం, గంగవరం, వై.రామవరం, మారేడుమిల్లి

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 20-11-2023 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త కార్యాలయంలో ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము
సంప్రదించాల్సిన ఫోన్ నెం. 9440084974

## అయ్యప్ప దీక్ష ఎంతో పవిత్రమైనది : మేయర్

విశాఖపట్నం, నవంబర్ 15, ప్రభాతవార్త



శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దీక్ష ఎంతో పవిత్రమైనదని నగర్ మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె 5వ జోన్ పరిధిలో అక్కయ్యపాలెం జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న యెరిమేలి అయ్యప్ప అన్నసమారాధన సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి భక్తులకు ఏర్పాటు చేసిన అన్నసమారాధనలో పాల్గొని అయ్యప్ప భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. మేయర్ మాట్లాడుతూ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దీక్ష ఎంతో పవిత్రమైనదని ఎంతో కటోర నియమనిబంధనలతో కూడిన దీక్ష చేసి ఇరుముడి కట్టుకొని అయ్యప్ప స్వామి దర్శనానికి వెళ్తారని తెలిపారు. అయ్యప్ప భక్తులకు అన్నప్రసాద వితరణ చేయడం ఎంతో పవిత్రమైనదని యెరిమేలి అయ్యప్ప అన్నసమారాధన సేవాట్రస్ట్ అక్టోబర్ 19వ తేదీ నుంచి డిసెంబర్ 2 2023 తేదీ వరకు అయ్యప్ప దీక్ష చేపట్టిన భక్తులకు అన్నప్రసాదం అందించడం సేవా ట్రస్ట ప్రతినిధులు ఎంతో పుణ్యాత్ములని తెలిపారు. ఇటువంటి అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొనడం మా పూర్వజన్మ సుకృతమని ఆమె పేర్కొన్నారు.



## 42వ వార్డులో అన్నసమారాధన

విశాఖపట్నం, నవంబర్ 15, ప్రభాతవార్త

శ్రీ క్షేమకాళీ పంచరాత్రి పూజా మహోత్సవంలు సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 42వ వార్డు రైల్వే న్యూ కోలని వర్తక సేవాసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండప మును సందర్శించి అమ్మవారిని దర్శించుకొని అనంతరం జరిగిన అన్నసమారాధనలో ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు కార్యక్రమంలో 42వ వార్డు కార్పొరేటర్ ఆళ్ల లీలావతి శ్రీనివాస రావు సీనియర్ నాయకులు బ్రహ్మాజీ, దాడి శ్రీను, బులెట్ శ్రీనున, తాతాజీ, జిఆర్ కె.రాజు, తిరుపతిరావు, గాలి ప్రసాద్ నారాయణ కాళీప్రసాద్, సత్తిబాబు, కనకమహాలక్ష్మీ గురుజీ రెడ్డి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే

**-ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు**



విశాఖపట్నం, నవంబర్ 15, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం అని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్రనెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు కొనియాడారు. ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా 43వ వార్డు శ్రీనివాసనగర దాడి రామ్మూర్తి కళ్యాణ మండపం వద్ద ఉనన సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం 43వ వార్డు కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీ, ఆధ్వర్యంలో మొదలయింది. కార్యక్రమంలో కెకె రాజు పాల్గొని ముందుగా సచివాలయం పరిధిలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం , అభివృద్ధి పనులు వివరాలు బోర్డు ఓపినింగ్ చేసి అనంతరం జెండా ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో లబ్ధిదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు సంక్షేమమే మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యంమని అన్నారు. కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ పార్టీ మండల అధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు ఏపిడి పద్మావతి జెసిఎస్ మండల కన్వీనర్లు బులుసు జగదీష్, అమర్‌రెడ్డి, జిల్, 43వ వార్డు నాయకులు బైర వెంకట్, దొప్ప చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా తయారీకి సహకరించాలి:కలెక్టర్

విశాఖపట్నం, నవంబర్ 15, ప్రభాతవార్త



జిల్లాలో స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపొందించేందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి కోరారు. బుధవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల వారితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ మరణించిన వేరే ఊరు వెళ్లిపోయిన రెండు చోట్ల నమోదు చేయబడినటువంటి ఓటర్లను గుర్తించి అధికారులకు తెలియజేయాలన్నారు. జనవరి 5వ తేదీన తుది జాబితా తయారు చేస్తారని కాబట్టి డిసెంబర్ 9వ తేదీ లోగా మార్పులు చేర్పులను గూర్చి ఈఆర్వోలు లేదా ఏఈఆర్వోలకు లేదా కలెక్టర కార్యాలయంలో లిఖిత పూర్వకంగా తెలియజేయాలన్నారు. ఓటర్ల జాబితాలో దొర్లిన, ఫిర్యాదు వచ్చిన తప్పులను సరి చేయడం తొలగించడం లేదా నమోదు చేయడం గూర్చి బిఎల్ఓ లకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఓటర్ల జాబితా నమోదులో తొలగింపు ఉద్దేశపూర్వకంగా ఏమైనా తప్పులు చేసినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసికోవాలన్నారు. చనిపోయిన వారి ఓట్ల తొలగింపునకు ఆ వ్యక్తి రేషన్‌కార్డు, పింఛను, తొలగింపులు అధారంగా తదుపరి చర్యలు తీసికోవలన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు సిహెచ్ అయ్యన ప్రాత్రుడు మాట్లాడుతూ ఓటర్ల జాబితా తయారీలో జిల్లా యంత్రంగం కృషి ని అభినందించారు. నర్సీపట్నంలో తొలగించవలసిన ఓట్లను ఈఆర్వో అయిన ఆర్డీవోకి తెలియజేసిన వెంటనే తగి చర్యలు మార్పులు తొలగింపులు పక్కాగా చేయాలని కోరారు. రెండు ప్రదేశాలలో ఓట్లు కలిగి ఉన్న వారిని గుర్తించి వెంటనే తగిన చర్యలు చేపట్టాలన్నారు. బిఎల్ఓ లకు పూర్తి అవగాహన కలిగించి, నిష్పక్షపాతంగా వ్యవహరించేలా చర్యలు చేపట్టాలని కోరారు. వైసీపీ ప్రతినిధి అనకాపల్లి ఎంపీపీ గొర్లె సూరిబాబు మాట్లాడుతూ ఓటర్ల జాబితా తయారీలో జిల్లా యంత్రాంగం పగడ్బందీగా వ్యవహరిస్తున్నారని అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి నాయకులు మాట్లాడుతూ జిల్లాలో స్వచ్ఛమైన ఓటర్ల జాబితా సవరణకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. డిఆర్ఓ బి దయానిధి ఈఆర్వోలు ఆర్డీవోలు చిన్ని కృష్ణ పయరాం రామలక్ష్మీ మనోరమ తెలుగుదేశం పార్టీ తరుపున వంగలపూడి అనిత, పీలా గోవింద సత్యనారాయణ, బిజెపి తరపున డి పరమేశ్వర రావు సిహెచ్ నాగేశ్వరరావు కె హరినాథ్ బాబు, ఆమ్‌ద్మీ బిజెపి ఎస్ వి వి రామచంద్రరావు బిఎస్‌పి తదితరులు పాల్గొన్నారు. ఏఈ ఆర్వోలు ఎంవి రత్నం తిరుమల బాబు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు లక్ష్మీదేవి డిటిరవికుమార్ ఎస్‌ఏ తులసీరామ్, తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎల్ విశాఖ క్షేత్రస్థాయి నియోజకవర్గ పర్యటనకు అనూహ్య స్పందన

విశాఖపట్నం, నవంబర్ 15, ప్రభాతవార్త



క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసుకోవడానికి విశాఖలోని నియోజకవర్గం పర్యటనలను ప్రారంభించిన బిజెపీ ఎంపీ జీవీఎల్‌కు అనూహ్యంగా ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. దశాబ్దాలుగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలనున జీవీఎల్ కు వివరిస్తూ వాటి పరిష్కారానికై పెద్ద సంఖ్యలో అభ్యర్థనలు వస్తున్నాయి. నిన్న నియోజకవర్గంతో పాటు ఈరోజు విశాఖ వెస్ట్ నియోజకవర్గం లో కంచరపాలెం 56వ వార్డు వద్ద గల రైల్వే సంబంధిత అండర్ పాస్ సమస్య, చాకలిగెడ్డ వద్ద మూడు గ్రామాల ప్రజలు దశాబ్దాలు ఎదుర్కొంటున్న విశాఖ నగరంతో వారికి కావలసిన కనెక్టివిటి సమస్యను గురించి పరిశీలనకై వెళ్లినప్పుడు మూడు గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున జీవీఎల్ చుట్టుముట్టి తమ గోడును వెళ్ళబోసుకున్నారు. వారికిహామీ ఇస్తు జీవీఎల్ కేంద్ర నిధులతో నిర్మణమైన అండర్ పాస్ కు ఎమ్మెల్యే గణబాబు తన పేరు పెట్టుకున్నారు. అని కానీ స్థానిక ప్రభుత్వాలతో మాట్లాడి సమస్యను మాత్రం పరిష్కరించలేక పోయారని తాను వీలైనంత త్వరగా రైల్వే అధికారులతో రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి తాను ప్రయతినిస్తానని తెలిపారు. ఎంతోకాలంగా ఈ సమస్యల పరిష్కారానికై తాము టిడిపి, వైసీపీ పార్టీ వారిని అభ్యర్ధిస్తున్నప్పటికీ తమను కేవలం ఓటు బ్యాంకు మాత్రమే చూశారని ఈసమస్య పరిష్కారానికి ఏవిధమైన ప్రయత్నాలు జరగలేదని మూడు గ్రామల ప్రజలు వాపోయారు. ఈ రైల్వే అండర్ పాస్ లను వర్షాకాలంలో విశాఖ నగరంలో ప్రవేశానికి రైల్వే లైన్‌లను దాటుతున్నప్పుడు అనేక ప్రమాదాలు జరిగి ఎంతో మంది ప్రాణాలు కోల్పోయినటువంటి నేపథ్యంలో తమ పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని తమను వీలైనంత త్వరగా ఈ దుస్థితి నుంచి గట్టెక్కించాలని వేడుకొనగా జీవీఎల్ వెంటనే స్పందించిఈస్ట్ కోస్ట్ రైల్వే ఉన్నతాధికారులతో మాట్లాడి త్వరలో సంబంధిత సమస్యలపై పరిష్కారం కొరకు సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. తాను వీలైనంత త్వరగా సమస్యా పరిష్కారానికి కృషి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈపర్యటనలోబిజెపీ వెస్ కన్వీనర్ దాడి రమేష్, యువ మోర్చా రాష్ట్ర కార్యదర్శి బీసెట్టి నాని, స్థానిక బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సూపర్‌స్టార్ కృష్ణ వర్ధంతి

**-పలువురు వృద్ధులకు భోజనం పంపిణీ**

జగదాంబ, నవంబర్ 15,ప్రభాతవార్త



తెలుగు సినీ చరిత్రలో సంచలనాలు సృష్టించిన స్వర్గీయ సూపర్‌స్టార్ కృష్ణ నటుడిగా, దర్శకుడిగా, నిర్మతగానే కాకుండా తెలుగు సినిమాక సరికొత్త టెక్నాలజీని పరిచయం చేసిన ఘనుడని విశాఖ సిటీ కృష్ణ అండ్ మహేష్‌బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ నగరంలోని సరస్వతీపార్క్ సభ్యులు బుధవారం డాక్టర్ పద్మభూషణ్ సూపర్‌స్టార్ కృష్ణ ప్రధమ వర్ధంతి సందర్భంగా ముందుగా కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తదనంతరం ప్రేమ సమాజంలో అసోసియేషన్ వృద్ధులకు ఆహారం పంపిణి చేసారు. అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ తెలుగు చిత్రపరిశ్రమలో నటశేఖరుడు ట్రెండ్‌సెట్టర్ సృష్టించారన్నారు. బిసిహెచ్ అప్పారావు, విశాఖ జిల్లా బిసిసెల్ అద్యక్షులు మన్యాల శ్రీనివాస్, ఎన్.రాంబాబు, నూ ్యకాలనీ చిన్న, షేక్ మదీనా, అల్లిపురం శ్రీను, సంతోష్‌కుమార్ , సెవెన్‌హిల్స్ రాజు, సన్యాసిరావు,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## లెబెన్స్‌హిల్ఫే విద్యార్థులకు భోజనాలు వితరణ

జగదాంబ, నవంబర్ 15,ప్రభాతవార్త:




ప్రత్యేక అవసరాల విద్యార్థులు గల లెబెన్స్ హిల్ఫే ఆర్‌టిఐ వీక్ సందర్భంను పురస్కరించుకుని 5 రకాల ప్రత్యేక వంటకాలతో భోజనాలను అందించారు. విద్యార్థుల అవసరాలను గురించి వారికి సేవలందిస్తున్న వారిని గుర్తించి వారికి పలు విధాలుగా సేవాకార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. వీరి సేవలను గుర్తించి పలువరు హర్షం ప్రకటించారు. రౌండ్‌ఏబుల్ సంస్థ సభ్యులు మక్సూద్ అహమ్మద్ , కళ్యాణ్ ఆదిత్య, దినేష్ యలమాత్రి, సుప్రజ్ సాకేత్, సందీప్‌రెడ్డి, అరవింద్ గొల్లువారు పాల్గొన్నారు.

## రాత్రి గస్తీ తిరుగుతున్న పోలీసులను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ

**-చుట్టుపక్కల జిల్లాలలో దొంగతనాలకు పాల్పడుతున్న చెడ్డి గ్యాంగ్ ముఠా**

**-ప్రజలు అప్రమత్తంగా ఉండాలి జిల్లా ఎస్పీ కె వి మురళికృష్ణ**

విశాఖపట్నం, నవంబర్ 15, ప్రభాతవార్త



ప్రజలను దొంగతనాల పట్ల అప్రమత్తం చేసేందుకు చెడ్డి గ్యాంగ్ ముఠా ఇతర దొంగతనాలు నివారించేందుకు రాత్రి పగలు గస్తీలు పటిష్టంగా ఏర్పాటు చేయడం జరిగింది. దీనిలో భాగంగా జిల్లా ఎస్పీ అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత అర్ధరాత్రి సతైమ్మ తల్లి ఆర్చి , ఎన్టీఆర్ ఆసుపత్రి వద్ద బీటు తిరిగే పోలీసులను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రాత్రి గస్తీ తిరుగుతున్న ఇన్స్పెక్టర్ డి మోహనరావు లతో కలిసి ఎస్పీ మాట్లాడుతూ అనుమానాస్పద వ్యక్తులను ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ సిస్టం ద్వారాతనిఖీలు నిర్వహించాలని కెడి, డిసి తదితర చెడు నడత కలిగిన షీట్ ఉన్నవారిని లక్ష్యంగా తనిఖీలు చేయాలన్నారు. తాళంవేసి ఉన్న ఇళ్లే లక్ష్యంగా జరిగే అవకాశం ఉన్నందున ఇంట్లోకి చొరబడి నగలు నగదు అపహ రించుకుపోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలతో జిల్లా పోలీసులు విస్తృతంగా మైకు ద్వారా ప్రచారం చేయాలన్నారు. ఇంటికి తాళం వేసి ఊరెళ్లాల్సి వస్తే విలువైన నగలు, నగదు వెంట తీసుకుపోవాలి లేకుంటే బ్యాంకు లాకర్లో భద్రపరచుకోవాలి ఊరెళ్తున్న విషయం స్థానిక పోలీసు స్టేషన్ తెలపడం వలన స్థానిక పోలీసులు ఆ ఇంటిపై నిఘా ఏర్పాటు చేస్తారు. చుట్టుపక్కల వారికి చెప్పి తమ ఇంటిని గమనించాలని లేదా బంధువుల్లో ఒకరిని ఇంట్లో రాత్రి సమయంలో నిద్రించేటట్లు చూసుకోవాలని తెలిపారు. వీధుల్లో అనుమానస్పద వ్యక్తులు కొత్తవారు కనిపిస్తే ప్రశ్నించాలని గ్రామాల్లో యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గస్తీ ఏర్పాటు చేసుకోవాలని ప్రజలు అప్రమత్తంగా ఉండి దొంగతనాలు నివారణకు తమ వంతు సహకారం అందించి అనుమానాస్పద వ్యక్తుల సమాచారాన్ని డయల్ 100/112 లేదా స్థానిక పోలీసు స్టేషన్ అధికారులకు తెలియజేయాలి, అవకాశం వున్నవారు తమ ఇళ్లకు సీసీటీవీ కెమెరాల ఏర్పాటు చేసుకొని మొబైల్ ఫోన్‌తో అనుసంధానం చేసుకోవాలని కోరారు.

## యెర్నిమాంబను దర్శించుకున్న ద్రోణంరాజు శ్రీవాస్తవ

జ్ఞానాపురం , నవంబరు, 15 , ప్రభాతవార్త



వైసీపీ నాయకులు ద్రోణంరాజు శ్రీవాస్తవ జ్ఞానాపురం శ్రీయెర్నిమాంబ అమ్మ వారిని దర్శించుకున్నారు. ఆయన కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. జ్ఞానాపురం శ్రీయెర్నిమాంబ సంక్షేమ సంఘం కార్యదర్శి గవర రమణ శ్రీవాస్తవను ఘనంగా ఆహ్వానించి అమ్మవారి సన్నిదిలో ప్రత్యేక పూజాది కార్యక్రమాల నిర్వహాణకు ఏర్పాటు చేశారు. ఆలయ పూజారి శ్రీకాంత్‌శర్మ శ్రీ వాస్తవతో అమ్మవారికి పూజను నిర్వహించారు. అనంతరం ఆయనకు దుస్సాలువతో సత్కరించారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం శ్రీవాస్తవను గౌరవించి ప్రత్యేక శాలువతో రమణ సన్మానించారు. పలువురు వైసీపీ నాయకులు, శ్రీవాస్తవ కుటుంబ సభ్యులు, ఇతరులు పాల్గొన్నారు.

## 19న బొగ్గు ముక్కతో చిత్రకళపై వర్క్‌షాప్

**-ఆర్‌కెబీచ్‌లో ఔత్సాహికులకు శిక్షణ**

విశాఖపట్నం, నవంబర్ 15, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఆధ్వర్యంలో నవంబర్ 19వ తేదీన స్థానిక ఆర్ కె బీచ్ కాళీమాత మందిరం ఎదుట బొగ్గుముక్కతో చిత్రకళపై ఉచిత వర్క్‌షాప్‌ను నిర్వహించనున్నారు. వయస్సుతో సంబంధం లేకుండా ఔత్సాహికులు ఎవరైన ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్న వచ్చునని స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ సీనియర్ మేనేజర్ సాగర్ గౌతమ్ తెలిపారు. గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ నిపుణులు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్నవారికి మార్గదర్శకం చేస్తారని పేర్కొన్నారు. ఈనెల 19వ తేదీ ఉదయం 7గంటల నుంచి కొనసాగే ఈ వర్క్‌షాప్‌లో ముందుగా పేర్లను నమోదు చేసుకున్న ఔత్సాహికులకు గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిట్చెర్ ద్వారా ఉచితంగా చిత్రరచనా సామగ్రి అందజేస్తామన్నారు. మరిన్ని వివరాలకు ఆసక్తి గల వారు స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్‌ను సంప్రదించాల్సిందిగా సూచించారు.

## ఘనంగా బాలల హక్కుల వారోత్సవాలు

ఆరిలోవ, నవంబర్ 15, ప్రభాతవార్త



స్థానిక 13వ వార్డు పరిధిలోగల దీనదయాళ్‌పురం వద్ద ఉన్న ప్రభుత్వ బాలుర పరిశీలనా గృహంలో హోం సూపరింటెండెంట్ కె. వీరయ్య ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం పిల్లలకు కార్టూన్లు – బాలల అంశాలు అనే విషయంపై వర్క్‌షాప్ నిర్వహించారు. ప్రముఖ కార్టూనిస్టు బి.హరివెంకటరమణ పిల్లలకు కార్టున్లు వేయడంలో మెలుకువలు నేర్పించడంతో పాటు బాలల హక్కులు, బాలల చట్టాలు, పిల్లలు తీసుకోవల్సిన జాగ్రత్తలు చిత్రించారు. పిల్లలు కూడా తమకు వచ్చిన చిత్రాలను బోర్డుపై ప్రదర్శించారు. అనంతరం పిల్లలు భవిష్యత్తు అనే అంశంపై వారికి చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. సిబ్బంది వై. చిరంజీవి, హోం డాక్టర్ ఫణేంద్ర, తదితరులు పాల్గొన్నారు.


ప్రభాత వార్త

## రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు అనకాపల్లి జిల్లాలో అనకాపల్లి, అనకాపల్లి టౌన్, అచ్చుతాపురం, రోలుగుంట, దేవరాపల్లి, చీడికాడ, రావికమతం, రాంబిల్లి, బుచ్చియ్యపేట, కె.కోటపాడు, సబ్బవరం, పెందుర్తి, నాతవరం, పాయకరావుపేట టౌన్, రూరల్ విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

– 35 ఏళ్ళ లోపు వయస్సు
– స్థానికంగా నివాసం
– ఇంటర్ లేదా డిగ్రీ
– ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో 20-11-2023 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయంలో ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం

ఫోన్ నెంబర్ 9052142215, 94906 60993


## గౌరీ పరమేశ్వర్లను దర్శించుకున్న జనసేన నేత విందుల వెంకటరమణ



విశాఖపట్నం, నవంబర్ 15, ప్రభాతవార్త

అగనంపూడి ఆర్ హెచ్ కాలనీ అట్టావాణిపాలెంలో శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవంలో పాల్గొన్న గాజువాక నియోజకవర్గం జనసేన పార్టీ నాయకుల విందులు చిరు రాజు, అందిరివాడు గ్రామ పుర ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## గీతం బిజినెస్ స్కూల్ డీన్‌గా ప్రొఫెసర్ రాజా పప్పు

విశాఖపట్నం, నవంబర్ 15, ప్రభాతవార్త



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా విశాఖపట్నం, హైదరాబాద్,బెంగళూరు ప్రాంగణాలలో గల వాణిజ్య విద్యాలయాలకు (బిజినెస్ స్కూల్) డీన్‌గా ప్రముఖ అంతర్జాతీయ నిపుణుడు, ప్రొఫెసర్ రాజా పి పప్పు నియమితులయ్యారు. యుకెలోని ఆస్టన్ విశ్వవిద్యాలయం నుంచి ఎంబిఎతో పాటు పిహెచ్‌డి అవార్డు అందుకున్న రాజా జాన్ ఫ్లడ్ టెలీకమ్యూనికేషన్ అవార్డుతో పాటు ఆస్టన విశ్వవిద్యాలయం 50వ వార్షికోత్సవ అవార్డును స్వీకరించారు. ఎంటర్ ప్రెన్యూర్‌షిప్‌తో పాటు సర్క్యులర్ ఎకానమీలో నిపుణుల ఆయిన ప్రొఫెసర్ రాజా పి.పప్పు లండన్ కేంద్రంగా గల స్కిల్ యాన్‌టిక సంస్థకు సహ వ్యవస్థాపకుడిగా డైరెక్టర్‌గా వ్యవహరించారు. బ్రిటీష్ మాజీ ప్రధాని థెరస్సామే సర్ మాల్కమ్ గ్రాంట్‌లతో కలిసి పనిచేసిన అనుభవం గల ప్రొఫెసర్ రాజా పి. పప్పు గత కొద్ది సంవత్సరాలుగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం రీసెర్చి అండ్ డవలప్‌మెంట్ కేంద్రం డైరెక్టర్ గా వ్యవహరిస్తూ పలు భారీ పరిశోధనా ప్రాజెక్టులను భారత శాస్త్ర సాంకేతిక విభాగం నుంచి సాధించడంలో కృషిచేశారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్‌గా బోధన పరిశోధనలకు ప్రాధాన్యతను ఇవ్వడంతో పాటు పరిశ్రమలతో మెరుగైన సంబంధాలకు కృషి చేయనున్నట్లు ఆయన వెల్లడిం చారు. గీతం నుంచి నిపుణులైన మానవ వనరులను దేశానికి అందించానికి అధ్యాపకులతో కలిసి సమిష్ట ప్రణాళిక రూపొందిస్తామన్నారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం

ఆరిలోవ, నవంబర్ 15, ప్రభాతవార్త:

స్థానిక 13వ వార్డు శ్రీకృష్ణాపురం స్మశనం ప్రాంగణంలో బుధవారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమయింది. ఆరిలోవ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం శ్రీకృష్ణాపురం స్మశనం దగ్గరలో గుర్తు తెలియని మగ మృతదేహం లభ్యమయింది. స్థానికులు సమాచారం మేరకు మేరకు ఆరిలోవ పోలీసులు అక్కడకి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం కెజిహెచ్ ఆసుపత్రికి తరలించారు. సుమారుగా వారం రోజులు పాటు మృతదేహం ఇక్కడే ఉండ వచ్చునని దీంతో పూర్తిగా గుర్తు పట్టలేని విధంగా మృతదేహం ఉందన్నారు.


**పంజాబ్ నేషనల్ బ్యాంక్** ... విశ్వాశానికి మరో పేరు ! (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

సర్కిల్ శాస్త్ర సెంటర్, విశాఖపట్నం, డి.నెం. 9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎంవిఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003

**స్వాధీనత ప్రకటన**

Annexure-13 (Revised SI-10 ) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **పంజాబ్ నేషనల్ బ్యాంక్ (బ్రాంచ్ పేరు: ఎమ్‌విపి కాలనీ (052210))** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీమతి దుంగి వరలక్ష్మి & శ్రీ దుంగి వెంకట రమణా రెడ్డి** వారు **తేది. 31-07-2023** నాటికి (అసలు + వడ్డీ) చెల్లించవలసిన బకాయి మొత్తం **అకౌంట్ నెం.లు 05226015001302 మరియు 05226055002868** నకు **రూ.7,76,159.72** పై (అక్షరాల ఏడు లక్షల డెబ్బై ఆరు వేల నూట యాభై తొమ్మిది రూపాయల డెబ్బై రెండు పైసలు మాత్రమే) + **తేది.01-08-2023** నుండి తదుపరి వడ్డీ వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.09-08-2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది **(తేది.31-07-2023న ఎన్.పి.ఏ అయినది).**

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది. 10-11-2023**న దిగువ పేర్కొన్న ఆస్తిని **స్వాధీన** పరుచుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.31-07-2023** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 7,76,159.72** పై (అక్షరాల ఏడు లక్షల డెబ్బై ఆరు వేల నూట యాభై తొమ్మిది రూపాయల డెబ్బై రెండు పైసలు మాత్రమే) + **తేది.01-08-2023** నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు **పంజాబ్ నేషనల్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత చెల్లించిన మొత్తములు తీసివేయబడును.

**స్థిరాస్తి వివరములు**

**శ్రీమతి దుంగి వరలక్ష్మి గారి పేరున గల ఆస్తి :** విశాఖపట్నం, వార్డు నెం.37, ఇంధిరా నగర్-5, కంచరపాలెం గ్రామం, జవహర్‌లాల్ నెహ్రూ నగర, ఎస్.నెం.15/2 వద్ద, డి.నెం.36-93-370 లోని 120 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో గల నివాస భూమి మరియు 1632 చ॥అ॥ల ప్లింత్ ఏరియా మరియు రూ.1305 చ॥అ॥ల కార్పెట్ ఏరియాతో గల నివాస భవనం యావత్తు ఆస్తి. **ఆస్తి హద్దులు: తూర్పు** : గెడ్డ, **దక్షిణం** : కోటగిరి నాగేశ్వరరావు మరియు ఇతరుల స్థలం, **పడమర:** మద్ది సన్యాసిరావు గారి భవనం మరియు మున్సిపల్ రోడ్డుకు దారి, **ఉత్తరం** : మద్ది శంకరరావు గారి ఆస్తి.

తేది : 10-11-2023 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి

ప్రదేశం: విశాఖపట్నం పంజాబ్ నేషనల్ బ్యాంక్



**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

SME దొండపర్తి బ్రాంచ్, 43-9-193, మణి రెసిడెన్సీ, 2వ అంతస్తు, శ్రీకన్య థియేటర్ ఎదురుగా, రైల్వే న్యూ కాలనీ, విశాఖపట్నం-530016.

**ఋణగ్రహీత కొరకు డిమాండు నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు (ఇక మీదట "చట్టం"గా పరిగణించబడును)

1) ఋణగ్రహీత యొక్క పేరు మరియు చిరునామా : 1) మెస్సర్స్ ఇండో ఇంజనీరింగ్ వర్క్స్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు పార్ట్‌నర్ శ్రీ ముక్కామల శ్రీహరి రావు, డి.నెం.7(బి), బి-బ్లాక్, APIE, ఆటోనగర్, గాజువాక, విశాఖపట్నం-530012.
2) మెస్సర్స్ ఇండో ఇంజనీరింగ్ వర్క్స్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు పార్ట్‌నర్ శ్రీ ముక్కామల అమర్ రావు, తండ్రి. ఎమ్. శ్రీహరి రావు, డి.నెం.50-50-29, బాలయ్య శాస్త్రి లే-అవుట్, విశాఖపట్నం-530013.
3) మెస్సర్స్ ఇండో ఇంజనీరింగ్ వర్క్స్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు పార్ట్‌నర్ శ్రీ ముక్కామల శ్రీహరి రావు, డి.నెం.49-53-1/3/3, ఫ్లాట్ నెం.103, విష్ణు హిల్ వ్యూ అపార్ట్‌మెంట్, బి.ఎస్. లే-అవుట్, విశాఖపట్నం-530013.
4) శ్రీ ముక్కామల శ్రీహరి రావు పార్ట్‌నర్, ఇండో ఇంజనీరింగ్ వర్క్స్, డి.నెం.49-53-1/3/3, ఫ్లాట్ నెం.103, విష్ణు హిల్ వ్యూ అపార్ట్‌మెంట్, బి.ఎస్. లే-అవుట్, విశాఖపట్నం-530013.
5) శ్రీ ముక్కామల అమర్ రావు, తండ్రి. ఎమ్. శ్రీహరి రావు, డి.నెం.49-53-1/3/3, ఫ్లాట్ నెం.103, విష్ణు హిల్ వ్యూ అపార్ట్‌మెంట్, బి.ఎస్. లే-అవుట్, విశాఖపట్నం-530013.
హామీదారులు : 1) శ్రీ ఎమ్. శ్రీహరి రావు, డి.నెం.50-50-29, బాలయ్య శాస్త్రి లే-అవుట్, విశాఖపట్నం-530013.
2) శ్రీ ముక్కామల అమర్ రావు, తండ్రి. ఎమ్. శ్రీహరి రావు, డి.నెం.50-50-29, బాలయ్య శాస్త్రి లే-అవుట్, విశాఖపట్నం-530013.
3) డా॥ మండవ రాజాశ్రీ రావు అలియాస్ రాజాశ్రీ, భర్త. శ్రీ కృష్ణ, ఎమ్.ఆర్.ఓ ఆఫీస్ వెనుక, గొల్లపూడి వారి వీధి, సత్తెనపల్లి-522403, గుంటూరు జిల్లా.

2) లోన్ పేరు మరియు అకౌంట్ నెంలు. : ABL - CC A/c No.38474725087, GECL1.0 A/c No.39398303060, GECL .Extn. A/c No.40951256907

3) చెల్లించవలసిన బకాయి మొత్తము : తేది.19.10.2023 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.1,15,42,114.62 పై (అక్షరాల ఒక కోటి పదిహేను లక్షల నలభై రెండు వేల నూట పద్నాలుగు రూపాయల అరవై రెండు పైసలు మాత్రమే) మరియు తేది.20.10.2023 నుండి తదుపరి వడ్డీతో కలిపి చెల్లించవలెను ఒప్పందపూర్వక వడ్డీ రేటుతోనూ మరియు సంబంధిత ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొ॥వి కూడ పై బకాయి మొత్తముతో చెల్లించుటకు మీరు బాధ్యత వహింపవలెను.

4) డిమాండు నోటీసు తేది : 31.10.2023 ఎన్‌పిఏ తేది : 19.10.2023

5) తనఖా ఉంచబడిన స్థిరాస్తి వివరములు :

షెడ్యూల్-సి భాగం-1 : నిల్వలు మరియు స్వీకరించదడినవి యొక్క హైపోథికేషన్

భాగం-2 : ఐటమ్ నెం.1 : గుంటూరు జిల్లా, నరసన్నపేట రిజిస్ట్రేషన్ జిల్లా, సత్తెనపల్లి సబ్ జిల్లా, సత్తెనపల్లి టౌన్ మున్సిపల్ పరిధిలోని, ప్లాట్ నెం.9, డి.నెం.2-1-44 దగ్గర, 2వ వార్డు, డి.నెం.218/బి2, సత్తెనపల్లి వద్ద గల ఎకరా 3.06 విస్తీర్ణంలోని నివాసయోగ్యమైన ఖాళీ స్థలం డా॥ మండవ రాజాశ్రీ, భర్త. శ్రీకృష్ణ గారి పేరున ఉన్న రిజిస్టర్డ్ అమ్మకం దస్తావేజు నెం.2391/2001 తేది.16.07.2001 ప్రకారం హద్దులు : తూర్పు : పరిటాల లక్ష్మయ్య ఇతరులు యొక్క స్థలం - 88 అ॥లు, దక్షిణం : మున్సిపల్ బజార్ - 49.6 అ॥లు, పడమర : తుమ్మల గురునాధం ఇతరులు యొక్క స్థలం - 88 అ॥లు, ఉత్తరం : రైల్వే రోడ్డు లంక - 49.6 అ॥లు.

ఐటమ్ నెం.2 : సత్తెనపల్లి, డి.నెం.195/IAIAI, పాత డి.నెం.160, కొత్త డి.నెం.8-7-71, 72, 1వ వార్డు, అసెస్‌మెంట్ నెం.1027000407 లోని 226.33 చ॥గ॥లు లేదా 189.25 చ॥మీ॥లు విస్తీర్ణంతో గల నివాసయోగ్యమైన ఖాళీ స్థలం మరియు ఎసిసి షీట్ ఇల్లు శ్రీ మండవ వెంకటేశ్వర్లు గారి పేరున ఉన్న రిజిస్టర్డ్ అమ్మకం దస్తావేజు నెం.542/1975, తేది.25.03.1975 ప్రకారం ఆస్తి హోల్డర్ యొక్క వాటా ప్రకారం డా॥ మండవ రాజాశ్రీ గారి పేరున ఉన్న Bk-III/140 యొక్క రిజిష్టర్డ్ తేది.18.06.2014 సత్తెనపల్లి యొక్క ఎస్.ఆర్.ఓ ప్రకారం హద్దులు : తూర్పు : ఈ ఐటమ్ వైపు గుండ కృష్ణ మూర్తి ఇతరులు యొక్క స్వంత గోడ - 48.6 అ॥లు, దక్షిణం : మండవ రమాదేవి గారి స్వంత గోడ - 42 అ॥లు, పడమర : సొంటినేని వెంకట శివశంకర కుమార్ ఇతరులు యొక్క స్థలం - 48.6 అ॥లు, ఉత్తరం : మున్సిపల్ బజార్ - 42 అ॥లు.

పైన చెప్పబడిన ఋణగ్రహీతలు / హామీదారులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME దొండపర్తి బ్రాంచ్ (63648), విశాఖపట్నం వారి నుండి ఋణ సౌకర్యములు పొంది ఉన్నారు. సదరు ఋణ సౌకర్యములు పైన పేర్కొన్న ఆస్తిని డా॥ మండవ రాజాశ్రీ గారు హామీగా ఇచ్చియున్నారు. ఋణం యొక్క నియమ నిబంధనలననుసరించి సకాలంలో చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమ నిబంధనల ప్రకారము నిరర్ధక ఖాతాగా పరిగణింపబడినది. బ్యాంకు వారు రిజిష్టర్ పోస్టు ద్వారా పంపించిన డిమాండు నోటీసులు తిరిగి వచ్చినందున / తిరుగు రశీదులపై ఋణగ్రహీత సంతకములు సరిగా లేనందున ఈ పత్రికా మూలకముగా మీకు మరల నోటీసు జారీ చేయడమగుచున్నది. కావున సదరు ఋణగ్రహీత పైన పేర్కొన్న మొత్తములను ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంకు బకాయిలకు రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమైనది.

తేది : 15.11.2023 సం/- అధీకృత అధికారి

ప్రదేశం : విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SME దొండపర్తి బ్రాంచ్

## ఎమ్మెల్సీ రఘురాజును సత్కరించిన మాజీ మంత్రి పసుపులేటి...



నక్కపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త

ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్మోహన్ రెడ్డిని చూడాలని ఆశతో మొక్కుకున్న మొక్కుబడిని తీర్చుకునేందుకు విజయనగరం నుంచి తిరుపతికి కాలినడకన వెళ్తున్న ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజును మార్గమధ్యంలో మండలంలోని ఉద్దండపురం వద్ద బుధవారం మధ్యాహ్నం రాష్ట్ర మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఆ దేవుడు 43 రోజులపాటు మంచి ఆరోగ్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఆయనతోపాటు కలిసిన వారిలో వైకాపా రాష్ట్ర నాయకులు వీసం రామకృష్ణ, వేంపాడు పీఏసీఎస్ అధ్యక్షులు అయినంపూడి బంగారు రాజు (మణి రాజు), చందనాడ ఎంపీటీసీ గంటా తిరుపతిరావు తదితరులు ఉన్నారు.

## పల్లె నిద్రలో పార్టీ నాయకులు....



నక్కపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్కి జగనన్న అవసరం ఎంతైనా ఉందనే కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఉద్దండ పురంలో నిర్వహించిన కార్యక్రమం అనంతరం ఆ పార్టీ నాయకులు పల్లెనిద్ర నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి ఆధ్వర్యంలో గ్రామంలోనే ఉన్న ఒక పాఠశాలలో మంగళవారం రాత్రి 12 నిద్ర చేసి ఆంధ్రప్రదేశ్కి జగన్ అవసరం అనేది వివరించారు. ఆయనతోపాటు పార్టీ నాయకులు ఎలమంచిలి తాతబాబు, గొర్ల నాగప్పలరాజు, గొర్ల బాబురావు తో పాటు పలువురున్నారు.

## వేంపాడు జంక్షన్ వద్ద ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజుకు ఘన స్వాగతం....



నక్కపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త

జయహెూ జగనన్న కార్యక్రమంలో భాగంగా మళ్లీ ముఖ్య మంత్రిగా జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి ఎంపిక కావాలని తిరుమల వెంకటేశ్వర స్వామి దీవించాలని కోరుతూ ముందుగా మొక్కుబడి తీర్చుకునేందుకు తిరుమలకు విజయనగరం జిల్లా బొడ్డవల గ్రామం నుంచి ప్రారంభమైన పాదయాత్ర పాయకరావుపేట నియోజకవర్గం వేంపాడు జాతీయ రహదారి వద్దకు అడుగుపెట్టిన సందర్భంలో ఆయనకు ఘన స్వాగతం లభించింది. వేంపాడు జంక్షన్కు చేరుకునేసరికి ఎమ్మెల్సీ రఘురాజుకు పార్టీ కార్యకర్తలు, పిఏసిఎస్ అధ్యక్షులు అయినంపూడి బంగారు రాజు(మణి రాజు), ఆధ్వర్యంలో స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా ఇందుకూరి రఘురాజు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 43 రోజులు పాటు 820 కిలోమీటర్లు పాదయాత్ర చేసి మొక్కుబడి తీర్చుకొని ఉన్నానని దారి పడుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన అనేకమైన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేస్తూ పాదయాత్ర కొనసాగుతుందని ఎక్కడకక్కడ ప్రజలు కలుస్తూ స్వాగతం పలుకుతున్నందుకు ఎంతో ఉత్సాహంగా ఉందని అన్నారు. రండి జనం గుండెల్లో ఉన్న జననేత కు అండగా ఉండండి జనం అంతా జగన్ వెంటే అని నిరూపిద్దాం అంటూ పాదయాత్రలో ప్రచారం చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఆయనను కలసిన వారిలో గునుపూడి సర్పంచ్ అయినంపూడి చిన్న పేర్రాజు (బాబు) వైకాపా మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి, యువ నాయకుడు అయినంపూడి సురేష్ రాజు, గ్రామ పెద్దలు క్షత్రియ సేవా సంఘం సభ్యులు కల్లేపల్లి నాగుల రాజు, ఐనంపూడి శ్రీను రాజు, తోపాటు పలువురు పార్టీ నాయకులు గొర్ల బాబురావు, నాగ అప్పలరాజు, ముల్లి శ్రీను, విశ్రాంతి ఉద్యోగి కట్టమూరి సింహాద్రి ఉన్నారు.

## వేంపాడులో ఎమ్మెల్యే గొల్ల బాబురావుకు ఘన స్వాగతం...



నక్కపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు గ్రామంలో ప్రతిష్టాత్మంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించేం దుకు వచ్చిన పాయకరావుపేట శాసనసభ్యులు, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావుకు ఘన స్వాగతం లభించింది. పిఏసిఎస్ అధ్యక్షులు ఐనంపూడి మణి రాజు, ఆధ్వర్యంలో సర్పంచ్ ఏడిద నూకరత్నం, అయినంపూడి సురేష్ రాజు, ఏడిద సూర్యనారాయణ, ముల్లి శ్రీను, పాము నాగేశ్వరరావు, పేరూరు బాబ్జి, తదితరులు స్వాగతం పలికారు. ఆయనతోపాటు ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం ,జడ్పిటిసి గోసల కాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి, పిఏసిఎస్ అధ్యక్షులు యలమంచిలి తాతబాబు, పార్టీ జిల్లా నాయకులు లోడగల చంద్ర రావు, తహశీల్దార్ అంబేద్కర్, ఎండిఓ శ్రీనివాసరావులు ఉన్నారు.

## రైతును గౌరవిస్తే ..ఆ దేవుడు కడుపునిండా అన్నం పెడతారు: ఎమ్మెల్యే గొల్ల బాబురావు






నక్కపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త

కడుపునిండా అన్నం పెట్టే రైతులు గౌరవిస్తే ఆ దేవుడు ఆశీర్వాదం ఉంటాదని పాయకరావుపేట శాసనసభ్యులు, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు అన్నారు. మండలంలోని వేంపాడు గ్రామంలో ప్రతిష్టాత్మక నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ ఆధ్వర్యంలో వ్యవసాయ సిబ్బంది పర్య వేక్షణలో ఆయన చేతుల మీదుగా బుధవారం ప్రారంభిం చారు. ఈ మేరకు ప్రత్యేక పూజలను నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొల్ల బాబురావు మాట్లాడుతూ భారత దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేనివిధంగా రైతులకు ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టిన ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. రైతును ఆయన గౌరవించారు కనుక మనం కూడా గౌరవించినప్పుడు కడుపునిండా ఆహారం దొరుకుతుందని అన్నారు. అందుకే దేశానికి రైతు వెన్ను మొక్క అని భావించిన జగనన్న వారికి మేలైన కార్యక్రమాలను ఎటువంటి అవకతవకలు లేకుండా నేరుగా రైతుకి పంటలకు అవసరమైన ప్రతి కార్యక్రమాన్ని చేపడుతూ వస్తున్నారని అన్నారు. ఈ రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతు ఎంతో విజ్ఞానాన్ని నేర్చుకున్నాడని అన్నారు. పిఏసిఎస్ అధ్యక్షులు ఐనంపూడి మణిరాజు, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసలకాసు లమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ,అదనపు ఉపాధ్యక్షులు వెలగ ఈశ్వరరావు, నక్కపల్లి పిఏసిఎస్ అధ్యక్షులు ఎలమంచిలి తాతబాబు, పొడగట్ల పాపారావు, మండల పార్టీ అధ్యక్షులు సీరం నర సింహమూర్తి, పార్టీ జిల్లా నాయకులు చంద్ర రావు, అయినంపూడి చిన్న పేర్రాజు (బాబు), అయినంపూడి సురేష్ రాజు, ఎంపీటీసీ కుంచె మధు, ముల్లి శ్రీను, పాము నాగేశ్వరరావు, పేరూరు బాబ్జి, తహశీల్దార్ అంబేద్కర్, ఎండిఓ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి మజ్జి శ్రీను,రెవెన్యూ కార్యదర్శి రమేష్ లు ఉన్నారు.

## లక్ష బిల్వార్చన.. పడిపూజపై విస్తృత ప్రచారం...



నక్కపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త

మండలంలోని చిన్న దొడ్డిగల్లు గ్రామంలో ఈనెల 22న స్థానిక హైస్కూల్ ప్రాంగణంలో గురు స్వామి దాడిశెట్టి ఈశ్వరరావు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి లక్ష బిల్వార్చన -పడిపూజ కార్యక్రమాన్ని రేగమిల్లి ప్రదీప్ శర్మ సారధ్యంలో నిర్వహిం చనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం పై పెద్దఎత్తున తోట సత్తిబాబు, వెలగా సుధాకర్, అప్పారావు ప్రచారం నిర్వహించారు. నక్కపల్లిలో కొప్పిశెట్టి వెంకటేష్కు ఆహ్వాన పత్రిక అందజేశారు.

## 5వ వార్డులో ఏపికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం



నర్సీపట్నం, నవంబర్ 15, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీలోని 15వ వార్డులో ఆంధ్ర ప్రదేశ్కు జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమం లో నిర్వహించారు. ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించి అనంతరం వార్డులో పర్యటించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. రాష్ట్రం మళ్లీ అభివృద్ధి, సంక్షేమం దిశగా పయనించాలంటే సీఎం జగన్ ను మరలా ముఖ్యమంత్రి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, 15వ వార్డు కౌన్సిలర్ మాకిరెడ్డి బుల్లిదొర, వైసిపి పట్టణ అధ్యక్షులు ఏకా శివ, జగనన్న సచివాలయ కన్వీనర్ తమరాన శ్రీనివాస్, వార్డు ఇన్చార్జ్ మురళీకృష్ణ, ముస్లిం సంచార జాతుల డైరెక్టర్ చోటి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## పంట నష్టం కలిగిన జిల్లాలను కరువు జిల్లాల వారిగా ప్రకటించాలి

### సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి. సత్యనారాయణమూర్తి



నర్సీపట్నం, నవంబర్ 15, ప్రభాతవార్త

రాష్ట్రంలో పంట నష్టం కలిగిన జిల్లాలను కరువు జిల్లాల వారిగా ప్రకటించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి. సత్యనారాయణమూర్తి డిమాండ్ చేశారు. బుధవారం నర్సీపట్నం మండలం దుగ్గాడ గ్రామంలో వర్షాలు లేక ఎండిపోతున్న పంట పొలాలను ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్నం పెట్టే రైతన్నను కాపాడలేని దౌర్భాగ్యం ఉందన్నారు. దేశానికి వెన్నుముక్కలాంటి రైతుకి తీవ్రమైన నష్టం జరుగుతుంటే వ్యవసాయ రాష్ట్ర యంత్రాంగం గాని, ప్రభుత్వ అధికారులు గాని పంట నష్టాన్ని పర్యవేక్షణ చేయకుండా స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రులు ఎన్నికల పబ్లిసిటీల కోసం ప్రభుత్వ అధికారులను ఇచ్చిన సమయం రైతులు కష్టాన్ని పట్టించుకోలేదన్నారు. రైతాంగం మీద జాలి దయ ఉంటే పంట నష్టం కలిగిన కరువు జిల్లాలుగా ప్రకటించాలని, అలాగే పంట నష్టం కలిగిన ఎకరాకి 30 నుండి 50వేల వరకు నష్టపరిహారం చెల్లించాలన్నారు. వడ్డీ లేని రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ, జిల్లా సహాయ కార్యదర్శి మాక్ రెడ్డి రామనాయుడు, నర్సీపట్నం టౌన్ రూరల్ మండల కార్యదర్శులు జి. గురుబాబు, నల్లబెల్లి శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్కు ఆత్మీయ స్వాగతం పలికిన అరుకు నియోజకవర్గం ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ



అరకులోయ, నవంబర్ 15, ప్రభాతవార్త

అరకులోయ పర్యటనకు బుధవారం విచ్చేసిన ఆంధ్ర రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్కి అరుకు రైల్వే అతిధి గృహం వద్ద స్థానిక శాసన సభ్యులు చెట్టి పాల్గుణ పుష్పగుచం అందజేసి ఆత్మీయ స్వాగతం పలికికారు. అనంతరం గవర్నర్తో కలిసి ఎమ్మెల్యే ఇతర ప్రజా ప్రతినిధులు రవ్వలగుడ సభా ప్రాంగణమునకు బయలుదేరి వెళ్లారు. ఆత్మీయ స్వాగత కార్యక్రమంలో వైసిపి పార్టీ అల్లూరి జిల్లా అధ్యక్షులు, పాడేరు నియోజకవర్గం ఎమ్మెల్యే కొట్ట గుళ్ళీ భాగ్యలక్ష్మి, ఉమ్మడి విశాఖపట్టణం జిల్లా జిల్లా పరిషత్ చైర్పర్సన్ సుభద్ర, అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, వైసిపి పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యస్టీసెల్ ప్రధాన కార్యదర్శి శెట్టి గంగాధర స్వామి, ప్రజాప్రతినిధులకు వైసీపీ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం



అరకులోయ, నవంబర్ 15, ప్రభాతవార్త

అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా కళాశాల ల్లో జాతీయ సేవ పథకం ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరాన్ని కళాశాలల ప్రిన్సిపల్ల ఆదేశాల మేరకు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పాడేరు శాఖ పర్యవేక్షణలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో 15 మంది వాలంటీర్లు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. రక్తదానం చేసిన ఆ వాలంటీర్లను ఎన్ఎస్ఎస్ పిఓ లు పి.నాగబాబు, వై.విజయలక్ష్మి, ఎం.అనిత కుమారి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.కే కృష్ణారావు, కోఆర్డినేటర్ వీ లోహితస్, సభ్యులు సూర్యారావు జి గౌరీశంకర్ కె సింహాచలం పి సత్యనారాయణ జి వెంకట్రావు అధ్యాపకులు డాక్టర్ కే పుష్పరాజు డాక్టర్ పి కొండబాబు సుందరి రాణి పి సుందరిని ఎల్ గణేష్ పి గురవయ్య పాల్గొన్నారు.

## బిర్సా ముండా పోరాట స్ఫూర్తితో ఆదివాసీ యువత ముందుకు సాగాలి



అరకులోయ, నవంబర్ 15, ప్రభాతవార్త

బిర్సా ముండా 149వ జయంతి సందర్భంగా బుధవారం ఆది వాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వంతల నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో అరకులోయ మండలం కొత్త బల్లుగూడ పంచాయతీ నియాలి గుడ గ్రామంలో ఉపాధ్యాయలు, విద్యా ర్థులతో బిర్సాముండా జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వంతల నాగేశ్వర్రావు మాట్లాడు తూ బ్రిటిష్ ప్రభుత్వం పాలనలో ఆదివాసీ లపై జరుగుతున్న దౌర్జన్యంలపై తిరుగుబాటు చేసి నీరు మాదే, భూమి మాదే, అడవిలో ఉన్న అన్ని మావే అని తిరుగుబాటు చేసిన గొప్పపోరాట యోధుడు బిర్సా ముండా అని కొనియాడారు. అతి చిన్న వయసు నుండే గ్రామంలో జరుగు తున్న అన్యాయాలపై చలించిన బిర్సా ముండా తన వారి మాన ప్రాణ రక్షణ కొరకు బ్రిటిష్ వారిపై ఉద్యమానికి శ్రీకారం చుట్టిన సింహ స్వప్నం అని అన్నారు. ఆదివాసీల గుండెల్లో ధైర్యం నింపి పోరాట పటిమను నేర్పిన గొప్ప ఆదివాసీ విప్లవ కారుడని, అటువంటి యోధుడి స్ఫూర్తి తో ప్రతి ఆదివాసీ రాజ్యాంగంలో కల్పించిన హక్కులు అమలు కోసం పోరాటం చేయాలని, ఉపాధ్యాయులకు విద్యార్థుల కు పిలుపు నిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల పై కపట ప్రేమ చూపిస్తున్నారే తప్ప చిత్త శుద్ధి తో చట్టాలు అమలు చేయడం లేదని అన్నారు. ఆదివాసీ ప్రాంతంలో ఉద్యోగ ఉపాధి కల్పన లు 100 శాతం ఆదివాసీ లకే దక్కేలా చట్టం తీసుకుని రావాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కొర్రమల్లమ్మ నియాలిగూడ స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు మహిళాలు పాల్గొన్నారు.

## గిరిజన స్వతంత్ర సమర భగవాన్ బిర్సాముండా బిజెపి ఘన నివాళి



పాడేరు, నవంబర్ 15, ప్రభాతవార్త

గిరిజన స్వతంత్ర సమర భగవాన్ బిర్సాముండా 149వ జయంతి రాష్ట్ర గిరిజన మోర్చా నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలంలో కొత్త పాడేరు గ్రామంలో ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు భగవాన్ బిర్సా ముండ 149వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని భగవాన్ బిర్సా ముండా చిత్రపటానికి పూలమాల తో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బిర్సా ముండా అటవీ జాతుల హక్కుల స్వతంత్ర సమరయోధుడు జానపద గాయకుడు ఆంగ్లేయుల పాలన నుండి భారతదేశ విముక్తి కోసం పోరాటం చేసిన మహా స్వతంత్ర సమర యోధులలో ఒక మహా పురుషుడు బిర్స. ఈ భూమిపై జీవించిన అతి కొద్ది కాలమైనా మైన చరిత్ర సృష్టించారని అన్నారు. యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మినుముల గోపాల పాత్రుడు మాట్లాడుతూ భగవాన్ బిర్సా ముండా గిరిజనుల భారత దైవం పిలవబడే గిరిజన యువతకు ఆదర్శం అతి చిన్న వయసులో ఆంగ్లేయుని వెన్ను పుట్టించిన జాల్ జమీన్ జంగల్ వినోదంతో గిరిజనుల హక్కులను కాపాడుకుంటూ గొప్ప దేశభక్తుడు ముండా అన్నారు వారి యొక్క ఆశయ సాధనకు ఆదర్శం తీసుకుంటూ ముందుకు పోవాలని జయంతి వర్ధంతిన జనజాతి గౌరవ దివాస్ పేరుతో అన్ని గ్రామాలలో ఆయన్ని స్మరించుకుంటూ పండగ వాతావరణం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కురుసా రాజ రావు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ, గిరిజన మోర్చా కాకరి చిన్నయ్య కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిర్సముండా పోరాట స్ఫూర్తితో గిరిజన హక్కులకై పోరాడదాం

### టీడీపీ డివిజన్ నాయకుడు పాంగి పాండురంగ స్వామి



పాడేరు,నవంబర్15,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో ప్రముఖ గిరిజన నాయకుడు స్వాతంత్ర్య సమర యోధుడు భగవాన్ బిర్సముండా జయంతి సందర్భంగా బిర్సముండా చిత్రప టానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం టీడీపీ డివిజన్ నాయకుడు పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ బిర్సముండా ఆదివాసీల హక్కుల కోసం పోరాటం చేసిన గొప్ప నాయకుడని స్వాతంత్ర్య సమరంలో బ్రిటిష్ తెల్ల దొరలను ఎదిరించి స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన స్వాతంత్ర్య సమర యోధుడని పాంగి పాండురంగ స్వామి అన్నారు ఈ కార్యక్రమంలో బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, శోభకోట సర్పంచ్ శశి భూషణం నాయుడు, టీడీపీ నాయకులు మహేష్, మురళి, తిరుపతి రావు, నాని తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర భవిష్యత్తు కోసమే టీడీపీ- జనసేన కలయిక

### 2024లో తెలుగుదేశం- జనసేన సంయుక్త ప్రభుత్వం ఏర్పాటు ఖాయం :

### టిడిపి-జనసేన పార్టీల ఇంచార్జిలు గిడ్డి ఈశ్వరి, వంపూరు గంగులయ్య






పాడేరు,నవంబర్15, ప్రభాతవార్త

రాష్ట్ర భవిష్యత్తు కోసమే టీడీపీ- జనసేన పార్టీల కలయిక అని, 2024లో తెలుగుదేశం- జనసేన పార్టీలు ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని టిడిపి నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, జన సేన పార్టీ ఇంచార్జి డా.వంపూరు గంగులయ్య అన్నారు. బుధవారం జన సేన పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం- జనసేన పార్టీల ఆత్మీయకలయిక సమావేశం ఇరు పార్టీల ఇంచార్గీలు అధ్వర్యంలో అయా పార్టీల అధిష్టానం ఆదేశాలు మేరకు నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని దింపడమే లక్ష్యంగా తెలుగుదేశం- జనసేన పార్టీల ముందున్న లక్ష్యం అని పాడేరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, జనసేన ఇంచార్జి వంపురు గంగులయ్య అన్నారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం -జనసేన సంయుక్తంగా రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని, తెలుగుదేశం జనసేన నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి పాడేరు నియోజకవర్గంలో తెలుగు దేశం జనసేన ఉమ్మడి అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని వారు పిలుపు నిచ్చారు. తెలుగుదేశం- జనసేన పార్టీల అధినేతలు ఏ నిర్ణయం తీసుకున్న తూచ తప్పకుండా సమిష్టిగా పనిచేసి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల వద్దకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై సైనికుల పనిచేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గిరిజనులకు ఆయువుపట్టుగా ఉన్న జీవో నెంబర్ మూడును సుప్రీంకోర్టు కొట్టి వేస్తే కనీసం రివ్యూ పిటిషన్ దాఖలు చేయలేని ప్రభుత్వం ఆరోపించారు. జీవో నెం.3 కొట్టివేయడంతో ఇక్కడున్న గిరిజనులు వందకి వంద శాతం రిజర్వేషన్ ఉన్నప్పుడే వందకు వందశాతం ఉద్యోగాలు సాధించలేని పరిస్థితుల్లో జీవో నెంబర్ మూడు తొలగిస్తే కేవలం ఆరు శాతానికి ఉద్యోగ కల్పనలు గిరిజనులు కుంటుందన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు మాట్లాడుతూ జి ఓ నెంబర్ 3 పునరుద్ధరణకు ఉమ్మడిగా పోరాటం చేయాలని అలాగే వంద శాతం ఉద్యోగాలు స్థానిక గిరిజనులకు కేటాయించాలని అంతే కాకుండా ఉమ్మడి మేనిఫెస్టో ఈ అంశం పొందుపరచాలని నాగరాజు సూచించారు. 19వ తేదీన జరిగే ఇరు పార్టీల నిరశన కార్యక్రమానికి తెలుగుదేశం జనసేన సైనికులు అందరూ ప్రతి ఒక్కరు విధిగా హాజరై నిరసన కార్యక్రమం విజయవంతం అయ్యేవిధంగా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ పరిశీలకులు రాజమండ్రి నారాయణ, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు పి గోవిందరావు, రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, మాజీ జెడ్పి చైర్ పర్సన్ వంజంగి కాంతమ్మ, గబ్బాడి సింహాచలం సచ్చిపోతా చల్లంగి లక్ష్మణరావు, చల్లంగి జ్ఞానేశ్వరి, జనసేన నాయకులు కిల్లో రాజన్న, మాసాడ భీమన్న, సాలెబు అశోక్, కిట్లంగి పద్మ బి దివ్యలత, బుజ్జిబాబు, సీతారాం, రాజు బాబు, సిద్దు, మురళి, నాగేష్, భూపాల్, సుమన్ ఐదు మండలాల తెలుగుదేశం- జనసేన మండల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రలో ఎమ్మెల్సీ రఘు రాజుకు పేట వైసీపీ నేతల ఘన స్వాగతం

### ఎమ్మెల్సీ రఘురాజును అభినందించిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూటూరి



పాయకరావుపేట నవంబర్ 15,ప్రభాతవార్త

ఆంధ్ర రాష్ట్రానికి మళ్లీ జగనే ముఖ్యమంత్రి కావలంటూ విజయనగరం జిల్లా స్దానిక సంస్దల ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తిరుపతికి చేపట్టిన పాద యాత్రకు పాయక రావుపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూటూరు శ్రీనివాస రావు అధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు మండలంలోని నామ వరం జంక్షన్ వద్ద బుధవారం ఘన స్వాగతం పలికారు. మండల వైసిపి నాయకులు దేవరపు సూర్య చక్రం, ధనిశెట్టి బాబురావు,ఎంపీపీ ఇసరపు పార్వతి తాతారావు, జడ్పిటిసి లంక సూరిబాబు, తదితర నాయకులు పాదయాత్రగా వస్తున్న రఘు రాజుకు ఎదురేగి అభినందనలు తెలియజేశారు. మళ్లీ జగనే రాష్ట్రానికి సీఎం కావలసిన అవసరం ఎంత్కెనా ఉందని ఎమ్మెల్సీ రఘురాజు జయహెూ జగన్ పేరుతో నిర్వహిస్తున్న పాదయాత్ర ఆరంభించి నేటికి ఎనిమిది రోజులు కాగా బుధవారం నాటికి మండలంలోని నామవరం జంక్షన్కు చేరుకుంది. రఘురాజు పాదయాత్ర ఆద్యంతం వైసిపి నాయకులు, కార్యకర్తల ఆత్మీయ పలకరింపులతో సాగింది. అక్కడి నుంచి ఆయన పాదయాత్రగా పార్టీ శ్రేణులతో కలిసి మండల కేంద్రం పాయకరావుపేటలో గల జడ్పీ అతిథిగృహానికి ఈ రాత్రి బస నిమిత్తం చేరుకున్నారు.అక్కడ ఆయనకు వైసిపి నాయకులు గూటూరు శ్రీనివాసరావు,దనిశెట్టి బాబురావు తదితర నాయకులు ఏర్పాట్లు పరిశీలించారు.విజయనగరం జిల్లా, ఎస్.కోట మండలం లడ్డవరం నుండి తిరుపతికి సుమారు 820 కిలోమీటర్ల దూరం కాగా, 43 రోజుల పాటు పాదయాత్ర జరుగుతుందని ఎమ్మెల్సీ రఘురజును కలిసిన విలేకరులకు తెలిపారు.తనతో పాటు మరో 26మంది నాయకులు, వైసీపీ వీరాభిమానులు కూడా ఉన్నారని తెలిపారు.పాదయాత్ర సాగిస్తున్న రఘురాజుకు నామవరం జంక్షన్ వద్ద సాదర స్వాగతం పలికిన వారిలో వైస్ ఎంపీపీ ధనిశెట్టి మాధవి తిరుమలేశ్వర రావు,మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు కాదా రామకృష్ణ, వైసీపీ నాయకులు కేసనకుర్తి సత్తిబాబు, పల్లెల స్వామి, పిఎసిఎస్ చైర్పర్సన్ సుందరీలత, పాల్తేరు సర్పంచ్ గోశల కృష్ణ సహా పార్టీ నాయకులు,కార్యకర్తలు, పలువురు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డి రాక్షసపాలన నుంచి

### రాష్ట్ర ప్రజలు రక్షించడమే ప్రధాన ఎజెండా : తెదేపా, జనసేన



గాజువాక, నవంబర్ 15, ప్రభాతవార్త

4.8 సంవత్సరాలుగా నవ్యాంధ్రప్రదేశ్ దోచుకు తింటున్న జగన్మోహన్ రెడ్డి రాక్షసపాలన నుంచి ఈ రాష్ట్రాన్ని కాపాడటమే తెలుగుదేశం పార్టీ, జనసేన ఉమ్మడి లక్ష్యమని విశాఖపట్నం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గాజువాక మాజీ శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, అర్బన్ జిల్లా జనసేన అధ్యక్షులు కోన తాతారావు కార్యకర్తలకు స్పష్టం చేశారు. బుధవారం గాజువాక నియోజవర్గ పార్టీ కార్యాలయంలో జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు జనసేన -తెలుగుదేశం పార్టీలో కూడిన ఉమ్మడి మేనిఫెస్టో విడుదల చేశారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ రాష్ట్ర విశాల ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు చారిత్రాత్మకమైన పొత్తుల నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఇరు పార్టీల వారు చంద్రబాబునాయుడుపవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయాలకు కట్టుబడి ఉండాలని తీర్మానించారు. జిల్లా జనసేన అధ్యక్షులు కోన తాతారావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి రాక్షసపాలన నుంచి కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఇరు పార్టీలు కలిపి భవిష్యత్తు గ్యారెంటీ బాబు షూరిటీతోపాటు. స్థానిక అంశాలు పైన పోరాటం చేయాలి తీర్మానించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పరిశీలికుడు కిమిడి రామ్ మాలిక్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ఉత్తర కుమారులు ఈ వైసీపీ నాయకులు అని విమర్శించారు. జనసేన రాష్ట్ర పార్టీ నాయకులు గడసాల అప్పారావు, తిప్పల వెంకటరమణారెడ్డి, జీవీఎంసీ జనసేన ఫ్లోర్ లీడర దల్లి గోవింద్ రెడ్డి, గంధం వెంకట్రావు,గాజువాక నియోజకవర్గం సమాన్య కర్త ప్రసాదుల శ్రీనివాస్, టిడిపి రాష్ట్ర నాయకులు పుచ్చ విజయకుమార్, రాష్ట్ర పార్టీ కార్యదర్శులు బోండా జగన్, జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం శ్రీనివాసరావు, కార్పొరేటర్లు పల్లా శ్రీనివాసరావు, కార్పొరేటర్ రౌత్ శ్రీనివాసరావు, ముత్యాల నాయుడు, జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఎస్. అనంత లక్ష్మి, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మోల్లే పెంట్రాజు, టిడిపి జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెయింట్ ఆన్స్లో పుస్తక ప్రదర్శన



గాజువాక,నవంబర్ 15,ప్రభాతవార్త

గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సెయింట్ ఆన్స్ కళా శాలలోని గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శనను బుధవారం నిర్వహించారు. తెలుగు, ఇంగ్లీషు, హిందీ పుస్తకాలను ప్రదర్శనలో ఉంచారు. వీటిని అధ్యాపకులు, విద్యార్థినిలు ఆసక్తితో తిలకించారు. అనంతరం సమాజం- సాహిత్యం అనే అంశంపై హిందీ అధ్యాపకురాలు ఏ.ఆదిలక్ష్మి ప్రసంగించారు. సమావేశంలో అధ్యాపకులు వై.అనసూయాదేవి, లక్ష్మీదేవి, లావణ్య, విద్యార్థినులు పాల్గొన్నారు. సమావేశంలో భాగంగా తెలుగు సాహిత్యం పై చర్చ జరిగింది.

## గ్రంథాలయాల అభివృద్ధిని సామాజిక బాధ్యతగా తీసుకోవాలి



ములగాడ, నవంబర్ 15,ప్రభాతవార్త

గ్రంథాలయాలను అభివృద్ధి చేయడం ఒక సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని పబ్లిక్ లైబ్రరీ అభివృద్ధి సంస్థ చైర్మన్ పి.ఎస్.ఎన్. మూర్తి అన్నారు. మల్కాపురం ప్రకాష్ నగర్ లోని శాఖా గ్రంధాలయంలో గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రతీ పరిశ్రమ కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద గ్రంథాలయాల అభివృద్ధికి నిధులను మంజూరు చేయాలని అన్నారు. గ్రంథాలయాలు దేశ భవిష్యత్తును నిర్ధారిస్తాయని ఆయన అన్నారు. సమావేశంలో గౌరవ అతిథిగా పాల్గొన్న ములగాడ మండలం మండల విద్యాధికారి ఎల్.వెంకట్రావు మాట్లాడుతూ గొప్పవారు కావాలంటే గ్రంథాలను చదవాలని అన్నారు. డబ్బు సంపాదించే ప్రతీవారు గొప్పవారు కాలేరని, గ్రంథాలను చదివిన వారు మాత్రమే సమాజంలో గౌరవింపబడతారని అన్నారు. అనంతరం "యువత పై సెల్ ఫోన్ల దుష్ప్రభావం" పై వ్యాసరచన పోటీని నిర్వహించారు.100 మందికి పైగా విద్యార్థులు ఈ పోటీలో పాల్గొని తమ అభిప్రాయాలను తెలియజేశారు. సమావేశంలో భాగంగా పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేశారు.అరుదైన పుస్తకాలను ప్రదర్శించారు. సమావేశానికి గ్రంథాలయాధికారి వి.అజయ్ కుమార్ అధ్యక్షత వహించగా, సమావేశంలో జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి ,ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు హరికృష్ణ, సాయి కుమార్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బాలాజీ, కుమార్, ప్రముఖ రచయిత కె.సత్తిరాజు, విద్యా శాఖ రిసోర్స్ పర్సన్ లు, ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## అనాధ పిల్లలకు అండగా అమ్మ బ్లడ్ బ్యాంక్



గాజువాక, నవంబర్ 15,ప్రభాతవార్త

నవంబర్ 14 బాలల దినోత్సవం సందర్భంగా హెల్ప్ ఎన్జిఓ, దాని అనుబంధ సంస్థలైన అమ్మ అండ్ మదర్ బ్లడ్ సెంటర్స్ వినూత్నంగా బాలల దినోత్సవ వేడుకలు గాజువాక వాసవి కళ్యాణ మండపంలో అనాధ పిల్లలతో ఘనంగా నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిధి గా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కె.ఆనందరెడ్డి పాల్గొని మాట్లాడుతూ పిల్లలు ఈ ప్రపంచానికి గొప్ప వరమని, వారి బాల్యం ప్రేమ, ధైర్యంతో నింపితే వారు అద్భుతాలు సృష్టించగలరని, దేశ భవిష్యత్తు తరాలకు గొప్ప మార్గ నిర్దేశకులు అవుతారని అన్నారు. అనంతరం విశిష్ట అతిధి సౌత్ ఏసీపీ త్రినాధ్ మాట్లాడుతూ ఈ బాలల దినోత్సవం రోజున మన కుటుంబంలోని పిల్లలతోనే కాకుండా, మన దేశమంతా ఒకే కుటుంబంలా భావించి తల్లిదండ్రులు లేని అనాధ పిల్లలను గుర్తించి వారికి కూడ ఈ సమాజం పట్ల మంచి అభిప్రాయాలను కలగజేయడం సంతోషదాయకం అన్నారు. ఇందులో భాగంగా అనాధాశ్రమాలు నిర్వహిస్తున్న వారిని సత్కరించారు. ఈ కార్యక్రమానికి గాజువాక సి ఐ లంకా భాస్కర రావు, ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ సౌత్ ఇండియా కోఆర్డినేటర్ సీనియర్ జర్నలిస్ట్ తిలక్, పెద్ద గంట్యాడ ఏ ఇ శివప్రసాద్ విచ్చేసి ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జరగాలి అని వాటికి మేము ఎప్పుడు మా మద్దతు తెలుపుతామని, ఇలాంటి కార్యక్రమాలు జరిపినందుకు అమ్మ బ్లడ్ సెంటర్ వారిపై ప్రశంసల జల్లు కురిపించారు. ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన అమ్మ అండ్ మదర్ బ్లడ్ సెంటర్స్ అధ్యక్షులు కిరణ్, ప్రధాన కార్యదర్శి గుప్తా ను మేనేజర్ ఉరుకూటి చైతన్య ను అభినందించారు. ఈ కార్యక్రమంలో అనాధ ఆశ్రమం నిర్వాహకులు,స్థానికులు పాల్గొన్నారు.

## షిప్యార్డ్ కార్మిక సంక్షేమానికి తమ యూనియన్ నిరంతరం శ్రమిస్తుంది



ములగాడ,నవంబర్ 15,ప్రభాతవార్త

షిప్యార్డ్ కార్మిక సంక్షేమానికి తమ యూనియన్ నిరంతరం శ్రమిస్తుందని, అందుకు ఉదహారణ తమ యూనియన్ గత పాలన హయాంలో కార్మికులకు జరిగిన మేలే అని ఇంటక్ ప్రధాన కార్యదర్శి అభ్యర్థి వైలా శ్రీరామ మూర్తి అన్నారు. షిప్యార్డ్లో ఈ నెల 18న జరగనున్న గుర్తింపు యూనియన్ ఎన్నికల సందర్భంగా సంస్థ అవరణలో జోరుగా ప్రచార కార్యక్రమాలు జరిగాయి. పోటీలో ఉన్న ఇంటక్ యూనియన్ సంస్థ అవరణలో ఫ్యాబ్రికేషన్ డిపార్టమెంట్ వద్ద బుధవారం కార్మికులతో కలిసి సమావేశాని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అభ్యర్థి శ్రీరామమూర్తి మాట్లాడుతూ కార్మికులను మోసం చేసే ప్రక్రియకు ఇంటక్ట్ ఇంటాక్ చాలా దూరంగా ఉంటుందని, కార్మికులకు ఏదైతే మేలు చేస్తామో అది చెపుతామని వివరించారు. తమ యూనియన్ అధికారంలో లేనప్పుడు కుడా కార్మికుల సమస్యల పరిస్కారానికి అధికారులను కలిసి వారి దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి తమ వంతు కృషి జరిపామని వివరించారు. బీఎంఎస్ ఫ్యానల్తో కార్మికులకు ఒరిగేది ఏమి లేదని, ఒక్కసారి కార్మికులు ఆలోచన చేసి ఇంటక్ విజయానికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ అధ్యక్ష అభ్యర్థి పి.జె.హెచ్ బోస్, కార్మికులు తదితరులు

## టీడీపీ ఖాతాలోకి స్కిల్ స్కాం నిధులు...

7వ పేజీ తరువాయి..

నేత పురంధేశ్వరి ఎందుకు మారారని ఆయన ప్రశ్నించారు. ఆమె సొంత ఊరు ప్రకాశం జిల్లా కారంచేడులో తాను ఇప్పుడున్న పార్టీ బీజెపి నుంచి గత ఎన్నికల్లో సర్పంచ్, సొంత మండలంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ అభ్యర్ధులను ఎందుకు పోటీలో పెట్టలేదని ప్రశ్నించారు. అప్పటికే ఆమె పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి హోదాలో ఉన్నారని గుర్తుచేశారు. రాష్ట్రంలో బీజెపీ కి చెందిన చిన్న చిన్న నేతలు కూడా నిజాయితీగా అన్ని చోట్ల పోటీ చేశారని, మరి తానెందుకు ఆ పనిచేయలేదని ఆయన ప్రశ్నించారు. పార్టీ కార్యకర్తలు ఈ ప్రశ్న అడిగితే ఆమె ఏం సమాధానం చెబుతారని, తన బావ కళ్లల్లో ఆనందం కోసం అని నిజం చెప్పేస్తారా అని చమత్కరించారు.బిజెపి పట్ల ఆమెకున్న చిత్తశుద్ధి ఇదేనన్నారు. తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీకి మద్ధతుగా టీడీపీ పోటీచేయుద్దని పురంధేశ్వరీ సలహా ఇచ్చినట్లు వార్తలు వినిపిస్తున్నాయన్నారు. వారి ఆస్థులు, నివాసాలు ఉన్న తెలంగాణాలో కాంగ్రెస్‌ను గెలిపించుకుంటే అధికారంలో ఉన్నట్లే అని భావిస్తున్నట్లు తెలుస్తోందన్నారు. బీజెపీ గురించి కాక సామాజికవర్గ ప్రయోజనాల కోసం ఇంతలా ఆరాటపడుతూ పురంధేశ్వరి ఇంకా ఎన్ని విన్యాసాలు చేస్తారని ఆయన ఆశ్చర్యం వ్యక్తంచేశారు.

## విశాఖ నార్త్‌లో 52867 దొంగ ఓట్లు

7వ పేజీ తరువాయి..

ప్రకారం 224పోలింగ్ బూత్‌లలో మొత్తం 2,29,928ఓట్లు ఉనా ్నయని చెప్పారు. ఇంటింటికి వెళ్లి పరిశీలించగా అందులో 52,867మంది లేరని తేలిందన్నారు. ఇందులో 39,977మంది మరోప్రాంతానికి వెళ్లిపోగా, 3,616మంది చనిపోయారని చెప్పారు. మరో 9,274మంది అచూకీ తెలియలేదన్నారు. ఇవన్నీ దొంగ ఓట్ల లెక్కలోకే వస్తాయన్నారు. ఈ ఓట్లు తొలగించాలన్న తమ వినతలను అధికారులు పక్కనపెడితే ఎన్నికల కమిషన్‌ను కలుస్తామన్నారు. అప్పటికి ఓటర్ జాబితాను సరిచేయకపోతే హైకోర్టును ఆశ్రయస్తామని చెప్పారు. అర్హులైన్నతి ఒక్కరికి ఓటు హక్కు ఉండాలని అదే సమయంలో దొంగ ఓట్లులేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు.

## ఏపీకి మిధిలీ తుఫాను గండం

7వ పేజీ తరువాయి..

పయనించే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. గురువారం నాటికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఇదీ పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ వాయుగుండంగా మారే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. తుఫానుగా బలపడితే దీనికి మిధిలీ అని నామకరణం చేశారు. ఈ సారీ తుఫానుకు పేరును మాల్దీవులు సూచించింది. ఈ మిధిలీ తుఫాను వాయువ్యదిశగా పయనించి 16న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలోఆంధ్రప్రదేశ్ తీరానికి అనుకుని తీవ్ర అల ్పపీడనంగా మారుతుందని వాతావరణ సంస్థ తెలిపింది. ఈశాన్య దిశగా సాగి నవంబర్ 17న ఒడిశా తీరానికి అనుకుని వాయువ్య బంగాళాఖాతంలోకి తుపానుగా మారుతుందని హెచ్చరించింది. దీని ప్రభావంతో తీరం వెంబడి బలమైన గాలులు వీయనున్నాయి. అగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా తమిళనాడులో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. చైన్నైతో సహా ఉత్తరాది జిల్లాల్లో రాబోవు మూడు రోజుల్లో పలు ప్రాంతాల్లో కుండపోతగా, మరికొన్ని ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురుస్తాయని హెచ్చరించారు. జాలర్లు చేపలవేటకు వెళ్లవద్దని సూచించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం పడమటిదిశగా ఈశాన్య దిశగా కదులుతూ గురువారం ఉదయం వాయుగుండంగా మారుతుందని వాతావరణ పరిశోధన కేంద్రం తెలిపింది. ఈ వాయుగుండం ఒడిశావైపు తీరం దాటే అవకాశాలు వల్ల రాష్ట్రంలో పలు ప్రాంతాల్లోనూ వర్షాలు పడనున్నాయి. సముద్రతీర జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో చెదురుముదురుగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రంలో ఈశాన్య రుతుపవనాల వల్ల అక్టోబరు నుంచి డిసెంబర్ వరకు భారీగా వర్షాలు కురవటం అనవాయితీ. ఈ రుతుపవనాల ప్రభావిత వర్షాలే భూగర్భ జలాల నీటి మట్టాన్ని పెంచి పంటలకు సాగుజలాలను సకాలంలో అందేలా చేస్తాయి.

## జగన్మోహన్‌రెడ్డి పాలనకి త్వరలోనే చరమగీతం

7వ పేజీ తరువాయి..



ఉందన్నారు. సంక్షేమ పధకాలు ప్రారంభించిన ఘనత టీడీపీకీ వుందన్నారు. సంపద సృష్టించి పేద వాడికి పంచాలి అనేది టీడీపీ ఆలోచన, సంపద సృష్టించి పేద వాడికి పంచాలి అనేది టీడీపీ ఆలోచన అని అన్నారు. సంపద వద్దూ అప్పులు చేసేద్దాం అనేది వైసీపీ నిర్ణయం సంక్షేమ పధకాలు అమలు పై సవాల్ ఎవరైన డిబేట్‌కి రండి నవరత్నాలు 99శాతం అమలు చేశామని చెప్పడం బూటకం అని అమ్మ వడి ఎంత మంది వున్నా అందరికీ అని చెప్పి ఇప్పుడు ఒక్కరికే ఇస్తున్నారు. 15వేలు కు 2 వేలు తగ్గిం చారు. పెన్షన్‌లు 200వుండగా 1800పెంచి 2000 చేసుకున్నాం....దానిని జగన్ 2750కి మాత్రమే పెంచారు. అందరికీ ఇళ్లు పేరిట 7000కోట్లు వైసీపీ నేతలు మింగేశారన్నారు. 16లక్షల మందికీ ఫీజ్ రీయింబర్స్మెంట్ ఇస్తే జగన్ 9లక్షలు మందికి మాత్రమే ఇచ్చారన్నారు. మద్యపాన నిషేదంకి తూట్లు పొడిచారు జలయజ్ఞం ఆనాడు చంద్రబాబు నాయుడు ఇరిగేషన్‌కి 62వే లకోట్ల రూపాయలు టీడీపీ హయాంలో ఖర్చు పెట్టాం, ప్రతి సోమవారం పోలవరంకి కేటాయించిన 72శాతం పూర్తి చేస్తే జగన్ ప్రభుత్వం ఒక్క శాతం కూడా చేయలేదు. ఆరోగ్య శ్రీకి కూడా తూట్లు పొడిచారు. అర్నాబ్ గో స్వామి వంటి జర్నలిస్టుకి అనర్గళంగా సమాధానం చెప్పిన మా నాయకుడు లోకేష్ భాషపై జగన్ మోహన్‌రెడ్డి కామెంట్స్ చేయడం విడ్డూరంగా వుందన్నారు. జగన్ అయితే ఒక్క ప్రశ్నకకి కూడా సమాధానం చెప్పలేదు ఈనెల 27నాటికి హాస్పిటల్‌ల బిల్లులు పే చేయకపోతే ఆరోగ్య శ్రీ వైద్యం ఆపేస్తామని చెప్పారు. అంటే పరిస్థితి అర్ధం అవుతుందన్నారు.ఏపీ హేట్స్ జగన్ పోస్టర్‌ని ఆవిష్కరించిన టీడీపీ, జనసేన పార్టీలు టీడీపీ జనసేన ఉత్తరాంధ్ర సమన్వయక సమావేశం ఏర్పాటు చేశారు. ఆరు అంశాలు మ్యానిఫెస్టోలో పెట్టాం దాని ప్రకారం ఇంటి ఇంటికి తిరిగి ప్రచారం చేస్తాం అని అన్నారు రాష్ట్ర వ్యాప్తంగా 25లక్షల దొంగ ఓట్లు వున్నాయి, అని ఎలక్షన్ కమిషన్ చెప్పిందన్నారు. దీనిపై టిడీపీ జనసేన ప్రత్యేక దృష్టి సారించాం...అధికారులు కలుస్తాం దొంగ ఓట్లు తొలగించేలా చర్యలు తీసుకుంటాం అని వివరించారు.

## శారీరక శ్రమ ఆరోగ్యానికి ఓ వరం

7వ పేజీ తరువాయి..

జరిగింది. అనంతరం కార్యక్రమంను ఉద్దేశించి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ నేటి దినాల్లో ప్రతీ క్యారు విద్య ఉద్యోగం, వ్యాపారం, రాజకీయం ఇలా వారి వారి వృత్తుల రీత్యా బిజీగా ఉంటూ అలాగే రసాయనాలతో పండించిన పంటలు వలన, పాశ్చాత్య ఆహారపు అలవాట్లు అలవాటు పడి ఇలా పలు రకాలుగా అనారోగ్యాలకు గురవుతున్నారు. ఆరోగ్యంపై శరీరక శ్రమపై దృష్టి పెట్టక ఊబకాయం అధిక బరువులతో బాధపడుతున్నారు. మనం ఎంత ధనం సంపాదించిన పోగొట్టుకున్న తేలేనిది ఏదైనా ఉందంటే అది కేవలం ఆరోగ్యం దానికి సరైన వేదిక వ్యాయామం ఈ వ్యాయామాలు చేయడం వలన మానసిక ఉల్లాసంతో పాటు శారీరక శ్రమ వలన శరీరం మంచి ఆకృతి ధృడత్వంతో పాటు మంచి ఆరోగ్యం కూడా ఉంటుంది కనుక ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై దృష్టి సారించాలని ఈ వ్యాయామం తప్పని సరిగా చేయాలని మాట్లాడారు. ఈకార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## ప్రజల జీవన ప్రమాణాల పెంచే ...

**విశాఖపట్నం, నవంబర్ 15, ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమం మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. గంభీరం పంచాయితీ లో రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమం వైస్ యంపిపి బొట్టా ధనలక్ష్మి రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా సాదర స్వాగతంతో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో భాగంగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా వైసీపీ జెండా ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వాలు అందించలేని విధంగా ఈ నాలుగున్నర ఏళ్ళలో అర్హులైన నిరుపేదలు అందరికీ డీబీటీ నాన్ డీబీటీ ద్వారా 4.69లక్షల కోట్లు రూ. అందేలా చేసిన నాయకుడు జగనన్న అని మహిళా సాధికారత తో పాటు పేద విద్యార్థులకు ఉన్నతి విద్య అందించడం మొదలుకొని రైతన్న రాజ్యం తీసుకురావడం అలాగే పేదలకు ఉచిత వైద్య విధానంలో దేశంలో ఏ నాయకుడు అందుకోలేని వినూత్న ఆలోచనలకు శ్రీకారం చుట్టి మానవ వనరుల లైట్, ప్రజల జీవన ప్రమాణాలు పెంపడం పై సుదీర్ఘ దూర దృష్టి కలిగి రాజకీయ పాలనా యంత్రాంగం నూతన ఒరవడులు సృష్టి కర్తయే రాష్ట్ర ప్రజలు మనసుల్లో నిలిచిపోయారు అని, ఆయన వెంటే ప్రజలు ఉన్నారని ఈ విషయానికి రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి కార్యక్రమం ద్వారా వాడవాడలా ప్రతి గడప గడపకు వెళ్లి వైసీపీ ప్రభుత్వం అందించిన పాలనను వెరెలా నాయకులు కార్యకర్తలు బాధ్యత తో పని చేసి రాబోయే ఎన్నికల్లో గెలుపు కు మీ వంతు చిత్త శుద్ధి తో పని చేయాలని పిలుపునిస్తున్నామన్నారు. అనంతరం జగనన్న రాష్ట్రానికి ఎందుకు కావాలి అనే విషయాన్ని వివరణ పూర్వకంగా తెలిపే బుక్ లెట్ ను మహిళలకు ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా అందివ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో ఆనందపురం మండలం వైసీపీ పార్టీ శ్రేణులు సచివాలయం కన్వీనర్లు గృహ సారథులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 33వ వార్డులో గర్భిణులకు సీమంతం

7వ పేజీ తరువాయి..

సుమారు 350మంది గర్భిణీ స్త్రీలకు సీమంతం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో 33వ వార్డు ప్రెసిడెంట్ రంధి గోపీకృష్ణ మాట్లాడుతూ మంచి మనసున్న నాయకుడు మన సీతంరాజు సుధాకర్ ని అలాంటి నాయకుడు మన దక్షిణ నియోజకవర్గం సీనియర్ నాయకులు అందరూ మన అందరి అదృష్టం అని తెలిపారు. అలాగే దక్షిణ నియోజకవర్గంలో ఎవరికి ఏ సహాయం కావలసి వచ్చినా సీతంరాజు సుధాకర్ తనవంతు సహాయ సహకారాలు అందజేస్తారు. అని తెలిపారు. ఇప్పటివరకు దక్షిణ నియోజకవర్గంలో నాయకుల్లో నెంబర్ వన్ స్థానంలో సీతంరాజు సుధాకర్ అని అన్నారు. అలాగే స్థానిక 33వ మహిళా నాయకులు నియోజకవర్గం నాయకులు ఎందరో మంది నాయకులు వస్తూ ఉంటారు పోతూ ఉంటారు. కానీ ఇలాంటి ఒక మంచి మనసున్న నాయకుడు మేము చూడడం మా అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు తెరా వెనక ఉండి ఇలాంటి మంచి కార్యక్రమాలు చేసు_న్న నాయకుడు మన సీతంరాజు సుధాకర్ అని తెలిపారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేసే నాయకులు ప్రజలు ముందుకు వస్తే ఆపడం ఎవరి తరం కూడా కాదు అని తెలిపారు. 33వ వార్డు అధ్యక్షులు, వల్లు శ్రీహరిరెడ్డి సచివాలయం కన్వీనర్ అడారి వెంకట మహేష్, చిన్నమ్మలు, నారాయణరెడ్డి, బీసెట్టి రాజు అయ్యప్ప రెడ్డి మైనారిటీ ప్రెసిడెంట్ మదీనాఖాన్, బూర్ల చిన్న మానస ఈశ్వరావు నందు రవణమ్మ, ఏడుబుడ్డయ్య వర్కర్స్ ఏఎన్ఎం ఆశ వర్కర్స్ వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతి క్షణం ..

**విశాఖపట్నం, నవంబర్ 15, ప్రభాతవార్త**

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ తూర్పు నియోజవర్గం రామలక్ష్మి పురం, రాధాకృష్ణ నగర్ సంతపాలెం, ప్రాంతాలలో విశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పునియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ , 12వ వార్డు కార్పొరేటర్ అక్రమాని రోహిణీ రామన్ తో కలిసి బుధవారం పర్యటించారు. ఈకార్యక్రమంలో భాగంగా ఎంపీ ఎంవివి ఇంటింటికి వెళ్లి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈసందర్భంగా ఎంపీ ఎంవివి సత్యనారాయణ మాట్లాడుతూ నిరంతరం ప్రజలు శ్రేయస్సు కొరకుకునే ప్రతి పేదవాడికి సంక్షేమ ఫధకాలు అందే విధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆకాంక్షని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో కొండవాలు మురికివాడ ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన నాటి నుంచి నేటి వరకు సచివాలయాలు ద్వారా కొండవాలు ప్రాంతాలు మురికివాడల్లో ఆయా లబ్దిదారులకు విశిష్టమైన సేవలు అందుతున్నాయి అన్నాఉ. ఈకార్యక్రమంలో తూర్పు నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు మొల్లి అప్పారావు, వైసీపీ నాయకులు సత్తి మందారెడ్డి, కన్నీటి సుబ్బారెడ్డి, సూర్యారావు, జ్యోతిప్రకాష్, చొక్కర శేఖర్‌రావు, బాలరాజు, జగ్గుపళ్ళ అప్పలరాజు, మురళి శ్రావణి ఈగల బుజ్జి వరహాలరావు, సత్యనారాయణ గ్లోరీ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ వేధింపులతో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

**విశాఖ క్రైం - ప్రభాతవార్త**

విశాఖలో ప్రేమ వేధింపుల కారణంగా ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. ఈ విషాధ ఘటన పీఎం పాలెంఎ పోలీస్ స్టేషన్ పరిధిలో సాయిరాం కాలనీలో బుధవారం తెల్లవారు జామున జరిగింది. స్థానికుల సమాచారం మేరకు విశాఖ నగరంలోని కొమ్మాది సాయిరాం కాలనీలో గుర్రం శ్రావణి తులసి (16) తల్లిదండ్రులతో ఉంటుంది. ఈమె చైతన్య కాలేజీలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతుంది. గత కొంత కాలంగా శ్రావణి తులసిని ప్రేమించాలంటూ భరత్ అనే యువకుడికి వేధిస్తూ వచ్చాడు. దీంతో ఈ విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు తమ కుమార్తె వెంట పడవద్దని భరత్‌ను మందలించారు. అయినప్పటికీ కూడా భరత్ పట్టించుకోకుండా శ్రావణి కళాశాలకు వెళ్లి వచ్చేటప్పుడు వెంటపడి వేధిస్తూ వచ్చాడు. దీంతో మనస్థాపానికి గురైన శ్రావణి బుధవారం వేకువ జామున ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యులు ఉదయం లేచి చూసే సరికి విగతజీవిగా తమ కుమార్తె వ్రేల్లాడుతూ ఉండడాన్ని గమనించారు. దీంతో పోలీసులకు సమాచారం తెలిపారు. ఘటన స్థలానికి చేరుకున్న పీఎం పాలెం పోలీసులు మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. ఆత్మహత్యకు గల కారణాలపై మృతురాలి కుటుంబ సభ్యులు స్థానికులను పోలీసులు అడిగి తెలుసుకున్నారు. ఇంటర్ విద్యార్థిని శ్రావణి తులసి ఆత్మహత్యకు కారకుడైన భరత్‌కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సిఐ రామకృష్ణ నేతృత్వంలోని కేసు నమోదు చేసిదర్యాప్తు చేస్తున్నరు. గాజువాక సమీపంలో భరత్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తుంది.

## అరకులోయలో విక్షిత్ భారత్ సంకల్పయాత్ర

**అరకులోయ, నవంబర్ 15, ప్రభాతవార్త**



గిరిజనులు ఆర్థికాభివృద్ధి, శ్రేయస్సుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ సూచించారు. బుధవారం అరకులోయలో పర్యటించిన గవర్నర్ రవ్వలగుడ క్రీడా మైదానం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభ వద్ద బిర్సా ముండా జయంతి సందర్భంగా జన జాతీయ గౌరవ్ దివస్, విక్షిత్ భారత్ సంకల ్ప యాత్రను లాంఛనంగా ప్రారంభించారు. ఇదే కార్యక్రమాలను ప్రధాన మంత్రి నరేంద్ర మోది జార్ఖండ్ రాష్ట్రంలోని కుంతిలో ప్రారంచగా, అరకు నుంచి ఆహుతులు ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించారు. అనంతరం గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ భగవాన్ బిర్సా ముండా బ్రిటీష్ వలస వ్యవస్థ, దోపిడీ వ్యవస్థలకు వ్యతిరేకంగా పోరాడారని, విప్లవం కోసం పిలుపునిస్తూ బ్రిటిష్ అణిచివేతకు వ్యతిరేకంగా ఉద్యమానికి నాయకత్వం వహించారని



తెలిపారు. జన జాతీయ గౌరవ్ దివస్‌ను గిరిజన సమాజాల అద్భుత చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని గుర్తు చేసుకోవడానికి పరిరక్షించడానికి, భారతీయ విలువలు ఆతిథ్యం, జాతీయ అహంకారాన్ని పెంపొందించడానికి గిరిజనులు చేస్తున్న కృషిని గుర్తించడానికి జరుపుకుంటున్నామని వివరించారు. ఈ సందర్భంగా బ్రిటిష్ పాలకులు గిరిజనుల భూముల దోపిడికి వ్యతిరేకంగా స్వాతంత్ర్య పోరాటంలో త్యాగం చేసిన భగవాన్ బిర్సా ముండా ఇతర గిరిజన స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులు అర్పించారని చెప్పారు. నేడు జార్ఖండ్ వ్యవస్థాపక దినోత్సవాన్ని కూడా జరుపుకుంటున్నందున జార్ఖండ్ ప్రజలకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా అలుపెరగని సాయుధ పోరాటాన్ని సాగించిన మన విప్లవ స్వాత ంత్ర్య సమరయోదుడు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజును కూడా ఈ సందర్భంగా స్మరించుకుందామని గవర్నర్ కోరారు. 1882 మద్రాసు అటవీ చట్టం ఆవాసాలలో ఆదివాసీల స్వేచ్ఛా సంచారాన్ని పరిమితం చేసిందని వారి జీవన విధానానికి ముప్పు కలిగించే పోడు అని పిలువబడే వారి సాంప్రదాయ వ్యవసాయాన్ని ఆచరించకుండా వారిని నిరోదించిందని, ఆ చట్టానికి ప్రతి స్పందనగా బ్రిటిష్ వారిని అల్లూరి సీతారామరాజు వ్యతిరేకించారని వివరించారు. రా ష్ట్ర ప్రభుత్వం ఒక లక్ష 54 లక్షల మంది అర్హులైన గిరిజన రైతులకు మూడు లక్షల 23 లక్షల ఎకరాల అటవీ భూమిపా యాజమాన్య హక్కులు కలి ్పంచడం, మారుమూల గిరిజన ప్రాంతాల్లో 1087 కిలో మీటర్ల మేర రోడ్ల నిర్మాణాని ్న పూర్తి చేయడం గొప్ప విషయమన్నారు. గిరిజన పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ మంజూరు చేసిన 28 ఏకలవ్య పాఠశాలల్లో ,24 గిరిజన ప్రాంతాల్లో స్థాపించబడ్డాయని తెలిపారు. ఈ సందర్భంగా మారుమూల పిహెచ్‌సి దారకొండకు రెడ్ క్రాస్ ద్వారా అందజేసిన అంబులెన్స్‌ను గవర్నర్ ప్రారంభించారు. ఇదిలా ఉండగా ప్రసంగానికి ముందు గవర్నర్ తెలుగులో సంభోదించి అందర్నీ ఆకర్షించారు. మరో రెండు వాక్యాలు తెలుగులో మాట్లాడి ఆంగ్లంలో ప్రసంగాన్ని కొనసాగించారు. సభా ప్రాంగణానికి చేరుకునే ముందు సభాస్థలిలో ఒక మొక్కను నాటారు. అలాగే అక్కడ వన్ ధన్ మార్ట్, జిసిసి ఉజ్వల యోజన, సికిల్ సెల్ అనీమియా పరీక్ష కేంద్రం, చాయాచిత్ర ప్రదర్శన స్టాల్స్‌ను తిలకించారు. ఈ సందర్భంగా గవర్నర్ కు ఐటిడిఏ తరుపున జ్ఞాపికను బహుకరించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ గిరిజన సాంప్రదాయాలు, హక్కులు పరిరక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు చేపడుతున్నాయని చెప్పారు. స్వాతంత్ర సమర యోధులు భగవాన్ బిర్సా ముండా జయంతి సందర్భంగా భారత ప్రధాని గిరిజనాభివృద్ధికి ఇంకా మరిన్ని కార్యక్రమాలు అమలు చేయడానికి ప్రధామ మంత్రి యోచన చేస్తున్నారని చెప్పారు. బిర్సా ముండా ఆదివాసీల హక్కులు కోసం బ్రిటిష్ వారిపై పోరాటం చేసారని చెప్పారు. దేశంలో 115 గిరిజన జిల్లాలు ఉన్నప్పటికీ అల్లూరి సీతారామరాజు జిల్లా కు రాష్ట్ర గవర్నర్ ముఖ్య అతిదిగా విచ్చేసారని తెలిపారు. గిరిజన ప్రాంతం అభివృద్ధికి కొత్త జిల్లాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు పోడు పట్టాలిచ్చి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 13 వేల ఐదు వంత రైతు భరోసా అందిస్తున్నట్లు చెప్పారు. గిరిజన ప్రాంతంలో మెడికల్ కాలేజి నిర్మాణం చేసి గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. అలాగే జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అబివృద్ధి సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. ఏజెన్సీలో కాఫీ సాగు, గిరిజన రైతులకు అటవీ హక్కు పత్రాలు పంపిణీ , రైతు భరోసా, ఉపాధి హామీ పనులు, రహదారుల నిర్మాణాలు , గృహ నిర్మాణ పథకాలను లబ్ధిదారులకు అందిస్తున్నామని చెప్పారు. జిల్లాలో మూడు ప్రచార వాహనాలు 430 గ్రామ పంచాయతీలలో పర్యటిస్తాయని చెప్పారు. జిల్లా లో 87 శాతం గిరిజన జనాబా ఉన్నారని చెప్పారు. రెడు లక్షల 50 వేల మంది పివిటిజి గిరిజనులున్నారని అన్నారు. అరకులోయ శాశన సభ్యులు చెట్టి ఫాల్గుణ మాట్లాడుతూ నియోజక వర్గంలో 600 కోట్ల తో 317 రోడ్లు నిర్మించామని చెప్పారు. ఇంజరి, బూసిపుట్టు, గిన్నెల కోట, కుంతర్ల వంటి మారుమూల గ్రామాలకు రోడ్లు నిర్మించామని తెలిపారు. దుంబ్రిగుడ మండలంలో 17 కోట్లతో మూడు వంతెలను నిర్మించినట్లు చెప్పారు. రెండు వందల సెల్ టవర్ల ను నిర్మించి మారుమూల గ్రామాలకు కమ్యూనికేషన్ సదుపాయాలు కలి ్పంచామన్నారు. కొత్తగా డిఎస్‌సి ని నిర్వహించాలని కోరారు. కార్య క్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ జల్లిపల్లి సుభద్ర, పాడేరు ఎమ్మెల్యే కె భాగ్యలక్ష్మి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు జె మురళి , సంయుక్త కలెక్టర్ జే శివ శ్రీనివాసుల, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్, ఎస్పీ తుహిన్ సిన్హా, ఎఎస్పి ధీరజ్, ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్ కాస్టింగ్ సహాయ సంచాలకులు మహ్మమద్ సఫి, ట్రైకార్ డైరెక్టర్ ఇ రవీంద్రబాబు, ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అదికారులు విఎస్ ప్రభాకర్ రావు, ఎం వెంకటేశ్వరావు, డిఆర్‌పిఓ తదితరులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలో జగన్ననే ఎందుకు కావాలి

**రాజవొమ్మంగి, నవంబరు 15, ప్రభాతవార్త**



రాష్ట్రానికి జగన్ననే ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో భాగంగా అల్లూరి జిల్లా రాజవొమ్మంగి గ్రామ సాయిబాబా ఆలయ ప్రాంతం, 99 ఎంప్లాయిస్ నివాస ప్రాంతాల్లో సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు ఇంటింటా తిరిగి వివరించారు. గత ప్రభుత్వంలో చేసిన పనులు, నేటి జగన్మోహన్‌రెడ్డి పాలనలో అందిస్తున్న సంక్షేమ పథకాలపై సచివాలయ కన్వీనర్లు కనిగిరి దుర్గాప్రసాద్, చింతలపూడి వెంకట రమణ, నాగులపల్లి కుశరాజు తెలియజేసారు. ఈ ప్రభుత్వంలో అమ్మఒడి, నాడు..నేడు పధకంలో పాఠశాలలు ఆదునీకరణ, రైతుబరోసా, చేయూత. చేదోడు, ఆసరా, సంక్షేమ పథకాలు వివరిస్తూ పథకాలను పొందని ఇల్లు లేదని దుర్గాప్రసాద్, వెంకటరమణలు అన్నారు. వలంటీర్లు పాల్గొన్నారు.

## విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు బ్రేక్

**విశాఖసిటీ, నవంబర్ 15, ప్రభాతవార్త**

ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాలకళా నెరవేరిందని వారణాశికి రైలు ఈ నెల 22 నుండి వచ్చేస్తూందని బీజేపి ఎంపి జీవిఎల్ నరసింహారావు అన్నారు. బుధవారం బిజేపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశం మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజుతో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 22 నుండి బెనారస్ ఎక్స్‌ప్రెస్ బయలుదేరుతుందని అధికారకంగా రెండు రోజులలో ప్రకటనవస్తూందని ఆయన తెలిపారు. వందేభారత్ రైలు వచ్చినప్పుడు ముందుగా హైదరాబాద్ నుండి విజయవాడ వరకు మాత్రమే అనుకున్నారని తరువాత విశాఖపట్నం తీసుకొని రావటానికి తాను కృషి చేసి విశాఖ పట్నంకు తీసుకొని వచ్చానని చెప్పారు. పశ్చిమం నుండి ఎంతో మంది విశాఖలో నివాసం ఉంటూన్నరని వారికి కూడా ఈ రైలు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా 4వందల పడకల ఆసుపత్రికి ఈ బడ్జెట్‌లో మంజూరు చేయించామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు అన్నికూడా కార్యరూపం దాల్చేలా ప్రయత్నిస్తూన్నామని అవి పూర్తి చేస్తామని చెప్పారు., ఈఎస్ఐ లబ్దిదారులు మూడున్న లక్షల మంది ఇక్కడ ఉన్నారని వారికి సరైన సదుపాయాలు లేవని ఆయన తెలిపారు. ఈఎస్ఐకి సంబంధించి ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తూన్నాయని ఈఎస్ఐకి ఎటువంటి సదుపాయాలు చేయకుండా నిలిపివేసిందని ఆయన దుయ్యబట్టారు. కార్మికుల పట్ల రాష్ట్రప్రభుత్వానికి చిన్నచూపు ఉందని మిగిలిన అన్ని రాష్ట్రాలలోనూ కేంద్రం ఈ ఆసుపత్రులను నిర్వహిస్తూందని ఎంతో చక్కగా నడుస్తూన్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించలేక పోతే కేంద్రానికి అప్పగించాలని ఆయన సూచించారు. గత 23 ఏళ్ళుగా తుంగ్లాం గేటు సమస్య ఉందని ఇప్పడు ఆ సమస్యను పరిష్కారిస్తూన్నామని తెలిపారు. స్థానికి ప్రజలతో కూడా మాట్లాడి ప్రతీ సమస్యకి ఒక పరిష్కారం చూపడానికి అన్ని నియోజకవర్గాలు పర్యటిస్తూన్నామని స్పష్టం చేసారు. గాజువాక నియోజక వర్గం తరువాత పశ్చిమనియోజకవర్గం పర్యటిస్తూన్నామని అన్నారు. వైసీపీ నాయకులకు ప్రజల సమస్యలపై దృష్టిసాధించడానికి సమయం లేదని వచ్చే ఎన్నికలలో ఎవరు ఎక్కడ నుండి పోటీచేయ్యాలో తపనలోనే ఉన్నారని ఆయన ఆరోపించారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కు సమీప భవిష్యత్తులో ప్రైవేటీకరణ జరగదని ఆయన స్పష్టం చేసారు. ఈ కంపెనీ నిర్వాహణ కేంద్రప్రభుత్వమే కొనసాగిస్తూందని ఆయన తెలియజేశారు. ప్రవేటీకరణ ప్రక్రియ అసలు జరగదని అంతా హడావుడి జరిగిందని అన్నారు. సౌత్ కోస్టు రైల్వే జోన్ కూడా రానున్న రోజుల్లో నే ప్రారంభమౌతుందని ఇది బీజేపితోనే సాధ్యం అవుతందని తెలిపారు. అభివృద్ధి కోసం తమ పార్టీ పనిచేస్తూందని ఉత్తరాంధ్ర బిజేపీ వైపే చూస్తూందని సంకేతం వచ్చేలా అందరూ పనిచేస్తారని ఆయన వివరించారు. బిజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ అందరి చిరకాల కోరిక వారణాశి రైలు విశాఖ నుండి బయలుదేరడం చాలా ఆనందంగా ఉందని నియోజకవర్గాలలో దొంగ ఓట్లు సమస్య ఎక్కువగా ఉందని దానిని పరిష్కారించడానికి అందరూ కలసి ప్రయత్నించాలని జీవిఎల్ ను కోరారు. తమ నియోజకవర్గంలో 2712 పోలీంగ్ బూతులు ఉన్నాయని పెద్ద సంఖ్యలో దొంగ ఓట్లు నమోదై ఉన్నాయని ఆయన తెలిపారు. వైసీపీ లో ఉన్న తన మిత్రులు కొంత మంది కూడా తనకు చెప్పారని తరువాత దీనిపై ఆలోచనలు చేసి దొంగ ఓట్లు గమనించేందుకు బృందాలను ఏర్పాటు చేసి సర్వే చేయించామని అన్నారు. వీటిపై విఆర్ఓకు సమాచారం అందిస్తే బిఎల్ఓను పెట్టి సర్వే చేయిస్తామని చెప్పి ఎటువంటి మార్పులు లేకుండా ఆలాగా ఉన్నాయని అన్నారు. దీనిపై గురువారం జిల్లా కలెక్టర్‌ను కూడా కలసుస్తూన్నామని తరువాత ఉన్నత అధికారులకు సమాచారం అందిస్తామని ఆయన తెలియజేశారు. ఒక్కొక్క డోర్ నెంబరులో పది నుండి రెండు వందల మంది వరకూ ఓటర్లు నమోదై ఉన్నారని వీటిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. పుట్టగంగయ్య, చక్రవార్తి , దానేష్, దామోదర్ పాల్గొన్నారు.

## కేంబ్రిడ్జ్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు

**కశింకోట, నవంబరు 15 ప్రభాతవార్త**

మండలంలోని కేంబ్రిడ్జ్ పాఠశాలలో చాచానెహ్రూ జన్మదిన సందర్భంగా బాల బాలికలచే సాంస్కృతిక కార్యక్రమాలు ఆటలు పోటీల మ్యాజిక్ షో మొదలైన కార్యక్రమాలు మంగళవారం ఉదయం నుండి సాయంత్రం వరకు నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు విలాసన్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని ఎంతసేపు చదువు అంటే పిల్లల్లో నిరుత్సాహం వస్తుందని అప్పుడప్పుడు ఇటువంటి కార్యక్రమాలు సందర్భంగా ఆటలు పాటలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు వల్ల పిల్లల్లో ఉత్సాహం ఉల్లాసం కలుగుతాయని వారిలో ఉండే న్యూ నత భావం పోయి చురుకుగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,విద్యార్థిని ,విధ్యార్థులు వారి యొక్క తల్లిదండ్రులు ఉపాధ్యాయ,ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## బిర్సాముండా 149వ జయంతి వేడుకలు

**రాజవొమ్మంగి, నవంబరు 15, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి ఎపి గిరిజన సంక్షేమ గురుకుల బాలికోన్నత పాఠశాలలో బిర్సా ముండా 149 వజయంతి వేడుకలను నిర్వహించారు. బిర్సా ముండా చిత్రపటానికి ప్రిన్సిపాల్ వి.సుబ్రమణ్యం పూలమాలలను వేసారు. ఈసందర్భంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ గిరిజనులు కోసం బ్రిటిష్‌వారిపై పోరాటం చేసి దేశస్వాతంత్ర్యం కోసం పాటుపడ్డ భగవాన్ బిర్సా ముండా పోరాటయోధుడని అన్నారు. బీహార్‌లోని రాంజీ జిల్లా ప్రాంతంలోని భాగం కుంతీ ఆదివాసీ అధికారికంగా నివసించే ప్రాంతంపై బ్రిటిషు అధికారులు అక్రమార్జన భరించలేక సహనం కోల్పోయిన గిరిజనులు ఆంగ్లేయులుపై 1900సం. జనవరి 8నదాడి చేసారన్నారు. ఆదాడికి నాయకులు దౌకా ముండా, దాగయాముండా ఆఉద్యమనేత బిర్సా ముండా అని అన్నారు. ప్రిన్సిపాల్ వి.సుబ్రమణ్యం, రాజేష్‌బాబు, వీరబాబు, సత్తిబాబు, విజయ్‌కుమార్, రవికుమార్, రమణ, అరుణకాంతి, శివరామలక్ష్మి, అచ్చియ్యమ్మ, లోవకుమారి, విద్యార్థినులు పాల్గొన్నారు.



## విజేతలకు బహుమతులు అందజేత

**చింతూరు ,నవంబర్ 15 ప్రభాతవార్త:**

చింతూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నవంబర్ 14ను పురస్కరించుకోని విద్యార్థిని,విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించారు.ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బుధవారం చింతూరు చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు జమాల్‌ఖాన్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు.ఆయనకు చెందిన జికె ట్రస్ట్ ద్వారా ఇటీవల పాఠశాలలో లాంగ్ జంప్ కోర్టును స్వచ్ఛందంగా తయారుచేయించి ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ విద్యార్థిని,విద్యార్థులు వారి తల్లిదండ్రుల కలలను నిజం చేసేలా చదువుకొని ఉన్నత శిఖరాలు అందుకోవాలని ఆయన కోరారు.10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి బహుతులు అందజేస్తామని ఆయన తెలిపారు.జెకెసిటి కార్యదర్శి ఇమ్రాన్‌ఖాన్,అడ్వైయిజరి కమిటి సభ్యులు సయ్యద్ సుబాని,విద్యాకమిటి చైర్మెన్ జిక్రియా,ఎంఇవో లక్ష్మీనారాయణ,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.బాలక్రిష్ణ,సుబ్బయ్య, రమేష్, నాగరాజు,స్వాతి,పెంటమ్మ,భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

**గాజువాక , నవంబర్15,ప్రభాతవార్త**

మానసిక ఒత్తిడికి లోనైన యువకుడు ఫ్యాన్ హుక్‌కు ఉరుపోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. న్యూపోర్టు పోలీస్టేషన్ పరిధి భానోజీతోట రోడ్‌నెం.6లో ఈ సంఘటన చోటు చేసుకుంది. న్యూపోర్టు పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం......ఒరిస్సా ప్రాంతానికి చెందిన అభినాష్ సాహు(22) కోరమండల్ సంస్థలో ప్రవేటు పనులు చేసుకుంటూతండ్రి, అన్నయ్యలతో భానోజీతోట రోడ్ నెం.6లో జీవిస్తున్నాడు. బుధవారం ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ హుక్కుకు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలిసిన న్యూపోర్టు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతున్ని పోస్టు మార్టం నిమిత్తం కెజిహెచ్‌కు తరలించారు. ఇటీవల చెల్లికి పెళ్ళి కోసం చేసిన అప్పులు తీరకపోవడం, ఒరిస్సా నుంచి ఇక్కడికి రావడం ఇష్టంలేకపోవడంతో మానసిక ఒత్తిడికి లోనై ఆత్మహత్యకు పాల్పడినట్లు గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. మృతుని తండ్రి విశ్రాంతి ఉద్యోగికాగా అన్నయ్య కోరమండల్ సంస్థ లో పర్మినెంట్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. న్యూపోర్టు సిఐ ఎర్రంనాయుడు ఆద్వర్యంలో ఎస్సై శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## చింతూరులో ఘనంగా బిర్సాముండా 149వ జయంతి

**చింతూరు, నవంబర్ 15 ప్రభాతవార్త**



చింతూరు ఐటిడిఏ ఆధ్వర్యంలో బుధవారం జన్ జతీయ గౌరవ దివాస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి స్వతంత్ర్య సమరయోధుల వారసులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా చింతూరు ఐటిడిఏ నుండి ఎపిటిడబ్ల్యుఆర్‌యస్ వరకు ర్యాలీ నిర్వహించి స్వాతంత్ర్య సమరయోధులు అయిన కొమరం భీం,గుంగుదొర,గంటందొర,అల్లూరి సీతారామరాజు చిత్ర పటాలకు పూలమాలు వేసి ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో వివిధ ప్రభుత్వ శాఖలు స్టాళ్ళను ఏర్పాటు చేయగా వాటిని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి చైతన్య ,జెడ్‌పిటిసి చిచ్చడి మురళి,యంపిపి శ్యామల ,మరియు వివిధ శాఖల అధికారులు సందర్శించారు.వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సికిల్ సెల్స్‌పై స్టాల్ ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి పరీక్షలు సైతం నిర్వహించారు.,ఐకెపి ఆద్వారా స్వయం సహాయక సంఘాల ద్వారా నడుపబడు ఇస్తరాకులు,చింతూరు పండు కేక్ తయారి యంత్రాలను మండలానికి ఒక యూనిట్ అందజేయటం జరిగింది.ప్రధాన మంత్రి ఉజ్వల ద్వారా 62 మంది గ్యాస్ కనెక్షన్లు అందజేశారు.వ్యవసాయ యంత్రాలను లబ్దిదారులకు అందజేశారు.స్టాల్స్‌ను విద్యార్థుల సందర్శనార్ధం సాయంత్రం వరకు కొనసాగించారు.

## ఐదో వార్డ్‌లో కార్పొరేటర్ మొల్లి హేమలత అభివృద్ధి పనులు పరిశీలన



పీఎం పాలెం, నవంబర్ 15, ప్రభాతవార్త

జివిఎంసి 5వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత వార్డ్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించారు. వార్డ్ పరిధిలో గల మారికవలస, శివశక్తి నగర్ ప్రాంతాలలో జరుగుతున్న బీటీ రోడ్డు, సీసీ రోడ్డు పనులు పరిశీలించి అధికారులకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది. అనంతరం కార్పొరేటర్ మొల్లి హేమలత మాట్లాడుతూ వార్డ్‌లో ప్రస్తుతం సుమారు 104 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని, ఇంకా వార్డ్‌లో చాలా చోట్ల అభివృద్ధి పనులు చేపట్టవలసి ఉందని వాటికోసం జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో గౌరవ మేయర్ మరియు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లానని, తొందర్లోనే అవి కూడా దశల వారీగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు, ముచ్చి రామునాయుడు, దేవర శివ, హనుమంతు, కంబపు కామరాజు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ అబ్దుల్ నజీర్‌ని కలిసిన రాష్ట్ర యువజన కార్యదర్శి చెట్టి వినయ్



పెదబయలు, నవంబర్ 15,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర యువజన కార్యదర్శి చెట్టి వినయ్ రాష్ట్ర గవర్నర్ అరకువాలీ పర్యటనకు వచ్చిన సందర్భంగా ఏజెన్సీ గ్రామాల్లో ఉన్న సమస్యలు, పర్యాటక ప్రాంతం, ఏజెన్సీ ప్రజల జీవన్ విధానం గురించి వివరించారు. ఈ కార్యక్రమం వినయ్‌తో పాటు నాయకులు పాల్గొన్నారు.

## పాల్ రాజ్ ఇంజనీరింగ్ కాలేజీలో జన్మదిన వేడుకలు



ఎటపాక, నవంబర్ 15, ప్రభాతవార్త

పాల్ రాజ్ ఇంజనీరింగ్ కాలేజీలో కళాశాల వ్యవస్థాపకులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సతీష్ పాల్ రాజ్ యనబైవ జన్మదిన వేడుకలను కళాశాల ప్రాంగణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా అతని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్యామల దేవి సెక్రెటరీ జగరయ్య మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఇంజినీరింగ్ కళాశాలను స్థాపించి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి వారి భవిష్యత్‌కు బాటలు వేసిన ఘనత డా.పాలారాజ్‌కి దక్కుతొందని పేర్కొన్నారు.పాల్ రాజ్ కళాశాలలో చదువుకున్న విద్యార్థులు వివిధ రకాల కంపెనీల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో పాటు కష్టపడి విద్యను అభ్యసించే తత్వాన్ని ప్రతి విద్యార్థి అలవరచుకోవలని సూచించారు. ప్రిన్సిపాల్ రాజేష్, వైస్ ప్రిన్సిపాల్ హతిరాం, సారధి, జి.టి.ఆర్. కళాశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ క్రాఫ్ట్ ఇనిస్టిట్యూట్‌లో క్రిస్మస్ కేక్ తయారీ ప్రారంభం




విశాఖపట్నం, నవంబర్ 15, ప్రభాతవార్త

విశాఖపట్నంలోని రూరల్ ఆఫీస్ సమీపంలో ఉన్న ఫుడ్ క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్ రాబోయే క్రిస్మస్ పండుగలకు సన్నాహకంగా తన వార్షిక పండ్ల మిక్సింగ్ వేడుకను నిర్వహించింది. 14న జరిగిన ఈ సాంప్రదాయ కార్యక్రమంలో 14 ప్రీమియం డ్రై ఫ్రూట్స్, గింజలను ఒక నెల మొత్తం మద్యంలో నానబెట్టడం జరిగింది. సుసంపన్నమైన పండ్లు ఇన్స్టిట్యూట్ ప్రత్యేక కేకులు క్రిస్మస్ కేక్‌లను రూపొందించడానికి కీలకమైన పదార్థాలుగా పనిచేస్తాయి. ప్రిన్సిపల్ కెవి రమణ ఈ వార్షిక ఆచారం, ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఫుడ్ క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్ పాకశాస్త్ర శ్రేష్ఠత, ఉన్నత ప్రమాణాలను నిర్వహించడంలో నిబద్ధతను నొక్కి చెప్పారు. రుచికరమైన రుచి, నాణ్యతకు పేరుగాంచిన క్రిస్మస్ కేక్‌లు కిలోగ్రాము రూ.750 సరసమైన ధరకు ప్రజలకు అందుబాటులో ఉంచబడతాయి. రెండు రోజుల ముందస్తు నోటీసుతో ఫుడ్ క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్‌లో క్రిస్మస్ కేక్‌లను ఆర్డర్ చేయవచ్చు. కస్టమర్లు తమ ఆర్డర్ చేసిన కేక్‌లను ఇన్‌స్టిట్యూట్ నుండి వ్యక్తిగతంగా సేకరించాల్సి ఉంటుంది. ఫ్రూట్ మిక్సింగ్ వేడుకలో విద్యార్థులు, ప్రిన్సిపాల్ కెవి రమణ, ఫ్యాకల్టీ సభ్యులు పార్థసారథి, రవి, కుముదిని, అలాగే సతివాడ శంకర్ వంటి ప్రముఖ ఫుడ్ క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్ పూర్వ విద్యార్థులు సహా పలువురు హాజరైన వారు ఉత్సాహంగా పాల్గొన్నారు. వార్తాపత్రికల విలేఖరులతో సహా స్థానిక మీడియా ప్రతినిధులు కూడా వేడుకలో పాల్గొన్నారు, ఈవెంట్ పండుగ స్ఫూర్తిని జోడించారు. ఈ సహకార ప్రయత్నం ఫుడ్ క్రాఫ్ట్ ఇన్‌స్టిట్యూట్‌లో హాలిడే సీజన్‌ను ప్రారంభించడమే కాకుండా సమాజానికి అసాధారణమైన పాకశాస్త్ర అనుభవాలను అందించాలనే దాని నిబద్ధతను పునరుద్ఘాటిస్తుందన్నారు.

## సీతం ఎన్.సి.సి క్యాడెట్ల విజయాలు



మాధవధార, నవంబర్ 15, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలోగల సీతం ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 2(ఎ) గర్ల్స్ బెటాలియన్, ఎన్.సి.సి విజయనగరం బాలికల విభాగం నుండి క్యాడెట్ నాగ ప్రసన్న, పంజాబ్ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో పంజాబ్‌లో జరిగిన జాతీయ శిబిరంలో పాల్గొన్నారు. అలాగే విశాఖపట్నంలోని 2(ఎ) సి.టి.ఆర్ బాలురు విభాగం నుండి క్యాడెట్ కె.డిల్లేశ్వరరావు హైదరాబాద్‌లోని మెహదీపట్నంలో జరిగిన ఐ.జి.సి క్యాంపులో పాల్గొని ప్రశంసాపత్రాన్ని అందుకు న్నారు. విశాఖపట్నంలోని 2(ఎ) సి.టి.ఆర్ బాలురు విభాగం నుండి క్యాడెట్ ఎమ్.రఘు పాల్గొని సికింద్రాబాద్‌లో ఐ.జి.సి ప్రీ ఆర్‌డిసి క్యాంపు వంటి 6 క్యాంపులను పూర్తి చేసి వివిధ కార్యక్రమాలలో పాల్గొని ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు విద్యార్థులను అభినందించారు.

## పశువుల పెంపకంతో రైతులకు ఆర్థిక తోడ్పాటు




హుకుంపేట, నవంబర్ 15, ప్రభాతవార్త

పాడి పశువుల పెంపకంతో ఆర్థిక తోడ్పాటు కలుగుతుందని పశువు వైద్యాధికారి డా.వరప్రసాద్ అన్నారు, బుధవారం బాకూరు పంచాయతీ కేంద్రంతోపాటు కోటగుమ్మం గ్రామంలో ఆ శాఖ నిర్వహించిన పశు విజ్ఞాన బడీ కార్యక్రమంలో ఆయన గిరి రైతులతో మాట్లాడుతూ పాడి పశు వులు, మేకలు, కోళ్ల పెంపకం వలన ఆర్థికంగా మంచి లాభాలు ఉంటుం దని పేర్కొన్నారు, ఇన్సూరెన్స్ చేసి ఉండి మరణిస్తే ప్రభుత్వం నుండి ఒక్కో మేకకి రూ.15 వేలు ఇన్సూరెన్స్ ఇస్తుందని అన్నారు. కావున మేకలు పెంచే రైతులందరు కేవలం 40 రూపాయలు ఇన్సూ రెన్స్ కడితే, మరణించినట్లయితే దానికి 6 వేల రూపాయలు ఇన్సూరె న్స్ వస్తుంది కావున ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరా రు. సుమారుగా 300 కోళ్లకు వ్యాక్సిన్ ఇచ్చారు, గోట్ పాక్స్ వ్యాక్సినేష న్ గొర్రెలు, మేకలకు చేశారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్థక సహా యకులు దొన్ను, బాలన్న, బుజ్జిబాబు, సోమ, సన్యాసిరాజు, శేఖర్, సునీల్,పద్మ, సౌదమిని, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## యలమంచిలి పట్టణంలో ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసిన ఆర్జెడి జ్యోతి కుమారి



యలమంచిలి, నవంబర్ 15, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలోని కొత్తపేట హైస్కూల్‌ను ప్రాంతీయ విద్యాశాఖ అధికారి జ్యోతి కుమారి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పిల్లలకు మధ్యాహ్న భోజన పథకం వర్క్ బుక్‌లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. తరల్, లిప్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు పాఠాలు బోధించే విధానాన్ని పరిశీలించారు. డిజిటల్ బోర్డులపై పాఠాలను బోధించే విధానాన్ని పరిశీలించారు. అనంతరం ఐఎఫ్ఏ మాత్రలు విద్యార్థులకు పంపిణీ చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. రక్తహీనత గల విద్యార్థులకు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మీనాక్షి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌కి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం



యలమంచిలి, నవంబర్ 15, ప్రభాతవార్త

యలమంచిలి మండలం పోతిరెడ్డి పాలెం గ్రామంలో సచివాలయంలో బుధవారం ఆంధ్రప్రదేశ్‌కి జగన్ ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోదుపు గోవింద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోదుపు గోవిందు మాట్లాడుతూ పోతిరెడ్డి పాలెం గ్రామ సచివాలయ పరిధిలో ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు గురించి పూర్తిగా విశ్లేషించారు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత సచివాలయాలు ఏర్పాటు చేసిన తర్వాత ప్రతి సచివాలయంలోని డిస్ప్లే బోర్డును ఏర్పాటు చేశారు ఈ బోర్డులో సచివాలయ పరిధిలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు వార్డు అభివృద్ధి గురించి పూర్తిగా పొందుపరిచారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందేటట్లు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో ఏ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలంటే ఎన్నో ప్రయాసలో వ్యత్యాశలు గురు కావాల్సి వచ్చేదని కానీ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక సచివాలయ వ్యవస్థ ద్వారా వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు చేరుతున్నాయని దీనివల్ల రాబోయే రోజుల్లో కూడా ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని ఎన్నుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. జడ్పిటిసి సేనాపతి సంధ్యారామం వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షుడు త్రినాథ్, ఎంపీడీవో అప్పలనాయుడు, ఈఓఆర్ డి దీపిక, మర్రి రాజబాబు, కరణం సత్తిబాబు సీతారాం, గణేష్, లాలం లోవరాజు, సత్యనారాయణసచివాలయ సిబ్బంది వాలంటీర్లు మున్సిపల్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## భూలోకమాంబ పంచరాత్రుల ముగింపు సందర్భంగా ట్రాఫిక్ డైవర్ట్



యలమంచిలి, నవంబర్ 15, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో శుక్రవారం నాగుల చవితి భూలోకమాంబ పంచ రాత్రుల ముగింపు రోజు భారీగా ప్రజలు తరలివస్తున్న నేపథ్యంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకూడదని ఉద్దేశంతో ట్రాఫిక్‌ను డైవర్ట్ చేస్తున్నామని యలమంచిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ గఫూర్ పట్టణ ఎస్సై పాపి నాయుడు తెలిపారు. శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల నుండి శనివారం ఉదయం నాలుగు గంటల వరకు అన్ని కంపెనీ బస్సులు యలమంచిలి మీదుగా వచ్చేవి అనకాపల్లి మునగపాక మీదుగా మళ్ళిస్తున్నామని అదేవిధంగా యలమంచిలి మీదుగా కంపెనీకి వచ్చే గూడ్స్ వెహికల్స్ అనకాపల్లి హైవే మీదగా మునగపాక అచ్యుతాపురం మీదుగా ఎస్ సి జెడ్ చేరుకోవాలని పండుగకు వచ్చే భక్తులు ప్రజలు వారికి నిర్దేశించిన పార్కింగ్ స్థలాలు మాత్రమే పార్కింగ్ చేయవలెనని రోడ్డుపై పార్కింగ్ చేసిన ఎడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడునని దీనికి యలమంచిలి పట్టణంలో ప్రజలందరూ సహకరించవలసిందని కోరారు. పండుగ రోజు అనవసరంగా రోడ్లపై తమ వాహనాలతో తిరగరాదని ఇంట్లో అవసరమైన సామాగ్రిని ముందు రోజే సమకూర్చుకోగలరని కోరారు. నాగల చవితి రోజు పట్టణములో జరిగే ఉత్సవాలకు ప్రజలందరూ పోలీసు వారికి సహకరించవలసిందిగా పట్టణ పోలీసులు కోరారు.

## ఎన్నికల కార్యక్రమాలకు సమాయత్తం అవుతున్న వైసిపి శ్రేణులు



వి.ఆర్.పురం, నవంబర్ 15,ప్రభాతవార్త

రాష్ట్రంలో ఎన్నికలకు మరో ఆరు నెలల సమయం ఉండగానే, అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎన్నికల కార్యక్రమాలకు సమాయత్తం అవుతున్నారు. బుధవారం మండలంలోని చిన్నమట్టపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని, చింతరేవుపల్లి గ్రామంలో, స్థానిక సర్పంచ్ పిట్టా రామారావు, జే.సి.ఎస్ ఇన్‌ఛార్జ్ బొడ్డు సత్యనారాయణల ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు సమావేశం అయ్యారు. ఇందులో భాగంగా గ్రామ పంచాయతీల వారీగా, పోలింగ్ బూత్ ఏజెంట్‌లు, బూత్ కమిటీలను వేసి, పార్టీ కార్యాకర్తలను సన్నద్ధం చేశారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా, ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలేని వారు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఎస్.సి, ఎస్.టి డివిజన్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చిక్కాల బాలు, వార్డు సభ్యులు బాగుల మారిదయ్యా, గూటాల నవీన్, సచివాలయ కన్వీనర్ గుటాల ముత్యాల రావు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ను చూసి.. భయపడుతున్న చంద్రబాబు : ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర గణేష్



గొలుగొండ, నవంబర్ 15, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని చూసి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు భయపడుతున్నాడని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ అన్నారు. పప్పు శెట్టిపాలెం సచివాలయంలో మళ్లీ జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జగన్ను చూసి ప్రతిపక్ష నేత చంద్రబాబు భయపడి ప్యాంటు తడుపుకుంటున్నారని పొత్తులు లేకుండా పోటీ చేసే దమ్ము లేదని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. పార్టీ ఏదైనా పొత్తు తమతోటే కుదుర్చుకోవాలని అన్ని పార్టీల వద్దకు పరుగులు పెడుతున్నారు అన్నారు. రాష్ట్రంలో 2024 ఎన్నికల్లో మళ్లీ గెలిచి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తారని జోష్యం పలికారు. పార్టీలకతీతంగా ప్రజా సంక్షేమాన్ని అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కే దక్కుతుందని ఈ సందర్భంగా అన్నారు. ఒంటరిగా పోటీ చేసే దమ్ముందా అంటూ ప్రతిపక్షానికి సవాల్ విసిరారు.తమ నాయకుడు ఒంటరిగా పోటీచేసి చేసి ప్రజలు మనల్ని పొంది ప్రజలతో మమేకం అవుతున్నారని అన్నారు. అనంతరం గ్రామంలో గ్రామంలో తిరుగుతూ మరల ముఖ్యమంత్రిగా జగన్ ఏ ఎందుకు కావాలో వివరిస్తూ పర్యటించారు. సర్పంచ్ మాకిరెడ్డి వెంకటలక్ష్మి ఇంటి వద్ద ముఖ్య నాయకులతో సమావేశం అయ్యారు. ముందుగా గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అలాగే జోగుంపేట సచివాలయంలో మళ్లీ జగనే కావాలి కార్యక్రమంలో జడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు ప్రసంగించారు.అలాగే మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి కావాలంటూ చేపట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ప్రజలు కోరుకుంటున్నారని మరలా జగనన్నే ముఖ్యమంత్రిని చేయాలని ఉద్దేశంతో సిద్ధంగా ఉన్నారన్నారు. జగనే ఎందుకు ముఖ్యమంత్రి కావాలో వివరిస్తూ ఇచ్చిన హామీలన్నీ తూచా తప్పకుండా అమలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డిదే అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కర్ నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, జడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు, ఎంపీపీ గజ్జల మణికుమారి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు సుజాత, వైస్ ఎంపీపీ వైస్ ఎంపీపీ ఆదినారాయణ, జక్కు నాగమణి, సచివాలయాల కన్వీనర్ ఫణి శాంతారాం, ఎంపీడీవో ఎస్ డేవిడ్ రాజు, సర్పంచ్ జువ్వల లక్ష్మి, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ అభివృద్ధి జరగాలంటే మళ్లీ జగనే సీఎం కావాలి

### అనకాపల్లి జిల్లా వైసీపీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్



మునగపాక, నవంబర్ 15, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జరగాలంటే మళ్లీ జగనే సీఎం కావాలని అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్ అన్నారు. మండలంలో వెంకటాపురం గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమం అభివృద్ధితో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని ఆయన అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా అంతు చిక్కిన వ్యాధులకు కూడా మెరుగైన వైద్య సౌకర్యం కల్పిస్తూ ఆరోగ్యశ్రీలో లేని వాటికి మించి కార్పొరేటర్ వైద్యం పేద ప్రజలకు చేరువ చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కిందని ఆయన అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలు మళ్ళీ జగన్నే ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నారని అన్నారు. 2024లో ఏపీకి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షుడు ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు, ఎంపీటీసీ మద్దాల వీరు నాయుడు, వెంకటాపురం గ్రామ సర్పంచ్ సుందరపు తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

## రొంగలి రవినీ సత్కరించిన టిడిపి నేత పైలా



మాడుగుల, నవంబర్ 15, ప్రభాతవార్త

అంతర్జాతీయ పారా క్రీడల్లో షాట్ పుట్ విభాగంలో రజత పతకం సాధించిన క్రీడాకారుడు రొంగలి రవిని మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు, గ్రామ పెద్దలు బుధవారం ఘనంగా సత్కరించారు. కె.కోటపాడు మండలం వారాడ పంచాయితీ, చిరికివానిపాలెం గ్రామానికి చెందిన రవి ఇటీవల చైనా దేశంలో జరిగిన ఆసియా– 2023 పారా క్రీడల్లో భారత్ తరుపున పాల్గొని షాట్ పుట్‌లో రజత పథకం సాధించారు. ఈ సందర్భంగా పైలా మాట్లాడుతూ చిరికివానిపాలెం నుంచి వెళ్లి దేశానికి ప్రఖ్యాత తీసుకురావడంతో పాటు, ప్రధాని నరేంద్ర మోడి మన్ననలు పొందడం స్ఫూర్తిదాయకం అని అన్నారు. మాడుగుల నియోజకవర్గం నుంచి క్రీడా స్ఫూర్తిని చాటిన రవిని యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎడ్ల అప్పలనాయుడు, సింగన్నదొరపాలెం సర్పంచ్ వెలగల పైడం నాయుడు, కింతాడ మాజీ సర్పంచ్ బండారు నరసింహనాయుడు, జనసేన నాయకులు రాయవరపు మల్లేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన



మాడుగుల, నవంబర్ 15, ప్రభాతవార్త

జాతీయ 56వ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా బుధవారం మాడుగుల గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి వై.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలలు చెందిన విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని వివిధ రకాల పుస్తకాలను పట్టించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల కళావతి, వైస్ సర్పంచ్ శ్రీనాథ్ శ్రీనివాసు, మాజీ సర్పంచ్ డీ సూర్యారావు, పంచాయితీ సెక్రటరీ సిహెచ్. నాయుడు, పంచాయితీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, వివిధ పెద్దలు, వివిధ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి నుండి డిసెంబర్ 31 వరకు పశువులకు ఆరోగ్య సంరక్షణ కార్డులు జారీ



మాడుగుల, నవంబర్ 15, ప్రభాతవార్త

మాడుగుల మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల పరిధిలోని పశువులు, గొర్రెలు, మేకలు కలిగిన రైతులందరికి ఆరోగ్య సంరక్షణ కార్డులు మంజూరు చేస్తున్నట్టు మాడుగుల ఏరియా పశువైద్య శాల సహాయ సంచాలకులు డా.చిట్టి నాయుడు బుధవారం తెలిపారు. ఇందులో భాగంగా కేజే పురం, మాడుగుల కోడూరు, శంకరం గ్రామాలలోని కొంత మంది రైతులకు ఆరోగ్య సంరక్షణ కార్డులు జారీ చేశారు. ఈ క్యూఆర్ కోడ్ కలిగిన హాలోగ్రామ్ స్టిక్కర్లు అంటించిన ఆరోగ్య సంరక్షణ కార్డులు ప్రతి 6 పశువులకు 1 కార్డు ఇవ్వబడును. కార్డులో ప్రతి పశువుకు అందించిన వాక్సిన్, నట్టలు నివారణ మందుల పంపిణీ, కృత్రిమ గర్భధారణ ఇంజక్షన్ చేసిన వివరాలు, భీమా వివరాలు, పశువు అమ్మకాలు, కొనుగోలు వివరాలు నమోదు చేయబడునన్నారు. అలాగే ప్రతి 20 గొర్రెలు, మేకలు కలిగిన రైతులకు ఇచ్చే కార్డు లో 20 పేజీలు కలిగి ఉంటుంది. అందులో ప్రతి గొర్రె/మేక ఆరోగ్య స్థితి నమోదు చేయబడునన్నారు. కాబట్టి రైతులందరు తమ రైతు భరోసా కేంద్రం లోని పశు వైద్య సహాయకుని వద్ద ఈ కార్డులు తీసుకోవాలని సూచిస్తున్నారు.

## చోడవరంలో తెలుగుదేశం వైసీపీ సమన్వయ సమావేశం



చోడవరం, నవంబర్ 15, ప్రభాతవార్త

చోడవరం లక్ష్మమ్మ గుడి ప్రాంగణంలో గల కళ్యాణ మండపంలో బుధవారం తెలుగుదేశం జనసేన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు బుద్ధ నాగ జగదీష్, మాజీ ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు, జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ పివిఎస్ఎన్ రాజు, ఆ పార్టీ పరిశీలకుడు మూర్తి యాదవ్, తెలుగుదేశం పార్టీ చోడవరం ఇన్చార్జి బత్తుల తాతయ్య బాబు, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు గూనూరు మల్లు నాయుడు, జనసేన నాయకుడు జెర్రిపోతుల నానాజీ, ఇరు పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రెండు పార్టీలకు చెందిన అధిష్టానం ఆదేశాల మేరకు రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఓడించి తెలుగుదేశం జనసేన పార్టీని అధికారంలోకి తెచ్చే విధంగా సమన్వయంతో ఉమ్మడి పోరాటం చేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. పార్టీ ఆదేశాల మేరకు ప్రణాళికల రూపొందించి సమస్యలపై స్పందించి ప్రజల తరఫున పోరాడాలని నిర్ణయించారు. అలాగే తెలుగుదేశం జనసేన అధికారంలోకి వచ్చాక చేపట్టబోయే కార్యక్రమాలు ప్రజలకు వివరించాలని ప్రతి ఇంటికి కరపత్రాలు అందజేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు వారి వారి అభిప్రాయాలను వెలిబుచ్చారు. ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో పనిచేస్తే వైసీపీని ఓడించవచ్చని అభిప్రాయపడ్డారు. మొత్తం మీద వచ్చే ఎన్నికల్లో వైసిపిని మట్టి కల్పించేందుకు ఉమ్మడి పోరాటమే శరణ్యమని అభిప్రాయపడ్డారు.

## జగనన్నకు చెబుదాం అర్జీల పరిష్కారం వేగవంతం : జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



నక్కపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త

జగనన్నకు చెబుదాం (స్పందన)కు వచ్చే అర్జీలను మరింత వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. బుధవారం పరవాడలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి దరఖాస్తులు, ఫిర్యాదులు స్వీకరించారు. సమాధానంలో తిరస్కరణకు గల కారణాలను వివరంగా తెలియజేయాలన్నారు. జగనన్నకు చెబుదాం (స్పందనకు) 67 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో ఎక్కువగా భూ సమస్యలు, రేషన్ కార్డుల దరఖాస్తులు వచ్చాయి. కలెక్టర్‌తో పాటు అసిస్టెంట్ కలెక్టర్ బి.స్మరణ రాజ్, ఆర్డీఓ ఏ.చిన్నికృష్ణ, డ్వామా పీడీ ఇ.సందీప్, జిఎస్ డబ్ల్యూఎస్ ప్రత్యేక అధికారి మంజులవాణి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అభిప్రాయ సేకరణ కార్యక్రమం

నక్కపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త

అనకాపల్లి నవంబరు 15,16వ తేదీ మధ్యాహ్నం గం 2:30లకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా బి.సి., సంక్షేమ సాధికారత అధికారి కె.రాజేశ్వరి తెలిపారు. సామాజికంగా విద్యాపరంగా సంక్షేమ పథకాలను మరింత మెరుగ్గా రూపొందించడంతో పాటు అమలు చేయడం, సామాజిక విద్యా ఆర్థిక జీవనోపాధి జనాభా అంశాలకు సంబంధించిన కుల ఆధారిత సమగ్ర గణనను చేపట్టడం అవసరమని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించినట్లు ఆమె తెలిపారు. ప్రతి కుల, వర్గ, సామాజిక, విద్య, ఆర్థిక, అభివృద్ధి వారి ప్రస్తుత స్థితిని తెలుసుకోవడం జరుగుతుందన్నారు. అణగారిన వ్యక్తుల లేదా ఆ వృత్తులను అనుసరిస్తున్న వారి సమస్యలను తెలుసుకుని వారి అభివృద్ధికి మెరుగైన విధానాల అమలు వ్యూహాలను రూపొందించేందుకు సున్నితమైన సమస్యలపై చర్చకు వీలు కల్పించడం జరుగుతుందన్నారు. సముచితమైన విధాన రూపకల్పన ద్వారా అట్టడుగు వర్గాల అభివృద్ధి అభ్యున్నతి కార్యక్రమాల ద్వారా ఏ కుల సమూహాలు ప్రయోజనం పొందాయో తెలుసుకుని వాటిపై దృష్టి పెట్టడం జరుగుతుందన్నారు. నిజమైన అర్హత కలిగి ఉండి సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందని వారిని గుర్తించి వారికి లబ్ధి చేకూర్చడం జరుగుతుందన్నారు. సామాజిక న్యాయం ద్వారా సమ సమాజాన్ని సాధించేందుకు గ్రామ సచివాలయాల వ్యవస్థను కులగణన కోసం వినియోగించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆమె తెలిపారు. కులగణన సర్వే పై ఏర్పాటు చేస్తున్న అభిప్రాయ సేకరణ కార్యక్రమం జిల్లా కలెక్టర్ నేతృత్వంలో జరుగుతుందన్నారు. కావున జిల్లాలోని పార్లమెంటు సభ్యులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, తదితర ప్రజాప్రతినిధులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ తదితర సంఘాల నాయకులు, మేధావులు, విరివిగా పాల్గొని తమ అభిప్రాయాలను సలహాలు సూచనలను తెలియజేయాలని ఆమె కోరారు.

## కె.జీ.బీ.వీని సందర్శించిన ఆర్‌జేడి జ్యోతికుమారి



నక్కపల్లి, నవంబరు 15, ప్రభాతవార్త

బుధవారం సాయంత్రం ప్రాంతీయవిద్యా సంచాలకులు జ్యోతికుమారి స్థానిక కె.జీ.బీ.వీ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. పదవతరగతి విద్యార్థులతో మాట్లాడి స్టడీ అవర్స్‌పై చర్చించారు. విద్యార్థులను పాఠ్యాంశాలపై పలు ప్రశ్నలడిగి సంతృప్తి వ్యక్తం వ్యక్తం చేశారు. విద్యార్థుల నోట్ పుస్తకాలను పరిశీలించారు. స్టడీ అవర్ టీచరు కన్యాకుమారిని అభినందించారు. లిప్ అమలవుతున్న తీరు పరిశీలించి చిన్నారులకు పలు సూచనలు చేశారు. శతశాతం పదిలో ఫలితాలు తీసుకురావాలన్నారు. ఇదే కళాశాలలో పది పూర్తయిన తరువాత చదువుకునే పిల్లలెంతమంది ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. పదవతరగతి విద్యార్థుల నోట్స్‌లు పరిశీలించారు. వీరివెంట మండల విద్యాశాఖాధికారి కె.నరేష్, ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, సి.ఆర్.పి డి.అప్పారావు తదితరులు ఉన్నారు.

## నక్కపల్లి ఆసుపత్రికి మరో డాక్టర్... అభినందించిన వీసం...



నక్కపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త

నక్కపల్లి 50 పడకల ఆసుపత్రికి నూతనంగా బాధ్యతలు చేపట్టిన స్వర్గీయ నాసా ప్రేమదాసు కోడలు డా.సౌమ్య సోనీవుడ్ నూతలపాటి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమెను రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్, పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతోపాటు వైకాపా నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యురాలు తుమ్మ కల్పన, మాజీ సర్పంచ్ బీసీ నాయకులు ఎల్లేటి సత్యనారాయణ, చందనాడ ఎంపీటీసీ గంట తిరుపతిరావు తదితరులు ఉన్నారు.

## నక్కపల్లిలో ఎమ్మెల్సీ రఘురాజుకు ఘన స్వాగతం....



నక్కపల్లి, నవంబర్ 15, ప్రభాతవార్త

జయహో జగనన్న కార్యక్రమంలో భాగంగా మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి ఎంపిక కావాలని తిరుమల వెంకటేశ్వర స్వామి దీవించాలని కోరుతూ ముందుగా మొక్కుబడి తీర్చుకునేందుకు తిరుమలకు విజయనగరం జిల్లా బొడ్డవల గ్రామం నుంచి ప్రారంభమైన పాదయాత్ర పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లిలో అడుగుపెట్టిన సందర్భంలో ఆయనకు ఘన స్వాగతం లభించింది నక్కపల్లి కి చేరుకునేసరికి ఎమ్మెల్సీ రఘురాజుకు పార్టీ కార్యకర్తలు రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా ఇందుకూరి రఘురాజు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 43 రోజులు పాటు 820 కిలోమీటర్లు పాదయాత్ర చేసి మొక్కుబడి తీర్చుకొని ఉన్నానని దారి పడుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన అనేకమైన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేస్తూ పాదయాత్ర కొనసాగుతుందని ఎక్కడకక్కడ ప్రజలు కలుస్తూ స్వాగతం పలుకుతున్నందుకు ఎంతో ఉత్సాహంగా ఉందని అన్నారు. రండి జనం గుండెల్లో ఉన్న జననేత కు అండగా ఉండండి జనం అంతా జగన్ వెంటే అని నిరూపిద్దాం అంటూ పాదయాత్రలో ప్రచారం చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ రాష్ట్రానికి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఎంతైనా అవసరం ఉందని తెలియజేశారు. ఆయనకు స్వాగతం పలికిన వారిలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, పార్టీ నాయకులు వీసం రాజు, ఎల్లేటి సత్యనారాయణ, తుమ్మ కల్పన, గొడుగులు బంగారురాజు, అల్లాడ కొండబాబు, కోల్నాటి నానాజీ, తాతాజీ, ముద్ద శ్రీను, కర్రి బాబ్జి తోపాటు పలువురు పార్టీ నాయకులు ఉన్నారు.



జయహో జగనన్న చలో తిరుపతి కార్యక్రమంలో భాగంగా విజయనగరం జిల్లా బొడ్డ వలస గ్రామం నుంచి ప్రారంభమైన తిరుమల పాదయాత్రకు వెళుతున్న ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజును నక్కపల్లి వచ్చిన సందర్భంగా రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ కలసి పాదయాత్ర విషయాలను జగనన్నను సీఎం చేయాలని ఆలోచన ఆయనతో పంచుకున్నారు (నక్కపల్లి ప్రభాతవార్త)

## గురజాడ ఉత్తమ కవితా పురస్కారానికి దాలినాయుడు ఎంపిక

రామభద్రపురం, నవంబర్ 15 ప్రభాతవార్త



స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల రామభద్రపురంలో సాంఘికశాస్త్ర ఉపాధ్యాయునిగా పని చేస్తున్న కిలపర్తి దాలినాయుడు మాస్టార్‌కు జాతీయ స్థాయి గురజాడ ఉత్తమ కవితా పురస్కారం లభించిందని తెలియజేశారు. విజయనగరం గురజాడ సమాఖ్య ప్రదాన కార్యదర్శి కాపుగంటి ప్రకాష్ నుంచి తనకు ఆహ్వానం సందేశం అందిందని దాలినాయుడు మాస్టర్ తెలిపారు. పలువురు మిత్రులు, ఉపాధ్యాయులు దాలినాయుడు మాస్టర్‌కు అభినందనలు తెలియజేశారు.

## గ్రంథాలయ వారోత్సవాలలో పుస్తక ప్రదర్శన

శృంగవరపుకోట, నవంబర్ 15 ప్రభాతవార్త



జాతీయ గ్రంథాలయ 56వ వారోత్సవాలలో భాగంగా బుధవారం ఎస్.కోట గ్రంథాలయ శాఖలో పస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ స్కూల్ నుంచి విద్యార్థులు తరలివచ్చి గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను తిలకించి ఇక్కడ లభ్యమవుతున్న పుస్తకాలు వాటి వల్ల ఉపయోగాలపై అడిగి తెలుసుకున్నారు. ఎస్.కోట జడ్పీ హైస్కూల్లో ఉపాధ్యాయులు మల్లేశ్వర రావు, జి.అరుణ, బొడ్డవర స్కూల్ ఉపాధ్యాయులు ఎస్.శ్రీదేవి ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ శాఖాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేత్ర వైద్యానికి విశేష సేవలు అందించిన డాక్టర్ అప్పారావు



బొబ్బిలి, నవంబర్ 15 ప్రభాతవార్త

బొబ్బిలికి చెందిన ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ కె.వి.అప్పారావు అంటే పరిచయం లేని పేరు అని చెప్పోచ్చు. ఈయన ఉత్తరాంధ్ర ప్రాంతంలోని నాలుగు జిల్లాలతో పాటు ఒడిశా జిల్లా ప్రజలకు నేత్ర వైద్య విభాగంలో అనేక సేవలందించారు. వ్యవసాయం అంటే ఎంతో ఇష్టం. మంచి విశ్లేషకులు కూడా. మంచి క్రమశిక్షణ కలిగిన డాక్టర్ అప్పారావు బొబ్బిలిలో నిరంతరం సేవలందించడం అభినందనీయం.

## ప్రతిబూత్ ఓట్లను క్షుణ్ణంగా పరిశీలించండి : కరణం శివరామకృష్ణ

గజపతినగరం, నవంబర్ 15 ప్రభాతవార్త



పార్టీనాయకులు, బూత్ కమిటీ సభ్యులు గ్రామాల్లోని ప్రతిబూత్ ఓటును క్షుణ్ణంగా పరిశీలించాలని తెలుగుదేశం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ సూచించారు. బుధవారం ఆయన పార్టీ కార్యాలయంలో ఓటర్ల జాబితాను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో కూడా చాలా వరకు ఓటర్ల జాబితాలో తప్పులు దొర్లాయన్నారు. ఓటర్ల జాబితాలో తమ పేర్లు ఉన్నాయా? లేదో? చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు ఎంతో కీలకమని, ప్రజాస్వామ్యంలో ఓటు ఒక ఆయుధమని అన్నారు. కొన్ని గ్రామాల్లో చనిపోయిన ఓట్లు తొలగించడం లేదని, కొత్త ఓట్ల నమోదు చేయడం లేదన్నారు. మార్పులు చేర్పులకు ఇంకా సమయం ఉండటంతో అర్హులందరినీ ఓటర్లగా చేర్పించాలని అన్నారు. అధికార వైకాపా పార్టీ వాలంటీర్లు వ్యవస్థను ఉపయోగించి చాలా వరకు దొంగ ఓట్లు చేర్పించారన్నారు. రపతి ఒక్కరూ జాగ్రత్తగా ఓటర్ల జాబితా పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్ వస్తేనే సంక్షేమం మరింత పరుగులు తీస్తుంది

గజపతినగరం, నవంబర్ 15 ప్రభాతవార్త



మళ్లీ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే అభివృద్ధి, సంక్షేమం మరింత పరుగులు తీస్తుందని ఎంపిపి బెల్లాన జ్ఞానదీపిక, జడ్పీటీసీ గార తవుడు అన్నారు. బుధవారం పురిటిపెంట సచివాలయం -1లో వై నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి సంక్షేమ పథకాల డాష్ బోర్డు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మళ్ళీ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు యధావిధిగా కొనసాగాలంటే జగన్మోహన్‌రెడ్డి మళ్ళీ సీఎం కావాలన్నారు. ప్రతిపక్ష టీడీపీ జనసేన నాయకులు మాయమాటలు నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కె.కిశోర్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు బూడి వెంకటరావు, కరణం ఆదినారాయణ, మండల సరేష్, బెల్లాన త్రినాధ్, కనకల సుబ్రహ్మణ్యం, సామంతల పైడిరాజు, రేగ సురేష్, సర్పంచ్ విజయలక్ష్మి, ఎంపిటిసిలు మండల సూర్యకళ, రేగ లత పాల్గొన్నారు.

## కాలనీ వాసుల నీటి కష్టాలు తీరాయి : ఛైర్‌పర్సన్

సాలూరు, నవంబర్ 15 ప్రభాతవార్త



సాలూరు పట్టణ 26వ వార్డు వెంకటేశ్వర కాలనీలో బుధవారం ఉదయం మున్సిపల్ ఛైర్‌పర్సన్ పువ్వుల ఈశ్వరమ్మ చేతుల మీదుగా నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ఫైలట్ స్కీమ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర పట్టణంలో ఉన్న వార్డుల పర్యటనలో ప్రజల సమస్యలు తెలుసుకుని కాలనీవాసులు నీటి కష్టాలు గుర్తించారన్నారు. అందులో భాగంగా మూడు లక్షల రూపాయలతో నూతనంగా వాటర్ ఫైలట్ స్కీం ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మహిళలు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి, డిప్యూటీ సీఎం పీడక రాజన్నదొరకు కృతజ్ఞతలు తెలియజేశారు. మున్సిపల్ కమీషనర్ జయరాం, వైస్ చైర్మన్‌లు జరజాపు దీప్తి, అప్పలనాయుడు, గిరి రఘు, భరత్ శ్రీనివాస్, కర్రి సన్యాసమ్మ, అప్పలస్వామి, పిట్టా వాసు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమానికి దిక్సూచి సీఎం జగన్ : ఎమ్మెల్యే

కొత్తవలస, నవంబర్ 15 ప్రభాతవార్త



మళ్ళీ ఆంధ్రప్రదేశ్‌కి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా కొత్తవలస మండలం, కొత్తవలస పంచాయతీ, కొత్తవలస -4 సచివాలయం పరిధిలో పల్లెనిద్రలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అనంతరం స్థానిక ప్రజలతో కలిసి రోడ్డు పక్కనే ఉన్న టిఫిన్ సెంటర్‌లో రోడ్డుపైన నిల్చుని అతి సామాన్యుడిలా అల్పాహారం తీసుకున్నారు. ఆ పక్కనే ఉన్న బార్బర్ షాప్ యజమానితో ముచ్చటిస్తూ జగన్ ప్రభుత్వం జగన్ ప్రభుత్వం వచ్చిన తరువాత జగన్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల వల్ల సామాన్య ప్రజలకు ఎటువంటి మేలు జరిగిందో వారికి వివరించారు. గత ప్రభుత్వానికి, జగన్ ప్రభుత్వానికి తేడాను తెలియజేస్తూ ప్రభుత్వమే ప్రజలు వద్దకు వెళ్ళే విధంగా పాలన ఈ రాష్ట్రంలో సాగుతుందని ఎమ్మెల్యే లబ్దిదారులకు వివరించారు. అభివృద్ధి, సంక్షేమానికి జగన్ ప్రభుత్వం ఒక దిక్సూచిగా నిలిచిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొప్పల వెలమ కార్పొరేషన్ ఛైర్మన్ నెక్కలనాయుడుబాబు, మండల పార్టీ అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, ఎంపిపి నీలంశెట్టి గోపమ్మ, స్థానిక సర్పంచ్ రామస్వామి, పిఎసిఎస్ అద్యక్షుడు గొరపల్లి శివ, వైస్ ఎంపిపి కర్రి శ్రీను, పార్టీ సీనియర్ నాయకులు మేలాస్త్రీ అప్పారావు, మాధవరావు, గొరపల్లి రవి, తుమ్మికాపల్లి సర్పంచ్ కొండలరావు, బీష్మ, వెంకనన పాత్రడు రామన్న పాత్రుడు, పి.ఎస్.ఎస్, స్థాని వార్డు మెంబర్లు కానుమూర్తి కృష్ణ, ఏడుకొండలు, పూసర్ల రఘు, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి పరాజయమే మన లక్ష్యం : మాజీ ఎమ్మెల్యే

శృంగవరపుకోట, నవంబర్ 15 ప్రభాతవార్త



వైసిపి పరాజయమే మన లక్ష్యమని అందుకు టీడీపీ జనసేన పార్టీలు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎస్.కోట టీడీపీ పార్టీ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి తెలిపారు. బుధవారం ఎస్.కోటలోని ఆర్కే ఫంక్షన్‌హాలో జనసేన, టీడీపీ పార్టీల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోళ్ళ, ఎస్.కోట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి ఒబ్బిన సత్యనారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా జనసేన టీడీపీ పార్టీల చర్చా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టీడీపీ జనసేన పార్టీల విజయమే లక్ష్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల నియోజకవర్గ జనసేనన పార్టీ ఇన్‌చార్జి లోకం మాధవి, నియోజకవర్గ టీడీపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, తెలుగు యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ, జనసేన పార్టీ కలయిక రాష్ట్రంలో చరిత్ర సృష్టిస్తుంది

పార్వతీపురం, నవంబర్ 15 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని టీడీపీతో జనసేన పార్టీ కలిసి ఉమ్మడి మేనిఫెస్టో రానున్న ఎన్నికల్లో పోటీ చేసే చరిత్రను సృష్టించబోతున్నామని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బోనెల విజయ్‌చంద్ర అన్నారు. బుధవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే వైసిపి నాయకుల గుండెల్లో రైళ్ళు పరుగెడుతున్నాయని రానున్న అసెంబ్లీ ఎన్నికలు ఏకపక్షంగా జరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడుతుందని మళ్ళీ జగన్ జైలుకు వెళ్ళడం ఖాయమని జోష్యం చెప్పారు. రానున్న ఎన్నికల్లో పార్వతీపురం నియోజకవర్గంలో ఉమ్మడి అభ్యర్థి గెలుపు తథ్యమని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ మాట్లాడుతూ ఇరు పార్టీల పెద్దలు కార్యకర్తలు నియోజకవర్గ నాయకులు కలిసి ఉమ్మడి అభ్యర్థి గెలుపు కోసం ఇప్పటి నుంచే కార్యాచరణ సిద్ధం చేసుకున్నామని ప్రజల్లో అయితే ఎప్పటి నుంచో ఈ కలయికను కోరుకుంటున్నారని, రానున్న రోజుల్లో ఉమ్మడి అభ్యర్థి గెలుపు ఖాయమని వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాజకీయ అనిశ్చితి నెలకొందని రాష్ట్రంలో పాలన 20 ఏళ్ళ వెనుక్కి వెళ్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్తల ప్రకటన తరువాత మన్య ం జిల్లాకు వచ్చిన జనసేన పార్టీ ఉమ్మడి జిల్లాల నాయకురాలు ఎల్.మాధవి ఆ పార్టీ నాయకులతో కలిసి స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం ఆరాచక పాలన జరుగుతుందని ప్రభుత్వం అవినీతిపై ప్రశ్నిస్తే వ్యక్తిగత దాడులు కేసులు బనాయిస్తున్నారన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు ప్రజలు గుర్తిస్తున్నారని ప్రజల ఆకాంక్ష మేరకే తెలుగుదేశంతో కలిసి జనసేన రాజకీయ బాగస్వామిగా ముందుకు వెళుతుందని తెలిపారు. రెండు పార్టీల నాయకులు ఇదివరకే ఉమ్మడి ఎన్నికల మేనిఫెస్టోను సిద్ధం చేశారని వాటిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తామని తెలిపారు. పార్వతీపురం నియోజకవర్గ విషయానికి వస్తే భూ దందాలు సెటిల్మెంట్లు, రౌడీల పాలన జరగుతుందని ఇటువంటి నాయకుడు మళ్ళీ ఇంకోసారి రాజకీయ చరిత్ర లేకుండా ప్రజలే తీర్పు చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెండు పార్టీలకు చెందిన నియోజకవర్గ నాయకులు, మండల పార్టీ అధ్యక్షుడు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ఉన్నారు.

## కురుపాంలో బిర్సాముండా జయంతి వేడుక

కురుపాం, నవంబర్ 15 ప్రభాతవార్త



భారతీయ ఆదిమ జాతుల స్వాతంత్ర్య పోరాట యోధుడు గిరిజన జానపద నాయకుడు బిర్సా ముండా 149వ జయంతి వేడుక కురుపాంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. బుధవారం ఆదివాసీ గిరిజనాభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో జరిగింది. బిర్సా ముండా అతి చిన్నవయస్సులోనే బ్రిటీష్ సామ్రాజ్యంపై గిరిజనులు సాగు చేసిన భూమి కోసం భుక్తి కోసం పన్నుల కోసం అలుపెరగని పోరాటం చేసిన అతి చిన్న వయస్సులోనే మరణించిన గిరిజన నాయకుడని పేర్కొన్నారు. అనంతరం ఆయన జయంతి సందర్భంగా సామాజిక ఆరోగ్య కేంద్ర ఉన్న రోగులకు పార్వతీపురం మన్యం జిల్లా డిఎంఅండ్‌హెచ ఒ చేతులు మీదుగా పండ్లు, రొట్టెలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు ఆరిక చంద్రశేఖర్, ఎస్.మాణికేశ్వరరావు, వి.సింహాచలం, పి.పత్తి, టి.తొంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

దత్తిరాజేరు, నవంబర్ 15 ప్రభాతవార్త



రాష్ట్రంలో అర్హులైన లబ్దిదారులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ఉద్దేశ్యమని ఎంపిపి సింహాద్రప్పలనాయుడు అన్నారు. బుధవారం గడసాం గ్రామంలో సర్పంచ్ నేతేటి దీపిక ఆధ్వర్యంలో సంక్షేమ అభివృద్ధి బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన జగన్ రాష్ట్రానికి ఎందుకు కావాలి అన్న కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల మళ్ళీ జగన్మోహన్‌రెడ్డి కావాలని కోరుకుంటున్నారన్నారు. అభివృద్ధి చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీ విమర్శలు చేయడం తగదన్నారు. దేశంలోనే ఏ ముఖ్యమంత్రి చేయని అభివృద్ధి పనులు జగన్మోహన్‌రెడ్డి చేసి చూపించారన్నారు. రాష్ట్రం ఎంత అభివృద్ధిలో నడుస్తుందంటే జగన్మోహన్‌రెడ్డి చలువేనన్నారు. ప్రజలు ముందుకు సంక్షేమ పథకాలు అందించిన ఆలోచనతో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. లంచాలకు తావులేకుండా పథకాలు అందించే ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో సీఎంగా జగన్మోహన్‌రెడ్డి చూడాలంటే ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య ప్రజలు గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, మండల ఉపాధ్యక్షుడు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్‌నాయుడు, జిల్లా బీసీ సెల్ కనీ వ్వనర్ మహదేవ్ ఫణీంద్ర, సచివాలయ కన్వీనర్ నేతేటి వెంకటరమణ, బూడి గణపతి అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## టెన్త్‌లో ఉత్తమ ఫలితాలు సాధనకు ప్రణాళిక బద్ధంగా చదువుకోవాలి

కురుపాం, నవంబర్ 15 ప్రభాతవార్త



పదిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఇప్పటి నుంచే ప్రణాళిక బద్దంగా చదువు కోవాలని అందుకు అవసరమైన ఏర్పాటు చేయాలని ఐటిడిఎ ఎపిఒ బి.శ్రీనివాస్ సూచించారు. బుధవారం ఆయన జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు మండలంలోని నీలకంఠరాజపురంలో గల గిరిజన సంక్షేమ బాల,బాలికలు ఆశ్రమ పాఠశాలను ఎపిఒ బి.శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ విద్యాప్రమాణాలు, నోటు పుస్తకాలు పరిశీలించి పఠనా సామర్థ్యాన్ని పరిశీలించారు. సులభంగా అధిక మార్కులు సాధించటంపై అవగాహన కల్పించారు. అనంతరం మెనూ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రదనోపాధ్యాయులు ఎ.గోవిందరావు, గిరిజరాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చేసిన మేలును ప్రజలకు వివరించేందుకే వై ఏపీ నీడ్స్ : ఎంపిపి బి.ప్రమీల

పాచిపెంట, నవంబర్ 15 ప్రభాతవార్త



జగన్మోహన్‌రెడ్డి నాలుగున్నర ఏళ్ల పాలనలో ప్రజలకు చేసిన మంచి వివరంగా చెప్పాలనే ఉద్దేశ్యంతోనే వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఎంపిపి బడ్నాన ప్రమీల అన్నారు. మండలంలోని పణుకువలస గ్రామ సచివాలయం పరిధిలో బుధవారం స్థానిక సర్పంచ్ చెల్లూరి సీతారాం అధ్యక్షతన వై.ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా సచివాలయం పరిధిలో వివిధ లబ్దిదారులకు అందించిన సంక్షేమ అభివృద్ధి పథకాలకు సంబంధించిన డిస్ప్లేబోర్డులను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కి జగన్‌మోహన్‌రెడ్డి చేసిన ప్రగతి గురించి, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు గురించి వివరంగా ప్రజలకు తెలియజేశారు. సంక్షేమ పథకాలు కొనసాగాలన్న, వాలంటీర్ వ్యవస్థ సచివాలయ వ్యవస్థలతో పాటు భవిష్యత్‌కు తరాలు బాగు కోసం మంచి చేస్తున్న ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని మరోకసారి దీవించాలని ఆకాంక్షించారు. అనంతరం సమీపంలో మండల పార్టీ అధ్యక్షుడు గొట్టాపు ముత్యాలనాయుడు జెండాను ఆవిష్కరించారు. ఆపు బాబు నాటకం జగన్ మా నమ్మకం అంటూ నినాదాలు చేశారు. ఇంటింటికి వెళ్ళి గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి ఉన్న తేడాను వివరిస్తూ వారి అభిప్రాయాలను తెలుసుకుని జగన్ మా భవిష్యత్ బుక్‌లెట్‌లో టిక్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి పాచిపెంట వీరంనాయుడు, వైస్ ఎంపిపి కోరిపల్లి రవీంద్రనాద్, ఎంపిటిసిలు తాడంగి సింహచలం, దండి ఏడుకొండలు, కె.అన్నపూర్ణ, మాదల సత్యవతి, డోనేరు లచ్చయ్య, తోకల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కొట్యాడలో సచివాలయం, ఆర్.బి.కె ప్రారంభం : ఎమ్మెల్యే

లక్కవరపుకోట, నవంబర్ 15 ప్రభాతవార్త



మండలంలోని కొట్యాడ గ్రామంలో నూతనంగా 43 లక్షలు 23 లక్షలు వ్యయంతో నిర్మించిన సచివాలయ భవనాన్ని రైతు భరోసా కేంద్రాన్ని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు బుధవారం ప్రారంభించారు. అలాగే ఏపీ కి జగన్ సీఎంగా ఎందుకు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోనే ఏసీఎం ప్రవేశ పెట్టని ఎన్నో వినూత్న పథకాలను సీఎం జగన్ ప్రవేశపెట్టి ఎన్ని ఆర్తిక ఇబ్బందులు వచ్చిన వెనుకడుగు వేయకుండా అమలు చేస్తున్నారని గాంధీజీ కళలు గన్న గ్రామ స్వరాజ్యం పల్లె ప్రజలకు అందించాలనే సంకల్పంతో ప్రతి గ్రామంలో సచివాలయాలను నిర్మించి అన్ని శాఖల సేవలు ప్రజలకు అందేలా సచివాలయ ఉద్యోగుల్ని నియమించారని ఎవరి చుట్టూ తిరగకుండా ఎవరి సిఫార్సులు లేకుండా అర్హత ఉన్న పేదల కులం మతం పార్టీల పట్టింపు లేకుండా సంక్షేమ పథకాలన్నీ నేరుగా లబ్దిదారులకు వాలంటీర్లు ద్వారా అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైసిసి ప్రభుత్వమని ఎక్కడా ఒక్క పైసా లంచాలు గాని అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజలకు పథకాలు అందిస్తున్న ఏకైక సీఎం జగన్ మాత్రమేనన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గేదెల శ్రీనివారావు, జడ్పీటీసీ తూరాప్టఇ వరలక్ష్మి, కొట్యాడ సర్పంచ్ కొట్యాడ దేవి, కొట్యాడ మహేష్, డైరెక్టర్ ఎర్రా శ్రీనివాసరావు, జెసిసి ఎస్ కన్వీనర్ యడ్ల కిశోర్ దాసులు పాలెం వైసిపి నాయకులు గుమ్మడి ప్రసాద్, ఆర్.జి.పేట కృష్ణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## ఉదారత చాటిన బొబ్బిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బేబినాయన

విజయనగరం,నవంబర్ 15 ప్రభాతవార్త ప్రతినిధి



బొబ్బిలి యువరాజు, తెలుగుదేశంపార్టీ బొబ్బిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బేబినాయన మరోసారి ఉదారతను చాటుకున్నారు. బొబ్బిలి, పార్వతీపురం నియోజకవర్గాల్లోని అయ్యప్పస్వామి భక్తులు, శివదీక్షభక్తులు, భవానీదీక్ష భక్తులు, సాయిస్వామి భక్తులతో మమేకమయ్యారు. సుమారు నాలుగు వేల మంది స్వాములను తన కోటలోకి ఆహ్వానించి వేదమంత్రోచ్చరణల మధ్య నిర్విఘ్నంగా నాలుగు గంటల పాటు పూజాభిషేకాలు చేయించారు. అనంతరం జనరంజకంగా భజన కార్యక్రమం నిర్వహించి స్వాములకి భిక్ష ఏర్పాటు చేశారు.

## ఏపీ గ్రామీణ వికాస్ బ్యాంకుల ద్వారా పలు పథకాలు అమలు

గరుగుబిల్లి, నవంబర్ 15 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకుల ద్వారా పలు పథకాలను అమలు చేయడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్‌బ్యాంకు రీజనల్ మేనేజర్ బాలాంత్రపు రాఘవేంద్ర అన్నారు. మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు పనితీరును పరిశీలించడానికి మంగళవారం వచ్చిన సందర్భంగా స్థానిక విలేకర్లతో మాట్లాడారు. బ్యాంకుకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్‌బ్యాంకు ద్వారా అమలు చేస్తున్న పలు పథకాలకు సంబంధించి మేనేజర్ వి.వి.ఆర్.రెడ్డికి పలు సూచనలు సలహాలు అందజేశారు. అనంతరం ఆర్.ఎం రాఘవేంద్ర మాట్లాడుతూ వికాస్ ధనవృద్ధి పథకం కింద డిపాజిట్లపై అత్యధిక వడ్డీ ఇవ్వటం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయా గ్రామాల ప్రజలు బ్యాంకులో డిపాజిట్ చేయాలని ఈ సందర్భంగా కోరారు. అదేవిధంగా ఖాతాదారులు ఒక సంవత్సరానికి 1456 రూపాయలు ప్రీమియం చెల్లిస్తే 24 లక్షల రూపాయలు మేర ఇన్సూరెన్స్ కవరేజ్ ఉంటుందని తెలిపారు. ప్రదానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకం కింద 430 రూపాయలు 18 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాలు వయస్సు గల బ్యాంకు ఖాతాదారులు ప్రీమియంను చెల్లిస్తే రెండు లక్షల రూపాయలు జీవిత బీమా లబిస్తుందన్నారు. రైతులు తీసుకున్న పంట రుణాలను సకాలంలో తిరిగి చెల్లిస్తే వడ్డీ రాయితీ వస్తుందని చెప్పారు. మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా బ్యాంకులు ద్వారా రుణాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో స్థానిక ఏపీ గ్రామీణ వికాస్ బ్యాంకు మేనేజర్ వి.వి.ఆర్.రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ జె.శంకర్ శ్రీనులు ఉన్నారు.

## బ్రహ్మ కుమారిస్ ఆధ్వర్యంలో భయ్యాభూజి

విజయనగరం అర్బన్, నవంబర్ 15 ప్రభాతవార్త



భయ్యాదూజి అనేపేరుతో ఉత్తరదేశంలో బాగా ప్రాచుర్యం పొందిన భగినీ హస్త భోజనం సోదరుని క్షేమానికి సంబందించిందని బ్రహ్మకుమారిస్ జిల్లా ఇన్‌చార్జి బి.కె అన్నపూర్ణ అన్నారు. బుధవారం బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో భయ్యా దూజి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆమె విలేకర్లతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వారి జీవితంలో ఆనందంగా ఉండేందుకు సమయం కేటాయించడం లేదని, ఇంత జీవితంలో మనం సంపాదించిన ధనంతో పాటు ఉన్న వాటితో జీవితంలో సంతోషంగా ఉండేండదకు కూడా సమయం కేటాయించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శంకరరావు, డాక్టర్ గోపాలరావు, డాక్టర్ సతీష్, బి.కె.మాధురి, బి.కె.మంజూష తదితరులు పాల్గొన్నారు.

## కళాసీ చార్జీలు రైతులకు చెల్లింపులు

విజయనగరం అర్బన్, నవంబర్ 15 ప్రభాతవార్త



జిల్లాలోని 2021-22 ఖరీఫ్ దాన్యం కొనుగోలులో రైతులు తమ దాన్యం రవాణా, కళాసీ చార్జీలు పెట్టుకుని మిల్లుకి తలరించిన వారికి టీవి సదరు చార్జీలు కళాషీ చార్జీ క్వింటాకు సుమారు 22 రూపాయలు ఇవ్వాల ఇసన ప్రభుత్వం 80 శాతం సంవత్సరం క్రితం విడుల చేసిన సంబందిథ కొనుగోలు ఏజెన్సీలు రైతులకు చెల్లించనందుకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ గత ఆరు మసాలుగా పోరాట ఫలితంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు జిల్లా కోఆపరేటివ్ అధికారులు ఆదేశాలు మేరకు ఈ గంట్యాడ మండలం లక్కిడాం పిఎసిఎస్ కార్యదర్శి రామకృష్ణ, బుడతనాపల్లి జిల్లా రైతు కార్యదర్శి బి.రాంబాబు ద్వారా రైతులు చెల్ల పెంటయ్య ఏలిశెట్టి సత్యనారాయణ తదితర రైతులు కళాసీ చార్జీలు చెక్కులు ద్వారా రైతులకు అందజేశారు.

## ఆర్టీసీ హెవీ వెహికల్ డ్రైవింగ్ శిక్షణను ప్రారంభించిన రవాణా అధికారి

విజయనగరం అర్బన్, నవంబర్ 15 ప్రభాతవార్త



ఏపిఎస్ ఆర్టీసీ విజయనగరం డ్రైవింగ్ స్కూల్ ఆధ్వర్యంలో హెవీ వెహికల్ డ్రైవింగ్ 14 డ్రైవింగ్ బ్యాచ్ ప్రజారవాణా అధికారి చొక్కాకు అప్పలనాయుడు ప్రారంభించారు. విజయనగరం మన్యం విశాఖ జిల్లాలకు చెందిన 16 మంది అభ్యర్థులతో ఈ బ్యాచ్ ప్రారంభించారు. 42 రోజుల పాటు సాగే ఈ ట్రైనింగ్ నందు చక్కగా డ్రైవింగ్ మెళకువలు నేర్చుకుని ఈ రంగంలో చక్కగా రాణించాని అభ్యర్థులను ఉద్దేశించి అప్పలనారాయణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ జి.శ్రీనివాసరావు, ట్రైనర్ డి.ఎం రాజు పాల్గొన్నారు.

## శాసనసభ సంతాప పత్రం అందుకున్న డాక్టర్ జస్వంత్

గజపతినగరం, నవంబర్ 15 ప్రభాతవార్త



రాజకీయ కురువృద్ధులు, మాజీ ఎమ్మెల్యే తాడ్డి సన్యాసినాయుడు మృతికి సంతాపంగా ఇటీవల శాసనసభలో సభ్యులు సంతాపం తెలిపారు. దీనికి సంబందించిన సంతాప పత్రాన్ని స్థానిక తహాశీల్దార్ కార్యాలయానికి పంపగా, ఆ సంతా పత్రాన్ని తహాశీల్దార్ మరడాన అరుణకుమారి, సన్యాసినాయుడు ఇంటికి వెళ్ళి మనవడు డాక్టర్ జస్వంత్ నాయుడుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపతహాశీల్దార్ సత్యనారాయణ కూడా ఉన్నారు.

## టీడీపీ, వైపిపిలు బిజేపీలో చేరిక



బాడంగి, నవంబర్ 15 ప్రభాతవార్త

మండలంలోని పిండ్రంగివలన గ్రామం నుంచి రాజమహేంద్ర సింహచలం, రౌతు చిన్నంనాయుడు, బూసర సత్యనారాయణల నాయకత్వంలో సుమారు 30 కుటుంబాలు బాడంగి మండల నాయకులు చల్ల శ్రీనివాసరావు, మరిపి శంకరరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం, వైసిపి పార్టీల వీడి బిజెపిలో తీర్థం పుచ్చుకున్నారు. వీరిని జిల్లా విస్తారక్ గనిరెడ్డి రఘు చక్రవర్తి తదితరులు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటుగా మత్స సింహచలం, తాడ్డి సత్యనారాయణ, కొత్తల నారాయణరావు, కర్రి అప్పలనాయుడు, గిలిపల్లి అప్పలనాయుడు, రౌతు చిన్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

**డాక్యుమెంట్స్ పోయినవి**

నా యొక్క రిజిస్టర్ ఒరిజనల్ డాక్యుమెంట్ నెంబర్ 7468/2012 పోయినవి. యాడిక నుండి గరుగబిల్లి వెళ్లె దారిలో జెరాక్స్‌కి వెలుతుండగా మార్గ మధ్యలో పోయినవి. కావున ఈ డాక్యుమెంట్ ఎవ్వరికైనా దొరికిన యెడల క్రింది అడ్రస్ కు సంప్రదించగలరు.

**పాచిపెంట బలరాం నాయుడు**
యాడిక గ్రామం,
మెరకముడిదాం మండలం,
విజయనగరం జిల్లా.
సెల్: 9494347111

emptypy file:Layout 1 1/1/02 6:40 AM Page 1



# అక్కినేని నాగచైతన్య తొలి వెబ్‌సిరీస్

విక్రమ్ కె.కుమార్ దర్శకత్వంలో నార్త్‌స్టార్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రై.లి బ్యానర్‌పై శరత్ మరార్ నిర్మించిన సిరీస్ 'ధూత'.. సూపర్ నాచురల్ సస్పెన్స్ థ్రిల్లర్‌లో నాగచైతన్య అక్కినేని ప్రధాన పాత్ర పోషించారు. పార్వతి తిరువోతు, ప్రియా భవానీ శంకర్, ప్రాచీదేశాయ్ ఇతర కీలకపాత్రల్లో నటించారు. ప్రపంచ వ్యాప్తంగా 240 దేశాల్లోని ప్రైమ్ మెంబర్స్‌కు డిసెంబర్ 1నుంచి ప్రైమ్



వీడియోలో తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో సిరీస్‌లోని మొత్తం 8 ఎపిసోడ్స్ ప్రసారం కానున్నా యి. నాగచైతన్య నటిస్తున్న తొలి వెబ్‌సిరీస్.. ఇందులో సక్సెస్‌ఫుల్ జర్నలిస్టు పాత్రలో ఆయన కన్పించనున్నారు.. తన కి కొన్ని ఊహించిన సంఘట నలు, మిస్టీరియల్ మరణాల ,అతీంద్రియ సంఘటనలు ఎదురై, అతని కుటుంబంపై నీడలా వెంటాడుతాయి... ఎనిమిది ఎపిసోడ్స్ సిరీస్‌లో పార్వతి తిరు వోతు , ప్రియాభవానీశంకర్, ప్రాచీ దేశాయ్ కీలక పాత్రల్లో నటించారు. థ్రిల్లర్ డ్రామా ప్రత్యే కంగా భారతదేశంలోని ప్రైమ్ వీడియోలో, ప్రపంచ వ్యాప్తంగా 240 కంటే ఎక్కువ దేశాల్లో డిసెంబర్ 1న ప్రసారం కానుంది.. నిర్మాత శరత్ మరార్ మాట్లాడుతూ, ధూత అత్యంత ప్రతిష్టాత్మకమైన తెలు గు సిరీస్‌ల్లో ఒకటని అన్నారు. ఎంతోకాలం శ్రమ, అపారమైన అంకితభావం, అవి శ్రాంత ప్రభు త్వాల ఫలితం ,మొదటి నుంచి , దర్శకుడు విక్రమ్ ఊహించినంతలోతుగా వివరంగా ఒక కాన్సెప్ట్ కథ అన్నారు. పూర్తి సామర్థ్యాన్ని చూపించే విధంగా సిరీస్‌ను మలిచారని అన్నారు. నాగచైతన్యకు గొప్ప స్ట్రీమింగ్ అరంగేట్రం అవుతుందన్నారు. ఈ విషయంలో మాకు ఆనందంగా ఉందన్నారు.

# నాక్కూడా కొత్తగా అన్పించింది!

విక్రాంత్ హీరో నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న చిత్రం స్పార్క్ లైఫ్... మెహరీన్, రుక్సర్ ధిల్లాన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 17న విడుదల కానుంది. ఈనేపథ్యంలో హీరోయిన్ మెహరీన్ మీడియాతో మాట్లాడారు. ఆమె మాటల్లోనే...

కొత్తవాళ్లు, ఎక్స్‌పీరియన్స్ ఆర్టిస్టులతో కలిసి పనిచేసే క్రమంలో చాలా విషయాలు నేర్చుకుంటాం.. స్పార్క్ మూవీతో హీరోగా, దర్శకుడిగా పరిచయం అవుతున్న విక్రాంత్, నాతో కలిసి నటించాలని ఉందంటూ చెప్పారు..అలాగే మూవీ స్క్రిప్టును విన్నాను. నచ్చింది... ఆయన స్పార్క్ మూవీ కోసం చేసిన రీసెర్చ్ నన్ను ఆకట్టుకుంది.. నా పాత్ర లుక్ కొత్తగా ఉంటుందని చెప్పారు. నేను ఇంకా సినిమాచూడలేదు.. కానీ, పాటలు చూశాను.. నాలుక్, పాటలను తెరకెక్కించిన విధానం నచ్చటం తో ఆకట్టు కుంది.. విక్రాంత్ తను చెప్పిన మాటను నిలబెట్టుకున్నారని అర్థమైంది.. ఈమూవీలో నేను లేఖ పాత్రలో కన్పిస్తా ను. ఎంతో ఇంపార్టెన్స్ ఉన్న రోల్ నాది.. సినిమా నాతోనే స్టార్ట్ అవుతుంది.. నాతోనే ఎండ్ అవుతుంది.. ఇలంటి థ్రిల్లర్‌లోనటించటం నాకు కూడ కొత్తగా అన్పించింది. ప్రతి మనిషి జీవితంలో ఉన్నస్థానానికి ఎదగాలనే కోరుకుంటారు.. నేను కూడ అంతే.. కన్న కలలను నిజం చేసుకునే క్రమంలోనే ఎవరైనా ముందుకు వెళతారు.. నేను కూడ అంతే.. ఈసినిమాలో నేనుచేసిన లేఖ పాత్ర కూడ అలాగే ఉంటుంది.. అందుకనే నేను కనెక్ట్ అయ్యాను.. యుఎస్‌లో జరిగిన కొన్ని నిజ ఘటనలను ఆధారంగా చేసుకుని విక్రాంత్ కథనుతయారుచేశారు. కమర్షియల్ ఎలిమెంట్స్ మిక్స్ చేసి థ్రిల్లర్ మూవీగా తెరకెక్కించారు.. ప్రతి సినిమా నటిగా నాకెంతో ప్రత్యేకమైనదే. స్క్రిప్టు, రోల్ నచ్చినపుడే ఓకే చెప్తాను.. అది కెరీర్‌పరంగానూ ఎంతో హెల్ప్ అవుతుంది. నన్ను ఇష్టపడే వారు, ప్రేక్షకులే నాకు ఇన్‌స్పిరేషన్ ఇస్తుంటారు.. నటిగా నేన చేస్తున్న పాత్రకు రెండు వందల శాతం న్యాయంచేయటానికి ప్రయత్నిస్తాను. తమిళంలో ఓసినిమా షూటింగ్ చేశాను.. అది కూడ థ్రిల్లర్ మూవీనే.. సవంత్ రవి హీరోగానటిస్తున్నారు. ఆ డైరెక్టర్ కూడ డెబ్యూ డైరెక్టర్. కచ్చితంగా ఆ సినిమా కూడ అందరినీ మెప్పిస్తుందని భావిస్తున్నా.



# 'హరోం హర'లో దేవిగా మాళవిక శర్మ



పవర్ ఆఫ్ సుబ్రహ్మణ్యం నవంబర్ 22న విడుదల కానుంది.. అంత కంటే ముందు సుధీర్‌బాబు పాన్‌ఇండియా చిత్రం హరోం హర.. మేకర్స్ ప్రధాన పాత్రలను పరిచయం చేస్తు న్నారు. సెహరి ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక ఈచిత్రానికి దర్శకత్వం వహి స్తుండగా, ఎస్ఎస్‌సి పతాకంపై సుమం త్ జి.నాయుడు నిర్మిస్తున్నారు.. తాజా గా ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటి స్తున్న మాళవిక శర్మను దేవిగా పరిచయంచేస్తూ మేకర్స్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేవారు. మాళవిక చీరలో అందంగా సాంప్రదాయబద్దంగా ఆకట్టుకుంది.. ఆమె లార్డ్ సుబ్రహ్మణ్య స్వామి ముందు నిలబడి చిరునవ్వుతో కన్పిస్తోంది.. ఈసినిమాలో సునీల్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇటీవలే ఆయన క్యారెక్టర్ పోస్టర్‌ను విడుదల చేశారు. చిత్తూరు జిల్లా కుప్పంలో 1989 నాటి నేపథనయం లో సాగే హరోం హర కథలో సుధీర్‌బాబు కుప్పం యాసలో డైలాగులు పలకనున్నారు.. చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు. ఇది సుధీర్‌బాబు కెరీర్‌లో హై బడ్జెట్ మూవీగా రూపొందు తోంది.. తెలుగు, తమిళ,కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.




# అవకాశం ఇవ్వమని అజయ్‌భూపతి వెంటపడ్డా: పాయల్ రాజ్‌పుత్

**ఆర్ఎక్స్100 సినిమాతో తెలుగు సినిమా పరిశ్రమకు పరిచయమైన హీరోయిన్ పాయల్ రాజ్‌పుత్.. తెలుగుకు తనను పరిచయం చేసిన అజయ్‌భూపతి దర్శకత్వంలో మళ్లీ ఇపుడు ఆమె నటించిన సినిమా 'మంగళవారం'... ఆమెకు జోడీగా అజ్మల్ అమీర్ నటించారు. ఈచిత్రం ఈనెల 17న విడుదలకానుంది. పాయల్‌రాజ్ పుత్ మీడియాతో మాట్లాడారు.**

**ఆర్ఎక్స్ 100 తర్వాత అజయ్ దర్శకత్వంలో మీరు నటించిన చిత్రమిది.. ఈసినిమా ఎలా మొదలైంది?**

సార్ నాకు ఒక సినిమా ఇవ్వండి ఒక అవకాశం కావాలి..అని అజయ్‌భూపతి వెంటపడ్డాను.. మంచి క్యారెక్టర్ వస్తేతప్పకుండా ఫోన్‌చేస్తా అని అనానరు. చిన్నచినన పాత్రలకు నిన్ను తీసుకోలేనని స్పష్టంచేశారు.. అయనకు నా పొటెన్షియల్, నా టాలెంట్ తెలుసు.. ఆయన నుంచి ఫోన్ రాగానే ఓకే చేశా... తెలుగు ఇండస్ట్రీలో ఇది నా టర్నింగ్ పాయింట్... కమ్ బ్యాక్ అవుతుందని ఆశిస్తున్నా... మంగళవారం సినిమా విడుదలకు ఎంత ఎగ్జయిట్ ఫీలవుతున్నానో అంతే నెర్వస్ కూడ ఉంది. ఇండియాలో ఈ టైపు క్యారెక్టర్, కథతో ఎవరూ సినిమా చేయలేదు.



**మీ క్యారెక్టర్ నెగటివిటీతో ఉంటుందా చెప్పండి?**

అసలు కాదు. సినిమా విడుదలకు ఒక్కరోజు మాత్రమే ఉంది.. మంగళవారం లోనేను శైలు పాత్రలో నటించా.. సినిమాచూశాక ఆ అమ్మాయి మీద మీకు సింపతీ వస్తుంది.సినిమాలో చాలా ఎమోషన్స్ ఉన్నాయి. చాలా సెన్సిటివ్ టాపిక్ డిస్కస్ చేశాం.. రెస్పెక్ట్ ఇస్తూ సెన్సిటివితో సినిమా తీశాం..

**మీరు మోడ్రన్‌గా కన్పిస్తారు. సినిమాలో పల్లెటూరి అమ్మాయి పాత్ర చేశారు. ఆ లుక్, క్యారెక్టర్ గురించి చెప్పండి?**

శైలు క్యారెక్టర్ హెయిర్, మేకప్ కోసం ప్రతిరోజు రెండు గంటలు పట్టింది. మేకప్‌కంటే క్యారెక్టర్ ఎమోషనల్ జర్నీ నుంచి బయటకు రావటానికి ఎక్కువ టైం పట్టింది.. షూటింగ్‌కంప్లీట్ చేశాక, 15 రోజులు దాన్నుంచి బయటకు రాలేదు.. మా అమ్మదగ్గరకు వెళ్లి అక్కడ ఉన్నాను.. చేతి మీద గాట్లు, నాలుక్ చూసి నీకు ఏమైంది? అని అమ్మ అడిగింది.. పక్కా పల్లెటూరి అమ్మాయిలా ఉన్నావ్ అని చెప్పింది.

**ప్రీరిలీజ్ వేదికపై అల్లు అర్జున్‌తో సెల్ఫీలు దిగారు. ఆయనతో ఏం మాట్లాడారు?**

అల్లు అర్జున్ గారిని కలిసినపుడు బ్లష్ అవుతూ ఉన్నాను. పాయల్..నిన్నుచూస్తే గర్వంగా ఉంది.. నువ్వు ప్లేచేసిన క్యారెక్టర్ గురించినాకు తెలుసు. ఆ రోల్ చేయటం అంత ఈజీ కాదు. అనిచెప్పారు.. ఐయామ్ సో హ్యాపీ.

# హై ఓల్టేజ్ యాక్షన్ షెడ్యూల్

నాచురల్‌స్టార్ నాని, టాలెంటెడ్ దర్శకుడు వివేక్ ఆత్రేయ కాంబినేషన్‌లో రెండోసినిమాగా వస్తున్న చిత్రం సరిపోదా శనివారం.. గత నెలలో గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది.. నానిని యాక్షన్ అవతార్‌లో ప్రజెంట్ చేసిన యూనిట్ అడ్రినలిన్ రష్‌తో కూడిన అన్‌చైన్డ్ వీడియోకి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది.. డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి భారీగా నిర్మిస్తున్నారు. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ బుధవారం ప్రారంభమైంది.. హైదరాబాద్‌లో యాక్షన్ ఎపిసోడ్‌తో స్టార్ట్‌చేశారు. రామ్‌లక్ష్మణ్ మాస్టర్లు ఈ హై ఓల్టేజ్ ఎపిసోడ్‌ను



పర్యవేక్షిస్తున్నారు.. ఈ షెడ్యూల్‌లో యాక్షన్‌తోపాటు కొన్ని టాకీ పార్ట్‌లనుకూడ చిత్రీకరించనున్నారు.. నానితో పాటు సినిమాలోని ప్రధాన ఆర్టిస్టులు షూటింగ్‌లో భాగం కానున్నారు.. నాని రగ్గడ్ లుక్‌లో కన్పించనున్న ఈచిత్రంలో ప్రియాంక అరుల్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. తమిళస్టార్ నటుడు ఎస్‌జె సూర్య కీలకపాత్ర పోషిస్తున్నారు. ఈచిత్రానికి ప్రముఖ సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు.. సెన్సేషనల్ కంపోజర్‌జేక్స్ బిజోయ్ సంగీతం అందించారు. పాన్ ఇండియా మూవీ సరిపోదా శనివారం..తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.

# 'బాక్సాఫీసు వద్ద పెద్ద విజయం సాధించాలి'

సస్పెన్స్, క్రైమ్ జానర్లో అన్ని రకాల ఎమోషన్స్‌తో తెరకెక్కించిన చిత్రం అధర్వ.. నూతలపాటి నరసింహం, అనసూయమ్మ సమర్పణలో పెగ్గో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ఈచిత్రం రూపొందు తోంది.. ఈసినిమాలో కార్తీక్ రాజు, సిమ్రాన్ చౌదరి, ఐరా హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈమూవీకి మహేష్‌రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. సుభాస్ నూతలపాటి నిర్మిస్తున్నారు. విజయ, ఝాన్సీ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్లుగా వ్యవహరిస్తున్నారు. డిసెంబర్ 1న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈమూవీ ట్రైలర్‌ను బుధవారం విడుదల చేశారు.. ప్రముఖ దర్శకుడు



శశికుమార్ తిక్కా, హీరో చైతన్య రావు ముఖ్యఅతిథులుగా పాల్గొనానరు. ట్రైలర్ రిలీజ్ చేసిన అనంతరం శశికిరణ్ మాట్లాడారు.. అధర్వ నుంచి జావెద్ అలీ పాడిన పాటను నేను ఎపుడూ వింటూనే ఉంటానని అన్నారు. ఆపాట తప్పా నాకు ఇంకేమీ తెలియదన్నారు. ట్రైలర్‌ను చూశానని, ప్రతివిషయాన్ని ఎంతో డిటైలింగ్‌గా చూపించారన్నారు.. పోలీసు డిపార్ట్‌మెంట్‌లో ఇంత ఉంటుందా? ఇంత పరిశీలనగా చూస్తారా? క్లూస్‌టీం గురించి వివరించారని అన్నారు. సినిమాపై ఆసక్తి కల్గిందన్నారు. డైరెక్టర్ మహేష్‌గారు, నిర్మాత సుభాష్‌గారు, సినిమాకు పనిచేసిన అందరికీ ఆల్‌ది బెస్ట్ విషెస్ అని తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు మహేష్‌రెడ్డ, నిర్మాత సుభాష్, చైతన్యరావు, కార్తీక్ రాజు, సిమ్రాన్ చౌదరి, హీరోయిన్ ఐరా ,సంగీత దర్శకుడు శ్రీచరణ్ పాకాల, కెమెరామెన్ చరణ్ తదితరులు మాట్లాడారు.

**రాహుల్ విజయ్, శివాని రాజశేఖర్ లీడ్ రోల్స్‌లో శ్రీకాంత్, వరలక్ష్మీశరత్‌కుమార్ కీలకపాత్రలు పోషించిన చిత్రం కోట బొమ్మాళి పిఎస్.. తేజ మార్ని దర్శకత్వం వహిస్తున్నారు. గీతా ఆర్ట్స్2 బ్యానర్‌పై బన్నీవాస్, విద్యా కొప్పినీడి నిర్మించారు. నవంబర్ 24న సినిమా విడుదల అవుతున్న సందర్భంగా శివాని రాజశేఖర్ మీడియాతో మాట్లాడారు. ఆమె మాటల్లోనే..**

## ఎక్కడికి వెళ్లినా ఆ పాట గురించే అడుగుతున్నారు..



ఆర్టికల్ 15 తమిళ్ రీమేక్‌లో నా నటన చూసి తేజ నాకు ఈ కథ చెప్పారు.. అందులో ట్రైలర్ అమ్మాయి పాత్ర పోషిం చాను.. ఇందులోనూ అలాంటి తరహా పాత్ర కావటంతో ఆయన నన్ను సంప్రదించారు. నాయట్టు చిత్రానికి రీమేక్ అయినా తెలుగు ప్రేక్షకులకు అర్థమయ్యేలా ఎన్నో మార్పులు చేశారు. షూటింగ్ మొలయ్యాక సినిమాపై నాకు మరింత కాన్ఫిడెన్స్ వచ్చింది.. ఈసిని మా కోసం శ్రీకాకుళం స్లాంగ్ కూడ నేర్చు కున్నా. ఒరిజినల్ వెర్షన్ చూశాను.. విలేజ్‌లో కన్పించే లేడీ పోలీస్ కానిస్టేబుల్ పాత్రలో నటించాను. మా ఫ్యామిలీలో తాత గారు పోలీసు కావటం అలాగే నాన్నగారు చాలా చిత్రాల్లో పోలీసు ఆఫీసర్‌గా నటించ టంతో వారి నుంచి తెలియకుండానే ఎన్నో విషయాలు నేర్చు కున్నా.. ఈసినిమా విష యంలో నా గెటప్ కోసం నాన్నగారు కూడ కొన్ని సలహాలు సూచనలు చేశారు. ప్రతి ఆర్టిస్టుకు తన సినిమా బాగుండాలి, సిని మాలని పాటలు సక్సెస్ కావాలని కోరిక ఉంటుంది.. నాకు ఇందులోని లింగిడి లింగిడి పాటతో ఆ హ్యాపీనెస్ వచ్చింది. ఈసాంగ్ వల్ల నాకు మరింత గుర్తింపు వచ్చింది. ఎక్కడికి వెళ్లినా ఆ పాట గురించే మాట్లాడుతున్నారు.. అసలు లింగిడి పాట వల్లే కోటబొమ్మాళి సినిమాకు మంచి బజ్ వచ్చింది. ఇంతలా ఈ పాటను జనాల్లోకి తీసు కెళ్లిన సంగీత దర్శకుడికి స్పెషల్ థాంక్స్. ఒరిజినల్ క్యారెక్టర్స్‌తో నేను ఎకునకవగా ఇన్వాల్వ్ కాను.. సినిమాగా చూసి వదిలేస్తాను.. అంతే తప్ప వారిని ఫాలోఅవ్వను. ఎందుకంటే ఇమిటేషన్ ఉండకూడదని అనుకుంటా.. అయినా ఆ చిత్రానికి ఈసినిమాకు చాలా తేడా ఉంటుంది.. ఒరిజినల్ చూసినవారు కూడ ఈసినిమాను ఫ్రెష్‌గా ఫీల్ అవుతారు. అలా అని ఒరిజినల్ సోల్‌కు ఏమాత్రం తక్కువ ఉండదు. నా కథల విషయంలోగానీ, శివాత్మిక కథల విషయంలో గానీ అమ్మానాన్నలు జోక్యం చేసుకోరు.. మాపై వారికి నమ్మకం ఉంది.. వాళ్లు ఎపుడూ మా కథలు వినలేదు.. చివరి నిర్ణయం మాకే వదిలేస్తారు.

# 'మహేంద్రగిరి వారాహి' టైటిల్ ఫిక్స్

రాజశ్యామల బ్యానర్‌పై తెరకెక్కుతున్న ప్రొడక్షన్ నెం2 సినిమాకు పేరును ఖరారుచేశారు. రాజశ్యామలా అమ్మవారి నిత్య ఉపాసకులు, విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్రస్వామి సమక్షంలో మహేంద్రగిరి వారాహి అనే పేరుతో సినిమాను విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. ఈమేరకు యూనిట్ తాజాగా శారదా పీఠాన్ని సందర్శించారు.. హీరో సుమంత్, హీరోయిన్‌మీనాక్షి, చిత్ర దర్శకుడు జాగర్లపూడి సంతోష్, కాలిపు మధు, ఎంసుబ్బారెడ్డి రాజశ్యామల అమ్మవారి ఆలయంలో పూజలు చేసిన పీఠాధిపతిని కలిశారు.. రాజశ్యామల అమ్మ వారి ఆలయం చుట్టూ తిరిగే కథాంశాన్ని ఆధారంగా చేసుకుని ఈచిత్రాన్ని రూపొందిస్తున్నా మని దర్శకుడు సంతోష్ తెలిపారు. ఈ ఏడాది జూన్‌లో షూటింగ్ ప్రారంభమైందని, త్వరలో చిత్ర నిర్మాణం పూర్తవుతుందన్నారు.. ఇది తమ బ్యానర్‌లో రెండో చిత్రమని నిర్మాత కాలిపు మధు, ఎం.సుబ్బారెడ్డి తెలిపారు.



# పెద్ద ఎమోషనల్ జర్నీ: హీరో విక్రాంత్

విక్రాంత్ హీరోగానటిస్తూ దర్శకత్వం వహించిన చిత్రం స్పార్క్‌లైఫ్.. మెహరీన్, రుక్సర్ ధిల్లాన్ హీరోయిన్లు.. ఈచిత్రానికి కథను అందిస్తూ స్క్రిన్‌ప్లేను అందించారు విక్రాంత్.. డెఫ్‌ఫ్రాగ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై లీల ఈచిత్రాన్ని నిర్మించారు. నవంబర్ 17న ఈచిత్రం రిలీజ్ కానుంది. తాజాగా ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. పీపుల్ మీడియా టీజీ విశ్వప్రసాద్ ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ, విక్రాంత్ తనకు మూడు నాలుగు నెలల నుంచి పరిచయం అన్నారు. మొదటి సినిమాతోనే విక్రాంత్ చేసిన రిస్క్ ప్రయోగం నాకు నచ్చిందన్నారు. తనకు సినిమాపై మంచి అవగాహన ఉందన్నారు. భవిష్యత్తులో తను మరిన్ని చిత్రాలు చేస్తారని అనుకుంటున్నానని అన్నారు. ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్ మాట్లాడుతూ, స్పార్క్ ఎంటైర్



టీంకు అభినందనలు అని అన్నారు ఈచిత్రం పెద్ద బ్లాక్ బస్టర్ అయి అందరి పేర్లు గుర్తుండిపోవాలన్నారు. యంగ్ టాలెంట్ ఇండస్ట్రీకి ఎంతో అవసరం అన్నారు. ట్రైలర్‌నుచూశానని, చాలా రిచ్‌గా ఉందన్నారు. విక్రాంత్, లీలా గార్లు చాలా కష్టపడి ప్యాషన్‌తోఇండస్ట్రీకి వస్తున్నారని. వారికి టాలీవుడ్ వెల్‌కమ్ చెబుతోందని అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు మారుతి మాటాడుతూ, కొత్త హీరోపై ఇంత ఖర్చుపెట్టి చాలా బాగా సాంగ్‌చేశారే అన్పించిం దన్నారు. విక్రాంత్ హీరోగామారి, తనే కథ రాసుకుని సినిమా చేశాడని, తను అమెరికా నుంచి ఇక్కడకు వచ్చి క్రాఫ్ట్ గురించి నేర్చుకుని పెద్ద బడ్జెట్ మూవీగా స్పార్క్ చేసిన విక్రాంత్‌ను అభినం దిస్తున్నానని అన్నారు. సినిమా అన్నిరకాలుగా అందరినీ మెప్పిస్తుందని అన్నారు. గురు సోమసుందరం, సంగీత దర్శకుడు హేషమ్ అబ్దుల్‌వహాబ్, సుహాసిని, నిర్మాత లీల, మెహరీన్, రుక్సర్ ధిల్లాన్ మాట్లాడారు.,

## నాగళ్ల అప్పలమ్మ మృతికి సంతాపం తెలిపిన తెదేపా నేత ఎంజీఆర్

కొత్తూరు, నవంబర్ 15 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు మండలం ఆకులతంపర గ్రామానికి చెందిన సర్పంచ్ ప్రతినిధి తెలుగుదేశం పార్టీ నాయకులు నాగళ్ల అప్పన్న మాతృమూర్తి నాగళ్ల అప్పలమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించిన సంగతి పాఠకులకు తెల్సిందే. అయితే విషయం తెలుసుకున్న పాతపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ సామాజికవేత్త, మామిడి గోవిందరావు బుధవారం ఆకులతంపర గ్రామాన్ని సందర్శించి నాగళ్ల అప్పన్న కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. నాగళ్ల కుటుంబాన్ని పరామర్శించిన మామిడి వెంట తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోవిలాపు కృష్ణమాచార్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాగాన మన్మధరావు, తెలుగుదేశం పార్టీ మండల యువ నాయకులు అంపిలి పోలినాయుడు, ముగడ భద్రయ్య, జంక పాపారావు, జంక తిరుపతిరావు, ఎస్.నరసింహ ఉన్నారు.

## గ్రంథాలయంలో ఆకట్టుకున్న పుస్తకాల ప్రదర్శన



వీరఘట్టం, నవంబర్ 15 ప్రభాతవార్త

గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక గ్రంథాలయంలో లైబ్రేరియన్ ఎం.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పుస్తకాల ప్రదర్శనను నిర్వహించారు. ఇందులో భాగంగా పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు, పురాతమైన పురాణ గ్రంథాలు, చరిత్రకు సంబంధించిన పుస్తకాలు, వివిధ రకాల నవలలు, చిన్నారులకు సంబంధించిన పుస్తకాలు ఇలా ఎన్నో రకాల పుస్తకాలను ప్రదర్శించి పాఠకులను ఆకట్టుకున్నారు. ఈ నెల 14వ తేదీ నుంచి ప్రారంభమైన గ్రంథాలయ వారోత్సవాలు 20వ తేదీ వరకు కొనసాగుతున్నట్లు గ్రంథాలయ అధికారి వెంకటేశ్వరరావు విలేకర్లకు తెలిపారు.

## ఓంద్రుజోలలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్

కొత్తూరు, నవంబర్ 15 ప్రభాతవార్త



కొత్తూరు మండలం ఓంద్రుజోల సచివాలయంలో స్థానిక ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో ఓంద్రుజోల మహిళా సర్పంచ్ గంధవరపు ఈశ్వరి నేతృత్వంలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ముందుగా రాష్ట్రానికి మళ్లీ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి ఎందుకు కావాలో వివరించారు. ఇందులో భాగంగా సచివాలయ పరిధిలో ఏర్పాటుచేసిన డిజిటల్ బోర్డులో వైకాపా ప్రభుత్వ హయాంలో అమలు చేసి ప్రదర్శించిన పథకాల వివరాలను ఆమె ప్రజలకు వివరించారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి కార్యక్రమం పారదర్శకంగా జవాబుదారీతనంతో కూడి ఉంటుందని తెలియజేశారు. జగనన్న పాలనలో అన్ని వర్గాల వారికి సమన్యాయం జరగడం విశేషమన్నారు. జగనన్న పాలనలో బడుగు, బలహీన వర్గాలు సంతోషదాయకమైన జీవితాన్ని అనుభవిస్తున్నారని ఆమె ఆనందాన్ని వ్యక్తం చేశారు. కావున రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ రాష్ట్రాభివృద్ధికిపై ముందు చూపున్న వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే మద్ధతు పలకాలని గ్రామస్తులను కోరారు. రాష్ట్రానికి వైఎస్ జగన్ చారిత్రక అవసరంగా ఆమె అభివర్ణించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి వెంట ఓంద్రుజోల సర్పంచ్ గంధవరపు ఈశ్వరి కొత్తూరు పిఏసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, ఎన్.వైకుంఠరావు, గంధవరపు నాగేంద్ర, పెదకోట సాధుబాబు, వరాహలింగంలతో పాటు గ్రామస్తులు, మహిళలు గ్రామ వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, వైకాపా నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యలను పరిష్కరించాలి

పాతపట్నం, నవంబర్ 15 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఎపియుఎస్) రాష్ట్రశాఖ పిలుపు మేరకు పాతపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే రెడ్డి శాంతిని స్థానిక సంఘ సభ్యులు కలిసి వివిధ ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యలను పరిష్కరించాలని కోరారు. అలాగే నూతనంగా తీసుకు వచ్చిన జిపిఎస్ విధానాన్ని ఉపసంహరించుకుని పాదయాత్రలో సిఎం ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్ అమలు పరిచే విధంగా చర్యలు తీసుకుంటారని ఈ సమస్యలన్నింటికీ పరిష్కారం చూపే విధంగా సిఎం దృష్టికి తీసుకు వెళ్లాలని కోరుతూ వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పూర్వ అధ్యక్షులు దువ్వారి చలపతిరావు, హరిబిశ్వాల్, మురళిమోహన్ పాత్రో, శ్యాంబాబు, తారక, అంపోలు రమేష్, సిమ్మన్న మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయ హుండీ ఆదాయం రూ.6,64,651లు

పాతపట్నం, నవంబర్ 15 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవమైన శ్రీనీలమణి దుర్గా అమ్మతల్లి ఆలయం హుండీ బుధవారం శ్రీముఖలింగం ఆలయ నిర్వహణ అధికారి టి.ప్రభాకర్ నేతృత్వంలో స్థానిక ఆలయ కార్యనిర్వహణ అధికారి టి.వాసుదేవరావు, ఆలయ కమిటీ చైర్మన్ నూలు ఈశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు సమక్షంలో అర్చకులు పాల్గొనగా భక్తుల సమక్షంలో లెక్కించగా 6,64,651 రూపాయలు వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

## పరామర్శలో పాల్గొన్న సిరిపురం తేజేశ్వరరావు



పాతపట్నం, నవంబర్ 15 ప్రభాతవార్త

పాతపట్నం మండలానికి చెందిన పెద్దింటి సుబ్బారావు ఇటీవల మరణించారు. ఆ కుటుంబ సభ్యులను పాతపట్నం నియోజకవర్గ సీనియర్ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు బుధవారం పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాల లు వేసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుమారులు పెద్దింటి అప్పారావు(విక్టరీ స్కూల్ భాగస్వామి), పెద్దింటి సుందరరావు, పెద్దింటి శ్రీను, పెద్దింటి తిరుపతి, సలాన బాబ్జి, టంకాల రామారావు, సరాలి సర్పంచ్ పడాల షన్ముఖరావు, లింగాల వెంకటకృష్ణ, పడాల రాజారావు పాల్గొన్నారు.

## వై నీడ్స్ ఏపీ జగన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం, నవంబర్ 15 ప్రభాతవార్త



మండలం కొరసవాడ గ్రామ సచివాలయం నందు ఆంధ్రప్రదేశ్‌కి జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జగనన్న పాలనలో వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్టికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్నే ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రి ఎందుకు కావాలంటే జగనన్న పాలనలో అందిస్తున్న పెన్షన్ల పెంపు, జగనన్న తోడు, అమ్మఒడి, రైతు భరోసా, వసతి దీవెన, విద్యాదీవెన, గోరుముద్ద, ఆరోగ్యశ్రీ, సున్నా వడ్డీ, కాపునేస్తం, కళ్యాణమస్తు, నాడు-నేడు, వాహనమిత్ర, నేతన్ననేస్తం, జగనన్న కాలనీలు, ఇండ్ల పట్టాలు, పంట బీమా, మత్స్యకార భరోసా, విద్యా కానుక, వైఎస్సార్ చేయూత, విదేశీ విద్యాదీవెన, జగనన్న చేదోడు, వైఎస్సార్ ఆసరా, విలేజ్ క్లీనిక్, వాలంటీర్ వ్యవస్థ, ఇంగ్లీష్‌మీడియం, 9 గంటల ఉచిత విద్యుత్, వైఎస్సార్ నవశకం, వైఎస్సార్ నవోదయం, రైతు భరోసా, అన్ని కులాలకు కార్పోరేషన్లు, అర్చక వంశపారంపర్య జీఓ, అర్చకులకు ఇండ్ల స్థలాలు, జీతాల పెంపు, కడప స్టీల్‌ప్లాంట్, గ్రామ సచివాలయాలు, ఇలా అన్ని పథకాలు మళ్లీ పొందాలంటే జగనన్న సీఎం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడిఓ జయంతి ప్రసాద్, ఈఓపిఆర్‌డి కృష్ణారావు, ఎంపిపి దొర సావిత్రమ్మ, గ్రామ సర్పంచ్ దకర ఉమా, వైసీపీ మండల అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, సర్పంచ్ ఎఎంసి వైస్ చైర్మన్ ఎం.తాతయ్య, ఎంపీటీసీ మద్దు సుగుణకుమారి, మండల జెసీఎస్ కన్వీనర్ ఏనుగుతల సూర్యం, కర్రి లక్ష్మినారాయణ, వైష్ణవ కార్పోరేషన్ డైరెక్టర్ లక్ష్మి, వైఎస్సార్ సీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ సీజ్

ఇచ్ఛాపురం, నవంబర్ 15 ప్రభాతవార్త

సంతపేట వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా బాహుదానది నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు టౌన్ ఎస్సై కూన గోవిందరావు చెప్పారు. డ్రైవర్ కల్లి సురేష్, యజమాని చిన్నాల త్రినాథ్‌లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## పాతపట్నంను కరువు మండలంగా ప్రకటించాలి

పాతపట్నం, నవంబర్ 15 ప్రభాతవార్త

పాతపట్నం మండలంను కరువు మండలంగా ప్రకటించాలని తహశీల్దార్‌కు తిడ్డిమి గ్రామ సర్పంచ్ ప్రతినిధి తూలుగు ప్రవీణ్ వినతిపత్రం బుధవారం అందజేశారు. మన పాతపట్నం మండలం ఎక్కువగా ఆధారిత ప్రాంతమని, మండలంలో తిడ్డిమి, పదుంపురం, ఇప్పలపాడు, దశరథపురం, కోదండపురం, కొత్తూరు పరిసర రెవెన్యూ గ్రామాలు ఉన్నాయని అన్నారు. ఇటీవల ప్రకృతి వైపరీత్యాల వల్ల సకాలంలో వర్షాలు పడకపోవడం వలన వ్యవసాయ పంట పొలాలన్నీ నీరు లేక పంటలు ఎండి పాడైపోయాయని, అందువల్ల మా రైతులు తీవ్ర నష్టాలకు గురి అవుతున్నారని అన్నారు. కావున మా వ్యవసాయ రైతుల యందు దయతలచి పాతపట్నం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించేందుకు జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, మండలంలో ఉన్న రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు.

## పుస్తకపఠనం అలవర్చుకోవాలి

ఇచ్ఛాపురం, నవంబర్ 15 ప్రభాతవార్త



పుస్తక పఠనం అలవర్చుకోవాలని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం ఆనింగి జయలక్ష్మి అన్నారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శాఖా గ్రంథాలయంలో పుస్తక పరిచయ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులకు పుస్తకాలు, వాటి ఆవశ్యకతను వివరించారు. లైబ్రేరియన్ పూర్ణచంద్ర బెహరా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యన్నారాయణ, శారద, తేజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్ మరోసారి సిఎంగా కొనసాగాలి



ఇచ్ఛాపురం, నవంబర్ 15 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మరోసారి సిఎంగా కొనసాగాలని మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య అన్నారు. రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో భాగంగా 14, 15 వార్డుల పరిధిలో సచివాలయం వద్ద సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ప్రదర్శించారు. 20 కోట్ల రూపాయల నిధులు లబ్ధిదారుల ఖాతాలో నేరుగా జమ అయినట్లు చెప్పారు. అనంతరం పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో కమిషనర్ ఎన్.రమేష్, కౌన్సిలర్ నీలాపు లక్ష్మి, పట్టణ అధ్యక్షులు బలివాడ ప్రకాష్ పట్నాయక్, కన్వీనర్ సాలిన ఢిల్లీ, మాజీ కౌన్సిలర్ నీలాపు ఢిల్లీ, షఫీ, ఆర్‌పిలు, వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఇచ్ఛాపురం, నవంబర్ 15 ప్రభాతవార్త



సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలని టౌన్ ఎస్సై కూన గోవిందరావు చెప్పారు. స్థానిక స్వర్ణభారతి విద్యాసంస్థల ఆధ్వర్యంలో మానవ హక్కులు, సోషల్ మీడియా, పోలీస్, న్యాయశాఖ పాత్ర అనే అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహిచారు. మానవ హక్కులతో పాటు విధులు పట్ల కూడా బాధ్యత ఉండాలని చెప్పారు. సోషల్ మీడియా ప్రభావంతో ఒకవైపు ఉత్సాహం ఉన్నా మరోవైపు ప్రమాదం పొంచి ఉందని తెలియజేశారు. కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి, హెచ్‌ఎం ఆశి గౌరీశంకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జల్లు జయప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలి కంటి చికిత్సకు ఆర్థికసాయం



ఇచ్ఛాపురం, నవంబర్ 15 ప్రభాతవార్త

స్థానిక నీలకంఠేశ్వరవీధికి చెందిన 70 ఏళ్ల వృద్ధురాలు శొంఠి శకుంతలకు కంటి శస్త్రచికిత్స నిమిత్తం విరాళం అందజేశారు. జ్ఞానభారతి సీనియర్ సెకండరీ స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు 10,540 రూపాయలు విరాళాలుపోగు చేసి అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జోహార్‌ఖాన్, ట్రస్టీ రమణమూర్తి, ప్రిన్సిపాల్ ఐబి పండా, హెచ్‌ఎం రషీదా సుల్తానా, ఏఓ ప్రేమ్‌ఖాన్, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

## 'యాదవుల పట్ల అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నాను'

ఇచ్ఛాపురం, నవంబర్ 15 ప్రభాతవార్త



యాదవుల పట్ల తాను చేసిన అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నానని వ్యాపారవేత్త, మృతుడు ప్రత్తి రాజేష్ అత్త వజ్రపు రాణి చెప్పారు. ఆమె తన నివాసంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి బహిరంగంగా క్షమాపణ తెలియజేశారు. తాను అల్లుడు పోయిన మనస్థాపంతో భావోద్వేగం వలన అలా మాట్లాడాను తప్పా ఎవరినీ కించపర్చాలనే ఉద్దేశం కాదని అన్నారు. తొలిసారి మీడియాతో మాట్లాడంతో పొరపాటు పడి వ్యాఖ్యానించానే తప్పా ఎటువంటి దురుద్దేశం లేదని ప్రస్తుతం ఇప్పటికే శిక్ష అనుభవిస్తున్నామని తమల్ని మన్నించాలని వేడుకున్నారు.

## జాతీయ స్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపిక

ఇచ్ఛాపురం, నవంబర్ 15 ప్రభాతవార్త



తిరుపతిలో ఈ నెల 11, 12 తేదీల్లో తిరుమల స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన స్కూల్ గేమ్ ఫెడరేషన్ అంతర్ కళాశాల అండర్ 19 స్విమ్మింగ్ పోటీల్లో ఇచ్ఛాపురం క్రీడాకారులు విజేతలుగా నిలిచారు. వంద మీటర్ల బటర్‌ఫ్లై పోటీల్లో సింహాచలం బెహరా 3వ స్థానం, 50మీటర్ల బ్రస్ట్ స్ట్రోక్‌లో తరుణ్ బెహరా 3వస్థానం, 200 మీటర్ల బ్యాట్ స్ట్రోక్‌లో గోవింద్ బెహరా 3వ స్థానం గెలుచుకున్నారు. వీరికి సురంగిరాజా మైదానంలో ఆర్థికసాయం అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కె.పద్మనాభరెడ్డి, బత్తుల వెంకటరమణ, కేశవపట్నం అంజి, చాట్ల లోహిదాసు, బత్తిన నాగరాజు, తదితరులు పాల్గొన్నారు. స్వర్ణభారతి జూనియర్ కళాశాల ఎంపీసీ విద్యార్థులైన తరుణ్ బెహరా, మనోజ్ బెహరాలను జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల విద్యాసంస్థల చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి, పిఇటి బర్ల ప్రసాద్‌రెడ్డి,తదితరులు అభినందించారు.

## వారోత్సవాల్లో పుస్తక ప్రదర్శన

సంతబొమ్మాళి, నవంబర్ 15 ప్రభాతవార్త




సంతబొమ్మాళి శాఖా గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా బుధవారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీపీ స్కూల్ హెచ్‌ఎం ఎ.రామారావుచే సరస్వతిదేవి చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి రామకృష్ణ, ఉపాధ్యాయులు హరిప్రసాద్, భాస్కర్, అచ్యుతరావు, రీడర్స్ పాపారావు, ఉమామహేష్, నారాయణ, బాబూరావు పాల్గొన్నారు. అలాగే నౌపడ శాఖా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలల్లో భాగంగా బుధవారం గ్రంథాలయాధికారిని బి.రూపావతి ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాల హెచ్‌ఎం పి.అప్పలరాజు మాట్లాడుతూ గ్రంథాలయాల్లో అందరికీ అందుబాటులో పుస్తకాలు ఉంటాయని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పుస్తక పఠనం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఐటిఐలో మెగా అప్రెంటీస్ మేళా

రాజాం, నవంబర్ 15 ప్రభాతవార్త

సంకిలి షుగర్ ఫ్యాక్టరీ ఈఐడి ప్యారిస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో అప్రెంటీస్ శిక్షణ పొందుటకు గాను ఈ నెల 18 శనివారం ఉదయం 10 గంటలకు మెగా అప్రెంటీస్ మేళా నిర్వహిస్తున్నట్లు స్థానిక ప్రిన్సిపాల్ భాస్కరరావు ప్రకటన విడుదల చేశారు. ఈ శిక్షణకు ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, వాయిద్య పరికరాల మెకానిక్, వెల్డర్, ట్రేడ్‌ల్లో ఐటిఐ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. ఈ శిక్షణకు రావల్సిన అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికేట్స్, ఆధార్‌కార్డు, ఫోటోస్ తదితర ధృవపత్రాలతో హాజరు కావాలని తెలిపారు.


శ్రీకాకుళం వార్త 25 Glorious years




## సంక్షేమ సారధి జగన్

### నరసన్నపేట నుంచి రెండో దశ సామాజిక సాధికార యాత్రకు శ్రీకారం -నియోజకవర్గ సంక్షేమానికే రూ.1400 కోట్లు -అభివృద్ధి పనులకు మరో రూ.250 కోట్లు :వైసీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్

నరసన్నపేట, నవంబర్ 15 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు జరిగిన అభివృద్ధిని వివరిస్తూ గతంలో ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడుతూ వైసీపీ నిర్వహించిన సామాజిక సాధికార తొలి విడత బస్సుయాత్ర 35 నియోజకవర్గాల్లో దిగ్విజయంగా సాగిందని పార్టీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. రెండో దశలో భాగంగా 39 నియోజకవర్గాల్లో జరుగనున్న యాత్ర నరసన్నపేట నుంచి మొదలు కావడంతో మబుగాంలో ఆయన పార్టీ ముఖ్య నేతలతో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. సిఎం వైఎస్ జగన్ పాలనలో ప్రజలకు సంక్షేమాన్ని అందించడంలో దేశానికే రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని ఈ నాలుగున్నరేళ్లలో రూ.2.35 (డిబిటి) లక్షల కోట్లు సంక్షేమ పథకాల రూపంలో నేరుగా లబ్ధిదారులకు అందాయని వివరించారు. మొత్తంగా రూ.4.69 లక్షల కోట్లను వివిధ రూపాల్లో పేదల అభివృద్ధి, ఆర్థిక స్వావలంబన కోసం సిఎం జగన్ అందించారని, దేశంలో మరే రాష్ట్రంలోనూ ఇంతకు ముందు, ఇప్పుడూ ఇంత పకడ్బందీగా ఇంత పెద్ద ఎత్తున సంక్షేమం ప్రజలకు అందలేదని పేర్కొన్నారు. నరసన్నపేట నియోజకవర్గంలో లక్షా 41 వేల మందికి డిబిటి ద్వారా రూ.1144 కోట్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు అందాయని, నాన్ డిబిటి పద్ధతిలో లక్షా 3వేల మందికి రూ.224 కోట్లు లబ్ధి చేకూరిందని అన్నారు. ఇవి కాకుండా వివిధ అభివృద్ధి పనులకు నియోజకవర్గంలో దాదాపు 200 కోట్లుకు పైగా పనులు చేపట్టినట్లు వివరించారు. అందులో వివిధ ప్రభుత్వ భవన నిర్మాణాలకే రూ.78 కోట్లు ఖర్చు చేశామని, ఆర్‌డబ్ల్యుఎస్ కోసం 956 పనులకు రూ.35 కోట్లు ఖర్చు చేశామన్నారు. సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.25 కోట్లు వెచ్చించామని కృష్ణదాస్ వివరించారు. కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక జిల్లా రూపురేఖలే మారిపోయాయని ఉద్దానం కిడ్నీ రీసెర్చ్ సెంటర్, వంశధార ప్రాజెక్టు మూలపేట పోర్టు, ఉద్దానం మంచినీటి పథకం ప్రాజెక్టు, తీరం వెంబడి ఫిషింగ్ జెట్టీలు వంటి నిర్మాణాలతో జిల్లా ప్రగతి పథంలో నడుస్తుందని చెప్పారు. ఎమ్మెల్సీ నర్తురామారావు మాట్లాడుతూ జిల్లాలో అత్యధిక జనాభా ఉన్న బీసీలకు చట్ట సభల్లో అలాగే బీసీ కార్పోరేషన్లలో అత్యధిక స్థానాలను కల్పించి స్పీకర్, ఉపముఖ్యమంత్రి, రెండు మంత్రి పదవులు ఇచ్చి గౌరవించారని పేర్కొన్నారు. డిసిసిబి చైర్మన్‌కరిమి రాజేశ్వరరావు మాట్లాడుతూ జగన్ లాంటి ముఖ్యమంత్రి రాష్ట్రానికి మరో 30 ఏళ్లు అవసరమని అన్నారు. కళింగ కోమటి కార్పోరేషన్ చైర్మన్ అందవరపు సూరిబాబు మాట్లాడుతూ మేనిఫెస్టోలో చెప్పిన హామీలు 100 శాతం అమలు చేసిన ఒక గొప్ప మహోన్నత వ్యక్తిగా సిఎం జగన్మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారన్నారు. విలేకర్ల సమావేశంలో జెసిసి చైర్మన్ లాలాలజపతిరాయ్, ధర్మాన రాందాసు, ఇచ్ఛాపురం మున్సిపల్ చైర్‌పర్సన్‌పిలక రాజ్యలక్ష్మి, డోల జగన్, ఇప్పిలి కృష్ణారావు, ఎన్ని ధనుంజయరావు, అందవరపు రమేష్, పొందర కూరాకుల కార్పోరేషన్ చైర్‌పర్సన్ రాజాపు అప్పన్న హైమావతి, పార్టీ మహిళా విభాగం జోనల్ ఇన్‌చార్జ్ బెందాళం పద్మావతి, పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చింతాడ మంజు తదితరులు ఉన్నారు. అంతకు ముందు వై ఏపీ నీడ్స్ జగన్ అనే గోడపత్రికలను శిష్టకరణ కార్పోరేషన్ డైరెక్టర్ సదాశివుని కృష్ణ ఆధ్వర్యంలో కృష్ణదాస్ ఆవిష్కరించారు.

## అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షులుగా బలివాడ

రణస్థలం, నవంబరు 15ప్రభాతవార్త



భారతమాత గౌరవాన్ని కాపాడుతూ అయ్యప్ప సేవలో ఉన్న అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షులుగా రణస్థలం మండలంలోని జెఆర్‌పురం గ్రామానికి చెందిన ఆధ్యాత్మికవేత్త, సీనియర్ పాత్రికేయులు బలివాడ శ్రీనివాసరావు బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు రాజ్ దేశ్ పాండే జిల్లా పర్యటన సందర్భంగా ఆయన జిల్లా కమిటీ అధ్యక్షులుగా బలివాడ శ్రీనివాసరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాజ్ దేశ్ పాండే మాట్లాడుతూ అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి హిందూ ధర్మ సాంప్రదాయాన్ని కాపాడుతూ కలియుగ వరదుడిగా వెలుగొందుతున్న అయ్యప్పస్వామి దీక్షలను ప్రోత్సహిస్తూ లోక కళ్యాణ కోసం శ్రమిస్తుందన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులు డివిఎస్ మూర్తి మాట్లాడుతూ నాకు ఇష్ట దైవం అయ్యప్ప స్వామియేనని, హిందువుగా జన్మించడం నా పూర్వజన్మ సుకృతమని జిల్లాలో అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ద్వారా హిందూ ధర్మాన్ని కాపాడే బాధ్యత తీసుకుంటామన్నారు. జిల్లా నూతన అధ్యక్షులు బలివాడ శ్రీనివాసరావు మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన సంఘ నాయకులకు, అయ్యప్ప స్వాములకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాష్ట్ర కమిటీ ఆదేశానుసారంగా పని చేస్తామని, భవిష్యత్‌లో ధర్మ ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తూ సంఘాన్ని బలోపేతం చేస్తామన్నారు. జిల్లాలో పర్యటించి పూర్తి స్థాయి నూతన కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి రాష్ట్ర కార్యదర్శి హరినారాయణ, అయ్యప్ప స్వాములు కొన్ని వెంకటరావు, నాజాన కళావెంకటరావు పాల్గొన్నారు.

## ఘనంగా గౌతు విగ్రహావిష్కరణ

కవిటి, నవంబర్ 15 ప్రభాతవార్త



కవిటి మండలం రాజపురం గ్రామంలో బుధవారం స్థానిక శ్రీశయన సంక్షేమ సంఘం, శ్రీబాలగణేశ్వర యువజన సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య పోరాటయోధుడు సర్దార్ లచ్చన్న విగ్రహ ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. మజీ మంత్రివర్యులు లచ్చన్న తనయుడు గౌతు శ్యామసుందరశివాజీ, రాష్ట్ర శ్రీశయన కార్పోరేషన్ చైర్మన్ డి.పంకజాక్షిదేవ్, సోంపేటకు చెందిన ప్రముఖ వైద్యులు ఎ.వి.రామకృష్ణ, టి.వెంకటేశం, అఖిల భారత శ్రీశయన సంఘ గౌరవ అధ్యక్షుడు దేవాడ మోహనరావుల చేతుల మీదుగా విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం మరిడి చంద్రయ్య అధ్యక్షతన సభా కార్యక్రమం జరిగింది. వక్తలు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో బడుగు, బలహీన వర్గాలు, హరిజన, గిరిజన వర్గాలకు అండగా ఉంటూ అనేక పోరాటాలకు ఉత్తరాంధ్ర ప్రాంతం నుంచి నాయకత్వం వహించి రైతు బాంధవునిగా అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా ప్రజల గుండెల్లో సర్దార్ చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో లచ్చన్న విగ్రహాలు అనేక చోట్ల ఏర్పాటు చేయడమే అందుకు సాక్ష్యమని అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం లచ్చన్న ఎన్నడూ పదవుల కోసం ప్రాకులాడలేదని అన్నారు. ప్రజా సమస్యల సాధనకోసం ఎన్నో పదవులను త్యజించి ప్రతిపక్ష స్థానానికే అధిక ప్రాధాన్యం ఇచ్చారని పేర్కొన్నారు. అటువంటి మహానేత ఆశయాల సాధన కోసం అందరం పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం వేదికపై హాజరైన ప్రముఖులందరికీ ఘనంగా మెమోంటోలు అందించి దుశ్శాలువలు కప్పి సత్కరించారు. కార్యక్రమంలో రాజపురం సర్పంచ్ సనపల జానకిరావు, బీన ఆనంద్, మరిడి చిన్నిప్పన్న, మరిడి ఆదినారాయణ, సర్వేశ్వరరావు,పర్రి నూకరాజు, అనింగి భాస్కరరావు, బైరెడ్ల తులసయ్య, ఆనింగి జగ్గారావు, తోట ధర్మారావు, బల్ల జానకిరావు, దుబ్బ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నాగళ్ల కుటుంబానికి సంతాపం తెలిపిన సిరిపురం తేజేశ్వరరావు

కొత్తూరు, నవంబర్ 15 ప్రభాతవార్త



మండలం ఆకులతంపర గ్రామానికి చెందిన సర్పంచ్ ప్రతినిధి నాగళ్ల అప్పన్న మాతృమూర్తి నాగళ్ల అప్పలమ్మ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. నాగళ్ల అప్పలమ్మ మరణవార్త తెలుసుకున్న పాతపట్నం నియోజకవర్గ సీనియర్ నేత ప్రముఖ విద్యావేత్త సిరిపురం తేజేశ్వరరావు బుధవారం నాగళ్ల కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నాగళ్ల కుటుంబాన్ని పరామర్శించిన సిరిపురం వెంట అంబటి కృష్ణారావు, మంగి ఈశ్వరరావు, పెయ్యల పున్నయ్య, కంద్యాన సింహాచలం, బైరెడ్ల సింహాచలం, మెండ చిన్నబాబు, మల్ల సింహాచలం, కూర్మాపు అప్పారావు, దుంపాడు పొట్టయ్య, డోలయ్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

16-11Pg10:Layout 1 1/1/02 6:27 AM Page 1



# ప్రపంచకప్ ఫైనల్‌కు భారత్

## న్యూజిలాండ్‌పై 70 పరుగుల తేడాతో భారత్ భారీ విజయం

## సెమీస్‌లో చెలరేగిన రోహిత్ జట్టు

## విరాట్ కోహ్లీ, శ్రేయస్ శతకాల హోరు

### వాంఖడేలో భారత్ పరుగుల వరద

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** వన్డే ప్రపంచ కప్ తొలి సెమీస్‌లో న్యూజిలాండ్‌పై భారత్ భారీ విజయాన్ని సాధించింది. భారత్ 70 పరుగుల తేడాతో కివీస్‌ను మట్టికరిపించింది. ఆకాశమే హద్దుగా రోహిత్ సేన చెలరేగి 397 పరుగుల భారీ లక్ష్యసాధన ముందు ఉంచడంతో కివీస్ జట్టుకు ఒక్కసారిగా దిమ్మతిరిగినట్లయింది. న్యూజిలాండ్ 10 వికెట్లతో 328 పరుగులు చేసి సెమీస్‌లో భారత్ చేతిలో చిత్తు చిత్తు అయింది. కివీస్ బ్యాటర్ డారిల్ మిచెల్ 134 పరుగులు చేసి స్కోరును ముందుకు తీసుకెళుతున్న తరుణంలో షమీ బౌలింగ్‌తో దానికి అడ్డుకట్ట వేశాడు. అలాగే కేన్ విలియమ్‌సన్ 73 బంతుల్లో 69 పరుగులు చేయగా, గ్లెన్ ఫిలిఫ్స్ 33 బంతుల్లో 41 పరుగులు చేసి న్యూజిలాండ్ స్కోరును పెంచే దిశగా ప్రయత్నించినా పరాజయం తప్పలేదు. ముంబైలోని వాంఖడే వేదికగా బుధవారం భారత్, న్యూజిలాండ్ మధ్య సెమీ ఫైనల్ మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌కు వచ్చిన భారత్ న్యూజిలాండ్ ఎదుట కొండంత స్కోరును నిలిపింది. ఇన్నింగ్స్ ఆరంభం నుండే భారత్ దూకుడు మంత్రాన్ని జపించింది. విరాట్ కోహ్లీ 113 బంతుల్లో 117 పరుగులు, 9 ఫోర్లు, 2 సిక్సర్లతో రికార్డు సెంచరీకి తోడు శ్రేయస్ అయ్యర్ 70 బంతుల్లో 105 పరుగులు, 4 ఫోర్లు, 8 సిక్సర్లతో వీర విహారం చేశారు. దీంతో నిర్ణీత 50 ఓవర్లలో 4 వికెట్లు మాత్రమే కోల్పోయి 397 పరుగుల భారీ స్కోరు చేసింది. ఈ ఇద్దరితో పాటు, ఇన్నింగ్స్ ఆరంభించిన రోహిత్ శర్మ 29 బంతుల్లో 47 పరుగులు, 4 ఫోర్లు, 4 సిక్సర్లుతో ధాటిగా ఆడగా, శుభ్‌మన్ గిల్ 66 బంతుల్లో 79 పరుగులు, 8 ఫోర్లు, 3 సిక్సర్లు చేసి నాటౌట్‌గా నిలవడం, కెఎల్ రాహుల్ 39 బంతుల్లో 20 పరుగులు, 5 ఫోర్లు, 2 సిక్సర్లు కొట్టడంతో న్యూజిలాండ్ ఎదుట భారత్ భారీ లక్ష్యాన్ని నిలిపింది. ఇక సూర్యకూమార్ యాదవ్ ఒక బంతితో 2 పరుగులు చేశాడు. కాగా ఇన్నింగ్స్ మొదటి నుండి భారత్ జట్టు పరుగుల జోరు పెంచింది. ట్రెంట్ బౌల్ట్, సౌథీలతో పాటు, కివీస్ బౌలర్ల లయను దెబ్బతీయడానికి రోహిత్ ఆది నుండి హిట్టింగ్‌కు దిగాడు. బౌల్ట్ వేసిన తొలి ఓవర్లోనే రెండు ఫోరుల బాదిన హిట్‌మ్యాన్ తదుపరి సౌథీ వేసిన నాలుగో ఓవర్లో కూడా 4, 6 కొట్టాడు. కెప్టెన్ దూకుడును చూసి గిల్ కూడా బ్యాట్ ఝుళిపించాడు. ఈ ఇద్దరి దూకుడుతో 5.2 ఓవర్లలోనే భారత్ స్కోరు 50 పరుగులు దాటింది. అయితే ధాటిగా ఆడుతున్న రోహిత్‌ను సౌథీ పెవిలియన్ చేర్చాడు. రోమిత్, గిల్‌లు తొలి వికెట్‌కు 8.2 ఓవర్లలోనే 71 పరుగులు జోడించారు. రోహిత్ ఔటయ్యాక బాదుడు బాధ్యతలను గిల్ తీసుకున్నాడు. 41 బంతుల్లో అర్ధ సెంచరీ చేసుకున్నాక బ్యాట్ ఝుళిపించిన గిల్ కండరాలు పట్టేయడంతో 22వ ఓవర్లో గ్రౌండ్ వీడాడు. కోహ్లీతో కలిసి గిల్ రెండో వికెట్‌కు 86 బంతుల్లో 93 పరుగులు జోడించాడు. గిల్ రిటైర్డ్ హార్ట్‌గా వెనుదిరగడతో క్రీజులోకి వచ్చిన శ్రేయస్ కూడా బాదుడు మంత్రాన్ని జపించాడు. కోహ్లీ తనదైన శైలిలో ఇన్నింగ్స్‌ను నిర్మిస్తుంటే అయ్యర్ మాత్రం కివీస్ స్పిన్నర్లను లక్ష్యంగా చేసుకుని భారీ షాట్లు ఆడాడు. ఇదే క్రమంలో కోహ్లీ 59 బంతుల్లో అర్ధ సెంచరీని పూర్తి చేసుకుని గేర్ మార్చాడు. ఓవర్‌కు ఫక్సర్ తగ్గకుండా ధాటిగా ఆడాడు. మరోవైపు శాంట్నర్ వేసిన 37వ ఓవర్లో రెండో బంతికి సింగిల్ తీసిన శ్రేయస్ అర్ధ సెంచరీ చేశాడు. ఈ ఇద్దరి దూకుడుతో భారత్ స్కోరు 40 ఓవర్లకే 287 పరుగులకు చేరింది. ఫెర్గూసన్ వేసిన 42వ ఓవర్లో నాలుగో బంతికి రెండు పరుగులు తీయడంతో కోహ్లీ సెంచరీ పూర్తయింది. వన్డేలలో కోహ్లీకి ఇది 50వ సెంచరీ. తద్వారా సచిన్ వన్డేలలో సాధించిన 49 సెంచరీల రికార్డును బ్రేక్ చేశాడు. సెంచరీ ముగిసిన వెంటనే సౌథీ వేసిన 44వ ఓవర్లో భారీ షాట్ ఆడబోయి కాన్వేకు క్యాచ్ ఇచ్చాడు. ఇక అర్థ సెంచరీ తర్వాత అయ్యర్ దూకుడు పెంచాడు. రచిన్ రవీంద్ర వేసిన 45వ ఓవర్లో రెండు సిక్సర్లు బాదిన అయ్యర్ సౌథ వేసిన 48వ ఓవర్లో తొలి బంతికి భారీ సిక్సర్ బాది 99 పరుగుల్లోకి వచ్చాడు. తర్వాత బంతికే సింగిల్ తీసి సెంచరీ పూర్తి చేశాడు. అయ్యర్‌కు ఇది బ్యాక్ టు బ్యాక్ సెంచరీ. ఈ మెగా టోర్నీలో రెండోది 67 బంతుల్లోనే అయ్యర్ సెంచరీ పూర్తయింది. బౌల్ట్ వేసిన 49 ఓవర్లో నాలుగో బంతికి బౌండరీ బాదిన అయ్యర్ మరుసటి బంతికే మిచెల్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. ఆఖరోలన కెఎల్ రాహుల్ 20 బంతుల్లో 39 నాటౌట్, 5 ఫోర్లు, 2 సిక్సర్లుతో ధాటిగా ఆడటంతో భార్ స్కోరు 390 మార్క్ దాటింది.



# వరల్డ్ కప్‌లో రెండు సార్లు విశ్వ విజేత

## ఎనిమిది సార్లు సెమీస్ ఆడిన భారత్

### నాలుగు సార్లు గెలుపు, నాలుగు సార్లు ఓటమి

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** వన్డే ప్రపంచ కప్‌లో భారత్ సెమీఫైనల్స్‌లో విజయం సాధించింది. ముంబైలోని వాఖం దే స్టేడియంలో బుధవారం జరిగిన మ్యాచ్‌లో భారత్ 70 పరు గుల తేడాతో న్యూజిలాండ్‌ను మట్టి కరిపించింది. దీంతో ఇప్పటి వరకూ మొత్తం 8 వన్డేవరల్డ్ కప్‌మ్యాచ్‌లకు సంబంధించి సెమీస్ లో భారత్ పాల్గొన్నట్లయింది. వీటిల్లో నాలుగు సార్లు గెలుపు సాధించగా, మరో నాలుగు సార్లు భారత్ జట్టు ఓటమి పాలైంది. ఈ నేపథ్యంలో గత ఏడు సార్లు సెమీస్ ఎలా సాగిందో తెరచి చూస్తే వన్డే ప్రపంచ కప్‌లో జరిగిన టోర్నీల్లో భారత్ ఇప్పటి వర కూ మూడు సార్లు సెమీస్ గండం నుండి బయటపడి రెండు సారులన విశ్వ విజేతగా నిలిచింది. 1983 ప్రపంచ కప్ సెమీస్‌లో బలమైన ఇంగ్లాండ్ జట్టుపై 6 వికెట్ల తేడాతో కపిల్ దెవిల్స్ సంచ లన విజయం సాధించింది. ఆ తర్వాత ఫైనల్స్‌లో అరివీర భయం కరమైన వెస్టిండీస్ జట్టును చిత్తు చేసి తొలిసారి ప్రపంచ కప్‌ను ముద్దాడింది. 2003 సంవత్సరంలో జరిగిన వన్డే వరల్డ్ కప్ పోటీ ల్లో సౌరబ్ గంగూలీ సారథ్యంలో భారత్ జట్టు సెమీస్‌లో అడుగు పెట్టగా, ఆ మ్యాచ్‌లో కెన్యాను 91 పరుగుల తేడాతో ఓడించింది. కానీ తుది పోరులో మాత్రం ఆస్ట్రేలియా చేతిలో ఓటమిని చవి చూసింది. ఇక 2011 వరల్డ్ కప్‌లో ధోనీ సేన సెమీస్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై 29 పరుగుల తేడాతో గెలుపొంది, అదే ఊపు లో ఫైనల్లో శ్రీలంక జట్టును ఓటమిపాల్చేసి కప్పు కైవసం చేసు కుంది. అయితే 1987, 1996, 2015, 2019 సంవత్సరాల్లో జరిగిన వన్డ్ వరల్డ్ కప్ టోర్నీలో సెమీ ఫైనల్స్‌లో భారత్‌కు నిరాశ ఎదురైంది. 1983లో తొలిసారిగా వరల్డ్ కప్‌ను అందుకుని జోరు మీదున్న కపిల్‌సేన తదుపరి 1987 సంవత్సరంలో జరిగిన ప్రపంచ కప్ సెమీస్‌లో ఇంగ్లాండ్ చేతిలో 35 పరుగుల తేడాతో ఓడిపోయింది. ఇక 1996 సంవత్సరంలో జరిగిన సెమీస్‌లో శ్రీలంక చేతిలో భారత్ పరాభవాన్ని ఎదుర్కొంది. 252 పరుగుల ఛేదనలో 34.1 ఓవర్లలో 120/8ను స్కోర్ చేసి భారత్ ఓటమి ఖాయమైన సమయంలో ఈడెన్ గార్డెన్స్‌లోని స్టాండ్స్‌లో ఉన్న ప్రేక్షకులు సీట్లకు నిప్పు పెట్టారు. అంతే కాకుండా మైదానంలో నీళ్ల సీసాలు, ఇతర వస్తువులను విసిరారు. దీంతో ఆ మ్యాచ్‌ను నిలిపివేసిన రిఫరీ శ్రీలంక జట్టును విజేతగా ప్రకటించాడు. కాగా గత రెండు ప్రపంచ కప్‌ల్లోనూ సెమీస్‌లోనే భారత్ ఓటమితో నిష్క్రమించాల్సి వచ్చింది. 2015 సంవత్సరంలో ధోనీ కెప్టెన్సీలో సెమీస్‌లో 95 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా చేతిలో ఓడమిపాలైంది. 329 పరుగుల ఛేదనలో 233 పరుగులకే భారత్ జట్టు కుప్పకూలింది. 2019 సంవత్సరం వరల్డ్ కప్‌లో విరాట్ కోహ్లీ సారథ్యంలో భారత్ జట్లు న్యూజిలాండ్‌పై 240 పరుగుల ఛేదనలో విజయానికి చేరువై ఆగిపోయింది. 18 పరుగుల తేడాతో కోహ్లీ సేన ఓటమి పాలైంది. 2015, 2019లోనూ ఛేదనలో అర్థ సెంచరీలతో పోరాడిన ధోనీ రెండు సార్లు రనౌట్‌గా వెనుదిరిగాడు.

## వన్డేలో అత్యధిక సిక్సర్లతో

# రోహిత్‌శర్మ రికార్డు

### ప్రపంచ క్రికెట్‌లో ఒకే ఒక్కడు



**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** భారత క్రికెట్ జట్టు కెప్టెన్, హిట్ మ్యాన్ రోహిత్ శర్మ అరుదైన ఘన సాధించాడు. వన్డే ప్రపంచ కప్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాడిగా రికార్డులకు ఎక్కాడు. వాఖండే వేదికగా న్యూజిలాండ్‌తో బుధవారం జరిగిన వన్డే ప్రపంచ కప్ సెమీ ఫైనల్ మ్యాచ్‌లో మూడు సిక్సర్లు బాదిన తరువాత రోహిత్ ఈ ఘనత అందుకున్నాడు. ఈ క్రమంలో వెస్టిండీస్ విధ్వంసకర వీరుడు క్రిస్ గేల్ రికార్డుకు బ్రేకులు వేశాడు. వన్డే ప్రపంచ కప్‌లలో 34 ఇన్సింగ్స్‌ల్లో గేల్ 49 సిక్సులు కొట్టగా రోహిత్ శర్మ కేవలం 27 ఇన్నింగ్స్‌ల్లోనే 50 సిక్సర్లు కొట్టడం విశేషం. కాగా నడ్డే ప్రపంచ కప్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాళ్లుగా భారత్ జట్టుకు చెందిన రోహిత్ శర్మ 51 సిక్సర్లు, క్రిస్ గేల్ (వెస్టండీస్) 40 సిక్సర్లు, గ్లెన్ మాక్స్‌వెల్ (ఆస్ట్రేలియా) 43 సిక్సర్లు, ఏబీ డివిలియర్స్ (దక్షిణాఫ్రికా) 37 సిక్సర్లు, దేవిడ్ వర్నర్ (ఆస్ట్రేలియా) 37 సిక్సర్లు కొట్టి రికార్డులకు ఎక్కారు.

# వరల్డ్ కప్ కోసం ఎదురు చూపులు

### దేశ వ్యాప్తంగా పూజలు, హోమాలు, యాగాలు

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** ఈ ఏడాది వన్డే ప్రపంచ కప్ ఎంతో రసవత్తరంగా సాగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటి వరకూ లీగ్ దశ మ్యాచ్‌లు జరగ్గా ఇక నుండి అసలు పోరు మొదలైంది. ఇందులో భాగంగా ఎంపికైన నాలుగు మూడు జట్లు సెమీస్‌లో తలపడనున్నాయి. ఈ క్రమంలో ముంబాయి వాంఖడే స్టేడియం వేదికగా భారత్, న్యూజిలాండ్ మధ్య బుధవారం తొలి సెమీస్ జరిగింది. ఇందులో భారీ విజయం సాధించిన భారత్ జట్టు ఇక ఫైనల్‌కు వెళ్లనుంది. దీంతో దేశ మంతటా ఉన్న క్రికెట్ అభిమానులు వివిధ రకాలుగా తమ అభిమానాన్ని తెలుపుతున్నారు. ఇప్పటికే ముంబాయి వాంఖడే వేదికకు పెద్ద ఎత్తున అభిమానులు తరలివచ్చారు. ప్లకార్డులు, వరల్డ్ కప్ నమూనా, పోస్టర్లను చేత పట్టుకుని భారత్ జయహో అంటూ నినాదాలు చేశారు. ఇక రోహిత్ సేన గెలుపొంది వరల్డ్ కప్‌ను కైవసం చేసుకోవాలని కోరుతూ దేశ వ్యాప్తంగా క్రికెట్ అభిమానులు గుళ్లు, మసీదులు, చర్చిలతో పాటు, ఇతర మతాలకు చెందిన వారు తమ తమ దేవుళ్లను ప్రార్ధనలు చేన్నారు. వివిధ ప్రాంతాల్లో హోమాలు, గంగా హారతులు, యాగాలు, క్రతువులు, పూజలు చేస్తున్నారు. ఇందులో భాగంగా మధురైలోని జల్లికట్టు రోటరీ క్లబ్‌కు చెందిన క్రికెట్ లవర్స్ ఆ క్లబ్ వేదికగా ప్రత్యేక పూజలు, హోమాలు చేస్తున్నారు. దేవుడి ముందు వరల్డ్ కప్ జట్టులో ఉన్న ప్లేయర్ల ఫొటోలు ఉంచి పూజలు నిర్వహిస్తున్నారు. ఇక వారణాసిలోని కొందరు అభిమానులు ఘాట్స్ వద్దకు వచ్చి గంగా దేవికి హారతులు ఇస్తున్నారు. క్రికెట్ బ్యాట్‌లతో పాటు, జాతీయ జెండాలు పట్టుకుని భారత్ టీమ్ గెలవాలంటూ ర్యాలీలు, ఊరేగింపులు జరుపుతున్నారు. అలాగే ఒడిశాలోని సైకత శిలిపన సుదర్శన్ కూడా తనదైన శైలిలో అభిమానాన్ని చాటుకున్నారు. పూరీ బీచ్ ఒడ్డున ఓ భారీ బ్యాట్ రూపంలో ఉన్న సైకత శిల్పాన్ని రూపొందించారు. దాని కింద భారత్ జటుకు ఆల్ ద బెస్ట్ అంటూ క్యాప్షన్ ఇచ్చారు.

# బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్ జోడీకి చుక్కెదురు

**హైదరాబాద్, నవంబరు 15, ప్రభాతవార్త:** జపాన్ మాస్టర్స్ సూపర్-500 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్ జోడీకి తొలి రౌండ్‌లోనే చుక్కెదురైంది. భారత్ జోడీలోని సాత్విక్ సాయిరాజ్, చిరాగ్‌శెట్టిలు టాప్ సీడ్‌గా బరిలోకి దిగినా ఫలితం దక్క లేదు. ఈ బ్యాడ్మింటన్ టోర్నీకి జరిగిన మ్యాచ్‌లో 21-16, 18-21, 16-21 స్కోర్‌తో చైనీస్ తైపీకి చెందిన ప్రపంచ 21వ ర్యాంక్ జోడీలు చింగ్ యావో, యాంగ్ పొ హాన్ చేతిలో సాత్విక్, చిరాగ్‌లు ఓటమిని చవిచూశారు. గత ఏడాది ఫ్రెంచ్ ఓపెన్‌లో చైనీస్ తైపీ దోజీని ఓడించిన భారత్ జోడి అదే జోరును ఈ సారి కనపరచలేకపోయారు. పలుమార్లు ఆధిక్యం చేతులు మారిన నేపథ్యంలో ఎట్టకేలకు తైపీ జోడీ బ్యాడ్మింటన్ టోర్నీలో గేమ్‌ను గెలుచుకుని సమ ఉజ్జీగా నిలిచింది. ఇక నిర్ణయాత్మక మూడో గేమ్‌లో 6 పాయింట్ల వరకూ నువ్వా నేనా అన్నట్లు సాగినా ఆపై తైపీ జోడీకి ఎదురు లేక పోయింది. సింగిల్స్‌లో ప్రణయ్, లక్ష్య సేన్, ప్రియాంశు రజవత్, పివి సింధు బరిలోకి దిగారు.

# వాణిజ్యం

# ఎంఎస్‌సిఐలోకి టాటా మోటార్స్, పేటిఎం!

**ముంబై, నవంబరు 15:** మోర్గాన్ స్టాన్లీ కేపిటల్ ఇంటర్నేషనల్, ఎంఎస్‌సిఐ ఇండెక్స్‌లను రీజిగ్ చేసింది. భారతదేశం నుంచి తొమ్మిది స్టాక్‌లను దాని ఎమర్జింగ్ మార్కెట్స్ ఇండెక్స్‌కు జోడించింది. నవంబరు రెజిగ్‌లో ఎటువంటి స్టాక్‌లు తొలగించబడని మార్కెట్లలో హాంకాంగ్‌తో పాటు భారతదేశం మాత్రమే ఉన్నాయి. భారతదేశానికి చెందిన టాటా మోటార్స్ ఇండెక్స్‌లో చోటు కల్పించనున్నారు. కొత్త మార్పులు నవంబరు 30, 2023 నుంచి అమల్లోకి వస్తాయి. ఎంఎస్‌సిఐ తన ప్రకటనలో పూర్తి కంపెనీ మార్కెట్ కేపిటలైజేషన్ ద్వారా ఎంఎస్‌సిఐ ఎమర్జింగ్ మార్కెట్స్ ఇండెక్స్‌కు మూడు అతిపెద్ద స్టాక్‌లను జోడించారు. టాటా మోటార్స్ ఇండియా, అమ్మన్ మినరల్ ఇంటర్నేషనల్ టిబికె పిటి సిజిఎన్ పవర్ కోఎ (చైనా) జోడించారు. టాటా మోటార్స్ టాటా గ్రూప్ ఆటోమొబైల్ కంపెనీ. ఆటో దిగ్గజం బుధవారం నాటు ఇంట్రాడే గరిష్ట స్థాయి రూ.661.45కు చేరింది. బిఎస్ఇలో యేడాది గరిష్ట స్థాయి రూ.677.90 కి చేరుకుంది. స్టాక్ గ్రీన్‌లో



ట్రేడవుతోంది. దీని మార్కెట్ విలువ రూ.2.19 లక్షల కోట్లకు పైగా ఉంది. ఇంకా ఫిన్‌టెక్ దిగ్గజం వన్97 కమ్యూనికేషన్స్ అకా పేటిఎం కూడా జాబితాలో ఉంది. ఇండస్‌ఇండ్ బ్యాంకు కేవలం ప్రైవేట్ బ్యాంకు మాత్రమే కాదు, జాబితాలో చేసిన ఏకైక భారతీయ బ్యాంక్‌గా ఉంది. ఇతర స్టాక్‌ల విషయానికి వస్తే ఎపిఎల్ అపోలో ట్యూబ్స్, మాక్రోటెక్ డెవలపర్లు, పెర్సిస్టెంట్ సిస్టమ్స్, పాలిక్యాబ్ ఇండియా, సుజ్లాన్ ఎనర్జీ ఉన్నాయి. ఇప్పటి వరకు 2023లో మల్టీ బ్యాగర్‌గా ఉద్భవించిన సుజ్లాన్ ఎనర్జీ మార్కెట్ విలువ యేడాది గరిష్ట స్థాయి రూ.40.50కి చేరుకుంది. ప్రపంచ పెట్టుబడి సంఘం కోసం సాధనాలు, సేవలు ఎంఎస్‌సిఐ గ్లోబల్ స్టాండర్డ్, ఎంఎస్‌సిఐ గ్లోబల్ స్మాల్ క్యాప్, ఎంఎస్‌సిఐ మైక్రో క్యాప్ ఇండెక్స్‌లు, ఎంఎస్‌సిఐ ఫ్రాంటియర్ మార్కెట్లు, ఎంఎస్‌సిఐ ఫ్రాంటియర్ మార్కెట్స్ స్మాల్ క్యాప్‌లతో సహా ఎంఎస్‌సిఐ ఈక్విటీ ఇండెక్స్‌ల కోసం నవంబర్ 2023 ఇండెక్స్ రివ్యూ ఫలితాలను ప్రకటించింది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబర్ 15:** సెన్సెక్స్ 742.06 పాయింట్ల భారీ లాభంతో 65,675.93వద్ద స్థిరపడింది. నిఫ్టీ 231.90 పాయింట్లు పెరిగి 19,675.45 వద్ద ముగిసింది. దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం భారీ లాభాలతో ముగిశాయి. ఉదయమే ఉత్సాహంగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు రోజంతా ఆ జోరును కొనసాగించాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు మార్కెట్లకు దన్నుగా నిలిచాయి. అమెరికాలో అక్టోబర్ నెల ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడం సూచీల్లో సెంటిమెంట్‌ను పెంచింది. మరోవైపు యూకేలోనూ



గత నెల ద్రవ్యోల్బణం రెండేళ్ల కనిష్ఠానికి పడిపోయింది. వీటితోపాటు రిలయన్స్, ఇన్ఫోసిస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టైటన్ వంటి దిగ్గజ షేర్లు రాణించడమూ మార్కెట్లకు కలిసొచ్చింది. ఉదయం సెన్సెక్స్ 65,461.54 దగ్గర భారీ లాభాలతో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 65,747.65 దగ్గర గరిష్ఠాన్ని 65,373,50 వద్ద కనిష్ఠాన్ని నమోదు చేసింది. చివరకు 742.06 పాయింట్ల భారీ లాభంతో 65,675.93 దగ్గర స్థిరపడింది. నిఫ్టీ 19,651.40 దగ్గర ప్రారంభమై ఇంట్రాడేలో 19,693.20-19,579.65 మధ్య కదలాడింది. చివరకు 231.90 పాయింట్లు పెరిగి 19,675.45 దగ్గర ముగిసింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83.13 వద్ద నిలిచింది. సెన్సెక్స్ 30 సూచీలో బజాజ్ ఫైనాన్స్, ఇండస్ ఇండ్ బ్యాంక్, పవర్‌గ్రిడ్ షేర్లు మాత్రమే నష్టాల్లో ముగిశాయి. టెక్ మహీంద్రా, టాటా మోటార్స్, ఇన్ఫోసిస్, విప్రో, టాటా స్టీల్, టీసీఎస్, రిలయన్స్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంక్, జేఎస్ డబ్ల్యూస్టీల్, భారతీ ఎయిర్ టెల్, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు లాభాల్లో ముగిసాయి.

# టీచర్ శిక్షణకు యేటా బిలియన్ డాలర్లు వెచ్చించాలి

**బెంగళూరు, నవంబర్ 15:** నూతన విద్యా విధానం వేగంగా ఫలితాలిచ్చేలా చర్యలు తీసుకోవాలని ఇన్ఫోసిస్ నారాయణమూర్తి సూచించారు. అందుకోసం ఉపాధ్యాయుల శిక్షణ చాలా కీలకమని వివరించారు. ప్రాథమిక, మాధ్యమిక పాఠశాల ఉపాధ్యాయుల శిక్షణ కోసం ఏటా1బిలియన్ డాలర్లు వెచ్చించాలని ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు ఎన్ఆర్ నారాయణమూర్తి సూచించారు. 20ఏళ్లపాటు ఇది కొనసాగితే.. అద్భుతమైన ఫలితాలు సాధించొచ్చని అభిప్రాయపడ్డారు. 'ఇన్ఫోసిస్ సైన్స్ ఫౌండేషన్ ' బుధవారం నిర్వహించిన 'ఇన్ఫోసిస్ ప్రైజ్ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రతి సంవత్సరం ఈ ఫౌండేషన్ ఆరు రంగాల్లో విశేష కృషి చేసిన వారికి అవార్డులు అందిస్తోంది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానం వేగవంతమైన ఫలితాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని నారాయణమూర్తి సూచించారు. అందుకోసం భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా సైన్స్, సాంకేతిక, గణితం, ఇంజినీరింగ్ రంగాల్లో విజయవంతమైన 10వేల మంది పదవీ విరమణ పొందిన



అధ్యాపకులను తీసుకురావాలని ఆయన తెలిపారు. వారితో దేశవ్యాప్తంగా 2,500 'ట్రైన్ ది టీచర్' కళాశాలలను నెలకొల్పాలని చెప్పారు. ఈ శిక్షణా కార్యక్రమాలు ఏడాది పొడవునా కొనసాగాలని సూచించారు. ప్రతి నలుగురు శిక్షకులు ఏటా 100 మంది ప్రాథమిక, 100 మంది మాధ్యమిక పాఠశాల ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వొచ్చని తెలిపారు. దీనికోసం ఏడాదికి 1బిలియన్ డాలర్ల చొప్పున 20 ఏళ్లకు 20 బిలియన్ డాలర్లు ఖర్చు చేయాల్సి ఉంటుందని చెప్పారు. స్వయంగా ఒక ఉపాధ్యాయుడి కొడుకైన నారాయణ మూర్తి అధ్యాప కులు, పరిశోధకులకు మెరుగైన వేతనాలివ్వాలని సూచించారు. జపాన్, అమెరికా, ఆస్ట్రేలియా, ఐరాపా సమాఖ్య దేశాల తరహాలో నూతన ఉత్పత్తులు, సేవలు, ప్రక్రియలను అభివృద్ధి చేసే స్థాయికి భారత్ ఎదగాలని ఆకాంక్షించారు. కష్టపడేత్వం, ప్రామాణిక ఉత్పాదకత, క్రమశిక్షణ, ఆత్మతతో కూడిన ఆలోచనా విధానం నుంచే ఆవిష్కరణలు సాధ్యమవుతాయని, వాటిని అలవర్చుకునే ప్రయత్నం చేయాలని ప్రోత్సహించారు. మరోవైపు భారత్ వేగంగా అభివృద్ధి చేందాలంటే యువత వారానికి కనీసం 70గంటలు పని చేయాలని నారాయణ మూర్తి ఇటీవల చేసిన వ్యాఖ్యలు పెద్ద ఎత్తున చర్చకు తెరతీసిన విషయం తెలిసిందే. 'ఇన్ఫోసిస్ సైన్స్ ఫౌండేషన్' ఏటా ఆరురంగాల్లో అవార్డులు ఇస్తోంది. విజేతలకు లక్ష డాలర్ల నగదుతో పాటు బంగారు పతకాన్ని బహుకరిస్తారు. ఈ సారి వివిధ విభాగాల్లో అవార్డులు పొందినవారి వివరాలివే. ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్, సచ్చిదానంద త్రిపాఠి, ఐఐటీ కాన్పూర్‌లో సస్టెయినబుల్ ఎనర్జీ ఇంజినీరింగ్ ఆచార్యులు, హ్యూమానిటీస్, జాహ్నవి,బెంగళూరు సైన్స్ గ్యాలరీ వ్యవస్థాపక డైరెక్టర్. లైఫ్ సైన్సెస్ అరుణ్ కుమార్ శుక్లా, ఐఐటీ కాన్పూర్‌లో బయోలాజికల్ సైన్సెస్, బయో సైన్సెస్ ఆచార్యులు, ఫిజికల్ సైన్సెస్ ముకుంద్ థట్టై, నేషనల్ సెంటర్ ఫర్ బయోలాజికల్ సైన్స్‌లో బయోకెమిస్ట్రీ.

# కృత్రిమ మేథలోకి శాంసంగ్ 'గాస్'

**న్యూఢిల్లీ, నవంబరు 15:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) హవా నడుస్తున్న సమయంలో దాదాపు అన్ని సంస్థలు సొంతంగా 'ఏఐ' డివైజ్‌లను తయారు చేయడం ప్రారంభించాయి. తాజాగా ప్రముఖ ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల సంస్థ శాంసంగ్ కూడా ఏఐ సేవల్ని అందించేందుకు సిద్ధమైంది. యూజర్ల పనుల్ని సులభతరం చేయడంలో భాగంగానే గాస్ పేరుతో ఏఐ సేవల్ని ఆవిష్కరించింది. సియోల్‌లో జరిగిన శాంసంగ్ డెవలపర్ కాన్ఫరెన్స్ వార్షిక టెక్ సమావేశంలో కంపెనీ గాస్ ఏఐ మోడల్‌ను లాంచ్ చేసింది. గాస్ లాంగ్వేజ్, గాస్ కోడ్, గాస్ ఇమేజ్ వంటి సబ్ మోడల్స్‌లో ఏఐ సేవలు రానున్నాయి. ఇ-మెయిల్స్ రాయడం, కంటెంట్‌ను అనువదించడం వంటి పనులను సులభతరం చేయడం కోసం ఈ ఏఐ ఉపయోగపడుతుందని కంపెనీ తెలిపింది. అంతేకాకుండా ఈ సాంకేతికతతో వినియోగదారులు సృజనాత్మక పనులు చేయడానికి సాయపడుతుందని పేర్కొంది. అయితే శాంసంగ్ నుంచి రానున్న ట్యాబ్స్, స్మార్ట్‌ఫోన్లు, శాంసంగ్ ఎస్24లో ఈ ఏఐ సేవల్ని తీసుకురానున్నట్లు వెల్లడించింది. శాంసంగ్ ఎస్‌డిసి ఈవెంట్ మొదటిసారి 2014లో ప్రారంభమైంది. భవిష్యత్తులో తీసుకురానున్న సాంకేతికతలు, సేవల గురించి యేటా జరిగే ఈవెంట్లో ప్రకటిస్తుంది. ఈ యేడాది జరిగిన ఈవెంట్‌లో ఏఐ సేవల్ని గురించి ప్రస్తావించింది. వీటితో పాటూ గెలాక్సీ మొబైల్స్‌లో యుఐ ఫీచర్‌లు, నాలెడ్జ్ గ్రాఫ్‌ల గురించి కూడా చర్చించినట్లు తెలిపింది.

# మార్కెట్లోకి వొడాఫోన్ 5జి నెట్‌వర్క్!

**ముంబై, నవంబరు 15:** దేశంలోని మూడో అతిపెద్ద టెలికం కంపెనీ వొడాఫోన్ ఐడియా యూజర్లకు గుడ్‌న్యూస్ చెప్పింది. త్వరలో భారత మార్కెట్లో 5జి నెట్‌వర్క్‌ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెస్తున్నట్లు తెలిపింది. 5జి సేవలను ప్రారంభించనున్నట్లు వొడాఫోన్ ఐడియా కంపెనీ అధికారికంగా ప్రకటించలేదు. కానీ అధికారిక వెబ్‌సైట్ ప్రకారం, ఢిల్లీ, పుణెలోని నిర్దిష్ట ప్రాంతాల్లోని ప్రజలు ఇప్పటికే 'విఐ 5జి రేడీ సిమ్' ఉపయోగించి కనెక్షన్ పొందవచ్చు అని పేర్కొంది. దేశంలో వొడాఫోన్ ఐడియా 5జి సేవలకు ఊతం ఇచ్చేలా వొడాఫోన్ ఐడియా ఆగస్టులో 26జిహెచ్, 3.3జిహెచ్‌జెడ్ బ్యాండ్‌లను ఉపయోగించి పుణెలో 5జి సేవలను విజయవంతంగా పరీక్షించింది. అయితే గత యేడాది జులై నెలలో జరిగిన 5జి స్పెక్ట్రమ్ వేలంలో 17 టెలికం సర్కిళ్లను సొంతం చేసుకుంది. కానీ వాటిల్లో 15 సర్కిళ్లలో 5జి నెట్‌వర్క్‌ని అందించలేమని ఆ సంస్థ సిఇఒ అక్షయ్ మూంద్రా తెలిపారు. ఈ నేపథ్యంలో ఇండియా మొబైల్ కాంగ్రెస్ (ఐఎంసి) ఈవెంట్లో వొడాఫోన్ ఐడియా నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కుమార్ మంగళం బిర్లా మాట్లాడుతూ, దేశంలో 5జి సేవల్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అంతేకాకుండా దశల వారీగా 4జి, 5జి సేవల్ని కస్టమర్లకు అందించేందుకు తాము కట్టుబడి ఉన్నామని అన్నారు. ఈ తరుణంలో వొడాఫోన్ 5జి సేవలు రానున్నాయనే నివేదికలతో టెలికం రంగంలో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకోనున్నాయి.

# ఎస్ బ్యాంకు స్టాక్ ర్యాలీ..

**ముంబై, నవంబరు 15:** వరుసగా రెండవ రోజూ ఎస్ బ్యాంకు షేర్లలో ర్యాలీ కొనసాగింది. ఎస్ బ్యాంకు షేరు బుధవారం ఎన్‌ఎస్‌ఇలో ఒక్కో షేరు స్థాయికి రూ.19.65కు పెరిగింది. రెండు రోజుల్లో 12శాతం పెరుగుదల నమోదుచేసింది. స్టాక్ మార్కెట్ నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఎన్‌పిఎ పోర్ట్‌ఫోలియోకు సంబంధించి సానుకూల పరిణామాల కారణంగా ఎస్‌బ్యాంకు షేరు ధర పెరుగుతోందని చెబుతున్నారు. జెపి ఫ్లవర్స్ ఎఆర్‌సికి ఎన్‌పిఎ పోర్ట్‌ఫోలియో అమ్మకం ద్వారా రూ.120 కోట్లు అందిస్తున్నట్లు ఎస్ బ్యాంకు ఇండియన్ ఎక్స్ఛేంజీలకు తెలియచేసిందని మార్కెట్ నిపుణులు తెలిపారు. 'ప్రైవేట్ రుణదాత భారతీయ స్టాక్ మార్కెట్ ఎక్స్ఛేంజీలకు ఎన్‌పిఎ పోర్ట్‌ఫోలియో అమ్మకం నుంచి రిడెంప్షన్ మొత్తాన్ని అందచేసినట్లు తెలియచేయడంతో



బుధవారం ఎస్‌బ్యాంకు షేర్ ధర పెరిగింది. జెపి ఫ్లవర్స్ ఎఆర్‌సి, ప్రైవేట్ బ్యాంకు గత సంవత్సరం డిసెంబర్‌లో అభివృద్ధిలో గురించి తెలియచేసింది. కానీ ఇప్పుడు ఆ ఎన్‌పిఎ పోర్ట్‌ఫోలియో విక్రయం నుంచి రూ.120 కోట్ల రసీదు గురించి తెలియచేసింది' అని కూడా అన్నారు. ఎస్ బ్యాంకు షేర్లలో మరింత పెరుగుదలను అంచనా వేస్తూ, ఛాయిస్ బ్రోకింగ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుమీత్ బగాడియా మాట్లాడుతూ 'ఎస్‌బ్యాంకు షేర్లు ప్రస్తుతం ఒక్కో షేరు శ్రేణికి రూ.18.50 నుంచి రూ.22 వరకు ఉన్నాయి. ముగింపు ప్రాతిపదికన ఎగువ అడ్డంకిని ఉల్లంఘిస్తే, ఎస్ బ్యాంకు షేరు ధర సమీపకాలంలో ఒక్కో షేరు స్థాయికి రూ.25 వరకు పెరగవచ్చు. పోర్ట్‌ఫోలియోలో ఎస్ బ్యాంకు షేర్లను కలిగి ఉన్నవారు ఒక్కో షేరు స్థాయికి రూ.18 చొప్పున స్టాప్ లాస్‌ను కొనసాగించడం ద్వారా స్టాక్‌ను కొనసాగించవచ్చు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.